
# మహనీయుని ఆశయాలు కొనసాగించాలి



16లో.. జిల్లా కలెక్టర్ షేక్ రిజ్వాన్‌బాషా



# వరంగల్ వార్త

వరంగల్, హనుమకొండ, మహబూబాబాద్, జయశంకర్, జనగామ, ములుగు

మంగళవారం 15, ఏప్రిల్ 2025 | 16 పేజీలు

2 లో..



# ఫలించిన పోరాటం

ఎస్సీ వర్గీకరణ ఉత్తర్వులు విడుదల

తొలి జీవో కాపీని ముఖ్యమంత్రికి అందజేసిన మంత్రివర్గ ఉప సంఘం

ఇచ్చిన హామీ నిలుపుకున్న ప్రభుత్వం

59 ఉప కులాలు మూడు గ్రూపులుగా విభజన

అంబేద్కర్ జయంతి రోజున ఉత్తర్వులు జారీచేసిన ప్రభుత్వం

ఉత్తర్వుల జారీపై హర్షం

ప్రభాతవార్త, హన్మకొండ బ్యూరో : సుదీర్ఘ పోరాటం చేశారు. పాలకులపై తీవ్ర ఒత్తిడి తెచ్చారు. వరుస ఆందోళనలు చేపట్టారు. సమస్య సాధనకు రాజీలేని పోరాటాలు చేశారు. ఎమ్మార్పీఎస్ వ్యవస్థాపక అధ్యక్షుడు మందకృష్ణ మాదిగ ఆధ్వర్యంలో మాదిగలు వివిధ స్థాయిల్లో పోరాటాలు చేశారు. గల్లి నుంచి ఢిల్లీ దాకా ఉద్యమాలు చేపట్టిన సంగతి తెలిసిందే. ఎస్సీ వర్గీకరణ చేయకపోతే మాదిగల సత్తా చూపిస్తామని ప్రభుత్వాలకు హెచ్చరించారు. హైదరాబాద్, ఢిల్లీ లో ఎన్నో ఉద్యమాలను నిర్వహించారు. తెలంగాణ ఉద్యమానికి మించి ఎమ్మార్పీఎస్ నాయకులు సమస్య సాధనకు పోరు సాగించారు. ఎట్టకేలకు సుదీర్ఘ పోరాటానికి ఫలితం దక్కింది. కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికల ముందు మాదిగలకు ఇచ్చిన హామీ అమలు చేసింది. వర్గీకరణ ఉత్తర్వులను జారీ చేసింది.




# బయ్యక్కపేట అడవిలో పెద్దపులి అడుగులు



2 లో..

మూడు రేంజిల అధికారుల బృందం పులికోసం గాలింపు

మళ్లెక్కడ ఎవరిపై దాడిచేస్తుందో ఆందోళన

పెద్దపులిని ఏమి అనవద్దని గొత్తికోయలకు సూచనలు

అటవిశాఖ అదికారులకు కంటి మీద కునుకు లేదు



# జనగామ జిల్లాలో ఘోర రోడ్డు ప్రమాదం

2లో..



**అక్కడికక్కడే ముగ్గురు దుర్మరణం**

**మరో ముగ్గురికి తీవ్రగాయాలు**

ప్రభాతవార్త ప్రతినిధి, జనగామ : జనగామ జిల్లా స్టేషన్‌ఘన్‌పూర్ మండలం రాఘవాపూర్ గ్రామ శివారులో జాతీయ రహదారిపై కారు వెనుకనుంచి లారీని ఢీకొన్న ఘోర రోడ్డు ప్రమాద సంఘటనలో ముగ్గురు అక్కడికక్కడే దుర్మరణం చెందగా మరో ముగ్గురు తీవ్రంగా గాయపడిన సంఘటన సోమవారం నెలకొంది. కాగా, మృతులు హైదరాబాద్ గాజుల రామారంగా గుర్తించారు. సంఘటనకు సంబంధించి పోలీసులు తెలిపిన వివరాల మేరకు ఇలా ఉన్నాయి... హన్మకొండ వైపునుంచి హైదరాబాద్ వైపుకు వెళ్లుతున్న కారు స్టేషన్‌ఘన్‌పూర్ మండలం రాఘవాపూర్ శివారులో జాతీయ రహదారిపై వేగంగా లారీని వెనుకవైపు ఢీకొన్న సంఘటనలో..

# ఫలించిన పోరాటం

మొదటిపేజీ తరువాయి

ఇందుకు సంబంధించి జీవో మొదటి కాపీని ఎస్సీ వర్గీకరణ మంత్రివర్గ ఉప సంఘం చైర్మన్ ఉత్తమ్ కుమార్ రెడ్డి, మంత్రులు సోమవారం ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి అందజేశారు. అంబేద్కర్ జయంతి సందర్భంగా జీవో కాపీ ని అందజేసి ఇచ్చిన హామీని నిలుపుకున్నారు. 2026 లో జనగణన గణాంకాలు అందుబాటులోకి వచ్చాక రిజర్వేషన్లు పెంచుతామని స్పష్టం చేశారు. సుప్రీం కోర్టు తీర్పుతో మొదలై గత ఏడాది ఆగస్టు ఒకటి నుంచి ప్రారంభమైన ఎస్సీ వర్గీకరణ ప్రక్రియ ఎట్టకేలకు ఉత్తర్వులు జారీ జీవో కాపీ ముఖ్యమంత్రికి అందజేయడంతో ప్రక్రియ ముగిసింది. మాదిగలు హర్షం వ్యక్తం చేస్తున్నారు. అంబేద్కర్ జయంతి రోజున ఉత్తర్వులు జారీ చేయడం పట్ల హర్షం వ్యక్తం చేస్తున్నారు. తమ సుదీర్ఘ పోరాటానికి ఫలితం దక్కింది అంటున్నారు. ఎస్సీ వర్గీకరణ రాష్ట్రాల పరిధిలోని అంశమని రాష్ట్ర ప్రభుత్వాలే చర్యలు చేపట్టాలని సుప్రీంకోర్టు 2024 ఆగస్టు 1 న తీర్పు వెల్లడించింది. ఈ క్రమంలో స్పందించిన ముఖ్యమంత్రి ఎస్సీ వర్గీకరణ ముందుగా తెలంగాణ రాష్ట్రంలోనే అమలు చేస్తామని శాసనసభలో స్పష్టం చేసిన సంగతి తెలిసిందే. దీంతో ఎస్సీ వర్గీకరణ నిమిత్తం ప్రభుత్వము మంత్రివర్గ ఉప సంఘాన్ని ఏర్పాటు చేసింది. ఉప సంఘం సంబంధిత అధికారులతో పలుసార్లు సమీక్షలు ఏర్పాటు చేసి న్యాయపరమైన చిక్కులు లేకుండా వర్గీకరణ చేపట్టాలంటే ఏకసభ్య కమిషన్ను ఏర్పాటు చేయాలని రాష్ట్ర ప్రభుత్వానికి సూచించింది. ఈ నేపథ్యంలో ప్రభుత్వం జస్టిస్ షమీం అక్తర్ తో ఏక సభ్య కమిషన్ నియమించింది. గత సంవత్సరం నవంబర్ 11న బాధ్యతలు చేపట్టిన కమిషన్ అన్ని వర్గాల నుంచి వినతులు స్వీకరించి ఉమ్మడి జిల్లా కేంద్రాలుగా పలుచోట్ల పర్యటించింది. పూర్తిస్థాయిలో అధ్యయనము చేసిన తర్వాత మంత్రివర్గ ఉప సంఘానికి ఈ సంవత్సరం ఫిబ్రవరి 3న నివేదిక అందజేసింది. ఫిబ్రవరి 4న అసెంబ్లీలో ప్రవేశపెట్టారు. అనంతరం కమిషన్ క్షేత్రస్థాయిలో అభ్యంతరాలు వినతులు స్వీకరించేందుకుగాను మరి కొంత సమయం ఇచ్చింది. ఆ తర్వాత తుది నివేదికను తయారుచేసి ప్రభుత్వానికి సమర్పించారు. నివేదికలోని సిఫారసులకు అనుగుణంగా ప్రభుత్వము ఎస్సీ వర్గీకరణ బిల్లును రూపొందించి మార్చి 18న శాసనసభలో ప్రవేశపెట్టింది. బిల్లుపై చర్చ జరిగింది. విధానసభ, విధాన పరిషత్ లో చర్చలు చేశారు. ఉభయ సభలు ఆ తర్వాత ఆమోదించాయి. బిల్లు ను గవర్నర్ ఆమోదించారు. ఎస్సీ వర్గీకరణ ఉత్తర్వులను ప్రభుత్వము జారీ చేసింది. ఉత్తర్వుల ప్రకారము రాష్ట్రంలో ప్రస్తుత పరిస్థితులకు అనుగుణంగా ఎస్సీలకు 15!! రిజర్వేషన్లు అమలు చేస్తారు. 2026 సంవత్సరంలో జనగణన అనంతరం రిజర్వేషన్లను పెంచనున్నారు. ఎస్సీలలోని 59 ఉప కులాలను మూడు గ్రూపులుగా విభజిస్తూ ముఖ్యమంత్రి కి అందజేసిన జీవో కాపీలో పేర్కొన్నారు. ప్రథమ గ్రూపులో ఒక శాతం రిజర్వేషన్లు ద్వితీయ గ్రూపులో 9!! తృతీయ గ్రూపులో ఐదు శాతం రిజర్వేషన్లు కల్పిస్తారు. ప్రథమ గ్రూపులో సామాజికంగా ఆర్థికంగా విద్యాపరంగా అత్యంత వెనుకబడిన పట్టించుకోనిది 15 కులాలు ఉన్నాయి. ద్వితీయ గ్రూపులో మధ్యస్థంగా లబ్ధి పొందిన వి పరిగణలోకి తీసుకుంటారు. ఇందులో 18 కులాలు ఉన్నాయి. తృతీయ గ్రూపులో మెరుగైన ప్రయోజనము పొందినవి పరిగణలోకి తీసుకుంటారు. ఇందులో 26 కులాలు ఉన్నాయి. ఈ గ్రూపులకు రోస్టర్ పాయింట్ లు కూడా కేటాయించారు. ఉత్తర్వుల్లో విధివిధానాలను రూపొందించారు. జీవో కాపీ ని ముఖ్యమంత్రికి అందజేశారు. ఎస్సీ వర్గీకరణ పై ఏర్పాటైన మంత్రివర్గ ఉప సంఘం చైర్మన్ ఉత్తమ్ కుమార్ రెడ్డి ఆధ్వర్యంలో ఆదివారము హైదరాబాదులో సంఘం సభ్యులు సమావేశమై నిర్ణయం తీసుకున్నారు. ఈ సమావేశంలో మం త్రులు రాజనర్సింహ సీతక్క పొన్నం ప్రభాకర్ ఏకసభ్య కమిషన్ చైర్మన్ జస్టిస్ షమీం తదితరులు పాల్గొన్నారు. వర్గీకరణ అమలు చేస్తున్న మొదటి రాష్ట్రం భారతదేశంలో తెలంగాణ మాత్రమేనని మంత్రివర్గ ఉప సంఘం పేర్కొంది. గత ప్రభుత్వాలు ఎస్సీ వర్గీకరణకు మద్దతు ఇచ్చినప్పటికీ అమలు విషయంలో బిల్లు ఆమోదించే విషయంలో స్పందించలేదు. ఏక సభ్య కమిషన్ 199 పేజీల నివేదికను ప్రభుత్వానికి అందజేసింది. 82 రోజులు కాలంలో ప్రభుత్వానికి కమిషన్ నివేదిక సమర్పించింది. ప్రజల నుంచి వచ్చిన నివేదికలను, విజ్ఞప్తులను స్వీకరించి పరిశీలించింది. తుదకు ఎస్సి ఉప కులాలను మూడు గ్రూపులుగా వర్గీకరించింది. సామాజిక ఆర్థిక విద్య ఉద్యోగాలు రాజకీయాల్లో ప్రాతినిధ్యం ఆధారంగా గ్రూపులుగా నిర్ణయించారు. ఏది ఏమైనప్పటికీ తమ పోరాటానికి ఫలితం దక్కిందని ఎమ్మార్పీఎస్ నాయకులు అంటున్నారు. పలుచోట్ల స్వీట్లు పంపిణీ చేశారు. ప్రభుత్వానికి కృతజ్ఞతలు తెలిపారు. ప్రభుత్వ నిర్ణయం చారిత్రాత్మకము అన్నారు. ప్రజలకు ఇచ్చిన హామీలను అమలు చేసే ప్రభుత్వమని ఏ విషయంలో వెనకడుగు వేసేది లేదని కాంగ్రెస్ పార్టీ శ్రేణులు పేర్కొంటున్నారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, రాష్ట్ర మంత్రులు ఐక్యతతో పనిచేస్తూ సమన్వయంతో ముందుకు సాగుతూ ప్రజలకు ఇచ్చిన హామీలన్నీ క్రమానుగతంగా అమలు చేస్తున్న విషయాన్ని కాంగ్రెస్ పార్టీ శ్రేణులు గుర్తు చేస్తున్నారు. ఎస్సీ వర్గీకరణ జీవో కాపీని విడుదల చేయడం పట్ల మాదిగలు హర్షం వ్యక్తం చేస్తూ ప్రభుత్వానికి ధన్యవాదాలు తెలిపారు.

## జనగామ జిల్లాలో ఘోర రోడ్డు ప్రమాదం





మొదటిపేజీ తరువాయి

ఒకే కుటుంబానికి చెందిన దంపతులు శ్రీను(50), రమణకుమారి(40), తోపాటు అనూష(22) ముగ్గురు అక్కడికక్కడే దుర్మరణం చెందగా, మరో ఇద్దరు భార్యాభర్తలు అనంతలక్ష్మి(65), రాజేశ్వర్‌రావు(70), సత్య అరవింద్(25)ల పరిస్థితి విషమంగా ఉండడంతో చికిత్సనిమిత్తం ఆస్పత్రికి తరలించారు. కాగా, మృతులు హైదరాబాద్ గాజుల రామారంలో ఉంటున్నారని గుర్తించగా, వీరందరూ కూడా ఆంధ్రప్రదేశ్‌లోని అమలాపురానికి చెందిన వారని, వీరు కాళేశ్వరంలో దర్శనం చేసుకుని తిరుగు ప్రయాణంలో హైదరాబాద్ గాజుల రామారంకు వెళ్లుతుండగా సంఘటన నెలకొన్నట్లు తెలిపారు. సంఘటనలో కారుముందుభాగం పూర్తిగా దెబ్బతింది. సంఘటన స్థలానికి డీసీపీ రాజమహేంద్రనాయక్‌తోపాటు ఇతర పోలీసు అధికారులు చేరుకుని క్షతగాత్రులు ముగ్గురిని చికిత్స నిమిత్తం ఆస్పత్రికి తరలించారు. మృతదేహాలను ఆస్పత్రికి తరలించి ట్రాఫిక్ ఇబ్బందులు నెలకొనకుండా ప్రమాదానికి గురైన కారును సంఘటన స్థలం నుంచి తొలగించి ట్రాఫిక్ పునరుద్దరించారు. సంఘటనపై పోలీసులు కేసునమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నట్లు తెలిపారు.

## అంబేద్కర్ స్ఫూర్తితో సకల అసమానతల నిర్మూలనకు పోరాటం చేయాలి

### హనుమకొండ బార్ అసోసియేషన్ అధ్యక్షులు పులి సత్యనారాయణ

ఏప్రిల్ 14, ప్రభాతవార్త హన్మకొండ టౌన్ :

వరంగల్ జిల్లా కోర్టులో ఘనంగా అంబేద్కర్ 134 వ జయంతి ఉత్సవాలు జరిగాయి.ఒకే మానవుడు ఒకే విలువ అనే లక్ష్యంతో అంబేద్కర్ ప్రతి ఒక్కరికీ ఓటు హక్కు కల్పించినప్పటికీ దేశానికి స్వాతంత్రం వచ్చి 75 ఏండ్లు దాటినా మానవులందరికి ఒకే విలువ రాలేదని హనుమకొండ బార్ అసోసియేషన్ అధ్యక్షులు పులి సత్యనారాయణ అన్నారు. డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ 134 వ జయంతి సందర్భంగా సోమవారం హనుమకొండ జిల్లా కేంద్రం అదాలత్ లో హనుమకొండ, వరంగల్ జిల్లా బార్ అసోసియేషన్ లు సమష్టిగా నిర్వహించిన కార్యక్రమంలో ఆయన పాల్గొని మాట్లాడారు. భారతదేశంలో పుట్టుకతోనే అసమానతలు, వివక్ష మొదలవుతుందని, పుట్టుకతోనే విలువ నిర్ణయించబడుతుందని అన్నారు. ఈ దేశం ఎవరి చేత నిర్మించబడిందో వారినే నిరాకరిస్తూ నిర్మూలిస్తున్నారని, అంబేద్కర్ స్ఫూర్తితో సకల అసమానతల నిర్మూలనకు పోరాటం చేయాలని పిలుపునిచ్చారు. మహాత్మా జ్యోతిరావు పూలే, కాన్సీరామ్, జగ్జీవన్ రాం, అంబేద్కర్ లాంటి మేధావులను కన్నా ఏప్రిల్ మాసాన్ని ఆదర్శంగా తీసుకొని మహనీయుల పోరాటాలను అధ్యయనం చేసి సమసమాజ నిర్మాణానికి కృషి చేయాలని విజ్ఞప్తి చేశారు. తరాలను నుండి ఆధిపత్యం కొనసాగిస్తున్న కొన్ని కులాలు కొద్ది మంది బహుజన ప్రజలను పావులుగా వాడుకొని మనల్ని అణచివేస్తున్న క్రమాన్ని అవగతం చేసుకొని విముక్తి సాధించాలని అన్నారు. స్వాతంత్ర పోరాటంతో పాటు తెలంగాణ పోరాటంలో దళిత బహుజన కవులు, కళాకారులు ఎంతో స్ఫూర్తితో చైతన్యం కలిగించారని, అదే స్ఫూర్తితో బహుజన సమాజ విముక్తి కోసం పోరు చేయాలని పిలుపునిచ్చారు. జయంతి సదస్సుకు అధ్యక్షత వహించిన వరంగల్ బార్ అసోసియేషన్ అధ్యక్షులు వలస సుధీర్ మాట్లాడుతూ అసమానతలకు కారణమైన వర్ణ వ్యవస్థ నిర్మూలించి సాంఘిక న్యాయం కోసం బౌద్ధ ధర్మాన్ని ఆచరించి ఆధునిక భారతదేశంలో సాంఘిక విప్లవం కోసం జీవితాన్ని త్యాగం చేసిన గొప్ప మానవమూర్తి మానవ జాతికే వైజయంతి అని అన్నారు. కార్యక్రమానికి జాయింట్ సెక్రటరీ అంబేద్కర్ వందన సమర్పణ తెలుపగా ఈ కార్యక్రమంలో మాజీ బార్ అసోసియేషన్ అధ్యక్షులు మాతంగి రమేష్ బాబు, గుడిమల్ల రవికుమార్, సీనియర్ న్యాయవాదులు కొండబత్తుల రమేష్ బాబు, వేణుగోపాల్, శ్రీ రాఘవరావు, వద్దిరాజు వెంకటేశ్వరరావు, మంగినపల్లి సదాశివుడు, నాగేంద్రచారి, నర్సింగరావు, బండి మొగిలి, కూనూరు రంజిత్ గౌడ్, వేముల రమేష్, రవి, సాయిని నరేందర్, డాక్టర్ జిలకర శ్రీనివాస్, కొంగర పూర్ణచందర్, సుందర్ రామ్ లు పాల్గొని మాట్లాడారు. రెండు జిల్లా కమిటీల ప్రధాన కార్యదర్శులు రమాకాంత్, కొత్త రవి, మహిళా జాయింట్ సెక్రటరీలు నాగేంద్ర, శశిరేఖ, కోశాధికారులు సిరిమల్ల అరుణ, చింత సాంబశివరావు, స్పోర్ట్స్ సెక్రటరీలు మల్లేష్, శివప్రసాద్, లైబ్రరీ సెక్రటరీలు వెంకటేష్, శ్రీధర్, ఉపాధ్యక్షులు జైపాల్, కార్యవర్గ సభ్యులు కామేశ్వరపు రాజేశ్వర్ రావు, సురబోయిన శ్రీనివాస్, సురేష్, ఆశీర్వాదం, ఇందిరా వేదవతి, నిర్మలా జ్యోతి, అరుణ, స్వాతి, కమలాకర్, నిఖిల్, శివకుమార్, సునీల్, జె రవి, మధు రాజు, మహేందర్, మేఘునాథ్ తదితరులు హాజరయ్యారు.

## బయ్యక్కపేట అడవిలో పెద్దపులి అడుగులు

తాడ్వాయి, ప్రభాతవార్త :

పెద్దపులి అందరినిహడలెత్తిస్తుంది. ములుగు జిల్లాలోని తాడ్వాయి మండలం బయ్యక్కపేటలో సంచరిస్తుందని తెలియడంతో చుట్టుపక్కల సమీప గ్రామాల ప్రజలు భయందోళన చెందుతున్నారు. అటవీశాఖ అధికారులు గుంపులు, గుంపులుగా కనిపించడం చూసినవాళ్లంతా భయంతో జంకుతున్నారు. అటవీశాఖ అధికారులు తెలిపారు. ఉన్నట్టుండి అకస్మాత్తుగ బయ్యక్కపేట అడవుల్లోకి రావడం ఆవుల గుంపుపై పంజావిసిరింది. తాజాగా ఇదే అడవిలో పాగావేసినట్టు వాట్టివాగులో సంచరిస్తుందని ఫారెస్టు అధికారులు తెలిపారు. వాగులోతిరగడాన్ని అడుగులను గుర్తించినట్లు తెలిపారు, మొదటిరోజు జరిగినసంఘటన నుంచే గొత్తికోయగిరిజనులు ఇంకాతేరుకోలేదని ఆ గూడెం గిరిజనులు భయందోళనలో ఉన్నట్లు తెలిపారు. ఇదిలా ఉండగ ఉన్నతాదికారుల ఆదేశాలమేరకు పెద్ద ఎత్తున కదిలివెల్లారు. తాడ్వాయి వైల్డులేఫ్ ,మేడారం రేంజి, పస్రారేంజి అధికారులు, డివిజన్ అదికారులు బయ్యక్కపేట సమీపంలోని ముసలమ్మపెంటలో గాలింపు చేసి అడుగులను గుర్తించి నిర్దారణకొచ్చారు. పెద్దపులి సంచారంపై నిఘపెట్టారు. తాజాగ బయ్యక్కపేటలోని వట్టివాగులో తిరుగుతున్నట్లు అధికారులు ఆ వాగులో అడుగులను గుర్తించారు రోజుకో ఏరియా అడవిలో తిరుగుతూ ఫారెస్టు అదికారులకు కంటిమీదకునుకు లేకుండాచేస్తుంది. నణుకుపుట్టిస్తుంది.

### ఆవుమృతియజమానికిపరిహారం ఇస్తాం..

పెద్దపులిదాడిలో ఆవుమృతిచెందిన యజమానికి అటవీశాఖ పరిహారం



చెల్లిస్తుందని మేడారం వైల్డులేఫ్ రేంజర్ ఎల్లయ్యతెలిపారు. సోమవారం పెద్దపులి దాడివిషయం పై ప్రభాతవార్త,వివరణ కోరింది. నిజమే ఆవుమృతికి నష్టపరిహారం చెల్లించాలని తెలిపారు, పై అధికారుల ఆదేశం మేరకు దబ్బులు ఇస్తామని అన్నారు. పెద్దపులి దాడిలో గాయపడినా, మృతిచెందిన బాదితులకు నష్టం ఇవ్వడం జరుగుతుందన్నారు. గొత్తికోయ గూడెం వాల్లకు ఈ విషయం తెలిపినట్టు చెప్పారు. మళ్లీపెద్దపులి కనిపిస్తె సమాచారం చెప్పాలని ముసలమ్మ పెంట గొత్తె గూడెంను అధికారులు సందర్శించి చెప్పామన్నారు.

### వట్టివాగులో పెద్దపులి..

బయ్యక్కపేటలోని వట్టివాగులో ఉన్నట్లు అడుగులను గుర్తించినట్లు మేడారం రేంజర్ ఎల్లయ్య ప్రభాతవార్తకు తెలిపారు. పెద్దపులికి ఆహారం,నీల్లులేక అలమటిస్తుంది. ఇవి లభించే అడవికి పోతుంది. అది ఇక్కడ కావచ్చు వేరెజిల్లా కావచ్చును అన్నారు .బయ్యక్కపేట అడవిలో సంచరిస్తున్న క్రమంలో మేము అప్రమత్తంగా ఉండిజాగ్రత్తలు తీసుకున్నట్లు ఎఫ్ ఆర్ ఓ తెలిపారు. వట్టివాగును ఆదివారం సందర్శించి మూడుటీమ్ ల బృందం వెతికినట్లు తెలిపారు. వాగులో పెద్దపులి తిష్టవేసినట్లు అడుగులు చూశామని అన్నారు ఎటువైపున పోతుందో గమనించి చర్యలు చేపట్టడం, ఆ ఏరియా గ్రామాల ప్రజలను ఆవులను దాడికిపాల్పడకుండా అప్రమత్తం చేస్తున్నట్లు తెలిపారు.

### మేడారం పరిసరగ్రామాలు ప్రజలను అలర్ట్ చేసినట్లు తెలిపారు.

### అటవిశాఖకు కంటిమీద కునుకు ఉండటంలేదు..

పెద్దపులి సంచారంతో ఫారెస్టు అధికారులకు కంటిమీకునుకు లేకుండా ఉపుతుందని అటవిశాఖ అధికారులు అంటున్నారు. బయ్యక్కపేటలో ఆవుల గుంపుపై దాడిచేసింది.ఈవిషయం తెలవగానే మూడురేంజిల అదికారులు వెల్లిరోజంతా అడవిపట్టుకుని తిరిగి అవస్థపడినట్లు తెలిపారు. పెద్దపులి పోయిందనుకుంటె పోలేదు బయ్యక్కపేటలోని వట్టివాగులో సంచరిస్తుంది. రెండోవరోజు వెల్లి వాగంతా వెతకగా అడుగులు ఉన్నాయన్నారు. మళ్లీమంగళవారం వెల్లాలని తెలిపారు.పస్రా,మేడారం, తాడ్వాయి రేంజిల అదికారులు, సిబ్బంది అడవుల్లో గాలింపు చేపట్టినట్లు తెలిపారు.



# వరంగల్ లో అంబరాన్ని అంటిన బాబా సాహెబ్ అంబేద్కర్ జయంతి వేడుకలు

**ఊరూ, వాడల్లో మారు మ్రోగిన జై భీమ్, అంబేద్కర్ నామస్మరణం**

**జిల్లా వ్యాప్తంగా శాంతి యాత్రలు ర్యాలీలు నిర్వహించిన అంబేద్కరిస్టులు**

**నీలిరంగు మయమైన ఓరుగల్లు మహానగరం.**

**అంబేద్కర్ కన్న కలలు సహకారం చేయాలి: డిఆర్ఓ వరంగల్ కలెక్టరేట్**

ఏప్రిల్ 14 ప్రభాతవార్త :
వరంగల్ జిల్లా వ్యాప్తంగా అన్ని గ్రామాల్లో భారత రాజ్యాంగ నిర్మాత భారతరత్న బాబాసాహెబ్ అంబేద్కర్ 134వ జయంతి వేడుకలు సోమవారం అంబరాన్ని అంటాయి. ప్రభుత్వ ప్రైవేటు కార్యాలయాల్లో అంబేద్కర్ చిత్రపటానికి పూలమాలలు వేసి ఘన నివాళులర్పించారు. వరంగల్ నగరం తోపాటు జిల్లాలోని అన్ని మండల కేంద్రాల్లోనూ, అన్ని గ్రామాల్లో అంబేద్కర్ యువజన సంఘాలు కుల వివేక వ్యతిరేక పోరాట సమితి మాదిగ రిజర్వేషన్ పోరాట సమితి మొదలగు ప్రజా సంఘాల ఆధ్వర్యంలో అంబేద్కర్ విగ్రహాల వద్దకు ప్రజలు భారీగా తరలివచ్చి పూలమాలలు వేసి ఘన నివాళులర్పించారు. పండ్లు స్వీట్లు పంపిణీ చేసుకుని సంబరాలు జరుపుకున్నారు. మహిళల హక్కుల కోసం ప్రత్యేక చట్టాలను రూపొందించడమే కాకుండా అంటరానితనం కుల నిర్మూలన, బహుజన రాజ్యాధికారం కోసం చేసిన పోరాటాలను పలువురు ప్రముఖులు కొనియాడారు. అంబేద్కర్ జయంతిని పురస్కరించుకొని నగరంతో పాటు ఊరు వాడల్లో నీలిరంగుల జెండాలతో శాంతియాత్రలు పాదయాత్ర నిర్వహించి జై భీమ్ జై అంబేద్కర్ నినాదంతో అంబేద్కర్ నామస్మరణంతో ఊరువాడ మారుమ్రోగింది. యువత అంబేద్కర్ కలలు సహకారం చేయాలిజిల్లా రెవెన్యూ అధికారి విజయలక్ష్మి వరంగల్ కలెక్టరేట్ ఏప్రిల్ 14 ప్రభాతవార్త :భారతరత్న డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ 134వ జయంతి ఉత్సవాలను కెఎంసి ఆడిటోరియంలో జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద ఆదేశాల మేరకు సోమవారం డిఎస్డివో భాగ్య లక్ష్మి అధ్యక్షతన ప్రజా సంఘాల నాయకులు అంబేద్కరిస్టులు ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి వరంగల్ జిల్లా రెవెన్యూ అధికారి (డిఆర్ఓ) విజయలక్ష్మి ముఖ్యఅతిథిగా పాల్గొని మాట్లాడారు. ముందుగా డిఆర్డిఓ కౌసల్యాదేవి, జెడ్పీ సీఈవో రామ్ రెడ్డి తోపాటు ప్రజాసంఘాల ముఖ్య నేతలతో కలిసి జ్యోతి ప్రజ్వలన చేసి అంబేద్కర్ చిత్రపటానికి పూలమాలలు సమర్పించి, తరాల ఎల్లయ్య రవీందర్లు బుద్ధ బంధన ప్రార్థన తో ఈ కార్యక్రమాన్ని ప్రారంభించడం జరిగింది. అనంతరం డిఆర్వో విజయ లక్ష్మి మట్లాడుతూ బాబాసాహెబ్ డాక్టర్ బిఆర్ అంబేద్కర్ ఈ దేశానికి చూపిన దారి ఒక శాశ్వతమైన మార్గదర్శకత్వం. ఆయన దారిలో నడిచిన ప్రతి ఒక్కరు సమానత్వం, స్వాతంత్రం, సమాజ హితం అనే విలువలతో నడవాల్సిన అవసరం ఉంది. అంబేద్కర్ కేవలం రాజ్యాంగ నిర్మాత మాత్రమే కాదు, ఆయన ఓ సంఘ సంస్కర్త, శ్రమ జీవుల రక్షకుడు, జ్ఞాన దీప్తి కలిగిన మార్గదర్శి అన్నారు. డి ఆర్ డి ఓ కంసల్యాదేవి మాట్లాడుతూ కౌసల్యాదేవి మట్లాడుతూ"డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ గారు మనకు ఒక గొప్ప ప్రజాస్వామ్య వ్యవస్థను అందించారు. నేడు విద్య, ఉద్యోగం, స్వేచ్ఛ ఇవన్నీ మనకు ఆయన వల్లే లభించాయని తెలిపారు. మనం ఆయన ఆశయాలను కొనసాగించాల్సిన బాధ్యత ఈ తరం మీద ఉందని అన్నారు. విద్యతోనే సమ సమాజ స్థాపన సాధ్యమవుతుందని, ఓటు అనే వజ్రాయుధంతోనే బహుజన రాజ్యాధికారం ఏర్పడుతుందని మహనీయుడు భారత రాజ్యాంగ నిర్మాత భారతరత్న బాబాసాహెబ్ అంబేద్కర్ కలలు కన్నారని అన్నారు. మహనీయుని ఆశయ సాధన కోసం ప్రతి ఒక్కరు కృషి చేయాలని సూచించారు. అంబేద్కర్ జీవిత చరిత్రను భారత రాజ్యాంగం ప్రతి ఒక్కరూ తప్పనిసరిగా చదవడమే కాకుండా ఊరు వాడల్లో ప్రచారం నిర్వహించాలని అందుకు యువత నడుం బిగించాలని పిలుపునిచ్చారు. ఈ సందర్భంగా డిఎస్డివో భాగ్య లక్ష్మి మట్లాడుతూ కులాంతర వివాహాల ప్రోత్సాహకం కింద నాలుగు జంటలకు ప్రభుత్వం ఒక్కొక్కరికి 2 లక్షల 50 వేల చొప్పున మంజూరైన చెక్కులను పంపిణీ చేశారు. జిల్లావ్యాప్తంగా 13 గంటలకు 32 లక్షల 50 వేల రూపాయలు మంజూరైనట్లు ఆమె తెలిపారు. ఐద్వా నాయకురాలు రత్నమాల మాట్లాడుతూ ఈ దేశానికి అందించిన సేవలు అమూల్యమైనవే. ఆయన న్యాయశాస్త్రంలో గొప్ప పండితుడు, రాజ్యాంగ నిర్మాతగా మాత్రమే కాకుండా, నిస్సహాయుల కోసం పోరాడిన మహానాయకుడు. ఈ సందర్భంగా మండల పరిశరాములు మాట్లాడు మన హక్కులు మనమే సాధించుకుందాం!బాబాసాహెబ్ ఆశయాలే మన ప్రేర! అని వారు అన్నారు. ఈ సందర్భంగా వివిధ కుల సంఘాల నాయకులు పాల్గొని సమానత్వం, స్వాతంత్రం, బంధుత్వం అనే మూడు మూల సూత్రాలను భారత రాజ్యాంగానికి వంతెనలుగా ఏర్పాటు చేశారు.ఇవాళ మనం ఆయన జయంతి వేడుకలు జరుపుకుంటున్నప్పుడు, మనం కేవలం ఆయన ఘనతగా ఒక వేడుక జరుపుకోవడం కాదు, వారి ఆశలను ముందుకు తీసుకు వెళ్ళాలి అన్నారు. ఈ కార్యక్రమంలో జెడ్పి సిఇఓ రామ్ రెడ్డి, ఎస్సీ కార్పొరేషన్ ఎడి సురేష్, డిఆర్డిఎ ఎ పి డి రేణుకా దేవి పరమాత్మ సరిత గోలి కొమురయ్య వివిధ శాఖల అధికారులు ఉద్యోగులు మహనీయుల జయంతి ఉత్సవాల జిల్లా కమిటీ చైర్మన్ బిర్రు మహేందర్, ఆరూరి కుమార్ ఎమ్మార్పీఎస్ సంఘ నాయకుడు, బాబురావు మాల మహానాడు జాతీయ నాయకుడు, తరాల సందీప్ అంబేద్కర్ యువజన సంఘం నాయకుడు, టి ఎల్లయ్య అంబేద్కర్ యువజన సంఘం నాయకుడు, నా మిండ్ల చిన్న స్వామి ఎమ్మార్పీఎస్ నాయకుడు, కే మోహన్ ఎమ్మార్పీఎస్ నాయకుడు కందిక విజయ్ కుమార్ గోలి సుధాకర్ బొమ్మల అంబేద్కర్ అంబేద్కర్ యువజన సంఘ నాయకులు, గడ్డం శోభారాణి, శనిగరపు రాజేందర్, లాడెల శంకర్ చుక్క ప్రశాంత్ , సుధాకర్ బొట్ల నరేష్, మాసాని గోపాల్, అంజయ్య, సిహెచ్ సోమయ్య, వాసం సాంబయ్య ,జన్ను రాములు, జన్ను నరసయ్య, భూక్య హుస్సేన్,కదకట్ల రాజశేఖర్ వివిధశాఖల జిల్లా అధికారులు, అంబేద్కర్ అభిమానులు విద్యార్థులు పెద్ద సంఖ్యలో పాల్గొని ఈ కార్యక్రమాన్ని విజయ వంతం చేశారు.



## వేగవంతం గా నిర్మాణ పనులను పూర్తి చేయాలి

**వరంగల్ నగర మేయర్ గుండు సుధారాణి 28 వ డివిజన్ లో కొనసాగుతున్న అభివృద్ధి పనుల పరిశీలన...**

**డ్రైనేజీ లలో పూడిక తీత పనులను చేపట్టాలని అధికారులకు ఆదేశం**

వరంగల్ బ్యూరో, ప్రభాత వార్త
వేగవంతం గా నిర్మాణ పనులను పూర్తి చేయాలని నగర మేయర్ శ్రీమతి గుండు సుధారాణి అధికారులను ఆదేశించారు. సోమవారం బల్దియా పరిధి 28 వ డివిజన్ రామన్నపేటలో కొనసాగుతున్న అభివృద్ధి పనులతో పాటు డ్రైనేజీ ల స్థితిగతులను మేయర్ క్షేత్ర స్థాయి లో పరిశీలించి సమర్థవంతం గా చేపట్టుటకు తగు సూచనలు చేశారు. ఈ సందర్భం గా మేయర్ మాట్లాడుతూ ముఖ్యమంత్రి హామీ నిధులు (సీఎంఎ)నిధులతో నిర్మిస్తున్న సీసీ రోడ్డు డ్రైనేజీ పనులను మేయర్ క్షేత్రస్థాయిలో పరిశీలించి అధికారులకు తగు సూచనలు చేస్తూ 28 వ డివిజన్ పరిధి లో గల రామన్నపేట ప్రాంతంలో మిగిలి ఉన్న ఇతర డ్రైనేజీ నిర్మిత పనులను యుద్ధ ప్రాతిపదికన పూర్తి చేయాలని ఇంజనీరింగ్ అధికారులు ఎప్పటికప్పుడు.కాంట్రాక్టర్ లకు తగు సూచనలు చేస్తూ వేగవంతంగా నిర్మాణ పనులను పూర్తిచేసేలా చూడాలని రానున్న వర్షాకాలాన్ని దృష్టి లో ఉంచుకొని.ఇప్పటినుండి ప్రధాన అంతర్గత నాలా లలోపేరుకు పోయిన సిల్ట్ ను తొలగించేలా చూడాలని నాలాల్లో చెత్త వేస్తే జరిమానాలు విధించాలని రాజు స్వీట్ హౌస్ నుండి లోపలి గల్లి వరకు డ్రైనేజీ విస్తరణకు ఇంజనీరింగ్ అధికారులు ప్రతిపాదనలు సిద్ధం చేయాలని మేయర్ అన్నారు. ఈ కార్యక్రమంలో సి ఎం హెచ్ ఓ డా.రాజా రెడ్డి ఏం హెచ్ ఓ డా.రాజేష్ ఏ ఈ మోజమిల్ తదితరులు పాల్గొన్నారు.



## ప్రమాదవశాత్తు వ్యక్తి మృతి

నెక్కొండ, ఏప్రిల్ 14, ప్రభాతవార్త
ప్రమాదవశాత్తు వ్యక్తి మృతిచెందిన సంఘటన మండలంలోని వెంకటాపురం గ్రామంలో సోమవారం చోటు చేసుకుంది. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం రాళ్లబండి పెద్ద రాజయ్య(56) అనే వ్యక్తి ఆదివారం సాయంత్రం ఐదు గంటల సమయంలో తన వ్యవసాయ భూమి వద్దకు వెళుతున్న క్రమంలో కొత్తపెల్లి వీరారావు వ్యవసాయ బావి ప్రక్క నుండి వెళ్తుండగా ప్రమాదవశాత్తు కాలుజారి ఆ బావిలో పడిపోయి చనిపోయాడని సోమవారం సాయంత్రం 4గంటల సమయంలో బావిలో ఉన్న మృతదేహాన్ని వెలికి తీయడం జరిగిందని మృతుడి కుమారుడు రాళ్లబండి శివకుమార్ ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ఐ మహేందర్ తెలిపారు.




## విద్యుత్ ఉచ్చులకు ఎలుగుబంటి మృతి..!

మహాముత్తారం, ఏప్రిల్ 14, ప్రభాతవార్త
జయశంకర్ భూపాలపల్లి జిల్లా మహాముత్తారం మండలంలోని యత్నారం అటవీ సమీపంలో వేటగాళ్లు అమర్చిన విద్యుత్ ఉచ్చులకు



ఎలుగుబంటి మృతి చెందిన సంఘటన చోటుచేసుకుంది. ఓవైపు అటవీ, పోలీసు అధికారులు వేటగాళ్లకు ఎన్ని రకాలుగా కౌన్సిలింగ్ నిర్వహించిన కానీ వారి వైఖరిలో మార్పు రాకపోవడంతో అనేక మూగ జీవులు వేటగాళ్ల అమర్చిన ఉచ్చులకు బలైపోతున్నాయనే దానికి ఇదొక నిదర్శనం. అటవీ శాఖ అధికారులు వణ్యప్రాణుల సంరక్షణ కోసం గట్టి చర్యలు చేపట్టి ఎలుగుబంటి మృతికి సంబంధించిన వేటగాళ్లను కనిపెట్టి వారికి శిక్షపడే విధంగా చర్యలు చేపట్టాలని జంతు ప్రేమికులు, పలువురు కోరుతున్నారు.

## ఆర్టీసీ డ్రైవర్ వల్ల జరిగే ప్రమాదాలు చాలా తక్కువ

**ఆర్టీసీ వరంగల్ రీజినల్ మేనేజర్ డి. విజయభాను**

ఏప్రిల్ 14, ప్రభాతవార్త హన్మకొండ టౌన్ :
ఆర్టీసీ డ్రైవర్ల వల్ల జరిగే ప్రమాదాలు చాలా తక్కువ అని ఆర్టీసీ వరంగల్ రీజినల్ మేనేజర్ డి. విజయ భాను అన్నారు. స్థానిక ప్రభాతవార్త తో మాట్లాడుతూ ఇటీవల కాలంలో ఒక దినపత్రికలో ప్రగతి తప్పుతున్న చక్రం అని వచ్చిన వార్త లో వాస్తవం లేదని అన్నారు. దినపత్రికలో వచ్చిన వార్తల్లో అత్యధిక ప్రమాదాలు ఆర్టీసి డ్రైవర్ల వల్ల జరు గుతున్నాయని, పని ఒత్తిడి కారణంగానే అధిక ప్రమాదం జరుగుతు న్నాయని వచ్చిన వార్తను ఆయన ఖండించారు. పనివత్తిడి ఎక్కువ గా ఏమి లేదని అన్నారు. వాస్తవంగా2225 మధ్య జరిగిన ప్రమాదాల్లో అత్యధిక శాతం ఎదుటివారి తప్పిదం వల్లే జరిగాయని, ఆర్టీసీ డ్రైవర్ల వల్ల అతి తక్కువ ప్రమాదాలు జరిగాయని అన్నారు. ఎటువంటి ప్రమాదాలు జరగకుండా వారికి ప్రతి డిపోలో సేఫ్టీ వార్డెన్ ను, హెల్త్ వాలంటీర్లను, ఒక డిఎ ని, మొత్తం డిపో కి నలుగురు చొప్పున వరంగల్ రీజియన్ లో ఉన్న 9 డిపోలలో 36 మంది నీ ప్రత్యేకంగా నియమించామని అన్నారు. వారు డ్రైవర్ యొక్క ఆరోగ్య పరిస్థితి తెలుసుకొని వారికి ఎప్పటికప్పుడు ఆరోగ్యపరంగా ఏమైనా ఇబ్బందులు ఉంటే మెడికల్ ట్రీట్మెంట్ ఇప్పించడం, అలాగే డ్రైవింగ్ లో ప్రమాదం జరగకుండా మెలకువలు నేర్పడం తదితర అంశాలపై వారికి తర్ఫీదు ఇస్తున్నామని అన్నారు. మెడికల్ పరంగా ఆర్టిసి డ్రైవర్ లకు సంస్థ మేనేజింగ్ డైరెక్టర్ వి.సజ్జనార్ ఆదేశాల ప్రకారం రెండు సార్లు గ్రాండ్ హెల్త్ ఛాలెంజ్ ప్రోగ్రాం పెట్టి వారికి అన్ని టెస్ట్ లు చేయించామని టెస్టులలో వారికి పాజిటివ్ గా వచ్చిన దానిని బట్టి హన్మకొండ డిస్పెన్సరీ డాక్టర్ ల సలహా మేరకు తార్నాక హాస్పిటల్ కి పంపించి మంచి ట్రీట్మెంట్ ఇప్పించమని అన్నారు. కాబట్టి జరిగే ప్రమాదాల్లో ఆర్టీసీ డ్రైవర్ తప్పిదాలు అతి కొద్దిగ మాత్రమే ఉన్నాయని అన్నారు. ఒక పత్రికలో వచ్చిన విధంగా ఎక్కువ ప్రమాదాలు ఆర్టీసీ డ్రైవర్ల వల్ల జరగలేదని అయితే 2024 25, సంవత్సరాలకి జరిగిన ప్రమాదాల్లో 39 మంది చనిపోయారని, చనిపోయిన వారిలో 32 మంది వారి తప్పిదాలతోనే ప్రమాదాలు జరిగాయని అన్నారు. కానీ కోర్టు వారు మానవతా దృక్పథంతో వారికి కాంపౌన్సేషన్ ఇయ్యాలని ఆర్డర్ ఇవ్వడంతో కోర్టు తీర్పును గౌరవిస్తూ వారికి అధిక మొత్తంలో కాంపౌన్సేషన్ ఇవ్వడంజరిగిందని అన్నారు. 202223, 2324, 2425 సంవత్సరాలలో ఇచ్చిన కాంపౌన్సేషన్ ఆయా సంవత్సరాల్లో ప్రమాదంలో చనిపోయిన వారి కాంపౌన్సేషన్ కాదని, గత ఐదారు సంవత్సరాల క్రితం జరిగిన యాక్సిడెంట్ లో చనిపోయిన వారికి సంబంధించి వచ్చిన కోర్టు తీర్పు ఆధారంగా కాంపౌన్సేషన్ చెల్లించామని, అంతేకానీ 22 25 సంవత్సరాలు మధ్య జరిగిన యాక్సిడెంట్ లకు సంబంధించిన కాంపౌన్సేషన్ కాదని అన్నారు. పత్రిక విలేకరులు సరైన సమాచారం సేకరించి వార్త రాస్తే బాగుండేదని అన్నారు. ఏది ఏమైనా ఆర్టీసీ డ్రైవర్ల వల్ల జరిగే ప్రమాదాలు చాలా తక్కువ అని ప్రభాతవార్తకు తెలియజేశారు.



## కాటారం వార్త

# విద్యార్థులు చదువుతో పాటు అన్ని రంగాల్లో రాణించాలి

**-ఆదర్శ విద్యా సంస్థల అధినేత జనగామ కరుణాకర్ రావు**

**-ఆదర్శలో అలరించిన వార్షికోత్సవ వేడుకలు**

*కాటారం, ఏప్రిల్ 14, ప్రభాతవార్త*





కాటారం మండలకేంద్రంలోని ఆదర్శ హై స్కూల్ లో ఆదివారం రాత్రి నిర్వహించిన 36వ వార్షికోత్సవ వేడుకలు అలరించాయి. విద్యార్థుల సాంస్కృతిక ప్రదర్శనలు ఆకట్టుకున్నాయి. విద్యార్థులకు ప్రీ స్కూల్ గ్రాడ్యుయేషన్ సర్టిఫికెట్లను, మెడల్స్ ను తల్లిదండ్రుల సమక్షంలో అందజేశారు. యూకేజీ విద్యార్థులు ప్రీస్కూల్ విద్యను పూర్తి చేసుకున్న సందర్భంగా నిర్వహించిన గ్రాడ్యుయేషన్ డే వేడుకలు అలరించాయి. ఈ సందర్భంగా ఆదర్శ విద్యా సంస్థల అధినేత జనగామ కరుణాకర్ రావు మాట్లాడుతూ.. విద్యార్థులు చదువుతో పాటు అన్ని రంగాల్లో రాణించాలని పిలుపునిచ్చారు. గత 35 ఏళ్లుగా గ్రామీణ ప్రాంతంలో ఉత్తమ విద్యనందిస్తూ ఎంతో మంది విద్యార్థులను దేశ విదేశాల్లో ఉన్నత స్థాయిలో నిలపడం జరిగిందన్నారు. ఆదర్శ హైస్కూల్ కరస్పాండెంట్ జనగామ కార్తీక్ రావు, ప్రిన్సిపాల్ కృషిత, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## అంబేద్కర్ జయంతి వేడుకలు

*కాళేశ్వరం,ఏప్రిల్ 14, ప్రభాతవార్త*



మహాదేవపూర్ మండలం అన్నారం ఎమ్మార్పీఎస్ యువకుల ఆధ్వర్యంలో డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ 134 జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు అంబేద్కర్ విగ్రహానికి పూలమాలవేసి జై భీమ్ నినాదాలు చేస్తూ మిఠాయిలు పంచిపెట్టారు అనంతరం ఎమ్మార్పీఎస్ నాయకులు మాట్లాడుతూ బడుగు బలహీన వర్గాల ఆశాజ్యోతి రాజ్యాంగ రచయిత డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ ఆశయాలను కొనసాగిస్తూ వారి అడుగుజాడల్లో ప్రతి ఒక్కరు నడవాలని అన్నారు పంచిక మహేష్, భోగి దేవరాజు, మంచినీళ్ల ప్రభాకర్, మాజీ ఎంపిటిసి మంచినీళ్ల దుర్గయ్య, మంచినీళ్ల నరేష్, చకినారపు విష్ణు, కారోబార్ రవీందర్, తదితరులు పాల్గొన్నారు.

## భారత రాజ్యాంగాన్ని రక్షించుకుందాం

**డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ జయంతి వేడుకలలో దండు రమేష్**

*మల్హార్ రావు, ఏప్రిల్ 14, ప్రభాతవార్త*



ప్రపంచ జ్ఞాని,భారత రాజ్యాంగ నిర్మాత, భారత రత్న డా.బాబా సాహెబ్ అంబెడ్కర్134 వ జయంతి సంధర్భంగా జయశంకర్ జిల్లా కేంద్రంలో అంబెడ్కర్ విగ్రహానికి జిల్లా కాంగ్రెస్ దళిత విభాగం చైర్మన్ దండు రమేష్ పూల మాల వేసి ఘన నివాళి అర్పిం చారు.ఈ సంధర్భంగా దండు రమేష్ సభను ఉద్దేశించి మాట్లాడుతూ డా.బీ ఆర్ అంబెడ్కర్ ఏ ఒక్క సామాజిక వర్గానికి సంబంధించిన వారు కాదని వారు అందరి వారని అన్నారు.ఈ రోజు భారత దేశంలో ప్రజాస్వామ్యం పరిఢవిల్లుతుంది అంటే దానికి కారణం అంబెడ్కర్ రాసిన రాజ్యాంగం దేశానికి వారిచే రాజ్యాంగాన్ని రాయించిన కాంగ్రెస్ పార్టీ కారణం అని అన్నారు. నేడు తెలంగాణ రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం డా.బాబా సాహెబ్ అంబెడ్కర్ ఆలోచన విధానం ప్రకారం వారు కళలు కన్న సామాజిక న్యాయం కోసం బిసి లకు 42 శాతం రిజర్వేషన్లకు చట్ట బద్ధత కల్పిస్తూ, అలాగే ఎస్.సి వర్గీకరణ కు కూడా రాష్ట్రంలో చట్టబద్ధత కల్పిస్తూ తెలంగాణ శాసనసభలో తీర్మానించడం జరిగిందని తెలిపారు అలాంటి రాజ్యాంగం నేడు దేశంలో మతతత్వ పార్టీ అయిన బిజెపి పాలనలో కనుమరుగు అయ్యే ప్రమాదం ఉందని,రాజ్యాంగం ను మార్చే కుట్ర జరుగుతోందని,అలాగే రాజ్యాంగం రాసిన డా.బి.ఆర్ అంబెడ్కర్ ను నిండు లోకసభలో దేశ హోమ్ మంత్రి అమిత్ షా అవమానించారని వారు గుర్తు చేశారు,భారత జాతిపితమహాత్మాగాంధీ హత్య చేసిన నాథురాం గాడ్సే ను హీరో అంటున్న బిజెపి పార్టీ తీరు చూస్తుంటేఆర్.ఎస్.ఎస్.భజరంగ్ దళ్ తో కలిసి బిజెపి పార్టీలౌకికవాద ,ప్రజాస్వామ్య, గణతంత్ర రాజ్యాంగాన్ని మార్చి పంచ వర్ణ వ్యవస్థను కలిగిన మనుధర్మ శాస్త్రన్ని భారత దేశానికి రాజ్యాంగంగా తెచ్చే ప్రమాదం ఉందని వారు ఆందోళన వ్యక్తం చేశారు.భారత దేశంలో ఉన్నమేధావులు, విద్యార్థులు,బుద్ధిజీవులు,ప్రజలారా ఆలోచన చేయండి, అందుకే బిజెపి పార్టీ విషయం లో చాలా జాగ్రతగావ్యవహరించాలని పిలుపునిచ్చారు.

## మృతునికి కుటుంబానికి పరామర్శ

**-ఆర్థిక సహాయం అందజేసిన తోట జనార్ధన్**

*కాటారం, ఏప్రిల్ 14, ప్రభాతవార్త*



కాటారం గ్రామపంచాయతీ పరిధిలోని కాటారం డబుల్ బెడ్ రూమ్ ఎస్టీ వాడలో పస్తం ఉప్పలయ్య దశదిన కార్యక్రమంలో కాటారం మాజీ ఎంపిటీసీ తోట జనార్ధన్ పాల్గొని వారి కుటుంబాన్ని ఓదార్చి వారికి నగదు రూపేనా ఆర్థిక సాయం అందజేసినట్లు సోమవారం తెలిపారు. మృతుని కుటుంబానికి అండగా ఉంటామని, అధైర్యపడొద్దని భరోసా కల్పించారు. దుర్గారావు, స్థానిక ప్రజలు తదితరులు ఉన్నారు.

## బడుగు బలహీన వర్గాల ఆశాజ్యోతి అంబేద్కర్

**-అంబేద్కర్ యువజన సంఘం అధ్యక్షులు రామగిరి రాజు**

**-మహముత్తారంలో ఘనంగా అంబేద్కర్ జయంతి వేడుకలు**

*మహముత్తారం, ఏప్రిల్ 14, ప్రభాతవార్త*



మహాముత్తారం మండల కేంద్రంలో బడుగు బలహీన వర్గాల ఆశాజ్యోతి, దళితుల ఆరాధ్య దైవం భారత రాజ్యాంగం నిర్మాత డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ 134వ జయంతిని పురస్కరిం చుకొని సోమవారం ఆల్ ఇండియా అంబేద్కర్ సంఘం ఆధ్వర్యంలో అంబేద్కం విగ్రహనికి పూలమాలవేసి ఘనంగా నివాళులు అర్పించడం జరిగిందని ఆల్ ఇండియా అంబేద్కర్ సంఘం మండల అధ్యక్షులు రామగిరి రాజు తెలిపారు. అదేవిధంగా మహముత్తారం తహశీల్దార్ కార్యాలయంలో తహశీల్దార్ దండు శ్రీనివాస్ ఆధ్వర్యంలో జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మండల వర్కింగ్ ప్రెసిడెంట్ గంధం రాజు, మండల కమిటీ నాయకులు పంగ సురేష్, పులియాల రాంబాబు, పంగ సురేందర్, రేణికుంట్ల సంతోష్, పులియాల సురేష్, వావిళ్ళ మధుకర్, రామిళ్ల సురేష్ తదితరులు పాల్గొన్నారు.

## నేడు విద్యుత్ సరఫరాలో అంతరాయం

*కాళేశ్వరం, ఏప్రిల్ 14, ప్రభాతవార్త*

కాళేశ్వరం సబ్‌స్టేషన్ పరిధిలోని 11కేవీ లైన్ మరమ్మతుల దృష్ట్యా నేడు ఉదయం 8గంటల నుండి మధ్యాహ్నం 1గంట వరకు విద్యుత్ అంతరాయం వాటిల్లుతుందని మహదేవపూర్ విద్యుత్ శాఖ సోమవారం ప్రకటనలో పేర్కొంది. కావున సంబంధిత విద్యుత్ వినియోగదారులు విద్యుత్ సిబ్బందికి సహకరించాలని కోరారు.

## అణగారిన వర్గాల కోసం పోరాడిన దార్శనికుడు అంబేద్కర్

**-కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు అక్బర్‌ఖాన్**

**-కాంగ్రెస్ ఆధ్వర్యంలో ఘనంగా అంబేద్కర్ జయంతి వేడుకలు**

*మహదేవపూర్, ఏప్రిల్ 14, ప్రభాతవార్త*



మహాదే వపూర్ మండల కేంద్రంలోని కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు అక్బర్ ఖాన్, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు కోట రాజబాబు, బ్లాక్ కాంగ్రెస్ మైనార్టీ అధ్యక్షులు అశ్రర్ ఖురేషి, కటకం అశోక్, మండల ప్రధాన కార్యదర్శి శంకరయ్య, సీనియర్ కాంగ్రెస్ నాయకులు వామన్ రావు, కోట సమ్మయ్య, మోతే సాంబయ్య, యూత్ కాంగ్రెస్ నాయకులు రాజేష్, దాగం సంతోష్ మరియు కాంగ్రెస్ పార్టీ నాయకులు డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ చిత్రపటానికి పూలమాలవేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా పలువురు నాయకులు మాట్లాడుతూ...అణగారిన వర్గాల సంక్షేమం కోసం అంబేద్కర్ చేసిన కృషిని మరువలేనిదని అన్నారు. దీర్ఘదృష్టితో దేశ భవిష్యత్తును ఊహించి, దార్శనికతతో రాజ్యాంగాన్ని రూపొందించి భావి తరాలకు స్ఫూర్తిగా నిలిచారని కొనియాడారు. అంబేద్కర్ ఆశయాలను సాకారం చేయడానికి అందరూ కృషి చేయాలని పిలుపునిచ్చారు.ఆయన స్ఫూర్తితో ప్రజా ప్రభుత్వం ఎస్సీ,ఎస్టీ,బీసీ,మైనారిటీ వర్గాల అభ్యున్నతికి కట్టుబడి పనిచేస్తోందని. ఎస్సీ వర్గీకరణ, బీసీ రిజర్వేషన్ల పెంపు వంటి కీలక నిర్ణయాలతో సంక్షేమ పథకాలను అమలు చేస్తున్నామని వెల్లడించారు. అణగారిన వర్గాల కోసం జీవితకాలం పోరాడిన దార్శనికుడు అని కొనియాడారు. ఈ కార్యక్రమంలో ప్రజాప్రతినిధులు, మండల, పట్టణ కాంగ్రెస్, యూత్ కాంగ్రెస్, ఎస్సీ సెల్ బిసి సెల్, మైనార్టీ సెల్, మహిళా కాంగ్రెస్, ఎన్ఎస్‌యుఐ, వివిధ అనుబంధ సంఘాల నాయకులు, కాంగ్రెస్ పార్టీ అభిమానులు పాల్గొన్నారు.

## జార్జిరెడ్డి విప్లవ స్ఫూర్తితో యువత ఉద్యమాలలోకి రావాలి

**-యువైఎఫ్ఐ రాష్ట్ర అధ్యక్షులు అక్కల బాపు యాదవ్**

**-కాటారంలో ఘనంగా జార్జిరెడ్డి వర్ధంతి వేడుకలు**

*కాటారం, ఏప్రిల్ 14, ప్రభాతవార్త*



కాటరం మండలకేంద్రంలో జార్జి రెడ్డి (ఉస్మానియా యూనివర్సిటీ విద్యార్థి నాయకుడు) వర్ధంతిని భారత ఐక్య యువజన సమాఖ్య(యువైఎఫ్ఐ) రాష్ట్ర అధ్యక్షులు అక్కల బాపు యాదవ్ జార్జిరెడ్డి చిత్రపటంకు పూల దండలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా అక్కల బాపు యాదవ్ మాట్లాడుతూ..దేశంలో యువత మాదక ద్రవ్యాలకు అలవాటు పడి తమ విలువైన జీవితాలను కోల్పోతున్నారని అన్నారు. మరో వైపు దేశంలో నిరుద్యోగం చేస్తూ ముందుకు వెళుతుందని అన్నారు. యువైఎఫ్ఐ నాయకులు మంతెన టోని, కల్వల సమ్మయ్య, కళ్లెం రమేష్ ,రవీందర్ పాల్గొన్నారు.

## అంబేద్కర్ కి భారతరత్న ఇచ్చి గౌరవించింది బిజెపి పార్టీ...

### జిల్లా బిజెపి అధ్యక్షుడు సంతోష్ రెడ్డి

ప్రభాతవార్త సుబేదారి:

బాబాసాహెబ్ డా.బి.ఆర్ అంబేద్కర్ గారిని అన్నివిధాల అవమానించిన ఘనత కాంగ్రెస్ పార్టీది అయితే వారిని గౌరవించింది బిజెపి పార్టీ అని ..బీజేపీ హనుమకొండ జిల్లా అధ్యక్షులు శ్రీ కొలను సంతోష్ రెడ్డి .. అన్నారు.అంబేద్కర్ జయంతి ఉత్సవాల్లో భాగంగా ఈరోజు బిజెపి హనుమకొండ జిల్లా అధ్యక్షులు కొలను సంతోష్ రెడ్డి గారి ఆధ్వర్యంలో హనుమకొండ హంటర్ రోడ్ దీన్ దయాళ్ నగర్ లోని బిజెపి జిల్లా కార్యాలయం నుండి అంబేద్కర్ విగ్రహం వరకు జరిగిన బైక్ ర్యాలీ నిర్వహించి అనంతరం అంబేద్కర్ విగ్రహాన్ని శుద్ధి చేసి పూలమాల వేసి నాయకులు అర్పించారు. ఈ కార్యక్రమానికి ..బిజెపి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి గుజ్జుల ప్రేమేందర్ రెడ్డి గారు ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా కొలను సంతోష్ రెడ్డి గారు మాట్లాడుతు అంబెద్కర్ గారిని అవమానించిన కాంగ్రెస్కాంగ్రెస్ రాజ్యాంగ విరుద్ధమైన పనులకు నిరసనగా అంబేద్కర్ రాజీనామా చేస్తే అంబేద్కర్ లేకపోతే మంత్రివర్గానికి వచ్చే నష్టమేమి లేదనీ నెహ్రూ అన్నారు. ఈరోజు అంబేద్కర్ గారిని రాజకీయం కోసం వాడుకుంటున్న కాంగ్రెస్ పార్టీ ఆనాడు అంబేద్కర్ గారిని కక్షపూరితంగా ఓడించి, పార్లమెంట్ లోకి రానివ్వకుండా చేసిన విషయం ఎవరు మరువలేదు అని, కాంగ్రెస్ నాయకులు అంబేద్కర్ గారిని కేవలం రాజకీయంగా వాడుకుంటున్నారు అని, అంబేద్కర్ గారి ఫోటోని నిరసన కార్యక్రమాలకు, ఫోటోషూట్ల కోసం వాడుకుంటూ వారిని కాంగ్రెస్ నాయకులు అవమానిస్తున్నరు అని, కాంగ్రెస్ ఎప్పుడూ బాబా సాహెబ్‌ను అవమానిస్తు వారికి ఖిభారతరత్నఖి రావడానికి కూడా కాంగ్రెస్ అనుమతించలేదు అని కేవలం ఒక కుటుంబాన్ని మాత్రమే ఖిభారతరత్నఖికు అర్హులుగా పరిగణించి నెహ్రూ కుటుంబం తమ మూడు తరాలకి భారత రత్నాలు ఇచ్చుకున్నారు కానీ.. బీఆర్ అంబేద్కర్ గారికి భారత రత్న ఇవ్వాలని ఏనాడూ ఆలోచించలేదు అని, అంబేద్కర్ గారికి భారతరత్న బిజెపి పార్టీ ప్రభుత్వం హయంలో ఇచ్చామని ఈరోజు అంబేద్కర్ గారిని గౌరవించింది ప్రధాని నరేంద్ర మోదీ గారు అని స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో బిజెపి అంబేడ్కర్ జయతి ఉత్సవాల జిల్లా కన్వీనర్ సంద్ర మధు, నాయకులు మాలోతు నాను నాయక్, నర్మెట్ట శ్రీనివాస్ గౌడ్, ఎండీ చాంద్ పాషా, రఘుపతి, గాంధసిరి శ్రీకాంత్, ఆడెపు రాజు, తిరుపతి రెడ్డి, మహేష్, శివ, దివ్య, నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు



## అంబేద్కర్ స్ఫూర్తిని కొనసాగిద్దాం

### మాజీ ప్రభుత్వ చీఫ్ విప్, దాస్యం వినయ భాస్కర్

ఏప్రిల్ 14, ప్రభాతవార్త హనుమకొండ టౌన్ :

అంబేద్కర్ స్ఫూర్తి ని కొనసాగిద్దామని, అంబేద్కర్ ఆశయాలను సాధిద్దామని మాజీ ప్రభుత్వ చీఫ్ విప్, మాజీ పశ్చిమ శాసనసభ్యులు దాస్యం వినయ్ భాస్కర్ అన్నారు. బాలసముద్రంలోని బిఆర్ఎస్ పార్టీ కార్యాలయంలో అంబేద్కర్ గారి చిత్రపటానికి పూలమాలవేసి నివాళుల ర్పించారు. అనంతరం అంబేద్కర్ సర్కిల్ లోని అంబేద్కర్ విగ్రహానికి పూలమాలవేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ భారత రాజ్యాంగ నిర్మాత, బడుగు బలహీన వర్గాల స్ఫూర్తి ప్రదాత డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ అని కొనియాడారు.అంబేద్కర్ స్ఫూర్తిని కొనసాగించాల్సిన అవసరం ఉందని అన్నారు. అణగారిన వర్గాలకు అండగా నిలిచిన మహోన్నత వ్యక్తి అని తెలిపారు. అంబేద్కర్ జయంతి వర్ధంతులను నిర్వహించడంతోపాటు వారి ఖ్యాతిని తెలిసేలా వారోత్సవాలు మాస ఉత్సవాలు వార్షికోత్సవాలు నిర్వహించుకోవాలని తెలిపారు. తెలంగాణ ప్రత్యేక రాష్ట్ర ఏర్పాటుకు కారకుడు డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ అని అన్నారు. సాధారణంగా అంబేద్కర్ పేరును గ్రామానికి వీధికో ఏర్పాటు చేసుకుంటారని, కానీ కెసిఆర్ నాయకత్వంలోని ప్రభుత్వం సచివాలయాన్ని, 125 అడుగుల విగ్రహాన్ని ఏర్పాటు చేసిన విషయాన్ని గుర్తు చేశారు. అంబేద్కర్ వారసులుగా ఆయన స్ఫూర్తిని ముందుకు తీసుకెళ్దాం అని అన్నారు. బడుగు బలహీన వర్గాల అభివృద్ధి కోసం పాటుపడిన మహనీయుడు అంబేద్కర్, ఆయన స్ఫూర్తితో సమాజాభివృద్ధికి కృషి చేస్తానని అన్నారు.



## అంబేద్కర్ ఆశయ సాధనకై రాష్ట్ర ప్రభుత్వం అడుగులు.

### ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు.

శాయంపేట ఏప్రిల్ 14 (ప్రభాతవార్త)

డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ ఆశయ సాధన కోసం రాష్ట్ర ప్రభుత్వం అడుగులు వేస్తుందని భూపాలపల్లి ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు అన్నారు.మండల కేంద్రంలో డా,, బి.ఆర్ అంబేద్కర్ 134వ జయంతి వేడుకను మండల కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో నిర్వహించారు.సోమవారం ఈ కార్యక్రమానికి ఎమ్మెల్యే గండ్ర హాజరై అంబేద్కర్ విగ్రహానికి పూలమాల వేసి ఘనంగా నివాళులర్పించారు.అనంతరం అంబేద్కర్ సెంటర్ నుండి రైతు వేదిక వరకు పాదయాత్ర చేశారు.ఈ మేరకు ఎమ్మెల్యే మాట్లాడుతూ అంబేద్కర్ ఆశయ సాధన కోసం రాష్ట్ర ప్రభుత్వం అడుగులు వేస్తుందన్నారు.ఇందులో భాగంగానే ఎస్సీ వర్గీకరణతో మూడు దశాబ్దాల పోరాట ఆకాంక్షలు నెరచేర్చినట్లు తెలిపారు. యంగ్ ఇండియా ఇంటర్నేషనల్ ఇంటిగ్రేటెడ్ స్కూళ్లతో నాణ్యమైన విద్య అందిస్తున్నట్లు వెల్లడించారు. రైతులకు, రైతు కూలీలకు ఎకరాకు రూ.12 వేల ఆర్థిక భరోసా,సన్నబియ్యం,ఇందిరమ్మ ఇళ్లు, భూ భారతికి శ్రీకారం చుట్టడం ఆ మహనీయుడికి ఘన నివాళి అని ఎమ్మెల్యే అన్నారు.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు చల్లా చక్రపాణి, దుబాసి కృష్ణమూర్తి, చిందం రవి,రేణుకుంట్ల సదయ్య,దూదిపాల బుచ్చిరెడ్డి,మారపెల్లి రవీందర్, కట్టయ్య పార్టీ కార్యకర్తలు,ఎమ్మార్పీస్ నాయకులు పాల్గొన్నారు.



## భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ అందరివాడు...

### వరంగల్ ఎంపీ కడియం కావ్య

### ఘ్యనంగా డాక్టర్ బీ ఆర్ అంబేద్కర్ జయంతి ఉత్సవం

ప్రభాత వార్తా సుబేదారి:

భారత రాజ్యాంగ నిర్మాత బాబాసాహెబ్ డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ ఒక వర్గానికి మాత్రమే చెందిన వారు కాదని బిఆర్ అంబేద్కర్ అందరివాడు అని వరంగల్ ఎంపీ డాక్టర్ కడియం కావ్య అన్నారు. సోమవారం భారత రాజ్యాంగ నిర్మాత, భారత రత్న బాబా సాహెబ్ డాక్టర్ బీఆర్ అంబేద్కర్ 134వ జయంతి ఉత్సవం సందర్భంగా హనుమకొండ లోని అంబేద్కర్ విగ్రహానికి వరంగల్ ఎంపీ డాక్టర్ కడియం కావ్య, నగర మేయర్ గుండు సుధారాణి, రాష్ట్ర ఫైనాన్స్ కమిషన్ ఛైర్మన్ సిరిసిల్ల రాజయ్య, వరంగల్ పశ్చిమ, స్టేషన్ ఘనపూర్, పరకాల, వర్ధన్నపేట ఎమ్మెల్యేలు నాయిని రాజేందర్ రెడ్డి, కడియం శ్రీహరి, రేవూరి ప్రకాష్ రెడ్డి, కెఆర్ నాగరాజు, రాష్ట్ర హజ్ కమిటీ ఛైర్మన్ ఖుస్రూ పాషా, మాజీ మేయర్ ఎర్రబెల్లి స్వర్ణ, హనుమకొండ జిల్లా కలెక్టర్ ప్రావీణ్య, గ్రేటర్ వరంగల్ మున్సిపల్ కార్పొరేషన్ కమిషనర్ అశ్విని తానాజీ వాకడే, జిల్లా అదనపు కలెక్టర్ వెంకట్ రెడ్డి, జిల్లా షెడ్యూల్డ్ కులముల అభివృద్ధి శాఖ అధికారి శ్రీలత, ఇతర అధికారులు పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా కడియం కావ్య మాట్లాడుతూ డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ రచించిన రాజ్యాంగం ఆధారంగానే తమకు ఎంపీ, ఎమ్మెల్యేలుగా ఈ అవకాశాలు లభించాయని అన్నారు. రాజ్యాంగం ద్వారా దేశంలోని పౌరులందరికీ ఓటు హక్కు కల్పించిన ఘనత డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ దేనని పేర్కొన్నారు.



రాజ్యాంగంలో హక్కులు, బాధ్యతలతో పాటు సామాజికంగా ఆర్థికంగా సమ సమాజం నిర్మించాలని ఆకాంక్షి ంచారని అన్నారు. భారతదేశం అద్భుతంగా అభివృద్ధి సాధించాలని కాంక్షి ంచి రాజ్యాంగం ద్వారా గొప్ప సందేశాన్ని ఇచ్చారని పేర్కొన్నారు. రాజ్యాంగం గొప్పతనాన్ని, డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ ఆలోచన విధానాన్ని గ్రామాల్లోని చివరి ఇంటి వరకూ కి తీసుకెళ్తున్నట్లు తెలిపారు. భారత రాజ్యాంగ నిర్మాతగా డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ సమాజానికి గొప్ప సందేశానిచ్చారని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో దళిత, ప్రజాసంఘాల నాయకులు, ప్రజలు, అధికారులు




## అంబేద్కర్ గొప్ప సామాజిక సంస్కరణ వేత్త.

### ఎమ్మెల్యే రాజేందర్ రెడ్డి

ప్రభాతవార్త సుబేదారి:

డాక్టర్ బిఆర్ అంబేద్కర్ గారి 134 వ జయంతి ఉత్సవాల సందర్భంగా ఈ రోజు షెడ్యూల్డ్ కులముల అభివృద్ధి శాఖా, హన్మకొండ జిల్లా ఆధ్వర్యంలో అంబేద్కర్ భవన్ లో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో వరంగల్ పశ్చిమ శాసన సభ్యులు శ్రీ నాయిని రాజేందర్ రెడ్డి గారు పాల్గొని దళిత ప్రభుత్వేతర సంస్థ అధ్యక్షులు, గిర్జన మరియు వెనుకబడిన తరగతుల మరియు నాయకులతో కలిసి జ్యోతిప్రజ్వలనం చేసి కార్యక్రమా న్నిప్రారంభించారు.ఈ సందర్భంగా నాయిని రాజేందర్ రెడ్డి మాట్లాడుతూ .. భారత రాజ్యాంగ నిర్మాత మరియు గొప్ప సామాజిక సంస్కర్త డాక్టర్ భీమ్‌రావ్ రామ్‌జీ అంబేద్కర్ జయంతిని పురస్కరించుకుని ప్రతి సంవత్సరం ఏప్రిల్ 14న అంబేద్కర్ జయంతిని జరుపుకుంటారు. 2025లో, 1891 ఏప్రిల్ 14న జన్మించిన డాక్టర్ అంబేద్కర్ 134వ జయంతిని మనం జరుపుకుంటాము. సోమవారం రోజు కేవలం ఆయన జీవిత వేడుక మాత్రమే కాదు, సమానత్వం , న్యాయం , విద్య మరియు అణగారిన వర్గాల సాధికారత కోసం ఆయన చేసిన కృషిని గుర్తుచేస్తుంది . భారతదేశం అంతటా పాఠశాలలు మరియు కళాశాలలు ప్రత్యేక ప్రసంగాలు, వ్యాస పోటీలు మరియు సాంస్కృతిక కార్యక్రమాలను నిర్వహిస్తారు. నేటికీ, మనం ఆయన ప్రభావాన్ని ప్రతిచోటా చూస్తున్నాము. ఆయన పేరు మీద ఉన్న పథకాల కింద చాలా మంది విద్యార్థులు స్కాలర్‌షిప్‌లను పొందుతారు. దాదాపు ప్రతి పట్టణం మరియు నగరంలో డాక్టర్ అంబేద్కర్ విగ్రహాలు ఉన్నాయి. భారతీయ నాణేలు మరియు స్టాంపులపై కూడా ఆయన ముఖం ఉంది. ఇవి కేవలం చిహ్నాలు మాత్రమే కాదు ఆయన దేనికోసం నిలబడ్డారో అవి మనకు గుర్తు చేస్తాయి అని అన్నారు.ఈ కార్యక్రమంలో ఫైనాన్సు కమీషన్ ఛైర్మన్ సిరిసిల్ల రాజయ్య, తేజావత్ బెల్లయ్య నాయక్,, మంద కుమార్ మాదిగా, బైరబోయిన జయాకర్, ఈ.వి. శ్రీనివాస్ రావు, దళిత ప్రభుత్వేతర సంస్థ అధ్యక్షులు, గిర్జన మరియు వెనుకబడిన తరగతుల మరియు నాయకులు మరియు తదితరులు పాల్గొన్నారు.



# ఘనంగా అంబేద్కర్ జయంతి వేడుక

.రామచంద్రాపురంలో ఆదివాసీ నవనిర్మాణ సేన ఆధ్వర్యంలో అంబరాన్నంటిన సంబరాలు..
అణగారిన వర్గాల ఆశా జ్యోతి అంబేద్కర్...
పోరాడితేనే హక్కులు అమలు అవుతాయి...
ఏ ఎన్ ఎస్ రాష్ట్ర అధ్యక్షులు కొర్స నర్సింహామూర్తి...



**ములుగు జిల్లా బ్యూరో,ప్రభాత వార్త** ఈ దేశ చరిత్ర గురించి మాట్లాడుకోవలసి వస్తే అంబేద్కర్ పుట్టుక ముందు పుట్టిన తర్వాత అని మాట్లాడు కోవాల్సి వస్తుందని ఆదివాసీ నవనిర్మాణ సేన రాష్ట్ర అధ్యక్షులు కొర్స నర్సింహమూర్తి పేర్కొన్నారు. సమాజంలో వేళ్లనుకు పోయిన సాంఘిక దురాచారాలు, అసమానతలు, అంటరాని తనం వంటి సమస్యలను ప్రారద్రోలిన వైతాళీకుడు అంబేద్కర్ అన్నారు. వెంకటాపురం మండలం లోని రామ చంద్రాపురం గ్రామం లో డాక్టర్ బాబా సాహెబ్ అంబేద్కర్ 134వ జయంతి వేడుక మంగళవారం మండల అధ్యక్షులు ముర్రం రాజేష్ అధ్యక్షతన జరిపినారు. మతత్వ శక్తుల చేతుల్లో రాజ్యాంగం బందీ అయిందని ఆందోళన వ్యక్తం చేసారు . దేశ ప్రజల రక్షణ కోసం వచ్చిన రాజ్యాంగానికి అధికార స్వార్థ శక్తుల కారణంగా రక్షణ కరువైందని ఆదివాసీ నవనిర్మాణ సేన రాష్ట్ర అధ్యక్షులు కొర్స నర్సింహా మూర్తి ఆరోపించారు. రాజ్యాంగ మౌలిక స్వరూప అంశాలైన ఫెడరలిజం, లౌకికవాదం, పార్లమెంటరీ ప్రజా స్వామ్యం, న్యాయశాఖ స్వతంత్రత మొదలైన వాటిని కాపాడుకోవాలనే చర్చ దేశంలో విస్తృత స్థాయిలో జరుగాలని పిలుపునిచ్చారు . గవర్నర్ల అధికారాలు, వక్ఫ్ చట్టం, జమిలి ఎన్నికలు. డీలిమిటేషన్ మొదలైన అంశాలపై కూడా కూడా అనేక అభిప్రాయాలు వ్యక్త మోతున్నాయి అని అన్నారు . దీనికి కారణం కేంద్రంలో అధికారంలో ఉన్న బీజేపీ ప్రభుత్వం అని నర్సింహ మూర్తి వ్యాఖ్యానించారు.జాతీయ విద్యా విధానం తెచ్చి మత తత్వాన్ని విద్యార్థులకు బోధిస్తున్నట్లు తెలిపారు. ఎన్నికల కమిషన్, న్యాయవ్యవస్థ ల పైన తీవ్ర స్థాయిలో ఆధిపత్యం కేంద్రం కొనసాగిస్తోందని అన్నారు. డి లిమిటెషన్ పేరుతో దక్షిణాది రాష్ట్రాలకు అన్యాయం చేసేందుకు కుట్రలు చేస్తోందని వివరించారు. ఆ సంఘ రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ వి ఎన్ రాజు మాట్లాడుతూ 1973లో భారత సుప్రీంకోర్టు కేశవనంద భారతి వర్సస్ స్టేట్ ఆఫ్ కేరళ కేసులో చారిత్రాత్మకమైన తీర్పు చెప్పింది అని తెలిపారు . రాజ్యాంగ మౌలిక స్వరూపాన్ని మార్పు చేసే అధికారం పార్లమెంట్ కు లేదని చెప్పిందని అన్నారు . మౌలిక స్వరూప లక్షణాలుగా ఫెడరలిజం లౌకికవాదం, ప్రజాస్వామ్యం, న్యాయశాఖ స్వతంత్రత మొదలగు వాటిని తెలిపింది అన్నారు .గత పదేళ్లగా నరేంద్ర మోడీ ప్రభుత్వం రాజ్యాంగ మౌలిక స్వరూపాన్ని దెబ్బ తీయటానికి అనేక కుతంత్రాలు చేస్తోందని విమర్శించారు. ముఖ్య అతిథి చెన్నం గోపి మాట్లాడుతూ రాజ్యాంగంలోని ఒకటవ నిబంధన భారతదేశాన్ని ఖియూనియన్ ఆఫ్ స్టేట్స్ ఖి గా పేర్కొన్నది అని ఆయన తెలియజేసారు . కేంద్రంతో పాటు రాష్ట్రాలు ప్రాధాన్యత కలిగి ఉండాలని చెప్పిం దన్నారు . రాజ్యాంగం ఏడవ షెడ్యూల్ కేంద్ర జాబితా, రాష్ట్ర జాబితా, ఉమ్మడి జాబితాలుగా అధికారాలను కేంద్ర, రాష్ట్రాల మధ్య విభరించింది అని గోపి అన్నారు.. కేంద్రం గత పదేళ్లగా రాష్ట్రాల అధికారాలను తన గుప్పిట్లోకి తీసుకున్నదని, జీఎస్టి ద్వారా రాష్ట్రాల ఆర్థిక వనరులు కేంద్రం చేతుల్లోకి వెళ్లాయి అన్నారు. జీఎస్టి వలన రాష్ట్రాలు రూ. 3 లక్షల కోట్లు నష్టపోయి ఆర్థిక సంఘాలు చేసే సిఫార్సులను కేంద్రం తన ఇష్టానుసారంగా అమలు చేస్తున్నది అని మండిపడ్డారు . రాష్ట్ర జాబితాలోగల వ్యవసాయంపై కేంద్రం చట్టాలు చేయడం ఫెడరలిజానికి పూర్తి విరుద్ధం అన్నారు.వక్ఫు బోర్డు లను రద్దు చేయడం లాంటి ఘటనలు చోటు చేసుకోవడం రాజ్యాంగానికి పొంచి ఉన్న ప్రమాదం అన్నారు.మండల ఉపాధ్యక్షులు కుంజ మహేష్, ముర్రం రామలక్ష్మి కృ, సాలం చిలకమ్మ, వాసం రజిని, నాయోమి, రాజకుమారి, కొర్స శ్యామల, వీరస్వామి, శోభన్, రామకృష్ణ తదితరులు పాల్గొన్నారు..

# ములుగు వార్త

## నాటు సారా(గుడుంబా) తయారుచేసి, విక్రయిస్తే కఠిన చర్యలు తప్పవు.

జిల్లా ఎస్పీ డాక్టర్ శబరీష్.పి ఐపిఎస్



**ములుగు జిల్లా క్రైమ్,ప్రభాత వార్త** ప్రజల ప్రాణాలకు హాని కలిగించే నాటు సారా(గుడుంబా)ను తయారు చేసి, విక్రయిస్తే వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని జిల్లా ఎస్పీ డా.శబరీష్.పి ఐపిఎస్ గారు ఒక ప్రకటనలో తెలిపారు. ములుగు జిల్లాలో 2024 జనవరి నుండి డిసెంబర్ వరకు నాటు సారా (గుడుంబా) తయారుచేసిన, సరఫరా చేసిన, మరియు విక్రయించే వారి పైన 184 కేసులు నమోదు చేశామని ప్రకటనలో వెల్లడించారు., 3023 లీటర్ల నాటుసారా(గుడుంబా) స్వాధీనం చేసుకున్నామని, అట్టి కేసులలో 216 మందిని అరెస్టు చేశామని తెలియజేశారు. అలాగే 2025 జనవరి నుండి ఏప్రిల్ 10 వరకు వరకు నాటు సారా(గుడుంబా) తయారుచేసిన, సరఫరా చేసిన, మరియు విక్రయించే వారి పైన 62 కేసులు నమోదు చేశామని పేర్కొన్నారు. 1426 లీటర్ల నాటు సారా(గుడుంబా) ను స్వాధీనం చేసుకున్నామన్నారు.అట్టి కేసులలో 62 మందిని అరెస్టు చేశామని తెలియజేశారు. ఎవరైనా అక్రమంగా నాటు సారా(గుడుంబా)ను తయారుచేసిన, సరఫరా చేసినా, విక్రయించినా వారిపైన చట్టపరంగా కఠినమైన చర్యలు తీసుకుంటామని తెలియజేశారు. ప్రజలు నాటు సారా (గుడుంబా) పట్ల అప్రమత్తత కలిగి ఉండాలని సూచించారు. నాటు సారా (గుడుంబా)తాగి ప్రజలు తమ ఆరోగ్యాన్ని పాడు చేసుకోవద్దని, ప్రాణాల మీదకు తెచ్చుకోవద్దు అని ఈ సందర్భంగా జిల్లా ఎస్పీ డా.శబరీష్.పి ఐపిఎస్ గారు తెలియజేశారు. ఎవరైనా ఇటువంటి నేరాలకు పాల్పడితే వెంటనే పోలీస్ శాఖకు తెలియజేయాలని సూచించారు.

## భారత రాజ్యాంగ నిర్మాత డా. బి.ఆర్ అంబేద్కర్ కి ఆదివాసీల ఘన నివాళి


రాజ్యాంగ స్ఫూర్తితో ..
షెడ్యూల్ ప్రాంత ఉద్యోగ జీవోల కోసం పోరాటం చేద్దాము
తుడుందెబ్బ రాష్ట్ర అధ్యక్షులు డా.అరుణ్ కుమార్
ఆదివాసీ విద్యార్థి సంఘం రాష్ట్ర అధ్యక్షుడు కొప్పుల రవి



**ములుగు జిల్లా క్రైమ్,ప్రభాత వార్త:** ఏటూరు నాగారం మండల కేంద్రంలోని బస్టాండ్ ప్రాంగణంలో ఉన్న భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ గారి 134 వ జయంతి కార్యక్రమాన్ని ఆదివాసి విద్యార్థి సంఘం(ఏ ఎస్ యూ) తుడుం దెబ్బ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించడం జరిగింది .ముందుగా అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళి అర్పించడం జరిగింది. అనంతరం తుడుదెబ రాష్ట్ర అధ్యక్షులు డా.అరుణ్ కుమార్ ఆదివాసి విద్యార్థి సంఘం రాష్ట్ర అధ్యక్షులు కొప్పుల రవి మాట్లాడారు .తెలంగాణ రాష్ట్రంలో ఆదివాసీల మనుగడ ఐటీడీఏ ల పరిస్థితి షెడ్యూల్ ఏరియాలో ఉద్యోగాల పరిస్థితి అధ్వానంగా మారిందన్నారు. ఆదివాసీల అస్తిత్వం కోసం డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ గారు అందించిన రాజ్యాంగ స్ఫూర్తితో ఉద్యమాలకు సిద్ధం కావాలని ఆదివాసి జాతికి పిలుపునిచ్చారు .18 వ శతాబ్దం నుండి బిరస ముండా కొమరం భీమ్ లాంటి యోధులు బ్రిటిష్ నిజాం ప్రభుత్వాలపై జల జంగిల్ జమీన్ కోసం ఆదివాసీల స్వయం ప్రతిపత్తి కోసం 200 సంవత్సరాలు చేసిన పోరాటాల ఫలితంగా భారత రాజ్యాంగంలో 5,6 షెడ్యూల్ రూపొందించారు అంబేద్కర్ గారు అని గుర్తు చేశారు. ఆ కోణంలో ఐటీడీఏ పరిధిలో 29 శాఖలలో 155 రకాల ఉద్యోగాలు స్థానిక ఏజెన్సీ ప్రాంత అభ్యర్థుల చేత భర్తీ చేయాలి గాని 2018 నూతన జోనల్ విధానాన్ని తీసుకొని వచ్చి జీవో 317 పేరిట రూలాఫ్ రిజర్వేషన్ అనేది జనరల్ రిజర్వేషన్ కింద భర్తీ చేయటం మూలంగా ఏజెన్సీ ప్రాంతాలలో కొన్ని వేల ఉద్యోగాలను ఆదివాసీలు కోల్పోతున్నారని అన్నారు షెడ్యూల్ ప్రాంత ఉద్యోగాలు రాక ఆదివాసి నిరుద్యోగ యువత ఆగమవుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. టిఎస్పిఎస్సి ,మెడికల్ బోర్డు, పోలీస్ శాఖ తదితర శాఖలన్నీ కూడా షెడ్యూల్ ప్రాంత ఉద్యోగాలను ఏజెన్సీ జీవో లను ఉల్లంఘించి ఇవ్వటం తో చిన్నాభిన్నం చేస్తున్నాయని పేర్కొన్నారు సింగిల్ లైన్ అడ్మినిస్ట్రేషన్ ద్వారా ఐటీడీఏ ల ద్వారానే రిక్రూట్మెంట్ జరగాలని బదిలీలు జరగాలని ప్రమోషన్లు జరగాలని జీవో 317 ని షెడ్యూల్ ప్రాంతంలో మినహాయించాలని కోరుతూ ఆదివాసి విద్యార్థి సంఘం ఆధ్వర్యంలో భవిష్యత్తు పోరాటాలు కొనసాగుతాయని ఆ పోరాటానికి ఆదివాసి విద్యార్థులు ఉద్యోగులు యువత ప్రజలు నడుం బిగించాలని పిలుపునిచ్చారు ఈ కార్యక్రమంలో సుభద్ర ఆదివాసి విద్యార్థి సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి ఆలం నాగేష్ ఆదివాసి తుడుం దెబ్బ నేతలు కురుసం వెంకన్న, నీలాద్రి తదితరులు పాల్గొన్నారు.

## హేమ సుందర్ ఇంట్లో భారీ చోరీ

-సుమారు 250,000 బంగారు ఆభరణాలు, నగదు చోరీ.



**ములుగు జిల్లా క్రైమ్(వెంకటాపురం),ప్రభాతవార్త:** ఇంట్లో ఎవరు ఉండరనే పక్కా సమాచారంతో దొంగలు దొంగతనాలకు భారీ స్కెచ్ వేసినట్లు తెలుస్తుంది. మండలంలో పెట్రోల్ బంక్,సాయి బాబా గుడి సమీపంలో ప్రధాన రహదారి పక్కనే ఉన్న బిజెపి సీనియర్ నేత సంకా హేమ సుందర్ ఇంట్లో భారీ చోరీ జరిగింది. బాధితులు వివరాల ప్రకారం.. హేమ సుందర్ కుటుంబంతో ఆదివారం ఉదయం కొత్తగూడెం వెళ్లి అదే రోజు రాత్రి తిరుగు ప్రయాణంతో ఇంటికి చేరుకున్నారు. ఇంటికి చేరుకోగానే ఇంటి పరిస్థితులు చూసి భయాందోళనకు గురియారని పేర్కొన్నారు.ఇంటి తలుపుల తాళాలు పగలగొట్టి, బీరువాలో ఉన్న కేజీన్నరకు పైగా వెండి పాత్రలు, దేవుడు సామాగ్రి తో పాటు, రెండు తులాల బంగారు నగలు, 20 వేల నగదును దుండగులు ఎత్తుకెళ్లారని కుటుంబ సభ్యులు వాపోతున్నారు. హోటల్ నిర్వహిస్తున్న బిజెపి నేత సంకా హేమ సుందర్ ముందు పోర్షన్ లో కూల్ డ్రింక్ బాటిల్స్, సిగరెట్ పెట్టెలు, ఇతర సామాగ్రిని కూడ దోచుకున్నారని ఆవేదన వ్యక్తం చేసారు. ఈ మేరకు పోలీసులకు ఫిర్యాదు చేయడంతో, సోమవారం ఉదయం వెంకటాపురం పోలీస్ ఆధ్వర్యంలో క్లూస్ టీం దర్యాప్తును ప్రారంభించారు. ఇంటికి తాళాలు వేసి ఊరు వెళ్లిన విషయాన్ని తెలుసుకున్న దొంగలు పట్టపగలే ఆదివారం ఈ చోరీకి పాల్పడి ఉంటారని భావిస్తున్నారు. వెండి బంగారు నగలతో పాటు, 20 వేల నగదు తో సుమారు మూడ లక్షల రూపాయల విలువ ఉంటుందని అంచనా వేస్తున్నారు. కాఫీ హోటల్ టిఫిన్ సెంటర్ పెట్టుకొని కష్టపడి సంపాదించుకొని దాచుకున్న నగదు, వెండి, బంగారు వస్తువులు దొంగలపాలు కావడంతో ఆకుటుంబం ఆవేదన వ్యక్తం చేశారు.కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై కొప్పుల తిరుపతి తెలిపారు.

## భారత రాజ్యాంగ నిర్మాత డా.బిఆర్ అంబేద్కర్ ఘన నివాళులు

**ములుగు, ఏప్రిల్ 14, ప్రభాతవార్త :** ములుగు జిల్లా కేంద్రంలో భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ జయంతి వేడుకల సందర్భంగా వారి చిత్రపటానికి జాతీయ మానవ హక్కుల కమిటీ (ఎన్ హెచ్ ఆర్ సి) ములుగు జిల్లా అధ్యక్షులు పెట్టెం రాజు ఘన నివాళులు అర్పించారు. బహుముఖ ప్రజ్ఞాశాలి, ప్రపంచ మేధావి, యుగపురుషుడు బిఆర్ అంబేద్కర్ గారి ఆశయాలు సాకారం అయినప్పుడే వారికి ఘన నివాళులు అర్పించినట్లు అవుతుందని ఆయన అన్నారు. ప్రతి పౌరుడు తమ బాధ్యతలను, హక్కులను తెలుసుకొని సమాజం కోసం పాటుపడాలని ఆయన పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో జిల్లా ప్రధాన కార్యదర్శి సన్నగుండ్ల వెంకటేశ్వర్లు, ములుగు మండల అధ్యక్షులు డాక్టర్ వీరమల్ల రాము, ఉపాధ్యక్షులు బుద్దె మల్లయ్య, ప్రధాన కార్యదర్శి మహేందర్, ములుగు పట్టణ ప్రధాన కార్యదర్శి ఎస్కె ఒమర్ తదితరులు పాల్గొన్నారు.



# డ్రగ్స్ ని తరిమికొడదాం..



యువతని కాపాడుకుందాం..

మత్తుతో చేసుకోకండి మీ జీవితం చిత్తు..

ఏఎస్పీ శివం ఉపాధ్యాయ ఐపీఎస్.

**ఏటూరునాగారం రూరల్,ఏప్రిల్ 14, ప్రభాత వార్త** : డ్రగ్స్ ని తరిమికొడదాం యువతని కాపాడుకుందాం,మత్తుతో చేసుకోకండి మీ జీవితం చిత్తు అంటూ ఏటూరు నాగారం ఏఎస్పీ శివం ఉపాధ్యాయ ఐపీఎస్ అన్నారు. ఏటూరు నాగారం మండలంలోని రామన్న గూడెం గ్రామంలో ఎస్ఐ తాజుద్దీన్ ఆధ్వర్యంలో డ్రగ్స్, ఫోక్సో పై అవగాహన సదస్సు నిర్వహించారు. శిక్షణ పొందిన నార్కోటిక్ స్నిఫర్ డాగ్ స్క్వాడ్ బృందాలు గ్రామంలో తనిఖీ నిర్వహించారు. ఈ సందర్భంగా ఏ ఎస్పీ శ్శివ ఉపాధ్యాయ మాట్లాడుతూ, యువత డ్రగ్స్ మహమ్మారిని తరిమికొట్టాలి, మత్తుకు బానిసలుగా మారి తమ బంగారు భవిష్యత్తును నాశనం చేసుకోవద్దు అన్నారు.డ్రగ్స్ మహమ్మా రిని తరిమికొట్టాలినీ, యువత విద్యార్థిని విద్యార్థులు మత్తుకు బానిసలుగా మారి తమ బంగారు భవిష్యత్తును నాశనం చేసుకోవద్దునీ అన్నారు. డ్రగ్స్, పోక్సో చట్టం, సైబర్ క్రైమ్, పై అవగాహన సదస్సు గ్రామాలలో యువతను విద్యార్థులను చైతన్య వంతం చేస్తూ అవగాహన సదస్సు నిర్వహిస్తున్నా మన్నారు. రామన్నగూడెం లో డ్రగ్స్ పై సంస్క ృతిక కార్యక్రమాలు నిర్వహించారు. డ్రగ్స్ సరఫరా చేయడం వాటిని తీసుకోవడం ద్వారా అనేక నష్టాలు యువత విద్యార్థులు సమస్యలు తెచ్చుకోవడం జరుగుతుంది అన్నారు. తమ బంగారు భవిష్యత్తును నాశనం చేసుకోకూడదు అన్నారు.ప్రతి విద్యార్థి చదువు పై దృష్టి సారించా లని సూచించారు. చదువు కోవడం ద్వారా అనేక ఉద్యోగ అవకాశాలు ఉన్నాయి తెలిపారు. గ్రామీణ ప్రాంతాలలో విద్యను అభ్యసించే విద్యార్థులు అన్ని రంగాల్లో రాణించి మంచి ఉద్యోగ అవ కాశాలు అంది పోచుకోవడం జరుగుతుంది అన్నారు. చెడు వ్యసనాలకు అలవాట్లకు దూరంగా ఉండాలని అన్నారు. డ్రగ్స్ ఇతర మత్తు పదార్థాలకు దూరంగా ఉండాలని డ్రగ్స్ సరఫరా చేసిన విక్రయించిన చర్యలు తీసుకోవడం జరుగు తుంది అని హెచ్చరించారు. ఈ సందర్భంగా పోలీస్ వారు తగు సూచనలు చేశారు.డ్రగ్స్ లాంటి మత్తు పదార్థాలకు దూరంగా ఉండాలని చదువుపై దృష్టి సారించి ఒక లక్ష్యాన్ని ఏర్పరచుకొని ముందుకు సాగుతూ అంబేద్కర్, స్వామి వివేకానంద లాంటి మహాత్ములను, ఆదర్శ నీయులను ఆదర్శంగా తీసుకొని ఉన్నత స్థానాలు అవరోధించి గ్రామానికి తల్లిదండ్రులకు మంచి పేరు తీసుకురావాలని సూచించారు.డ్రగ్స్ వల్ల జరిగే నష్టాలు :డ్రగ్స్ (మత్తు పదార్థాలు) వాడటం వల్ల ఆరోగ్యంపై, కుటుంబంపై, సామాజిక జీవితంపై, ఆర్థిక పరిస్థితులపై భారీ నష్టాలు జరిగే అవకాశం ఉంది. కొన్ని ముఖ్యమైన నష్టాలు ఇవీఆరోగ్య నష్టం :మత్తు పదార్థాలు శరీరంపై అనేక విధాలుగా దుష్ప్రభావం చూపిస్తాయి. ఉదాహరణకు, మానసిక ఆరోగ్యం (జ్ఞాపకశక్తి కోల్పోవడం, ఆందోళన, డిప్రెషన్) మరియు శారీరక ఆరోగ్యం (లివర్ డ్యామేజ్, కిడ్నీ ఫెయిల్యూర్, కంటి సమస్యలు) ప్రభావితం కావచ్చు.సామాజిక నష్టం :డ్రగ్స్ వాడటం వల్ల వ్యక్తి సామాజిక సంబంధాలు పతనమవుతాయి. కుటుంబం, స్నేహితులు, సహచరులు ఇబ్బంది పడతారు. ఉద్యోగాలు కోల్పోవడం, మానవ సంబంధాలలో మనోభావాలు అవమానంగా మారడం కూడా సంభవిస్తుందిఆర్థిక నష్ట :డ్రగ్స్ తీసుకునే వ్యక్తులు తరచూ ఎక్కువ ఖర్చు చేయాల్సి వస్తుంది. ఇది ఆర్థికంగా భారంగా మారుతుంది. ఈ అలవాటు కొనసాగిస్తే ఆర్థిక పరిస్థితి దుర్గమై కుటుంబం కూడా దుస్థితిలో పడుతుంది.చట్టపరమైన నష్టం :డ్రగ్స్ వాడటం పర్యవేక్షణ లేకుండా అయితే చట్టం ప్రకారం శిక్షలు పడవచ్చు. మరికొన్ని సందర్భాల్లో, డ్రగ్స్ సరఫరా చేయడం కూడా నేరం.ఆత్మహత్య వాంఛ :ఎక్కువగా మత్తు పదార్థాలను వాడే వ్యక్తులు మానసిక ఒత్తిడి, కంగారు, నిరాశ కారణంగా ఆత్మహత్య ఆలోచనలను చేయవచ్చు.డ్రగ్స్ నుంచి బయటపడటానికి నెమ్మదిగా ఒక మెరుగైన మార్గం తీసుకోవడం, మద్దతు కోరుకోవడం అత్యంత అవసరం. అన్నారు.ఈ కార్యక్రమంలో సిఐ అనుముల శ్రీనివాస్, ఎస్ఐ తాజుద్దీన్, పోలీస్ సిబ్బంది, విద్యార్థులు, యువత తదితరులు పాల్గొన్నారు.

# పసర లో ఘనంగా బి.ఆర్ అంబేద్కర్ 134వ జయంతి వేడుకలు

**గోవిందరావుపేట ప్రభాతవార్త.**



ప్రపంచ మేధావి, భారత రాజ్యాంగ నిర్మాత, బడుగు బలహీన వర్గాల ఆశాజ్యోతి డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ 134వ జయంతి ఉత్సవాలు సోమవారం, పసర గ్రామపంచాయతీ కార్యాలయంలో, 163 వ జాతీయ రహదారి పసర చౌరస్తాలో, ప్రజాసంఘాల నాయకులు కుల సంఘాల నాయకులు అంబేద్కర్ యువజన సంఘాలు, బిజెపి పార్టీ ఆధ్వర్యంలో అంబేద్కర్ చిత్రపటానికి పూలమాలవేసి నివాళులర్పించారు. అదేవిధంగా మండల కేంద్రంలో ఎంపీడీవో కార్యాలయంలో ఎంపీ ఓ శరత్ బాబు ఆధ్వర్యంలో వేడుకలు ఘనంగా నిర్వహించారు. ముఖ్య అతిథులుగా బిజెపి మహబూబాద్ పార్లమెంట్ కో కన్వీనర్ తక్కల్లపల్లి దేవేందర్ రావు మాట్లాడుతూ, రాజ్యాంగ నిర్మాత బాబా సాహెబ్ అంబేద్కర్ ఆశయాలను ప్రతి ఒక్కరు ఆదర్శంగా తీసుకొని ముందుకు సాగాలని ఆయన అన్నారు. ఎమ్మార్పీఎస్ జాతీయ నాయకుడు ఇరిగు పైడి మాదిగ, మాల మహానాడు రాష్ట్ర కార్యదర్శి బండి నాగేశ్వరరావు, ఎమ్మార్పీఎస్ ఎంఎస్పి జిల్లా అధ్యక్షుడు మడిపల్లి శ్యాంబాబు మాదిగ, చింత కృష్ణ లు జయంతి ఉత్సవాలలో పాల్గొని మాట్లాడారు. స్వేచ్ఛ సమానత్వం కోసం, బలహీన వర్గాల అభ్యున్నతికి అలుపెరుగని పోరాటం చేసిన గొప్ప వ్యక్తి మహనీయుడు అంబేద్కర్ కొనియాడారు. భారత రాజ్యాంగంలో కల్పించిన హక్కులు బలహీనవర్గాల ప్రజలకు అందినప్పుడే ఆయనకిచ్చే నిజమైన నివాళులని అన్నారు. రాజ్యాంగంలో కల్పించిన హక్కుల కోసం యువత అంబేద్కర్ ఆశయాల కోసం నిరంతరంగా పోరాటాలు చేయాలని పిలుపునిచ్చారు. ఈకార్యక్రమంలో పులిగుజ్జు వెంకన్న, బొమ్మగాని శ్రీనివాస్ గౌడ్, రమేష్, సాబాది చంద్రారెడ్డి, ఏనుగు రవీందర్ రెడ్డి, కర్ర సాంబశివరెడ్డి, బజారు క్రాంతి, కొత్త సుధాకర్ రెడ్డి, మెరుగు సత్యనారాయణ గౌడ్, నిడుమోలు శ్రీనివాస్, పసుపులేటి కిరణ్, సంసుత్ రాజన్న నాయక్, రవి,దీపాక కృష్ణ, కొండి రమేష్, రెడ్డి శ్రీనివాస్ రెడ్డి, పంగ శీను, గాజుల కిరణ్, గంగెల్లి భరత్, పత్తి పూర్ణ, గడ్డం ఎల్లయ్య, కనుమల్ల వెంకన్న,కనుమల వెంకన్న, యనమల వెంకన్న, దార నిరంజన్, కొప్పుల ధర్మయ్య, లక్కమల్ల రవి కనుమల సందీప్, బండ సాయికుమార్, మేడిపల్లి ప్రశాంత్,దళిత సంఘాల నాయకులు తదితరులు ఉన్నారు.

# ఘనంగా బి.ఆర్ అంబేద్కర్ జయంతి వేడుకలు.

**గోవిందరావుపేట ప్రభాతవార్త.** సోమవారం భారతీయ జనతా పార్టీ మండల అధ్యక్షులు మార్సనతీష్ ఆధ్వర్యంలో పసర పట్టణంలో ఈరోజు అంబేద్కర్ 135 వ జయంతి పురస్కరించుకొని పసర చౌరస్తాలో పూల మాలతో అలంకరించి ఘనంగా జయంతి ఉత్సవాలను జరుపుకున్నారు.ఈ కార్యక్రమాన్ని ముఖ్య అతిథిగా విచ్చేసి పార్లమెంటరీ కో కన్వీనర్ తక్కెళ్ళపల్లి దేవేందర్ రావు బి. ఆర్ అంబేద్కర్ చిత్రపటానికి పూల మాలలు వేసి, ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, దేశంలో అంబేద్కర్ ని కాంగ్రెస్ పార్టీ నిక్కచ్చిగా అవమానించి, అవహేళన చేసి ,ఈ నాడు సంవిధాన్ అనుకుంటూ రాహుల్ గాంధీ దేశంలో తిరగడం దాన్ని అనుసరించి రాష్ట్ర కాంగ్రెస్ పార్టీ అంబేద్కర్ గురించి మాట్లాడడం సిగ్గుచేటు అని, అంబేద్కర్ ని కాంగ్రెస్ పార్టీ ఘోరంగా ఓడించి కాంగ్రెస్ పార్టీ అధికారంలో ఉన్నన్ని రోజులు కనీసం భారతరత్న కూడా ఇవ్వకుండా అవమానం చేసినటువంటి కాంగ్రెస్ పార్టీ అంబేద్కర్ ని చనిపోయిన తర్వాత దేశ రాజధాని ఢిల్లీలో ఖననం చేయకుండా ముంబైకి తరలించిన, కాంగ్రెస్ పార్టీ ఈ నాడు రాజ్యాంగం అంటూ తిరగడం సిగ్గుచేటు అని ,ఈరోజు ఈ దేశ ప్రధాని శ్రీ నరేంద్ర మోడీ, అంబేద్కర్ 135 వ జయంతిని పురస్కరించుకొని ప్రపంచంలోని 135 దేశాలలో ఈరోజు అధికారికంగా జయంతి కార్యక్రమాలు నిర్వ హించడం అంబేద్కర్ కి నిజమైన జయంతి వేడుకలు ఈనాడు జరుగుతున్నాయని అన్నారు. అదే విధంగా భారతీయ జనతా పార్టీ ఆధ్వర్యంలో భారతరత్న ఇచ్చింది భారతీయ జనతా పార్టీ పార్లమెంటులో సుప్రీంకోర్టులో అంబేద్కర్ విగ్రహాలు పెట్టి గౌరవించిన పార్టీ భారతీయ జనతా పార్టీ అని మాట్లాడుతూ అంబేద్కర్ కి జోహార్లు అర్పించడం జరిగింది .ఈ కార్యక్రమంలో పాల్గొన్నవారు జిల్లా ఉపాధ్యక్షులు ఏనుగు రవీందర్ రెడ్డి జిల్లా కార్యదర్శి కొత్త సుధాకర్ రెడ్డి, జిల్లా ఓబీసీ ప్రధాన కార్యదర్శి మెరుగు సత్యనారాయణ, నియర్ నాయకులు, కర్ర సాంబశివరెడ్డి సంసోత్ రాజన్న నాయక్ ,మండల ప్రధాన కార్యదర్శి పసుల బాబురావు భూత్ అధ్యక్షులు యార్లగడ్డ నాగేశ్వరరావు, వంగాల సోమిరెడ్డి, బానోతు మాంగ్య నాయక్, ఆకుల రవీందర్ , పసుపులేటి కిరణ్,ఏదునూరి రమేష్, నిడువోలు శ్రీనివాస్, జక్కోజు గణపతి , సబాధి చంద్రారెడ్డి,బొమ్మ గాని షణ్ముఖ్, వీరన్న,తదితరులు పాల్గొన్నారు



# ఏటూరునాగారం వార్త

## పంట నష్టపోయిన రైతులకు తక్షణమే ప్రభుత్వం నష్ట పరిహారం అందించాలి..

జిల్లా బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు కాకులమర్రి లక్ష్మణ్ బాబు.



**ఏటూరునాగారం రూరల్,ఏప్రిల్ 14, ప్రభాత వార్త :** మండల పరిధిలో నిన్న సాయంత్రం కురిసిన భారీ వడగండ్ల వర్షానికి, ఈదురు గాలులకు సుమారు 1000 ఎకరాలు వరి పంట కింద పడిపోయి వడ్లు రాలిపోయి నష్టపోయినట్టు రైతులు ఎన్నో వ్యయ ప్రయాసలకు ఓర్చి పంట పండిస్తే తీర చేతికందే సమయానికి కురిసిన అతి భారీ వర్షానికి వరి పంట నష్టపోయినట్టు రైతులు ఆవేదన వ్యక్తం చేశారు. పంట నష్టపోయిన రైతులకు వెంటనే తక్షణ సహాయం కింద ఎకరానికి 30 వేల రూపాయల పంట నష్టపరిహారం చెల్లించి ప్రభుత్వం వెంటనే రైతులను ఆదుకోవాలని ములుగు జిల్లా బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు కాకులమర్రి లక్ష్మణ్ బాబు డిమాండ్ చేశారు.ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ పార్టీ టౌన్ అధ్యక్షులు ఎండి ఖాజా పాషా, సీనియర్ నాయకులు తుమ్మ మల్లారెడ్డి, పోరిక గోవింద నాయక్, తాడూరి రఘు, తక్కల్ల పెళ్లి మోహన్, గోవిందరావు పేట మాజీ జడ్పిటిసి తుమ్మల హరిబాబు, కుమ్మరి చంద్రబాబు, జాడి బోజారావు, కాళ్ల రామకృష్ణ, వావిలాల ముత్తయ్య, రైతులు ఎస్కె హస్సేన్, బాలయ్య, ఎండి అబ్బూర్, కొండగుర్ల ముత్తయ్య, హరిబాబు, ఇస్మాయిల్, అజార్, బండి లక్ష్మ, కొప్పుల వెంకట్రావు,పాల్గొన్నారు.

## లక్ష్మీదేవి పేటలో ఘనంగా అంబేద్కర్ జయంతి

మాజీ జెడ్పిటిసి గై రుద్రమదేవి అశోక్



**వెంకటాపూర్, ఏప్రిల్ 14, ప్రభాతవార్త :** అంబేద్కర్ ఆశయాలను కొనసాగించాలని వెంకటాపూర్ మాజీ జెడ్పిటిసి గై రుద్రమ అశోక్ అన్నారు.భారత రత్న, నవభారత నిర్మాత బాబాసాహెబ్ డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ 134 వ జయంతి లక్ష్మి దేవి పేట గ్రామంలో ఘనంగా నిర్వ హించారు. ఈ సందర్భంగా మాజీ జెడ్పిటిసి తో పాటు వెంకటాపూర్ మాజీ ఎంపీపీ బుర్ర రజిత సమ్మయ్య గౌడ్ , టిఆర్ఎస్ మండల అధ్యక్షులు రమణారెడ్డి, మేడారం ట్రస్ట్ బోర్డ్ మాజీ డైరెక్టర్ రమేష్, కలాం ఫౌండేషన్ వ్యవస్థాపక అధ్యక్షులు డాక్టర్ మోహమ్మద్ సర్వర్ అహ్మద్ హాజరై మాట్లాడుతూ విశ్వ మానవుడు అంబేద్కర్ అనగారిన వర్గాలకు ఆశాజ్యోతి, ఆధునిక భారత నిర్మాత బహుముఖ ప్రజ్ఞాశాలి, ప్రపంచ దేశాల మెప్పు పొందిన అపార మేధావి వారు తెలిపారు.ఈ కార్యక్రమంలో అంబేద్కర్ సంఘం నాయకులు నక్క బిక్షపతి కొత్తపల్లి ఆనందం కిరణ్ మడిపల్లి పోశాలు, గంధం లక్ష్మణ్, గుండె యాదగిరి,ఎర్రబెల్లి గోపాలరావు, బండ్ల రాజయ్య, కారు పోతుల యాదగిరి, చిర్ర వీరస్వామి తదితరులు పాల్గొన్నారు.

## కమలాపూర్ బిల్ట్ ఫ్యాక్టరీ పునర్దరించాలి

**ఏటూరునాగారం రూరల్,ఏప్రిల్ 14,ప్రభాత వార్త :** కమలాపూర్ బిల్ట్ ఫ్యాక్టరీ పునర్దరించాలినిమానవ హక్కుల వేదిక వరంగల్ ఉమ్మడి జిల్లా అధ్యక్షులు బాదవత్ రాజు అన్నారు. సోమవారం ఏటూరునాగారం మండల కేంద్రంలోని ఐటిడిఏ కార్యాలయం నుండి కమలాపూర్ బిల్ట్ ఫ్యాక్టరీ వరకు ప్రజా సంఘాల ఆధ్వర్యంలో అంబేద్కర్ జయంతినీ పురస్కరించుకొని కార్మిక, కర్షక వర్గాల శ్రేయస్సు కోసం కార్మికులకు న్యాయం చేయాలని కోరుతూ పాదయాత్ర చేపట్టారు. కార్యక్రమంలో మానవ హక్కుల వేదిక నాయకులు పలు ప్రజాసంఘాల నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# ఇసుక తొడేళ్ళ నుండి కాపాడండి కలెక్టర్ సారు

**ఆకేరువాగు ఘోషిస్తుంది**

**ఆగని అక్రమ ఇసుకదందా**

**ప్రతి రోజు రాత్రివేళల్లో ఇసుక తరలింపు**

**ప్రభుత్వం ఇస్తున్న సబ్సీడీ ట్రాక్టరల్లతోనే**

**నిబంధనలకు తూట్లు**

**అగ్రికల్చర్ ట్రాక్టర్లుగా కొనుగోలు..**

**కమర్షియల్ ట్రాక్టర్లుగా దందా..**

**అధికారుల అండదండలే**

**ఇసుకాసూరులకు**

**అశీస్సు(లు)లా..?అంటున్న ప్రజలు**

నెల్లికుదురు,ఏప్రిల్ 14,ప్రభాతవార్త

డివిజన్‌లో ఇసుకాసూరులు రెచి ్చపోతున్నారు. ఈ క్రమంలో డివిజన్‌లో ప్రతిరోజు వందలాధి ట్రాక్టర్లతో అక్రమ ఇసుకను తరలించి సొమ్ముచేసుకుంటున్నారు. ప్రభుత్వం విధించిన నిబంధనలతో ఇసుక కొరత వారికి వరంలా మారింది. అక్రమ రవాణాలో సైతం అక్రమార్కులు తనకు నచ్చినవారి ట్రాక్టర్ల మాత్రమే లోడింగ్ ఒకే చెప్పడం, నచ్చని వారిని నో చెప్పడం, ఒకవేళ వారిని కాదని కొత్త ట్రాక్లర్లవారు అక్రమ ఇసుకరవాణాకు వస్తే అంతకు తత్సంబ ందాలు ఉన్నటువంటి అధికారులకు సమాచారం ఇచ్చి తమ ట్రాక్టర్లను కేసులు పెట్టిస్తున్నట్లు బహిరంగా అక్రమ ఇసుకాసూరులే ఆరోపిస్తున్నారు. డివిజన్లో ఇసుక దందాను అడ్డుకునే అధికారులు చేతులెత్తేశారా..అనే రీతిలో రాత్రి ఇసుక దందా బాగోతం నడుస్తుందని, అధికారులు పగలు డ్యూటీలో ఉండటంతో ఇసుక రవాణాకు నో అంటూ, రాత్రి మేము ఇసుక దందా మీ యిష్టం అప్పుడైతే మేము ఉండం, కంప్లైట్ వచ్చినా పట్టించుకోము అనే దీమాను ఇసుకాసూరులకు అందిస్తున్న అధికారులు లేవ్వరు...రాత్రి దందాకు ఆద్యం పోస్తున్నదేవరు...? అని ప్రజలు ప్రశ్నిస్తున్నారు. అధికారులు పట్టుకున్న ట్రాక్టర్ల ఇప్పుడు పట్టుకుంటే, ఇంకాసేపటికి బయటకు ఏలా వస్తున్నాయి..ఇందులో ఎవ్వరి చేతి వాటం ఎంత అనే ప్రజల ఆసక్తికరమైన ప్రశ్నలకు అధికారులు జవాబులేమి చెప్తారని ఎదురుచూస్తున్నారు. ఇది ఇలా ఉంటే

తొర్రూరు డివిజన్‌లో ఉన్నటువంటి ఆకేరువాగు పరివాక గ్రామాలు పెద్దవంగర మండలంలో బొమ్మకల్, వడ్డెకొత్తపెల్లి తొర్రూరు మండలంలో మడిపెల్లి, సోమారపుకుంట తండ, కంఠాయిపాలేం, గుర్తురు నెల్లికుదురు మండలంలో మేచరాజుపెల్లి, ఎర్రబెల్లిగూడెం, నెల్లికుదురు, మధనతూర్తి, మునిగలవీడు నర్సింహులపేట మండలంలో జయపురం, కౌంసల్యదేవిపెల్లి చిన్నగూడురు మండలంలో చిన్నగూడురు, ఉగ్గంపెల్లి, ఇసంపెల్లి, జయారం, మన్నేగూడం పరివాక గ్రామాలుగా ఉన్నాయి. ఈ పరివాక గ్రామాల ఆకేరువాగు నుండి రాత్రి 10నుండితెల్లారి ఝూమున 3-4గంటల వరకు అక్రమ ఇసుక తరలింపు వాహానాలతో వాహనాల అతివేగంతో పాటు శబ్దంతో గ్రామాల్లో నిద్రలు ఉండటం లేదంటున్న రోడ్డుకు దగ్గరుగా ఉన్న ఇండ్ల ప్రజలు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.

**వాల్టా చట్టానికి తూట్లు :** అక్రమ ఇసుక తవ్వకాలు జరపకుండా భూగర్భజలాల పరిరక్షణకై చట్టవిరుద్దంగా పాటుపడ్డొని తెలుచేస్తున్న ప్రభుత్వ వాల్టా చట్టాన్ని ప్రభుత్వంచే సబ్సీడీ పొందిన ట్రాక్లర్ల యజమానులే ప్రభుత్వ చట్టాన్ని తుంగలో తొక్కడం నేరంకాక మరేమౌతుందని అయా గ్రామాల ఆయకట్టు రైతులు, గ్రామాల ప్రజలు ప్రశ్నిస్తున్నారు. అగ్రికల్చర్ ట్రాక్టర్లుగా కొనుగోలు చేసుకుని కమర్షియల్ ట్రాక్టర్లుగా దందా నడుస్తుంటే సంబందిత ఆర్టీఒ తనిఖీ ఏమిచేస్తున్నారని అడుగుతున్నారు ? లేక అధికారుల అండదండలే ఇసుకాసూరులకు అశీసు స్(లు)లా..?గా మారాయా అని ఆరోపిస్తున్నారు.

అక్రమ ఇసుక రవాణా అడ్డ అదుపు లేకపోడంతో ఆకేరువాగు నక్కను గ్రామాలకు సైతం రూ.5వేలకు ఓ ట్రిప్పు చొప్పు దందా చేస్తూ, మూడుపువ్వులు ఆరుకాయలుగా అ క్రమ ఇసుకదందాను యథేచ్ఛగా కొనసాగిస్తున్నారని, ఈ క్రమంలో సామాన్య ప్రజలకు అందకుండా ఇసుక ధర ఉంటుందని ప్రజలు వాపోతున్నారు. అక్రమ ఇసుక దందాకు పాల్పడుతున్న ట్రాక్టర్లు ఆకేరువాగునుండి గ్రామాల్లోకి రాగానే గ్రామంలో ఎవ్వరు పట్టుకోకుంటారనే బయంతో మితిమీరినా వేగాలతో పోతన్న స్పీడ్‌కు తమకు ఏమి ప్రమాధాలు జరుగుతాయోనని బయం వేస్తుందని ప్రజలు అందోళన చెందుతున్నారు. అధికారులకు కొంతమంది అక్రమ ఇసుకదారులను పట్టుకోవాలని రంగంలోకి దిగేవరకే సంబందిత ఇసుక ట్రాక ్టర్లకు ఇదిగో ఈ రూట్‌లో సార్‌వస్తుండు, అదిగో సారు ఇక్కడే ఉన్నారు. ఇదిగో మీ గ్రామం వాగువద్దకు వస్తున్నాడని కిందిస్థాయి కొంతమంది అక్రమ ఇసుకదారులతో చేతులు కలిపిన ఉద్యోగులు సమాచారం ఇవ్వడంతో సమాచారం లీకై తప్పించుకుంటూ, సాదాసీదాగా, దర్జాగా అక్రమ ఇసుక తరిలింపుకు పాల్పడుతున్నారని సమాచారం ఇస్తుంటే చూసిన కొందమంది ప్రజలనుండి గుసగుసలు వినిపిస్తున్నాయి. మరికొంతమంది మాత్రము అక్రమ ఇసుక ట్రాక్టర్లు నడుస్తున్నాయని అధికారులకు సమాచారం ఇస్తే, సమాచారం ఇచ్చిన వ్యక్తి పోన్‌నెంబర్‌తో సహా అవుతలి వ్యక్తికి చేరవేస్తున్నారని అది తెలిసిన తరువాత మాకేందుకే అన్నట్లు ఊరుకుంటున్నామని వాపోతున్నారు.

**అక్రమ ఇసుకరవాణాను**

**నియంత్రణలో ఏవ్వరిది బాద్యత..! :**

మైనింగ్, రెవిన్యూ, పోలీసు శాఖలలో ఎవ్వరి బాద్యత అని జనం అడుగుతున్నారు. మైనింగ్‌శాఖవారు మాత్రం ఎన్నడు, ఏనాడు కూడ సంబందిత ఇసుక ట్రాక్టర్లును పట్టుకున్నట్లు అనావాల్లు లేవని ప్రజలంటున్నారు. ఇక మిగిలింది రెవిన్యూ, పోలీస్‌శాఖ వారు ఎప్పుడికప్పుడు అప్రమత్తంగా ఉంటు దాదులు నిర్వహిస్తున్నప్పటికి లీకేజీలతో పూర్తి స్థాయిలో అరికట్టలేకపోతున్నారని, ఇప్పటికైె సంబందిత శాఖ అధికారులు స్పందించేలా చేసి ఇసుక తోడేళ్ళనుండి కాపాడాలని ఆకేరువాగు వేడుకుంటుంది.

చిన్నగూడురు ఆకేరువాగు వద్ద ఇటీవల పోలీసుల దేరాకు నిప్పంటించిన దుండగులు రెవెన్యూ, పోలీస్ అధికారులు ఏర్పాటు చేసిన డేరా(టెంటు) అగ్నికి ఆహుతైన సంఘటన మండలంలోని ఆకేరువాగు సమీపంలో ఈ నెల 2న రాత్రి చోటుచేసుకుంది. ఇసుక అక్రమ రవాణాను అడ్డుకునేందుకు గత నెలలో రెవెన్యూ, పోలీసులు ఆకేరువాగు సమీపంలో డేరా ఏర్పాటు చేయగా అట్టి డేరాను కొంతమంది గుర్తుతెలియని వ్యక్తులు నిప్పు అంటించారు. నాటి నుండి నేటి వరకు పోలీసుల దేరాకు నిప్పు పెట్టిన దుండగులను గుర్తించకపోవడం బాదకరమని, పోలీసులకు ఇలా జరిగితే, మాములు ప్రజలకు పరిస్థితి రక్షణ ఏమిటని పోలీసులను ప్రశ్నిస్తున్నారు. ఇప్పటికైన మైకంలో ఉన్న మైనింగ్‌శాఖ అధికారుల మత్తు వీడాలని, పోలీసుశాఖ మా పనికాదంటు చూడనట్లు వదిలేయకుండా మొదట్లో పాటించిన విధంగా జిల్లా ఎస్పి అక్రమ ఇసుక దందాపై ప్రత్యేక దృష్టి ఉంచాలని, రెవిన్యు అధికారులు మమ అన్నట్లుగా కాకుండా పూర్తి స్థాయిలో నిఘా ఏర్పాటు చేసి సామాన్యులకు ఇసుకను అందుబాటులో తేవాలని ప్రజలు కోరుతున్నారు.

## రజతోత్సవ సభను జయప్రదం చేయాలి

### -మండల పార్టీ అధ్యక్షుడు నామాల సత్యనారాయణ

నర్సంపేట, ఏప్రిల్ 14, ప్రభాతవార్త

బిఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు, ప్రజలు అధిక సంఖ్యలో హాజరై రజతోత్సవ సభను జయప్రదం చేయాలని మండల పార్టీ అధ్యక్షుడు నామాల సత్యనారాయణ అన్నారు. సోమవారం నర్సంపేట మండలంలోని మహేశ్వరం, రాములునాయక్‌తండా, గ్రామంలో పార్టీ రజతోత్సవ సభను జయప్రదం చేయాలని గోడపత్రికను ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో వారు మాట్లాడుతూ తెలంగాణ తొలి ముఖ్యమంత్రి కేసిఆర్ నాయకత్వములో పార్టీని స్థాపించి 25 ఏళ్ల పూర్తి చేసుకున్న సందర్భంగా రజతోత్సవ సభను పార్టీ ఏర్పాటు చేస్తుందని, ఈ సభకు అందరు కదలి జయప్రదం చేయాలని కోరారు. తెలంగాణ రాష్ట్ర ఏర్పాటు కోసం పార్టీని ఏర్పాటు చేసి తెలంగాణ రాష్ట్రాన్ని సాధించి పదేళ్లు తెలంగాణ రాష్ట్ర అభివృద్ధికి పాటుపడిన పార్టీ బిఆర్ఎస్ అని కొనియాడారు. ఈ కార్యక్రమంలో మండల పార్టీ ప్రధాన కార్యదర్శి ఈర్ల నర్సింహరాములు, క్లస్టర్ ఇంచార్జి మోతె జైపాల్‌రెడ్డి, కోమాండ్ల గోపాల్‌రెడ్డి, మోతే పద్మనాభరెడ్డి, మోటూరి రవి, మచ్చిక నర్సయ్య, తాళ్లపల్లి రాంప్రసాద్, కడారి కుమారస్వామి, గ్రామ ఇంచార్జిలు కందుల రాజిరెడ్డి, మచ్చిక రాజు, పెద్ది శ్రీనివాస్‌రెడ్డి, బండారి రమేష్, మహేశ్వరం గ్రామ కమిటీ అధ్యక్షులు చేరాలు, గోవర్ధన్, రాములునాయక్‌తండా గ్రామ కమిటీ అధ్యక్షులు ఆంగోతు సుధాకర్‌లాల్, ముసుకుల దేవేందర్‌రెడ్డి, బుస రాజు, దార సతీష్, మీరాల ఐలయ్య, దార రాజేందర్, ప్రతాప్, రాకేష్, జార్జి గ్రామ కమిటీ ముఖ్య నాయకులు తదితర కార్యకర్తలు పాల్గొన్నారు.



## బిఆర్ఎస్ రజితోత్సవ సభను విజయవంతం చేయాలి

### -పార్టీ మండల అధ్యక్షుడు

### బానోతు సారంగపాణి

నల్లబెల్లి, ఏప్రిల్ 14, ప్రభాతవార్త

ఈ నెల 27న వరంగల్ ఉమ్మడి జిల్లా ఎల్కతుర్తి మండల సమీపంలో జరుగుతున్న ఛలో వరంగల్ బిఆర్ఎస్ పార్టీ రజతోత్సవ సభను మండలంలోని బిఆర్ఎస్ పార్టీ శ్రేణులు అధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని ఆ పార్టీ మండల అధ్యక్షుడు డా.బానోతు సారంగపాణి పిలుపునిచ్చారు. ఈ సందర్భంగా మండలంలోని బుచ్చిరెడ్డిపల్లి, లెంకాలపల్లి, రామతీర్థం, కొండాయిల్‌పల్లి గ్రామాలలో నర్సంపేట మాజీ ఎమ్మెల్యే పెద్ది సుదర్శన్‌రెడ్డి ఆదేశానుసారం రజతోత్సవ సన్నాహక సమావేశం నిర్వహించినట్లు సారంగపాణి పేర్కొన్నారు. అనంతరం ఆయన



మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర సాధన కోసం అహర్నిషలు ఉద్యమించిన తెలంగాణ సాక్షాత్కార కర్త మాజీ ముఖ్యమంత్రి కేసిఆర్ తమ ప్రభుత్వ హయాంలో ప్రత్యేక తెలంగాణ రాష్ట్రాన్ని అన్ని విధాలుగా అభివృద్ధి చేయడంతో పాటు నీళ్ల కష్టాలను నియామకాల కష్టాలను నిధుల కష్టాలను తీర్చిన మహనీయుడని ఆయన గుర్తు చేశారు. మార్పు పేరుతో కాంగ్రెస్ పార్టీ నాయకులు బిఆర్ఎస్ ప్రభుత్వంపై అబద్ధపు ప్రచారం చేసి కాంగ్రెస్ ప్రభుత్వాన్ని ఏర్పాటు చేసుకొని ఇటు రైతులను, ఇటు ఉద్యోగులను ఇబ్బందులకు గురి చేస్తున్నారని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. పది సంవత్సరాల సస్యశ్యామలంగా ఉన్న తెలంగాణను ఎడారిగా మార్చే ప్రయత్నం కాంగ్రెస్ ప్రభుత్వం చేస్తుందని ఆయన పేర్కొన్నారు. ప్రజా వ్యతిరేక విధానాలకు పాల్పడుతూ ప్రజలను రైతులను ఉద్యోగులను ఇబ్బదులకు గురి చేస్తున్న ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి కాంగ్రెస్ ప్రభుత్వ వైఫల్యాలను ఎండగట్టడమే బిఆర్ఎస్ పార్టీ లక్ష్యమని దీని కోసం ఈ నెల 27న జరిగే బిఆర్ఎస్ పార్టీ రజతోత్సవ సభకు పార్టీ శ్రేణులు అధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో పిఎసిఎస్ చైర్మన్ చెట్టుపెల్లి మురళీధర్‌రావు, పార్టీ సీనియర్ నాయకులు, కార్యకర్తలు, మాజీ ప్రజాప్రతినిధులు, తదితరులు పాల్గొన్నారు.

## రజతోత్సవ సభను విజయవంతం చేయాలి

దుగ్గొండి, ఏప్రిల్ 14, ప్రభాతవార్త

ఈ నెల 27న జరిగే రజతోత్సవ సభను విజయవంతం చేయాలని నర్సంపేట మాజీ మార్కెట్ కమిటి చైర్మన్ పొన్నం మొగిళి అన్నారు. మండలంలోని గిర్నిబావి పార్టీ కార్యాలయంలో సోమవారం బిఆర్ఎస్ వాల్‌పోస్టర్‌ను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఈ నెల 27న ఎల్కతుర్తిలో జరిగే రజతోత్సవ సభకు గ్రామాల నుండి బిఆర్ఎస్ నాయకులు అధిక సంఖ్యలో తరళిరావాలన్నారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా రాష్ట్ర మాజి ముఖ్యమంత్రి కల్లకుంట్ల చంద్రశేఖర్‌రావు హాజరవుతారన్నారు. ఈ కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షులు సుకినె రాజేశ్వర్‌రావు, మండల ప్రధాన కార్యదర్శి మేర్గు రాంబాబు, ఉపాధ్యక్షుడు తోటకూరి రాజు, కామిశెట్టి ప్రశాంత్, కంచరకుంట్ల శ్రీనివాస్‌రెడ్డి, గుండెకారి రంగారావు, లాండె రమేష్, గుండెకారి రవికుమార్, బోంపెల్లి రజినీకర్‌రెడ్డి, ఉమేష్‌రెడ్డి, తిరుపతిరెడ్డి, రవీంద్రనాయక్, ముదురకోల కృష్ణ, బండి జగన్నాథం, నగనబోయిన తిరుపతియాదవ్, మోహన్, తుమ్మలపల్లి మహేందర్, శ్రీనివాస్‌రెడ్డి, కొత్తపెల్లి శంకర్, మాలోతు శంకర్ తదితరులు పాల్గొన్నారు.

# అగ్ని ప్రమాదాల పట్ల అప్రమత్తత అవసరం

**రాష్ట్ర దేవాదాయ అటవీ పర్యావరణ శాఖ మాత్యులు శ్రీమతి కొండా సురేఖ**

**అగ్ని మాపక వారోత్సవాల పోస్టర్ కరపత్రాన్ని ఆవిష్కరించిన మంత్రి.**

**ఈ నెల 14 నుండి 20 వరకు అగ్ని మాపక వారోత్సవాలు...**

*వరంగల్ బ్యూరో, ప్రభాత వార్త*

అగ్ని ప్రమాదాల పట్ల అప్రమత్తత అవసరం అని రాష్ట్ర దేవాదాయ అటవీ పర్యావరణ శాఖ మాత్యులు శ్రీమతి కొండా సురేఖ అభిప్రాయపడ్డారు.తెలంగాణ ఫైర్ డిజాస్టర్ రెస్పాన్స్ ఎమర్జెన్సీ !! సివిల్ డిఫెన్స్ విభాగం ఈ నెల 14 నుండి 20 వరకు నిర్వహించనున్న అగ్ని మాపక వారోత్స వాల నేపథ్యం లో వరంగల్ జిల్లా ఆధ్వర్యం లో రూపొం దించిన పోస్టర్ (గోడ పత్రిక) పాంప్లెంట్ (కరపత్రం) ను మంత్రి ఆవిష్కరి ంచారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ"అగ్ని ప్రమాదాలు జరగకు ండా ప్రజలు తీసుకోవాల్సి న జాగ్రత్త చర్యల గురించి ప్రచారం చేస్తూ ప్రజల ను చైతన్యవంతులను చేయడం ఈ వారోత్స వాల ముఖ్య ఉద్దేశం అని అన్నారు. ఒక అతి చిన్న నిప్పురవ్వను అలక్ష్యం చేసినా అది మనకు అతి ఘోరమైన ప్రాణనష్టం, ఆస్తి నష్టం కలిగించవచ్చని, దేశసంపద ధ్వంసం కావచ్చని కాబట్టి అగ్ని విషయంలో ఏమాత్రం అజాగ్రత్త పనికిరాదని సూచిం చారు. ఏదైనా అగ్ని ప్రమాదము సంబంధించిన తర్వాత చర్యలు తీసుకో వడం కంటే ముందస్తుగా జాగ్రత్తలు తీసుకోవడం వల్ల నష్టాన్ని అరికట్టొచ్చని ముఖ్యంగా గృహిణులు దేవుని వద్ద దీపాలు పెట్టే క్రమంలో తగు జాగ్రత్తలు తీసుకోవాలని, షాపింగ్ మాల్స్ హాస్పిటల్స్ ఇండస్ట్రీస్ లలో అగ్నిమాపక విభాగం వారు జాగ్రత్తలను సూచిస్తారని నిర్మాణాలు చేపట్టే క్రమంలో ఖచ్చితంగా వారు సూచించే పద్ధతులను పాటించాల్సి ఉంటుందని అగ్ని ప్రమాదాలు సంభవించినపుడు దాన్ని అరికట్టడానికి ఫైర్ ఫైటింగ్ వంటి ప్రక్రియల ద్వారా అగ్ని కీలలు ఇతర ప్రాంతాలకు వ్యాపించకుండా చర్యలు చేపడతారని అన్నారు. వేసవి కాలం నేపథ్యం లో అగ్ని ప్రమా దాలు సంబంధించే అవకాశం ఎక్కువగా ఉంటుందని ఇందుకు సంబంధించి అగ్నిమాపక విభాగం వారు రూపొందించిన కరపత్రాలు గోడపత్రాల ద్వారా ప్రజలు అవగాహన పొంది ప్రమాదాలు సంభవించకుండా ముందు జాగ్రత్తలు తీసుకోవాలని మంత్రి సూచించారు. ఈ కార్యక్రమంలో నగర మేయర్ శ్రీమతి గుండు సుధారాణి కార్పొరేటర్ లు ప్రవీణ్ కుమార్ భోగి సువర్ణ సురేష్ దిడ్డి కుమారస్వామి డిఎఫ్ఓ కే వి సతీష్ కుమార్ ఎస్ఎఫ్ఓ రాజేశ్వర్ రావు జమేధార్ మాధవ



# భారతరత్న డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ సమ సమాజ స్వప్నికుడు

**విద్యతోనే సమ సమాజ నిర్మాణ స్థాపన సాధ్యం.**

**విశ్వవిజ్ఞాని డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ అందరివాడు**

**మహనీయుని ఆశయ సాధనకు ప్రతి ఒక్కరు కృషి చేయాలి.**

**అంటరానితనం కుల నిర్మూలనకు ఆయన చేసిన కృషి మరువలేనిది.**

**ప్రముఖ భారతీయ న్యాయవాది స్వతంత్ర భారత తొలి న్యాయ శాఖ మంత్రి.**

**భారత రాజ్యాంగ శిల్పి, ఆర్థిక శాస్త్రవేత్త, రాజకీయ నేత సంఘసంస్కర్త డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్.**

**జిల్లా గ్రామీణ అభివృద్ధి అధికారి కౌసల్యా దేవి.**

*వరంగల్ ఏప్రిల్ 14 ప్రభాతవార్త :*

భారత రాజ్యాంగ రూప శిల్పి, ఆర్థిక శాస్త్రవేత్త, రాజకీయ నేత, సంఘసంస్కర్త, ప్రముఖ న్యాయవాది, స్వాతంత్ర భారత మొదటి న్యాయశాఖ మంత్రి, విశ్వవిజ్ఞాని ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనారిటీ అణగారిన వర్గాల ఆశాజ్యోతి, మహిళా హక్కుల కోసం ప్రత్యేక చట్టాలను రూపొందించి అందరి వాడిగా నిలిచిన గొప్ప మహానీయుడు భారతరత్న డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ అని జిల్లా గ్రామీణ అభివృద్ధి సంస్థ వరంగల్ జిల్లా అధికారి డిఆర్డివో కౌసల్య దేవి అన్నారు. సోమవారం భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ 134వ జయంతి వేడుకలు డిఆర్డిఏ కార్యాలయంలో సెర్ప్‌డిఆర్డిఏ ఉద్యోగులు ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి డిఆర్డిఓ కౌసల్య దేవి ముఖ్యఅతిథిగా పాల్గొని అంబేద్కర్ చిత్రపటానికి పూలమాలవేసి ఘన నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఉద్యోగులు పండ్లు సీట్లు పంపిణీ చేసుకొని సంబరాలు జరుపుకున్నారు. అనంతరం గౌరవ డిఆర్డిఓ కౌసల్య దేవి మాట్లాడుతూ... విద్యతోనే సమ సమాజ నిర్మాణం సాధ్యమవుతుందని, డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ బాల్యంలోనే ఎన్నో అవహేళనకు లోనైనప్పటికీ, పట్టుదలతో విద్యనభ్యసించి 34 డిగ్రీ పట్టాలు సాధించి విశ్వవిజ్ఞానిగా నిలిచారని కొనియాడారు. అంటరానితనం కుల నిర్మూలన కోసం ఆయన చేసిన కృషి మరువలేనిదని అన్నారు. డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ అణగారిన వర్గాల ప్రజల సంక్షేమ అభివృద్ధి కోసం తన కుటుంబాన్ని త్యాగం చేసిన గొప్ప త్యాగశీలన్నారు. భారతీయ ప్రముఖ న్యాయవాదిగా, ఆర్థిక శాస్త్రవేత్త, రాజకీయ నేత, సంఘసంస్కర్త గా కాకుండా స్వతంత్ర భారతదేశ మొట్టమొదటి కేంద్ర న్యాయశాఖ మంత్రిగా భారత రాజ్యాంగ నిర్మాతగా ఆయన చేసిన సేవలు చిరస్మరణీయమని కొనియాడారు. డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ ఒక వర్గానికి పరిమితం కాదని యావత్ భారత్ ప్రజానీకానికి ముందు చూపుతో ప్రపంచ దేశాలు గర్వించే విధంగా భారత రాజ్యాంగాన్ని అద్భుతంగా రాసిన గొప్ప మేధావి ఆమె తెలిపారు. అంబేద్కర్ ఆశయ సాధన కోసం ప్రతి ఒక్కరు కృషి చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో అడిషనల్ డిఆర్డిఓ రేణుకా దేవి ఏవో పరమాత్మ జిల్లా ప్రాజెక్ట్ మేనేజర్లు మునిగాల దయాకర్ కందకట్ల సరిత ఏపీఎంలు సుధాకర్, పాలకుర్తి ధర్మేందర్, ప్రేమ్ రాజ్ గీత సిసి గోలి కొమరయ్య కంప్యూటర్ ఆపరేటర్లు కిరణ్ సాంబయ్య రమేష్ రాణి డిఆర్డిఏ ఉద్యోగులు రాంబాబు సురేష్ సీసీ రాకేష్ వివిధ విభాగాల సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.



# అంబేద్కర్ ఆశయాలను కొనసాగించాలి

**రాజ్యాంగ ప్రకారమే పాలన జరగాలి:**

**మండల మహనీయుల చైర్మన్ కొలుగూరి రాజు**

*భీముదేవరపల్లి ఏప్రిల్ 14 ప్రభాతవార్త:*

అంబేద్కర్ ఆశయాలను కొనసాగించే బాధ్యత మనదే అని మహనీయుల చైర్మన్ కొలుగూరి రాజు అన్నారు. ఆదివారం రోజున మేజర్ గ్రామపంచాయతీ ముల్కనూర్ అంబేద్కర్ చౌరస్తా వద్దమండల మహనీయుల కమిటీ ఏర్పాటుచేసిన 134వ అంబేద్కర్ జయంతి కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా మండల మహనీయులకమిటీ చైర్మన్ కొలుగూరి రాజు అంబేద్కర్ విగ్రహానికి పూలమాలవేసి ఘనంగా నివాళులర్పించిన అనంతరం వారు మాట్లాడుతూ ప్రతి ఒక్కరికి విద్య హక్కు, సంపద హక్కు రాజ్యాంగం తోనే పొందుతారని అన్నారు. భారతదేశం అంబేద్కర్ అందించిన రాజ్యాంగం ప్రకారం దేశ పాలన జరుగుతుందని అన్నారు. ఈ కార్యక్రమంలో జేఏసీ చైర్మన్ డ్యాగల సారయ్య, మాజీ వైస్ ఎంపీపీ ఏఖ్రా,సర్పంచ్ మాడుగుల కొమురయ్య, ప్రొఫెసర్ వీరన్న కవ్వ లక్ష్మారెడ్డి మాజీ ఎంపిటిసి బొల్లంపల్లి రమేష్, ప్రెస్ క్లబ్ ప్రెసిడెంట్ జానా రమేష్, చె ప్యాలా ప్రకాష్, డాక్టర్ ఎదులాపురం తిరుపతి రేణిగుంట బిక్షపతి చిదురాల స్వరూప, ఎంఈఓ సునీత రాణి, మాట్ల వెంకటస్వామి, కండే సుధాకర్, తాళ్లపల్లి మధుకర్ తదితర మండల అంబేద్కర్ అభిమానులు తదితరులు పాల్గొన్నారు






# అంబేద్కర్ జీవితం అందరికీ ఆదర్శం

**భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ గారికి టీఎస్ యుటిఎఫ్ ఘనంగా నివాళులు**

*వరంగల్ బ్యూరో, ప్రభాత వార్త*

ప్రపంచంలో ఉన్న అందరు మానవులకు అంబేద్కర్ జీవితం ఒక ఆదర్శనీయమని టీఎస్ యుటిఎఫ్ రాష్ట్ర ఆడిట్ కమిటీ సభ్యులు డి కిరణ్ కుమార్ అన్నారు. సోమవారం డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ జయంతి పురస్కరించుకొని టీఎస్ యుటిఎఫ్ భవన్లో జరిగిన సమావేశంలో




రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ గారికి చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా ముఖ్యఅతిథిగా హాజరైన టీఎస్ యుటిఎఫ్ రాష్ట్ర ఆడిట్ కమిటీ సభ్యులు డి కిరణ్ కుమార్ మాట్లాడుతూ అంబేద్కర్ దేశంలోని బడుగు, బలహీన వర్గాల వారికే కాకుండా అందరికీ సమాన విద్యా అవకాశాలు, ఉద్యోగ అవకాశాలు కల్పించేలా భారత రాజ్యాంగాన్ని రూపొందించారని, విద్య ద్వారానే అభివృద్ధి సాధ్యమని డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ నిరూపించారని అన్నారు .ఇంకా ఈ కార్యక్రమంలో టీఎస్ యుటిఎఫ్ హనుమకొండ జిల్లా ప్రధాన కార్యదర్శి పెండెం రాజు, వరంగల్ జిల్లా అధ్యక్ష ,ప్రధాన కార్యదర్శులు తాటికాయల కుమార్, సి సుజన్ ప్రసాదరావు, ఉపాధ్యక్షులు మేకిరి దామోదర్ ,జిల్లా కార్యదర్శులు సిఎస్ఆర్ మల్లిక్, సిహెచ్ లింగారావు ,గుండు కరుణాకర్, రమేష్, పాక శ్రీనివాస్, నామోజు శ్రీనివాస్, బి వెంకటేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

# బిజెపి ఆధ్వర్యంలో అంబేద్కర్ జయంతి

*భీమదేవరపల్లి ఏప్రిల్ 14 ప్రభాతవార్త:*

ముల్కనూర్ లో అంబేద్కర్ జయంతిని బిజెపి నాయకులు ఘనంగా నిర్వహిస్తారు. ఆదివారం రోజున మండల బిజెపి పార్టీ కార్యాలయం నందు బిజెపి కార్యకర్తలు అంబేద్కర్ చిత్రపటానికి పూలమాలవేసి ఘనంగా నివాళులర్పించారు ఈ సందర్భంగా బిజెపి నాయకులు మాట్లాడుతూ భారత రాజ్యాంగ నిర్మాత అంబేద్కర్ ను రాజకీయంగా మానసికంగా అవమానించింది కాంగ్రెస్ పార్టీ అని ఎద్దేవా చేశారు. మోడీ ప్రభుత్వం అంబేద్కర్ జన్మస్థలాన్ని, చదువుకున్న ప్రదేశాలను పర్యాటక కేంద్రంగా గుర్తించి అభివృద్ధి చేస్తున్నారని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో బిజెపి జిల్లాకార్యదర్శి మాచర్ల కుమార్, మండల బిజెపి పార్టీ అధ్యక్షులు శ్రీ రామోజీ శ్రీనివాస్ సిద్దిపేట జిల్లా కౌన్సిల్ మెంబర్ పైడిపల్లి పృధ్వీరాజ్ గౌడ్ సీనియర్ నాయకులు దొంగల కొమురయ్య ఊస కోయిల కిషన్ అయితే సాయి తేజ గండు సారయ్య దొంగల వేణు నారాయణ దొంగల రాణా ప్రతాప్ కంకల సదానందం మాడుగుల అజిత్ తాళ్లపల్లి సతీష్ తదితరులు పాల్గొన్నారు



## జనగామ వార్త

# పంటనష్టాన్ని పరిశీలించిన జిల్లా అధికారులు

- 4043ఎకరాలు వరి, 496ఎకరాలు మామిడి పంటనష్టం అంచనా
- రైతులకు అండగా ఉంటాం
- జిల్లా వ్యవసాయ, ఉద్యానవనశాఖ అధికారులు రామారావు, శ్రీధర్

ప్రభాతవార్త ప్రతినిధి, జనగామ :

జనగామ జిల్లావ్యాప్తంగా ఆదివారం మధ్యాహ్నం ఈదురుగాలులతో వడగండ్ల వర్షం బీభత్సం సృష్టించడంతో పంటనష్టం అంచనాకోసం జిల్లా కలెక్టర్ షేక్ రిజ్వాన్‌బాషా ఆదేశాల మేరకు సోమవారం జిల్లా వ్యవసాయ, ఉద్యానవన శాఖ అధికారులు సందర్శించి పరిశీలించారు. ఈసందర్భంగా జిల్లాలోని చిల్పూర్, పాలకుర్తి, దేవరుప్పుల, కొడకండ్ల, లింగాల ఘన్పూర్, తరిగొప్పుల, జనగామ మండలాల్లో నిన్న సాయంత్రం కురిసిన అకాల



వర్షానికి, వడగండ్ల వానకు నష్టపోయిన మామిడి తోటలు, వరి పంటలను జిల్లా వ్యవసాయ, ఉద్యాన వన శాఖ అధికారులు రామారావు నాయక్, శ్రీధర్ పరిశీలించారు. ఈ సందర్భంగా జనగామ మండలంలోని పెంబర్తి, సిద్దంకి గ్రామాల్లో, లింగాలఘనపురం మండలంలోని కళ్లెం గ్రామంలో పంట నష్టపోయిన రైతులతో సమావేశమై పంట నష్ట వివరాలను జిల్లా కలెక్టర్ ద్వారా ప్రభుత్వానికి నివేదిస్తామని తెలియజేశారు. ఈ క్రమంలో చిల్పూర్ మండలంలో వరిపంట 1010ఎకరాల్లో నష్టం వాటిల్లగా, దేవరుప్పుల మండలంలో వరి పంట 88ఎకరాల్లో నష్టం జరిగినట్లు, అలాగే మామిడి తోట 4ఎకరాలతో కలిపి మొత్తం 92ఎకరాల్లో పంటనష్టం వాటిల్లినట్లు జిల్లా వ్యవసాయ ఉద్యానశాఖ అధికారులు తెలిపారు. అదేవిధంగా జనగామ మండలంలో వరిపంట 2291ఎకరాల్లో పంటనష్టం దెబ్బతినగా, మామిడి తోట 367ఎకరాలతో కలిపి మొత్తం 2658ఎకరాల్లో పంటనష్టం వాటిల్లినట్లు తెలిపారు. అలాగే కొడకండ్ల మండలంలో వరి పంట74ఎకరాల్లో నష్టం వాటిల్లగా, లింగాలఘనపురం మండలంలో వరిపంట 240ఎకరాల్లో నష్టం జరిగిందని, మామిడి తోట 125ఎకరాల్లో నష్టం ఏర్పడినట్లు తెలిపారు. పాలకుర్తి మండలంలో వరి పంట 280ఎకరాల్లో నష్టం వాటిళ్లగా, తరిగొప్పుల మండలంలో వరి పంట 60ఎకరాలతో కలిపి మొత్తం వరిపంట 4043ఎకరాల్లో నష్టం వాటిళ్లగా, మామిడి తోటలు మొత్తం 496ఎకరాల్లో వాటిల్లిందని, వరి, మామిడిపంటలు మొత్తం 4539ఎకరాల్లో పంట నష్టం వాటిల్లినట్లుగా ప్రాథమిక నివేదికను ప్రభుత్వానికి సమర్పించినట్లు జిల్లా వ్యవసాయశాఖ, ఉద్యానవనశాఖ అధికారులు రామారావు, శ్రీధర్ తెలియచేశారు. అదేవిధంగా రైతుల వారీగా పూర్తి సమగ్ర నివేదికను తయారు చేసి సమర్పించవలసిందిగా వ్యవసాయ విస్తరణ అధికారులను ఆదేశించారు. ఈ పర్యవేక్షణలో ఏడీఏ వసంత, ఏఓ వెంకటేశ్వర్లు, వ్యవసాయ విస్తరణ అధికారి ప్రత్యూష తదితరులు పాల్గొన్నారు.

## దెబ్బతిన్న పంటపొలాలు సందర్శన

జనగామ రూరల్, ఏప్రిల్ 14 ప్రభాతవార్త :

జనగామ మండలం పెంబర్తి గ్రామంలో అకాలవర్షానికి దెబ్బతిన్న పంటలను కాంగ్రెస్ పార్టీ జనగామ నియోజకవర్గ ఇన్‌చార్జి కొమ్మూరి ప్రతాప్‌రెడ్డి పరిశీలించారు. గ్రామంలో నిన్న రాత్రి కురిసిన వడగండ్ల వానకు నేలమట్టమైన పంటపొలాలను పరిశీలించి రైతులను ఓదార్చారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జరిగిన నష్టాన్ని అంచనా వేసి ప్రభుత్వ పరమైన సహాయ సహకారాలు అందించేలా కృషి చేస్తానని హామీ ఇచ్చారు. జిల్లా అధికార యంత్రాంగం జరిగిన నష్టంపై నివేదికలు సిద్ధం చేయాలన్నారు. సమస్యను జిల్లా ఇంచార్జి మంత్రి దృష్టికి తీసుకెళ్లి పరిష్కరించేందుకు ప్రత్యేక చొరవ తీసుకుంటామని రైతులకు ధైర్యం చెప్పారు. కార్యక్రమంలో జనగామ వ్యవసాయ మార్కెట్ చైర్మన్ బనుక శివరాజు యాదవ్, పిఏసిఎస్ మాజీ చైర్మన్ నిమ్మతి మహేందర్ రెడ్డి, డాక్టర్ రాజమోళి, బండ్రు సిద్ధులు, అంబాల శ్రీనివాస్, సంకటి యాదగిరి, గొలుసుల దుర్గేశ్, అంబాల రఘునాథ్, ఆత్మకూరు స్వామి, ఎంబరి హన్మంతరావు, వంశీధర్‌రెడ్డి, గొలుసుల దుర్గచలం(గద్దర్), ఎండీ ఇబ్రహీం, శీలం కొండల్‌రెడ్డి, శాగ శివయ్య, ఆత్మకూరి ప్రభాకర్, అంబాల చిన్న సంపత్, ఆత్మకూరి భానుచందర్, బస్వరాజు మల్లేష్, బుర్రి కరుణాకర్ తదితరులు పాల్గొన్నారు.



## బీసీల కోసం "మన ఆలోచన సాధన సమితి"

జనగామ టౌన్, ఏప్రిల్ 14 ప్రభాతవార్త :

బీసీల అభ్యున్నతి కొరకు " మన ఆలోచన సాధన సమితి" పని చేస్తుందని బిసి కుల సంఘాల జనగామ జిల్లా సమన్వయ కర్త కన్న పరశురాములు అన్నారు. బిసిల కోసం ఈనెల15 వ తేదీ ఎగ్జిబిషన్ గ్రౌండ్ హైదరాబాద్‌లో ఏర్పాటు చేసిన మన ఆలోచన సాధన సమితి ఆవిర్భావ సభకు సంబందించిన పోస్టర్, కరపత్రంను సోమవారం జనగామ జిల్లా



కేంద్రంలో ఆవిష్కరించారు. ఈ సందర్భంగా పరశురాములు మాట్లాడుతు బీసీల సామాజిక, ఆర్థిక, రాజకీయ, సాంస్కృతిక హక్కుల సాధన కోసం ఉద్యమిస్తున్న కటకం నర్సింగరావు నేతృత్వంలో ప్రారంభిస్తున్న "మన ఆలోచన సాధన సమితి" ని బిసిలు అందరూ స్వాగతించి సహకరించాలి అని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో వివిధ బి సి కుల సంఘాల యువ నాయకులు మామిండ్ల ఆంజనేయులు, సిద్ధం శివకుమార్, పిట్టల సురేష్ ముదిరాజ్, గునిగంటి రామకృష్ణ, గుజ్జుల కుమారస్వామి కాగితాల అజయ్ సాగర్, నోముల శ్రావణ్, నవీన్ కుమార్, ఈశ్వర్ సాయి తదితరులు పాల్గొన్నారు.

# జిల్లా వ్యాప్తంగా ఘనంగా అంబేద్కర్ జయంతి వేడుకలు

ప్రభాతవార్త ప్రతినిధి, జనగామ :

జనగామ జిల్లావ్యాప్తంగా అన్ని మండలకేంద్రాలు, గ్రామాల్లో డాక్టర్ బీఆర్.అంబేద్కర్ జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. జిల్లాకేంద్రంలోని బస్టాండ్ సెంటర్ వద్ద సోమవారం డాక్టర్ బి.ఆర్.అంబేద్కర్ 134వ జయంతిని పురస్కరించుకుని జిల్లా షెడ్యూల్ కులముల సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో జనగామ ఎమ్మెల్యే పల్లా రాజేశ్వర్ రెడ్డి, జిల్లా కలెక్టర్ షేక్ రిజ్వాన్ బాషా, డి.సి.పి.రాజమహేంద్ర నాయక్, ఏ.సి.పి. నితిన్ చేతన్, ఆర్డీఓ గోపిరామ్ మహనీయుని విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. అనంతరం నిర్వహించిన సభలో డాక్టర్ బి.ఆర్.అంబేద్కర్ జయంతి వేడుకల సందర్భంగా కేక్ కట్ చేసి పండుగ వాతావరణం కల్పించారు. ఈ కార్యక్రమంలో ఆర్డీఓ గోపిరామ్, జిల్లా షెడ్యూల్ కులముల అభివృద్ధి అధికారి డాక్టర్ విక్రమ్ కుమార్, ఎస్సి కార్పొరేషన్ ఈడీ మాధవిలత, ఉత్సవ కమిటీ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

**– పాలకుర్తిలో..:**

భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ జయంతిని సోమవారం నిర్వహించారు. మండలకేంద్రంలో క్యాంపు కార్యాలయంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు ఆయన చిత్రపటానికి పూలమాలవేసి నివాళులర్పించారు. సేవలను కొనియాడారు. పాలకుర్తి చౌరస్తాలో ఎమ్మార్పీఎస్ నాయకులు అంబేద్కర్ విగ్రహానికి పూలమాల వేసి సేవలను కొనియాడారు. విష్ణుపురంలో ప్రముఖ సామాజికవేత్త వీరన్న నూతన విగ్రహాన్ని ఆవిష్కరించారు. భాజపా ఆధ్వర్యంలో



అంబేద్కర్ మండల అధ్యక్షులు రవికుమార్, నవీన్ చిత్రపటానికి నాయకులు పూలమాలసి నివాళులర్పించారు. బమ్మెర, గూడూరు, చెన్నూరు లోని అంబేద్కర్ జయంతి కార్యక్రమాలు నిర్వహించారు.

**–బచ్చన్నపేటలో..:**

బచ్చన్నపేట మండల కేంద్రంలో రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బీఆర్ అంబేద్కర్134 జయంతిని విగ్రహ ప్రతిష్టాపన కమిటీ అధ్యక్షులు కంత్రి సత్తయ్య ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా వివిధ పార్టీల నాయకులు కుల సంఘాల నాయకులు పాల్గొని మాట్లాడుతూ, సమాజంలో అణగారిన వర్గాల అభ్యున్నతికి, హక్కుల సాధనకు చేసిన కృషి చిరస్మరణీయుడు అంబేద్కర్ అని కొనియాడారు. కార్యక్రమంలో, ఎమ్మార్పీఎస్ జిల్లా అధ్యక్షులు పైసా రాజశేఖర్, ఎమ్మార్పీఎస్ జిల్లా కార్యదర్శిఅల్వాల రాజు, మాల మహానాడు విద్యార్థి నాయకులు, మల్యాల అఖిల్, తమ్ముడి మహేందర్, స్వరాజ్, సిరిపాటి రాందాస్, చింతల కర్ణాకర్, పంచాయతీ సెక్రెటరీ నరసింహచారి, కాంగ్రెస్ పార్టీ నాయకులు, నల్లగొని బాలకిషన్, సిపిఎం పార్టీ మండల కార్యదర్శి బెల్లంకొండ వెంకటేష్, టిడిపి రాష్ట్ర నాయకులు అల్లాదుర్గం వెంకటేష్, జిల్లా సందీప్, గుర్రం బాలరాజు, విహెచ్పిఎస్ మండల నాయకులు అల్వాల స్వామి, కాంగ్రెస్ పార్టీ మహిళా అధ్యక్షురాలు బొమ్మర్ల వేణు వందనం, బుర్ర బాలమణి, యాదగిరి, తురక్కపల్లి శ్రీనివాస్, కిష్టయ్య, అలవాల రమేష్, కర్ర నరేష్, మట్టి బాలరాజ్, తదితరులు పాల్గొన్నారు.

**– నర్మెటలో..:**

రాజ్యాంగ నిర్మాత బలహీన వర్గాల ఆశాజ్యోతి డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ 134వ జయంతిని పురస్కరించుకొని సోమవారం మండలంలో ఆయనకు పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా ప్రభుత్వ కార్యాలయాలతో పాటు పలు గ్రామాలలోని ఆయన విగ్రహాలకు చిత్రపటాలకు పాలాభిషేకాలు చేసి పూలమాలలు వేసి కేకులు కట్ చేసి స్వీట్లు పంపిణీ చేసి ఆయనను స్మరించుకున్నారు. కార్యక్రమంలో కాంగ్రెస్ బిజెపి, బిఆర్ఎస్, ఎమ్మార్పీఎస్, దళిత యూత్ సంఘాలు పాల్గొన్నారు.

**– రఘునాథపల్లిలో..:**

భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ జయంతి వేడుకలను రఘునాథపల్లి మండలంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా అంబేద్కర్ చేసిన సేవలను పలువురు కొనియాడారు. ఈ కార్యక్రమంలో జనగామ జిల్లా గ్రంథాలయ చైర్మన్ మారుజోడు రాంబాబు మాజీ జెడ్పిటిసి బొల్లం అజయ్ మణికంఠ కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు కొళ్లరవి గౌడ్, మండల ప్రధాన కార్యదర్శి భాస్కర్ యాదవ్, బిఆర్ఎస్ నియోజకవర్గం నాయకులు వై.కుమార్ గౌడ్, మండల అధ్యక్షులు రమేష్ యాదవ్, మండల కోఆర్డినేటర్ ముసిపట్ల విజయ్, యూత్ అధ్యక్షులు దుబ్బాక హరీష్ గౌడ్, టీడీపీ మండల అధ్యక్షులు బొక్క రామ చంద్రయ్య (చంద్రబాబు), సిపిఐ మండల కార్యదర్శి కావటి యాదగిరి, ఎమ్మార్పీఎస్ రాష్ట్ర నాయకులు కొయ్యడ మల్లేష్, జెరిపోతుల సుధాకర్, చుంచు సురేందర్, భవన నిర్మాణ రంగాల రాష్ట్ర నాయకులు రాసమల్ల కోమురయ్య, మాజీ ప్రజాప్రతినిధులు, అంబేద్కర్ అభిమానులు తదితరులు పాల్గొన్నారు.

# ఆపరేషన్ కగార్‌ను వెంటనే ఎత్తివేయాలి

-సిపిఐఎంఎల్

న్యూడెమోక్రసీ డిమాండ్

నర్సంపేట, ఏప్రిల్ 14, ప్రభాతవార్త



ఆపరేషన్ కగార్‌ను వెంటనే ఎత్తివేయాలని మావోయిస్టు పార్టీతో కేంద్రప్రభుత్వం శాంతిచర్చలు జరపాలని సిపిఎంఎల్ న్యూడెమోక్రసీ రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు మండల వెంకన్న అన్నారు. సోమవారం నర్సంపేటలోని సిపిఐఎంఎల్ న్యూడెమోక్రసీ పార్టీ ఆధ్వర్యంలో పార్టీ కార్యాలయంలో రౌంట్ టేబుల్ సమావేశం పార్టీ డివిజన్ కార్యదర్శి ఎలకంటి రాజేందర్ అధ్యక్షతన జరిగింది. ఈ రౌండ్ టేబుల్ సమావేశానికి ముఖ్య అతిథిగా హాజరైన వెంకన్న మాట్లాడుతూ కేంద్రంలో మూడోసారి అధికారంలోకి వచ్చిన బిజెపి ప్రభుత్వం ఛత్తీస్‌ఘడ్‌లో ఉన్న కోట్లాది రూపాయల విలువైన సమాజ వనరులను సంపదను కార్పొరేట్ కంపెనీలకు దోచిపెట్టడం కోసం భారతదేశ మూలవాసులైన ఆదివాసీలపై అతి క్రూరంగా గత మూడు నాలుగు దశాబ్దాలుగా తీవ్రమైన మరణకాండము కొనసాగిస్తూనే ఉంది. ఆ ఆదివాసీ సమాజానికి ఆదివాసీ ప్రజలకు ఉండగా ఉన్నటువంటి విప్లవకారులని బూటకపు ఎన్కౌంటర్ల పేరుతో అత్యంత అమానవీయంగా కిరాతకంగా హత్యలు చేస్తూ ఆదివాసీ ప్రజలని భయభ్రాంతులకు గురి చేస్తుందని 1990 నుంచి ఆపరేషన్ సంబంధాలు ఆపరేషన్ గ్రీన్ టైగర్స్ సల్వాజుడం ఆపరేషన్ కగార్ వివిధ రకాల పేర్లతోటి లక్షలాది కేంద్ర సైన్యంతో మధ్యభారతాన్ని సరిహద్దు ప్రాంతంగా మారుస్తూ యుద్ధ వాతావరణ పరిస్థితిని కొనసాగిస్తుందని ఇది గాజా ఉక్రేయిన్లకన్నా కారణస్థితిని దాటిపోయిందని మన పక్కన ఉన్నటువంటి ఆదివాసీ జీవితాలపై భారత సైన్యం తీవ్రంగా దాడి చేస్తున్న విధానాన్ని ప్రజలు, ప్రజాస్వామిక వాదులు వివిధ రాజకీయ పార్టీలు మానవతా వాదులు వ్యతిరేకం చాలని ప్రభుత్వ కార్పొరేట్ విధానాలకు అనుకూలంగా ప్రజాస్వామ్యానికి వ్యతిరేకంగా పనిచేస్తున్న పాలకు లను నిలదీయాల్సి నటువంటి ప్రశ్నించి ఎదురించాల్సి నటువంటి సమయం ఆసన్నమైందని అన్నారు. ఈ కార్యక్రమంలో పంజాల రమేష్, డా.జగదీశ్వర్, జనగాం కుమారస్వామి, గంగుల దయాకర్, కొత్తకొండ రాజమౌళి, రమేష్, భద్రు, రఘుపతి, జీజుల సాగర్, సాంబరాతి మల్లేషం, గోవర్ధనచారి, కల్లెపల్లి ప్రణయ్‌దీప్, గట్టి కృష్ణ, గొర్రె ప్రదీప్, బీమగాని మల్లయ్య, ఆకుల వెంకటస్వామి, చిలువేరు పూలక్క, సౌందర్య, బిక్షపతి, అశోక్, ఐలయ్య, భోగి సారంగపాణి, సామన్న, వీరస్వామి తదితరులు పాల్గొన్నారు.




## నూతన వధూవరులను ఆశీర్వదించిన ఎమ్మెల్యే

దుగ్గొండి, ఏప్రిల్ 14, ప్రభాతవార్త



మండలంలోని మర్రిపల్లి గ్రామానికి చెందిన ద్యాగం నర్సింగరావు రాణి దంపతుల కుమారుడు ద్యాగం హరీష్, దీపికల వివాహానికి సోమవారం హాజరై నూతన దంపతులను నర్సంపేట ఎమ్మెల్యే దొంతి మాధవరెడ్డి అక్షింతలు వేసి ఆశీర్వదించారు. ఈ కార్యక్రమంలో టిపిసిసి సభ్యుడు పెండెం రామానంద్, నర్సంపేట బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు తోకల శ్రీనివాస్‌రెడ్డి, మండల పార్టీ అధ్యక్షుడు ఎర్రల్ల బాబు, మాజీ సర్పంచ్ ద్యాగం రాజేందర్, ద్యాగం శివాజీ, కుంట రాజ్‌కుమార్, బాసబోయిన సంజీవ, ఎర్ర యాదిరెడ్డి, పాలడుగుల రాజయ్య, అలాపురం ప్రదీప్, బోయిని రంజిత్, ఓలిగే శివాజీ, తదితరులు పాల్గొన్నారు.

# ప్రజాస్వామ్యానికి జీవం పోసిన మహనీయుడు డా.బిఆర్ అంబేద్కర్

-ఎమ్మెల్యే దొంతి మాధవరెడ్డి

నర్సంపేట, ఏప్రిల్ 14, ప్రభాతవార్త



ప్రజాస్వామ్యానికి రాజ్యాంగంతో ప్రాణం పోసిన మహనీయుడు డా.బిఆర్ అంబేద్కర్ అందరికి స్ఫూర్తిదాయకమని ఎమ్మెల్యే దొంతి మాధవరెడ్డి అన్నారు. సోమవారం డా.బాబాసాహెబ్ అంబేద్కర్ 134వ జయంతి సందర్భంగా నర్సంపేట నియోజకవర్గంలోని అంబేద్కర్ సెంటర్ నందు బాబాసాహెబ్ అంబేద్కర్ విగ్రహానికి పూలమాల వేసి నివాళ్లర్పించారు. అనంతరం ఎమ్మెల్యే మాట్లాడుతూ డా.బిఆర్. అంబేద్కర్ భారత రాజ్యాంగాన్ని రాసి పేద ప్రజల బతుకుల్లో వెలుగులు నింపారని అటువంటి మహనేత రాజ్యాంగ స్ఫూర్తిని అంబేద్కర్ ఆశయాలను దెబ్బతీసేలా కేంద్రంలోని బిజెపి ప్రభుత్వం వ్యవహరిస్తున్నదని వారి కుట్రను తిప్పికొట్టేందుకే జైబాపు జై భీమ్ జై సంవిధాన్ రాజ్యాంగ పరిరక్షణ యాత్ర కాంగ్రెస్ పార్టీ దేశవ్యాప్తంగా నిర్వహిస్తున్నదని అన్నారు. అనగారిన వర్గానికి డా.బిఆర్ అంబేద్కర్ ఆశాకిరణం అని బడుగు బలహీనుల జీవితాల్లో వెలుగు నింపిన మహనీయుడని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ప్రజాప్రతినిధులు, నాయకులు, యువకులు, ప్రజా సంఘాల నాయకులు మహిళలు తదితరులు పాల్గొన్నారు. బిఆర్ఎస్ పార్టీ ఆధ్వర్యంలో నిర్వహించిన కార్యక్రమంలో గోనె యువరాజు, పట్టణ ప్రధాన కార్యదర్శి శ్రీధర్‌రెడ్డి, మాజీ కౌన్సిలర్లు మండల శ్రీనివాస్, దార్ల రమాదేవి, వెంకటేశ్వర్లు, నాయకులు మంద ప్రసాద్, రావుల సతీష్, మద్దెల సాంబయ్య, పెండ్యాల యాదగిరి, కొల్లూరి స్వామి తదితరులు పాల్గొన్నారు. సిపిఎం పార్టీ ఆధ్వర్యంలో నిర్వహించిన కార్యక్రమంలో సిపిఎం జిల్లా కమిటీ సభ్యులు ఈసంపెల్లి బాబు, కోరబోయిన కుమారస్వామి, పట్టణ అధ్యక్షుడు హన్మకొండ శ్రీధర్, కొండికొండ రాజు తదితరులు పాల్గొన్నారు. అదేవిధంగా బిజెపి పార్టీ ఆధ్వర్యంలో నిర్వహించిన కార్యక్రమంలో రాణా ప్రతాప్‌రెడ్డి, వడ్డేపెల్లి నర్సింహరాములు, కట్ల రామచంద్రరెడ్డి, గూడూరు సందీప్ తదితరులు పాల్గొన్నారు. ఎంసిపిఐ నిర్వహించిన కార్యక్రమంలో జిల్లా కార్యదర్శి పెద్దారపు రమేష్, గోనె కుమారస్వామి, హంసారెడ్డి తదితరులు పాల్గొన్నారు. సిపిఐ పార్టీ ఆధ్వర్యంలో నిర్వహించిన కార్యక్రమంలో సిపిఎం రాష్ట్ర సమితి సభ్యులు పంజాల రమేష్, మండల కార్యదర్శి గడ్డం యాకయ్య, మహిళా సమాఖ్య జిల్లా అధ్యక్షురాలు పాలక కవితలు పాల్గొన్నారు. ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో నిర్వహించిన కార్యక్రమంలో ప్రిన్సిపాల్ పల్లం నవీన్, లెక్చరర్లు ఎస్.కమలాకర్, పూర్ణచందర్, బి.సత్యనారాయణలు పాల్గొన్నారు. మున్సిపల్ కార్యాలయంలో నిర్వహించిన కార్యక్రమంలో కమీషనర్ జోనా సిబ్బంది పాల్గొన్నారు.

**నల్లబెల్లిలో....:** ప్రపంచ దిక్సూచి బహుముఖ మేధావి డా.బాబా సాహెబ్ అంబేద్కర్ 134వ జయంతి వేడుకలు మండలంలోని అన్ని గ్రామాల్లో ప్రభుత్వ, ప్రైవేటు రంగాలతో పాటు వివిధ పార్టీలు వివిధ సంఘాల ఆధ్వర్యంలో సోమవారం ఘనంగా నిర్వహించారు. మండల కేంద్రంలోని బస్టాండు కూడలిలో గల అంబేద్కర్ ప్రాంగణంలోని అంబేద్కర్ విగ్రహానికి పూలమాల వేసి ఘన నివాళి అర్పించారు. నందిగామ, రేలకుంట, మేడపల్లి, రంగాపురం తదితర గ్రామాల్లో అంబేద్కర్ యువజన సంఘాల ఆధ్వర్యంతో పాటు వివిధ సంఘాల ఆధ్వర్యంలో ఆ మహనుభావుడి జయంతి వేడుకలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయా సంఘాలు, పార్టీల నాయకులు మాట్లాడుతూ ప్రపంచం గుర్తించిన ప్రముఖుల్లో ఒకరైన మేధావి డా.బాబాసాహెబ్ అంబేద్కర్ అని ఆయన ఆశయ సాధన కోసం రాజ్యాంగ పరిరక్షణ కోసం నేటి యువత ముందుకు సాగాలని ఆయన కోరారు. అంబేద్కర్ రచించిన రాజ్యాంగం ఏ కులానికో, మతానికో సంబంధించింది కాదని ఎస్సీ, ఎస్టీ, బీసీ ఓసీ, మైనార్టీలలో ఆర్థికంగా వెనుకబడిన అందరి కోసం ఆయన రాజ్యాంగం రచించి ఆ ఫలాలను అందేవిధంగా ఏర్పాటు చేశారని వారు గుర్తు చేశారు. మండల కేంద్రంతో పాటు ఆయా గ్రామాలలో స్వీట్ల పంపిణీ కార్యక్రమం చేపట్టారు.

**చెన్నారావుపేటలో....:** భారత రాజ్యాంగ నిర్మాత డా.బిఆర్ అంబేద్కర్ జయంతి వేడుకలు సోమవారం మండలంలో ఘనంగా జరిగాయి. జయంతిని పురస్కరించుకొని స్థానిక మండల పరిషత్ కార్యాలయంలో ఎంపిడిఓ శ్రీవాణి ఆధ్వర్యంలో అంబేద్కర్ చిత్రపటానికి పూలమాల వేసి నివాళ్లర్పించారు. ఇందులో సీనియర్ అసిస్టెంట్ నరేందర్‌తో పాటు ఆఫీస్ సిబ్బంది పాల్గొన్నారు. అలాగే స్థానిక కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో మండల పార్టీ అధ్యక్షుడు భూక్య గోపాల్‌నాయక్ ఆధ్వర్యంలో అంబేద్కర్ చిత్రపటానికి పూలమాల వేసి అనంతరం పండ్లు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో ఆ పార్టీ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు. అలాగే బిఆర్ఎస్ మాజీ మండల అధ్యక్షుడు బాల్నె వెంకన్న ఆధ్వర్యంలో అంబేద్కర్ జయంతి వేడుకలు నిర్వహించారు. అలాగే మండల కేంద్రంలోని బిజెపి ఆర్టీ కార్యాలయంలో జిల్లా కౌన్సిల్ సభ్యుడు దుంకదువ్వ రంజిత్, సీనియర్ నాయకుడు వనపర్తి మల్లయ్య, కీసరి సాంబరాజు, మురహరి విజయ్, కాటి హరీష్‌ల ఆధ్వర్యంలో అంబేద్కర్ జయంతి వేడుకలు నిర్వహించారు. వీరితో పాటు మండలంలోని లింగగిరి పాపయ్యపేటతో పాటు వివిధ గ్రామాల్లో అంబేద్కర్ విగ్రహానికి పూలమాల వేసి జైబీమ్ అంటూ నినాదాలు ఇచ్చారు.

**నెక్కొండలో.... :** నెక్కొండ మండల కేంద్రంలో అంబేద్కర్ జయంతిని పురస్కరించుకొని మార్కెట్ కమిటి చైర్మన్ రావుల హరీష్‌రెడ్డి, మండల పార్టీ అధ్యక్షులు బక్కి అశోక్‌లు అంబేద్కర్ విగ్రహానికి పూలమాల వేసి నివాళ్లర్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ సామాజికి ఆర్థిక సమస్యలను పరిష్కరించడానికి వివిధ చట్టాలు, సంస్కరణలను రూపొందించడంలో కీలక పాత్ర పోషించిన రాజ్యాంగ పితామహుడు డా.బిఆర్ అంబేద్కర్ అని కొనియాడారు. అంబేద్కర్ జీవితం మనందరికి స్ఫూర్తి దయాకమని నేటి యువత ఆయన ఆశయాలను కొనసాగించాలన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ పట్టణ అధ్యక్షులు పెండ్యాల హరిప్రసాద్, రామాలయ కమిటి చైర్మన్ కొమ్మారెడ్డి సుధాకర్‌రెడ్డి, ఆవుల శ్రీనివాస్, యూత్ కాంగ్రెస్ మండల అధ్యక్షుడు సింగం ప్రశాంత్, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు ఈదునూరి సాయికృష్ణ, మార్కెట్ కమిటి డైరెక్టర్ రావుల మహిపాల్‌రెడ్డి, ఈదునూరి ప్రభాకర్, షబ్బీర్, లావుద్య తిరుమల్, మహ్మద్ అఫ్జల్, కొత్తకొండ గణేష్, కక్కెర్ల నాగయ్య తదితరులు పాల్గొన్నారు.

**దుగ్గొండిలో....:** భారత రాజ్యాంగ నిర్మాత డా.బాబాసాహెబ్ అంబేద్కర్ ఆశయాలను ఆదర్శంగా తీసుకోవాలని నర్సంపేట బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు తోకల శ్రీనివాస్‌రెడ్డి అన్నారు. మండలంలోని లక్ష్మీపురం వెంకటాపురం, తిమ్మంపేట గ్రామాల్లో సోమవారం భారతరాజ్యాంగ నిర్మాత భారతరత్న డా.బాబా.సాహెబ్ అంబేద్కర్ 134వ జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. ముందుగా చిత్రపటానికి పూలమాల వేసి పండ్లు పంపిణీ చేసి కేక్‌ను కట్ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ బడుగు బలహీన వర్గాల కోసం నిరంతరం పాటుపడ్డారన్నారు. నాయకులు చెన్నూరి కిరణ్‌రెడ్డి, దంజ్యానాయక్, ఎర్రల్ల బాబు, కొలగాని రవి, భరత్‌రెడ్డి, మాటునూరి శ్రీధర్, ద్యాగం శివాజీ, రొట్టె రమేష్, అల్లాపురం ప్రదీప్, కొలిపాక వెంకటేశ్వర్లు, నిరంజన్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు. కాగా మండల పరిషత్ కార్యాలయంలో బాబా సాహెబ్ అంబేద్కర్ జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. ముందుగా చిత్రపటానికి పూలమాల వేశారు. సూపరిండెంట్ రవికుమార్ పూలమాల వేశారు. ఈ కార్యక్రమంలో వెంకటేశ్వర్లు, వేణు, శ్యామ్‌లు పాల్గొన్నారు. కాగా మండలంలోని చలపర్తి గ్రామంలో అంబేద్కర్ జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. ముందుగా చిత్రపటానికి పూలమాల వేసి అనంతరం పండ్లను పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ ముదురగోల కృష్ణశారద, మాజీ జడ్పిటిసి జన్ను సారయ్య, నాయకులు యాదవరెడ్డి, తిరుపతి, వెంకటేశ్వర్లు, జన్ను బిక్షపతి, జన్ను రవీందర్, శ్రీకాంత్, సురేష్, నరయ్య, బిక్షపతి, సాంబయ్య, రమేష్ తదితరులు పాల్గొన్నారు. వెంకటాపురం గ్రామంలో నిర్వహించిన కార్యక్రమంలో బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు తోకల శ్రీనివాస్‌రెడ్డి, మండల పార్టీ అధ్యక్షుడు ఎర్రల్ల బాబు, మండల కాంగ్రెస్ వర్కింగ్ ప్రెసిడెంట్ చెన్నూరి కిరణ్‌రెడ్డి, రామారావు, దంజ్యానాయక్, హింగోలీ రాజేశ్వర్‌రావు, వెంకటేశ్వర్లు, సాంబయ్య, రమణారెడ్డి, రవివర్మ, భరత్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

జయశంకర్ వార్త

# ఘనంగా బాబా సాహెబ్ అంబేద్కర్ 134వ జయంతి వేడుకలు

*టేకుమట్ల ఏప్రిల్ 14 ప్రభాతవార్త:*

దేశవ్యాప్తంగా వెనుకబడిన కులాల అభ్యున్నతి కోసం ఎంతో కృషి చేసిన డాక్టర్"బాబా సాహెబ్ అంబేద్కర్ 134వ జయంతి వేడుకలు టేకుమట్ల అంబేద్కర్ యువజన సంఘం మండల అధ్యక్షులు అరకొండ రాజయ్య ఆధ్వర్యంలో ఘనంగా జరిగాయి. సోమవారం టేకుమట్ల మండల కేంద్రంలో అంబేద్కర్ యువజన సంఘం మండల అధ్యక్షులు అరకొండ రాజయ్య ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన జయంతి కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా తెలంగాణ రాష్ట్ర అంబేద్కర్ యువజన సంఘం రాష్ట్ర ప్రచార కార్యదర్శి పుల్ల మల్లయ్య హాజరై అంబేద్కర్ విగ్రహానికి పూలమాల వేసి ఘనంగా జయంతి కార్యక్రమం జరిపారు. అనంతరం



ఆయన మాట్లాడుతూ డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ విద్యార్థి దేశం నుంచి అనేక అవమానాలు, అంటరానితనం, కుల వివక్షను ఎదుర్కొని పట్టుదలతో ఉన్నత చదువులు చదివి భారత రాజ్యాంగాన్ని రచించి ప్రపంచ మేధావిగా గుర్తింపు పొందిన మహోన్నతమైన వ్యక్తి డాక్టర్. అంబేద్కర్ అని ఆయన కొనియాడారు. కుల మతాలకు అతీతంగా అందరికీ సమాన హక్కులు స్వేచ్ఛ సమానత్వం ఓటు హక్కు కల్పించారు. అట్టడుగు వర్గాల ప్రజల చీకటి బ్రతుకుల్లో వెలుగులు నింపిన గొప్ప సంఘసంస్కర్త కుల మతాలకు ఉతితంగా అందరిని చైతన్యవంతులను చేసిన మహనీయుని ఆదర్శంగా తీసుకోవాలని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో అంబేద్కర్ యువజన సంఘం జిల్లా సహాయ కార్యదర్శి మారేపల్లి కొమురయ్య, జిల్లా ప్రచార కార్యదర్శి గుర్రపు రాజేందర్, ఎంపీటీసీల ఫోరం మాజీ మండల అధ్యక్షుడు సంగి రవి, అంబేద్కర్ వాదులు దొంతుల శ్రీనివాస్, దాసరపు సదానందం, బీఎస్పీ రాష్ట్ర ఈసీ మెంబర్ సంగి రవి, మండల నాయకులు మాదుగుల వీరయ్య, పారునంది రాములు, దామోదర్, రామకృష్ణ గౌడ్, సంపత్ తదితరులు పాల్గొన్నారు.

## అసమానతలు లేని సమాజ నిర్మాణమే అంబేద్కర్ కు ఘనమైన నివాళి

*భూపాలపల్లి, ఏప్రిల్ 14, ప్రభాతవార్త*



భారత జాతిని ఏకతాటిపై నిలిపేందుకు గొప్ప రాజ్యాంగాన్ని అందించిన ప్రపంచ మేధావి, భారత రత్న డాక్టర్ బాబా సాహెబ్ అంబేద్కర్ జీవితం ప్రతీ ఒక్కరికీ ఆదర్శమని, ఆయన స్వప్నించిన సమ సమాజ నిర్మాణం కోసం అందరం కృషి చేయడమే మనం ఆయనకు ఇచ్చే ఘనమైన నివాళి అని జనరల్ మేనేజర్ ఏనుగు రాజేశ్వర్ రెడ్డి పేర్కొన్నారు. ముందుగా కృష్ణా కాలనీ అంబేద్కర్ స్టేడియం లోని అంబెద్కర్ విగ్రహానికి గజమాల వేసి నివాళులు అర్పించారు. తదుపరి కృష్ణా కాలనీ మినీ ఫంక్షన్ హాల్ లో జరిగిన డాక్టర్ బి.ఆర్.అంబేద్కర్ జయంతి వేడుకల్లో ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడారు. స్వతంత్ర భారతదేశ ప్రగతికి అంబేద్కర్ రూపొందించిన రాజ్యాంగం దిశా నిర్దేశం చేసిందన్నారు. రాజ్యాంగం ప్రసాదించిన హక్కుల వల్లే ప్రతీ ఒక్కరికీ స్వేచ్ఛా, సమానత్వం, సమాన అవకాశాలు లభించాయన్నారు. కార్మికులకు, మహిళలకు హక్కులను కల్పించిన ఆయన అన్ని వర్గాలకు సంబంధించిన వ్యక్తి అని కొనియాడారు. ప్రపంచంలోనే ప్రభావశీల వ్యక్తుల్లో అంబేద్కర్ అగ్రగణ్యుడు అని కొనియాడారు. అంబేద్కర్ చెప్పినట్లుగానే విద్య ద్వారానే అవకాశాలను దక్కించుకోగలుగుతామని, ప్రతీ ఒక్కరు చదువుకు ప్రాధాన్యం ఇవ్వాలన్నారు. కార్యక్రమానికి పర్సనల్ మేనేజర్ కావూరి మారుతి అధ్యక్షత వహించి ప్రసగించారు. ఎస్సీ, ఎస్టీ అసోషియేషన్ ప్రతినిధులు ఎంవీ రావు, గడిపే చక్రపాణి, భుక్య మోహన్, గణేష్, కుమారస్వామి, ఎస్సీ లైసన్ ఆఫీసర్ చంద్రశేఖర్ రావు, ఎస్టి లైసన్ ఆఫీసర్ కల్తీ రమేష్, అధికారుల సంఘం అధ్యక్షులు వెంకట రామ రెడ్డి , గుర్తింపు సంఘం ఏఐటీయూసీ బ్రాంచ్ కార్యదర్శి మోటపలుకుల రమేష్, ప్రాతినిత్య సంఘం నాయకులు హుస్సేన్, ఇతర అధికారులు, ఉద్యోగులు, సింగరేణి స్కూల్ పిల్లలు, పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## కోటగుళ్ళు గోశాల గోమాతలకు దానా బస్తాల వితరణ

*గణపురం ఏప్రిల్ 14 ప్రభాత వార్త*



కాకతీయుల కళాక్షేత్రం శ్రీ భవాని సహిత గణపేశ్వరాలయం కోటగుళ్ళ గోశాల గోమాతలకు హన్మకొండ లోని చక్రవర్తి హాస్పిటల్స్ నిర్వాహకులు డాక్టర్ తరుణ్ కుమార్ రెడ్డి,డాక్టర్ చంద్రిక రెడ్డి ల కుమారుడు ధ్రువ్ జన్మదినాన్ని పురస్కరించుకొని సోమవారం దానబస్తాలను అందజేశారు. మొదట వారి కుమారుడు దృవ్ జన్మదిన సందర్భంగా స్వామివారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. పూజా కార్యక్రమాల అనంతరం ఆలయ అర్చకులు జూలపల్లి నాగరాజు వారికి ఆశీర్వచనాలు తీర్థప్రసాదాలను అందజేశారు. ఈ కార్యక్రమం లో వైద్యులు యూరాలజిస్ట్ నవీన్ కుమార్ రెడ్డి గైనకాలజిస్ట్ డాక్టర్ రమ్యారెడ్డి దంపతులు వారి కుటుంబ సభ్యులు నిర్మల రెడ్డి శశికళ రెడ్డి గణపురం బీజేవైఎం నాయకులు మంద మహేష్ ఆకుల శ్రీనివాస్ మోరె ప్రేమ్ సాగర్..తదితరులు పాల్గొన్నారు.

## భారత రాజ్యాంగాన్ని రక్షించుకుందాం

*భూపాలపల్లి, ఏప్రిల్ 14, ప్రభాతవార్త*



తెలంగాణ ప్రజా ఫ్రంట్ ఆధ్వర్యంలో ప్రపంచ జ్ఞాని, భారత రాజ్యాంగ నిర్మాత, భారత రత్న డా.బాబాసాహెబ్ అంబెద్కర్ 134 వ జయంతి సంధర్బంగా జయశంకర్ జిల్లా కేంద్రంలో తెలంగాణ సింగరేణి ఉద్యోగుల సంఘం బాతాల రాజన్న భవన్ లోని చిత్రపటానికి పూల మాల వేసి ఘన నివాళి అర్పించిన అనంతరం తెలంగాణ ప్రజా ఫ్రంట్ జిల్లా అధ్యక్షుడు పీక కిరణ్ అధ్యక్షతన జరిగిన కార్యక్రమంలో తెలంగాణ సింగరేణి ఉద్యోగుల సంఘం రాష్ట్ర అధ్యక్షుడు కామెర గట్టయ్య మాట్లాడుతూ రాజ్యాంగం నేడు దేశంలో మతతత్వ పార్టీ అయిన బిజెపి పాలనలో కనుమరుగు అయ్యే ప్రమాదం ఉందని, రాజ్యాంగం ను మార్చే కుట్ర జరుగుతోందని,అలాగే రాజ్యాంగం రాసిన డా.బి.ఆర్ అంబెద్కర్ గారిని నిండు లోకసభలో దేశ హోమ్ మంత్రి అమిత్ షా అవమానించారని వారు గుర్తు చేశారు. ఆర్.ఎస్.ఎస్ ,భజరంగ్ దళ్ తోకలిసి బిజెపి పార్టీలౌకికవాద, ప్రజాస్వామ్య, గణతంత్ర రాజ్యాంగాన్ని మార్చి పంచ వర్ణ వ్యవస్థను కలిగిన మనుధర్మ శాస్త్రన్ని భారత దేశానికి రాజ్యాంగంగా తెచ్చే ప్రమాదం ఉందని వారు ఆందోళన వ్యక్తం చేశారు.భారత దేశంలో ఉన్న మేధావులు, విద్యార్థులు, బుద్ధిజీవులు, ప్రజలారా ఆలోచన చేయండి, అందుకే బిజెపి పార్టీ విషయం లో చాలా జాగ్రతగా వ్యవహరించాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ ప్రజా ఫ్రంట్ జిల్లా కార్యదర్శి దుబాసి పార్వతి, తెలంగాణ సింగరేణి ఉద్యోగుల సంఘం నాయకుడు నామాల శ్రీనివాస్, యుగేందర్, ఆదివాసి సంఘీభావ వేదిక కో కన్వీనర్ బాపు, తెలంగాణ ప్రజా ఫ్రంట్ నాయకులు బూడిద లావణ్య , మల్లేష్ , రమేష్ , మార్క వెంకటేశ్వర్లు, తుడుం దెబ్బ జిల్లా నాయకుడు దయ్యం పోచయ్య పాల్గొన్నారు.

## టిఆర్ఎస్ ఆధ్వర్యంలో ఘనంగా నివాళులు

*భూపాలపల్లి, ఏప్రిల్ 14, ప్రభాతవార్త*



భారతరత్న, భారత రాజ్యంగ నిర్మాత డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ జయంతి సందర్బంగా టిఆర్ఎస్ నాయకులు ఘనంగా నివాళులు అర్పించారు. భూపాలపల్లి పట్టణంలోని అంబెద్కర్ విగ్రహానికి మున్సిపాలిటీ మాజీ ఛైర్పర్సన్ వెంకటరాణి సిద్దు పూలమాలవేసి ఘనంగా నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమంలో భూపాలపల్లి టిఆర్ఎస్ అర్బన్ ప్రెసిడెంట్ కటకం జనార్దన్, యూత్ ప్రెసిడెంట్ బుర్ర రాజు గౌడ్, మాజీ కౌన్సిలర్స్ నూనె రాజు, అర్బన్ పార్టీ ప్రధాన కార్యదర్శి తీతీ చారి, జిల్లా నాయకులు సెగ్గం సిద్దు, గండ్ర యువసేన నాయకులు శ్రీకాంత్ పటేల్, యూత్ నాయకులు శ్రీరామ్, భాస్కర్ తదితరులు పాల్గొన్నారు. అదేవిధంగా తెలంగాణ బొగ్గు గని కార్మిక సంఘం భూపాలపల్లి బ్రాంచ్ వైస్ ప్రెసిడెంట్ బడితల సమ్మయ్య తదితర నాయకులు ఘనంగా నివాళులర్పించారు.

## ప్రతి ఊరి లో అంబేద్కర్ విగ్రహాలు ఏర్పాటు చేయాలి

### యూత్ కాంగ్రెస్ జిల్లా అధ్యక్షుడు బట్టు కరుణాకర్

*భూపాలపల్లి రూరల్, ఏప్రిల్ 14, ప్రభాతవార్త:*



డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ 134 వ జయంతి వేడుకలు యువజన కాంగ్రెస్ ఆధ్వర్యంలో జిల్లా కేంద్రంలో అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు.. అనంతరం జిల్లా అధ్యక్షుడు బట్టు కరుణాకర్ మాట్లాడుతూ రాజ్యాంగ నిర్మాత భారతదేశ మొట్టమొదటి న్యాయ శాఖ మంత్రి గా పని చేసినటువంటి గొప్ప వ్యక్తి అంటరానితనానికి కులం నిర్మూలనకై కృషిచేసిన మహోన్నతమైన వ్యక్తి బాబాసాహెబ్ అంబేద్కర్ అని రాజ్యాంగంలో ప్రతి ఒక్క పౌరుడికి హక్కుల ను కల్పించిన వ్యక్తి అన్ని కులాల వారికి రిజర్వేషన్లు కల్పించి ఉద్యోగ ఉపాధి రాజకీయాలలో స్థానం కల్పించిన డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ విగ్రహాలను ప్రతి గ్రామ గ్రామాన అన్ని కాలనీలలో విగ్రహాలను ఏర్పాటు చేసే బాధ్యత అందరూ తీసుకోవాలని అంబేద్కర్ ఆశయాలను కొనసాగిస్తూ వారి అడుగుజాడల్లో నడవాలని మాట్లాడారు. ఈ కార్యక్రమంలో నాయకులు సురేష్, మహేందర్ , యూత్ కాంగ్రెస్ కార్యకర్తలు పాల్గొన్నారు.

## బిజెపి ఆధ్వర్యంలో డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ జయంతి

*భూపాలపల్లి, ఏప్రిల్, ప్రభాతవార్త*

బాబా సాహెబ్ అంబేద్కర్ జయంతి సందర్భంగా జయశంకర్ భూపాలపల్లి జిల్లా అధ్యక్షులు ఏడు నూతుల నిశీధర్ రెడ్డి ఆధ్వర్యంలో జిల్లా కేంద్రంలో ఘనంగా నిర్వహించారు. కార్యక్రమంలో భాగంగా అంబేద్కర్ విగ్రహానికి పూలమాలవేసి నివాళులర్పించారు . ఈ సందర్భంగా నిషిధర్ రెడ్డి మాట్లాడుతూ ప్రధానమంత్రి నరేంద్ర మోదీ నేతృత్వంలోని బిజెపి ప్రభుత్వం డా బీ.ఆర్ అంబేద్కర్ కృషిని, గౌరవించుకుంటూ అంబేద్కర్ ఆలోచన విధానాన్ని స్ఫూర్తిగా తీసుకుని అంబేద్కర్ చిత్రపటాన్ని పార్లమెంట్ సెంట్రల్ హాల్ లో పెట్టడం జరిగిందనీ, అంబేద్కర్ జీవితానికి సంబంధించిన 5 ముఖ్యమైన ప్రదేశాలను బిజెపి ప్రభుత్వం 'పంచతీర్థాలుగా' వాటిని చారిత్రక, సాంస్కృతిక ప్రాముఖ్యత ఉన్న ప్రదేశాలుగా తీర్చిదిద్ది దేశ ప్రజలంతా ఆ ప్రాంతాలను సందర్శించి నివాళులర్పించే విధంగా అభివృద్ధి చేశామనిబాబా సాహెబ్ అంబేద్కర్ గారి 134వ జయంతిని పురస్కరించుకుని భారతీయ జనతా పార్టీ ఆధ్వర్యంలో దేశ వ్యాప్తంగా బిజెపి ఆధ్వర్యంలో ఉత్సవాలను ఘనంగా నిర్వహిస్తోందనీ నరేంద్ర మోదీ నేతృత్వంలో అంబేద్కర్ ఆశయ స్ఫూర్తితో కేంద్ర ప్రభుత్వం ముందుకెళ్తోందినీ. ఆ మహనీయుడి ఆశయ సాధన కోసం బిజెపి పునరంకితమై పనిచేస్తుంది.అంబేద్కర్ జయంతి ఉత్సవాలను పండుగ వాతావరణంలో విజయవంతం చేయాలని అన్ని వర్గాల ప్రజలను విజ్ఞప్తి చేశారు. పార్లమెంట్ కో కన్వీనర్ లింగంపల్లి ప్రసాదరావు, రాష్ట్ర మాజీ కార్యవర్గ సభ్యులు జాన్నే మొగిలి, దుప్పటి భద్రయ్య, ఎస్సీ మోర్చా జిల్లా అధ్యక్షులు పుల్యాల రాజు,బీజేవైఎం జిల్లా అధ్యక్షులు సయ్యద్ గాలిఫ్ జిల్లా నాయకులు దొంగల రాజేందర,సామల మధుసూదన్ రెడ్డి, ఊరటి మునేందర్, నవీన్ రావు, ఎర్ర రాకేష్ రెడ్డి, శంకర్ తదితరులున్నారు.



# అంబేద్కర్ విగ్రహానికి ఘన నివాళులు

**మహబూబాబాద్ అగ్రికల్చర్,ఏప్రిల్14,ప్రభాతవార్త:**

డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ 134వ జయంతిని పురస్కరించుకొని సోమవారం కోర్టు సెంటర్‌లోని అంబేద్కర్ విగ్రహానికి జిల్లా న్యాయశాఖ ఉద్యోగుల సంఘం అధ్యక్షులు పొలేపల్లి శ్రీనివాస్ ఆధ్వర్యంలో పూలమాల వేసి నివాళులు





అర్పించారు. ఆయన వెంట ముబీన్ అహ్మద్, రవీందర్, శివకుమార్లు ఉన్నారు.

-డిపిఆర్వో కార్యాలయంలో :అంబేద్కర్ జయంతిని పురస్కరించుకొని కలెక్టరేట్‌లోని డిపిఆర్వో కార్యాలయంలో డిపిఆర్వో రాజేంద్రప్రసాద్ అంబేద్కర్ చిత్రపటానికి పూలమాల వేసి ఘనంగా నివాళులు అర్పించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ అంబేద్కర్ తాను రచించిన రాజ్యాంగంలో అన్ని వర్గాలకు సమాన హక్కులు కల్పించిన మహోన్నత వ్యక్తి అని కొనియాడారు. అతని సేవలను గుర్తించి భారతదేశ అత్యున్న పురస్కారం అయిన భారతరత్నను అందజేసిం దన్నారు. నేటి యువత వారి ఆశయాలను ముందుకు తీసుకెళ్లాలన్నారు. వారి వెంట లతీఫ్, భాగ్య, రంజిత్ తదితరులు ఉన్నారు.

## మహబూబాబాద్ వార్త



## అంబేద్కర్ విగ్రహానికి పలువురి నివాళులు

**మహబూబాబాద్ టౌన్,ఏప్రిల్14,ప్రభాతవార్త:**



డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ 134వ జయంతిని పురస్కరించుకొని సోమవారం స్థానికి టిడిపి పార్టీ కార్యాలయంలో పార్లమెంట్ కన్వీనర్ కొండపల్లి రాంచందర్‌రావు అంబేద్కర్ చిత్రపటానికి పూలమాల వేసి ఘనంగా నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అంబేద్కర్ రాజ్యాంగ నిర్మాతగా స్వేచ్ఛ, సమానత్వం, సొదరభావం వంటి సిద్ధాంతాలపై ఆధారపడే నూతన సమాజానికి బాటలు వేశారని కొనియాడారు. ఈ కార్యక్రమంలో ప్రేమ్‌చంద్‌వ్యాస్, సుతారపు వెంకటనారాయణ, భూక్య సునిత మంగిలాల్, బొమ్మ వెంకటేశ్వర్లు, రామచంద్రమ్మ, బాలునాయక్ తదితరులు పాల్గొన్నారు.

## బడుగు బలహీనవర్గాల ఆశాజ్యోతి భారతరత్న డా.బిఆర్ అంబేద్కర్

**గార్ల, ఏప్రిల్14 ప్రభాతవార్త:**



భారతరాజ్యాంగ నిర్మాత, ప్రపంచ మేధావి బడుగు బలహీన వర్గాల ఆశాజ్యోతి భారతరత్న డాక్టర్ బాబా సాహెబ్ అంబేద్కర్ అని అంబేద్కర్ యువజనసంఘం సీనియర్ నాయకులు గంగుల చిన్నివెంకటేశ్వర్లు అన్నారు. భారతరత్న డా.బిఆర్ అంబేద్కర్ 134వ జయంతిని పురష్కరించుకొని నిర్వహణ కమిటి ఆద్వర్యంలో సోమవారం స్థానిక పోలీస్ స్టేషన్ సమీపంలోని అంబేద్కర్ విగ్రహం వద్ద జయంతిని ఘనంగా నిర్వహించారు. ఈసందర్భంగా ప్రముఖులు, వివిధపార్టిల నాయకులు అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళ్ళు అర్పించారు. ఈసందర్భంగా పలువురు వ్యక్తలు మాట్లాడుతు మహనీయుడు డా.బిఆర్ అంబేద్కర్ సూచించిన మార్గాలను, ఆశయాలను దేశంలో అమలు చేయాలని, దేశం అభివృద్ధి చెందడమంటే అద్దాల మేడలు, రంగుల గోడలు కాదని పౌరుని నైతిక అభివృద్ధియే నిజమైన దేశాభివృద్ది అని అంబేద్కర్ ఆశించాడని అన్నారు. అంబేద్కర్ వాదాన్ని దేశవ్యాప్తంగా విస్తరింపచేయాలని, కులమత వర్గవిభేదాలు లేని సమసమాజ నిర్మాణం కోసం ప్రతి ఒక్కరు ఆయన ఆశయాల బాటలో నడవాలని, ఆశయాల సాధనకోసం కృషిచేసిననాడే ఆయనకు మనమిచ్చే ఘనమైన నివాళ్ళని సూచించారు. ఎస్సై షేక్ రియాజ్‌పాష, ప్రభుత్వ వైద్యాధికారి డాక్టర్ రాజ్‌కుమారన జాదవ్, సిఐటియు రాష్ట్రకార్యదర్శి వంగూరి రాములు, సిపిఎం జిల్లాకార్యదర్శివర్గ సభ్యులు కందునూరి శ్రీనివాస్, మండల కార్యదర్శి అలవాల సత్యవతి, కాంగ్రెస్‌పార్టి మండల అద్యక్షులు ధనియాకుల రామారావు, కాంగ్రెస్ పార్టి జిల్లా నాయకులు గుండా వెంకటరెడ్డి, భూక్య నాగేశ్వరావు, అంబేద్కర్ విగ్రహ వ్యవస్థాపకులు నేతగాని నాగేశ్వరావు, నాగులపాటి శంకర్, పంచాయితీ కార్యదర్శి కిషన్, పోలీస్ హెడ్‌కానిస్టేబుల్ బాలకృష్ణ, కార్యనిర్వహక సభ్యులు గిన్నారపు మురళి తారకరామారావు, డి. శ్రీనివాసరావు, పోతుల బుజ్జిబాబు, ఇస్త్రారి, వేశమల్ల రాజశేఖర్, షేక్ యాకూబ్‌పాష, రమేష్, సైదులు, రవీందర్, డబ్బ్యాల రమేష్, తదితరులున్నారు.

## ప్రమాదవశాత్తు అదుపుతప్పిన కారు ముగ్గురికి గాయాలు

**గార్ల, ఏప్రిల్14 ప్రభాతవార్త:**



ప్రమాదవశాత్తు అదుపుతప్పిన కారు పొదల్లోకి దుసుకెళ్ళడంతో ముగ్గరికి గాయాలైన సంఘటన సోమవారం మండలంలోజరిగింది. స్థానికులు తెలిపిన వివరాల ప్రకారం ముగ్గరు వ్యక్తులు కలిసి కారులో గార్ల నుండి ఖమ్మం వెళ్తున్న క్రమంలో కారు అదుపుతప్పి చెట్టును ఢీకొని పొదల్లోకి దూసుకెళ్లింది. అందులో ప్రయాణిస్తున్న ముగ్గరిలో శివకు తీవ్ర గాయాలు కాగా, గుగులోత్ ప్రకాష్, నరిగే శ్రీకాంత్,లకు స్వల్పగాయాలైనట్లు, హుటాహుటీనా 108 వాహనంలో జిల్లా ప్రభుత్వ ఆసుపత్రికి తరలించినట్లు, పూర్దివివరాలు ఇంకా తెలియాల్సిం ఉంది.

## అంబేద్కర్ ఆశయాల సాధనకోసం కృషి చేయాలి

**-సిఐటియు రాష్ట్ర కార్యదర్శి వంగూరి రాములు**

**గార్ల, ఏప్రిల్14 ప్రభాతవార్త:**



భారతరాజ్యాంగ నిర్మాత డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ ఆశయాల సాధన కోసం ప్రతి ఒక్కరు కృషి చేయాలని సిఐటియు రాష్ట్రకార్యదర్శి వంగూరి రాములు అన్నారు. డాక్టర్ బిఆర్ అంబేద్కర్ జయంతి సందర్భంగా సోమవారం సిపిఎం, ప్రజాసాంఘాల ఆద్వర్యంలో ఆయన చిత్రపటాన్ని రిక్షపై ఉంచి, అంబేద్కర్ చిత్రాలతో ప్లకార్డుల చేతభూని, బ్యాండు మేళతాళాలతో ప్రధాన పురవీదులగుండా ప్రదర్శన ర్యాలీ నిర్వహించారు. అనంతరం అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళ్ళు అర్పించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతు బడుగు, బలహీన వర్గాల అభ్యున్నతికి ఎంతగానో కృషి చేశారని, కలు,మత వర్గ విభేదాలు లేని సమసమాజ స్థాపనే ద్యేయంగా కృషి చేశారాన్నరు. ఆయన ఆశయాల సాధన కోసం కృషి చేసినాడే మనం ఆయనకిచ్చే ఘనమైన నివాళి అన్నారు. ఈకార్యక్రమంలో జిల్లా నాయకులు కందునూరి శ్రీనివాస్, సిపిఎం మండల కార్యదర్శి అలవాల సత్యవతి, నాయకులు కందునూరి ఈశ్వరలింగం, వీరస్వామి, పెద్ద వెంకటేశ్వర్లు, అలవాల రామకృష్ణ, కుంటా రామకృష్ణ, రాము, మోహన్, కొండయ్య, సుజాత, నాగమణజ, లక్ష్మీ, ఉమావతి, నాగరాజు, ప్రవీణ్, జాలా, సీతారాం, నరేష్, కోటయ్య, వీరస్వామి, తదితరులున్నారు.

## అంబేద్కర్ విగ్రహాన్ని ఆవిష్కరించిన మాజీ ఎమ్మెల్యే

**బయ్యారం,ఏప్రిల్14,ప్రభాతవార్త:**



భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ జయంతిని పురస్కరించ వుకొని సోమవారం మండలంలోని గౌరారం గ్రామంలో అంబేద్కర్ విగ్రహాన్ని ఇల్లందు మాజీ ఎమ్మెల్యే హరిప్రియానాయక్ ఆవిష్కరించారు. అనంతరం ఆమె మాట్లాడుతూ మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ ఆశయ సాధనలో రాష్ట్రంలో ఏ ఒక్క వర్గం కూడా ఇబ్బంది పడకుండా భారత రాజ్యాంగ నిర్మాత అంబేద్కర్ మార్గంలో పయనించి దళిత కుటుంబాల్లో అభ్యున్నతే ధ్యేయంగా గౌరారం గ్రామంలో 56మందికి దళితబంధు అందించిందన్నారు. వారందరూ కలసి నేడు అంబేద్కర్ విగ్రహాన్ని ఏర్పాటు చేసుకోవడం గొప్ప విషయం అన్నారు. ఈ కార్యక్రమంలో మండలపార్టీ అధ్యక్షుడు తాత గణేష్, గంగుల సత్యనారాయణ, దేవి వెంకన్న, భద్రయ్య, ఐలయ్య, యాకయ్య, శ్రీను, రేణుక, ధనలక్ష్మి, వెంకన్న, మహేశ్వరి, వెంకటేశ్వర్లు, వీరన్న, మురళి, సుధాకర్, రవీందర్, నరేష్, హరిప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

## ఆదివాసి కాంగ్రెస్ శిక్షణ తరగతులను విజయవంతం చేయాలి

**మహబూబాబాద్ బ్యూరో,ఏప్రిల్14,ప్రభాతవార్త:**



ఆదివాసి కాంగ్రెస్ శిక్షణ తరగతులను ఈ నెల 19,20,21తేదీల్లో హన్మకొండలోని హరిత హోటల్లో జరుగనున్నందున ప్రజాప్రతినిధులు అధికసంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని ట్రైకార్ చైర్మన్ బెల్లయ్యనాయక్ పిలుపునిచ్చారు. సోమవారం హైద్రాబాద్‌లో వారు మాట్లాడుతూ ఈ శిక్షణ తరగతులకు రాష్ట్ర కాంగ్రెస్ వ్యవహారాల ఇంచార్జ మీనాక్షి నటరాజన్, రాష్ట్రమంత్రులు, ఎంపిలు, ఎమ్మెల్యేలు, రాష్ట్రస్థాయి నాయకులు హాజరవనున్నట్లు తెలిపారు. శిక్షణ తరగతుల్లో పాల్గొనే అభ్యర్థులకు రూం, భోజన వసతి ఏర్పాటు చేస్తున్నట్లు తెలిపారు. ఆయన వెంట వరంగల్ ఎం.ఎల్.ఏ నాయిని రాజేందర్ రెడ్డి, రాష్ట్ర ఎస్టీ సెల్ కోఆర్డినేటర్ గుగులోతు వెంకట్‌నాయక్, ఎస్టిసెల్ జిల్లా అధ్యక్షుడు రవినాయక్ తదితరులు ఉన్నారు.

## 106కేజీల గంజాయి పట్టివేత

**-నలుగురు వ్యక్తుల అరెస్ట్, వాహనం సీజ్**

**-డిఎస్పి తిరుపతిరావు**

**కురవి,ఏప్రిల్14,ప్రభాతవార్త:**



జిల్లాలోని కురవి మండలకేంద్రం మీదుగా తరలిస్తున్న నిషేదిత 106కేజీల గంజాయి పట్టుకున్నట్లు మహబూబాబాద్ డిఎస్పి తిరుపతిరావు తెలిపారు. సోమవారం కురవి పోలీస్ స్టేషన్‌లో ఏర్పాటు చేసిన సమావేశంలో వివరాలు వెల్లడిస్తూ కురవి మండలకేంద్రం శివారు గుండా ఒ కారులో ఒరిస్సాకు చెందిన నలుగురు వ్యక్తులు గంజాయి తరలిస్తున్నారన్నా పక్కా సమాచారంతో కారును వెంబడించి పట్టుకున్నట్లు తెలిపారు. స్వాదీనం చేసుకున్న గంజాయి విలువ సుమారు 53లక్షల 28వేలు ఉంటుందన్నారు. గంజాయి తరలిస్తున్న నలుగురు వ్యక్తులను అరెస్ట్ చేసి వారి వద్ద ఉన్న వాహనాన్ని సీజ్ చేసినట్లు పెర్కొన్నారు. ఈ సందర్భంగా నిందితులను పట్టుకోవడంలో చాకచక్యంగా వ్యవహరించిన కురవి పోలీస్‌స్టేషన్ సిబ్బందిని జిల్లా ఎస్పి అభినందించినట్లు తెలిపారు. వారి వెంట కురవి ఎస్సై, పోలీస్ సిబ్బంది ఉన్నారు.

# సమస్యల పరిష్కారం కోసం సమరశీల పోరాటాలు చేద్దాం

తొర్రూరు,ఏప్రిల్ 14,ప్రభాతవార్త

తొర్రూరు ప్రాంత ప్రజా సమస్యల పోరాట వేదిక ఆధ్వర్యంలో రెవెన్యూ డివిజన్ కేంద్రంలోని సమస్యల పరిష్కారం కై పోరాటాలు ఉధృతం చేద్దామని పోరాట కమిటీ కన్వీనర్ తమ్మెర విశ్వేశ్వరరావు,రిటైర్ టీచర్ బందునారాయణ లు అన్నారు.సోమవారం తొర్రూరు పట్టణ కేంద్రంలో అమరవీరుల స్థూపం వద్ద కో కన్వీనర్లు కొత్తపల్లి రవి,బొల్ల అశోక్ లు అధ్యక్షతన నిర్వహించిన రిలే దీక్షలో వారు మాట్లాడుతూ,వంద పడకల ఆసుపత్రి నిర్మాణాన్ని తొర్రూరు మున్సిపాలిటీ కేంద్రంలోని అంగడి స్థలంలో నిర్మించాలని పోరాట వేదిక ప్రభుత్వాన్ని డిమాండ్ చేస్తుందన్నారు.ప్రస్తుతం ఉన్న పశువుల సంతని వేరే చోటికి మార్చాలన్నారు.అలాగే సబ్ రిజిస్టార్ ఏటిఒ



కార్యాలయాలు తొర్రూరులో ఏర్పాటు చేయాలన్నారు,మున్సిపాలిటీ ఇరువైపులా ప్రధాన రహదారి నుండి డ్రైనేజీ వరకు నూతన రోడ్డు నిర్మాణం చేయాలని,వర్షపు నీరు పోయే విధంగా ఏర్పాటు చేయాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.ఇంకా ప్రజా సమస్యల పోరాట వేదిక డిమాండ్ చేసిన ఇతర సమస్యల పరిష్కారం కోసం 17వ తారీకు దాకా ఆందోళన కార్యక్రమాలు నిర్వహిస్తామని అన్నారు.సిపిఐ జిల్లా నాయకులు ఓమ భిక్షపతి,సిపిఐ ఎంఎల్ మాస్ లైన్ ముంజంపల్లి వీరన్న,సీపీఎం మండల కార్యదర్శి ఎండీ యాకుబ్,సిపిఐ ఎంఎల్ న్యూడెమోక్రసి డివిజన్ కార్యదర్శి అలకుంట సాయిలు,ఉడుగుల లింగయ్య,బందు మహేందర్, యాకయ్య, ఎల్లయ్య, భిక్షపతి, మాకుబ్, వెంకన్న,శ్రీను,దరవత్ యాకయ్య దీక్షలో పాల్గొన్నారు.యుటిఎఫ్ జిల్లా అధ్యక్షులు కృష్ణ మండల అధ్యక్షులు నాగమల్లయ్య,టిపిటిఎఫ్ మండల అధ్యక్షుడు కొండ జనార్దన్ రాష్ట్ర కౌన్సిల్ సభ్యులు సోమవారం పైలయ ఎస్సీ జిల్లా అధ్యక్షులు సుధాకర్ చారిలు ఎస్ఎఫ్ఐ జిల్లా నాయకులు ఎండి అమీర్,తొర్రూరు మండల కమిటీ నాయకులు దీక్షకు సంఘీభావం తెలిపారు.




## విశాలమైన స్థలంలో అంగడి నిర్వహించాలి

### స్థల కొరతతో ఆర్థికంగా నష్టపోయ్యే ప్రమాదం ఉంది

నెల్లికుదురు,ఏప్రిల్ 14, ప్రభాతవార్త



మండల కేంద్రంలో ప్రతిసోమవారం నిర్వహించే సంత (అంగడి)ని విశాలమైన స్థలంలో అంగడి నిర్వహించాలని అంగడి కాంట్రాక్టర్ రత్నపురం యాకయ్య తెలిపారు.సోమవారం విలేకరులతో మాట్లాడుతూ...ఇప్పటికి వరకు ప్రతి సోమవారం అంగడిని రంగనాయక స్వామి దేవాలయం ముందు స్థలం విశాలంగా ఉండటంతో అటువైపుగా రోడ్లపై షాపులతోపాటు అస్థలం కూడ అంగడిషాపులు,అంగడికి వచ్చే వినియోగదారులకోసం వినియోగించేకునే వారని,దీనితో అంచనా వేసుకున్న తాను 2024..25సంవత్సరానికి గాను కాంట్రాక్టు తీసుకున్నానని,ప్రస్తుత రంగనాయక స్వామివారి దేవాలయ ఆవరణ,దేవాలయం అభివృద్ధిలో భాగంగా దేవాలయ ప్రహరిగోడ వంటి కట్టడాలు కట్టడం మంచిదేనన్నారు.కాని గ్రామపంచాయతీ వారు ప్రస్తుతం ఈ అంగడి ప్రదేశాన్ని మార్చి విశాలమైన స్థలంను గుర్తించి అందులో ఏర్పాటు చేస్తే మంచిదని భావిస్తున్నామన్నారు.అలా కాకుండా ఇరుకైన ప్రదేశంలో అంగడి నిర్వహిస్తే షాపుల వారు షాపులు ఏర్పాటు చేసుకోక పోతే,వచ్చే ఆర్థిక తగ్గుదలను భరించలేమని,తక్షణమే గ్రామపంచాయతీ వారు ప్రత్యేక చొరవ తీసుకుని మరోచోటుకు మార్చాలని,లేదంటే తనకు వచ్చే నష్టాన్ని గ్రామపంచాయతీయే భరించాల్సి వస్తుందని ఆవేదన వ్యక్తం చేశారు.

## ప్రపంచం గర్వించదగ్గ వ్యక్తి డాక్టర్ బిఆర్ అంబేద్కర్

నర్సింహులపేట,ప్రభాతవార్త:



రాజ్యాంగ రూపకర్త డాక్టర్ బి ఆర్ అంబేద్కర్ 134వ జయంతి వేడుకలు మండల కేంద్రంతో పాటు, జయపురం, రామన్నగూడెం, పెద్దనాగారం గ్రామాలు, వివిధ ప్రభుత్వ కార్యాలయాల్లో ఘనంగా నిర్వహించారు. నర్సింహులపేటలో అంబేద్కర్ యువజన సంఘం ఆధ్వర్యంలో అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా నర్సింహులపేట ఎస్ఐ మాలోత్ సురేష్ ఎంపీడీవో కిన్నెర యాకయ్య మాట్లాడుతూ అణగారిన వర్గాల సంక్షేమం,మహిళల సాధికారత కోసం బాబాసాహెబ్ అంబేద్కర్ చేసిన అవిశ్రాంత పోరాటం ప్రపంచానికి స్ఫూర్తిదాయకమని కొనియాడారు. ఈ కార్యక్రమంలో అంబేద్కర్ యువజన సంఘం నాయకులు ఎర్ర వెంకట్ రాం నర్సయ్య,గుండాల బిక్షం కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు జి రమేష్ బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు దాసరోజు రాజశేఖర్ కాంగ్రెస్ పార్టీ నాయకులు ఏకే ఖాన్ బొబ్బ సోమిరెడ్డి అలవాల శ్రీనివాస్ చిర్ర సతీష్ గౌడ్ తోట సురేష్ చల్ల మధు కొత్త మధు శ్రీనివాస్ నాయకులు,ప్రజా సంఘాల నాయకులు,ప్రభుత్వ పాఠశాల ఉపాధ్యాయులు ఉన్నారు.

## మహనీయుల జయంతి ఉత్సవాలు

నెల్లికుదురు, ఏప్రిల్ 14, ప్రభాతవార్త

మండల కేంద్రంలో అంబేద్కర్ జయంతిని పురస్కరించుకొని మహనీయుల జయంతి ఉత్సవాల నిర్వహణ కమిటీ ఆధ్వర్యంలో అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు అనంతరం అంబేద్కర్ మహనీయుల గీతాలు ఆలపిస్తూ మండల కేంద్రంలోని ప్రధాన వీధుల గుండా ర్యాలీ నిర్వహించారు అనంతరం రహదారులు భవనాల శాఖ విశ్రాంతి భవనంలో నిర్వహించిన జ్ఞాన సభలో ఉస్మానియా విశ్వవిద్యాలయ విద్యార్థి నిలిగంటి శరత్ చమార్ మాట్లాడుతూ పేదల రాజ్యం రావాలని అందుకు కృషి చేస్తున్న నేతలను గుర్తించి వారి అడుగుజాడల్లో ముందుకు సాగాలన్నారు బడుగులు రాజ్యాధికారం సాధిస్తేనే సమగ్రాభివృద్ధి సాధ్యమని మహాత్మ జ్యోతిబాపూలే డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ బాబు జగ్జీవన్ రావ్ ఇతర మహనీయులు అనుసరించి చూపారని వారి బాటలో కొనసాగాలని తెలిపారు.ఈ కార్యక్రమానికి వ్యాఖ్యాతగా సామాజిక కార్యకర్త బొడ్డు వీరస్వామి వ్యవహరించారు. ఈ కార్యక్రమంలో మాజీ జెడ్పిటిసి హెచ్ వెంకటేశ్వర్లు, మాజీ వైస్ ఎంపీపీ జల్లా వెంకటేష్, మాజీ ఎంపీటీసీల ఫోరం రాష్ట్ర కార్యదర్శి పెరుమాండ్ల గుట్టయ్య గౌడ్, మాజీ సర్పంచ్ నెహ్రూ నాయక్, డిసిసి ఉపాధ్యక్షులు గుగులోతు బాలాజీ నాయక్, కాంగ్రెస్ మండల వర్కింగ్ ప్రెసిడెంట్ కుమ్మరి కుంట్ల మోనేందర్, మహనీయుల మండల సమన్వయకర్తలు యసం రమేష్, హెచ్ మహేందర్, దాసరి ప్రకాష్, వీరగాని మల్లేశం,పెరుమాండ్ల బాబు గౌడ్, తుళ్ల వెంకన్న, మద్ది రాజేష్, ఆకుతోట సతీష్, జిలకర యాలాద్రి, వరి పల్లి పూర్ణచందర్, మంద అశోక్, కొప్పు శ్రీను తో పాటు వివిధ సంఘాల నేతలు తదితరులున్నారు.



## ఆరు గ్యారెంటీ పథకాలు అమలులో ప్రభుత్వం విఫలం

### రజతోత్సవ సభను విజయవంతం చేయాలి

### మాజీ ఎమ్మెల్యే డి ఎస్ రెడ్యానాయక్

నరసింహుల పేట,ప్రభాతవార్త



గత ఎన్నికల్లో ప్రజలకు ఇచ్చిన ఆరు గ్యారెంటీ పథకాలు: అమలులో కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వం విఫలం చెందిందని డోర్నకల్ మాజీ ఎమ్మెల్యే డిఎస్ రెడ్యానాయక్ అన్నారు.సోమవారం మండల కేంద్రంలోని శ్రీ వెంకటేశ్వర కల్యాణ మండపంలో బిఆర్ఎస్ పార్టీ ముఖ్య కార్యకర్తల సమావేశం నిర్వహించారు.ఈ సమావేశానికి ఆయన ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడారు.మొదటగా అంబేద్కర్ 134వ జయంతిని పురస్కరించుకొని అంబేద్కర్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు అనంతరం ఆయన మాట్లాడుతూ గత ఎన్నికల్లో ప్రజలకు ఎన్ని హామీలు ఇచ్చి ప్రభుత్వం చేపట్టి 16 నెలలు కావస్తున్నప్పటికి ప్రజలకు ఇచ్చిన ఒక హామీ కూడా అమలుపరచలేదన్నారు కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన అనంతరం వృద్ధులకు వితంతువులకు మహిళలకు పెన్షన్ పెన్షన్ పెంచుతామని రెండు లక్షల రూపాయల రుణమాఫీ రైతులకు పంట పెట్టుబడి సాయం పెళ్లి చేసుకున్న జంటకు తులం బంగారం ఇలాంటి అంతులేని ఎన్నో హామీలు ఇచ్చి ప్రజలను మోసం చేసిందని 16 నెలలోనే ప్రజలకు కాంగ్రెస్ పార్టీ అంటే తీవ్రమైన కోపం ఏర్పడిందని ఆయన అన్నారు దీంతోపాటు.ఈనెల 27వ తేదీన ఉమ్మడి వరంగల్ జరగబోయే బిఆర్ఎస్ పార్టీ రజతోత్సవ సభకు కార్యర్తలు భారీగా తరలివచ్చి విజయవంతం చేయాలని . అన్నారు.ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ మండల పార్టీ అధ్యక్షుడు మైదం దేవేందర్,మాజీ వైస్ ఎంపీపీ జాటోత్ దేవేందర్,మండల ప్రధాన కార్యదర్శి కుంభం సుధీర్ రెడ్డి,సీనియర్ నాయకులు నెలకుర్తి సత్తిరెడ్డి,నెలకుర్తి నరసింహారెడ్డి,పట్టణ అధ్యక్షుడు కొండబత్తిని జగదీశ్వర్ టిఆర్ఎస్ నాయకులు కిషన్ నాయక్ నరసింహారెడ్డి మధు అనిల్ మంచాల శ్రీశైలం వీరన్న రామన్న కొండారెడ్డి బాలు నాయక్,వివిధ గ్రామాల గ్రామ శాఖ అధ్యక్షులు మాజీ సర్పంచ్ లు,ఎంపీటీసీలు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా డాక్టర్ బిఆర్ అంబేద్కర్ జయంతి వేడుకలు

తొర్రూరు,ఏప్రిల్ 14,ప్రభాతవార్త



డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ 134వ జయంతిని పురస్కరించుకొని వివిధ పార్టీలకు సంబంధించిన నాయకులు, ప్రజాసంఘాలు, యువజన సంఘాలు,మేధావులు,బహుజనులు పట్టణ కేంద్రంలో ఉన్నటువంటి స్థానిక అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా జయంతి వేడుకలను నిర్వహించడం జరిగింది.ఈ సందర్భంగా అంబేద్కర్ వాదులు సంయుక్తంగా మాట్లాడుతూ దేశంలోని అన్ని వర్గాల వారికి ఆర్థిక,సామాజిక న్యాయం,రాజకీయ రంగాల్లో సమన్యాయం ఉండాలని ఆకాంక్షించి భావితరాల భవిష్యత్తును దృష్టిలో పెట్టుకొని అతిపెద్ద రాజ్యాంగాన్ని రచించిన భారతరత్న డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ 134వ జయంతి కార్యక్రమాలను నిర్వహించుకోవడం ఆనందదాయకమని అన్నారు.అంబేద్కర్ ఆశయాలను ముందుకు తీసుకెళ్లడంలో ప్రతి ఒక్కరూ కృషి చేయాలని పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో అంబేద్కర్ వాదులు,వివిధ పార్టీలకు చెందిన నాయకులు,ప్రజాసంఘాలు,కుల సంఘాలు,యువజన సంఘాలు తదితరులు పాల్గొన్నారు.

## మండల వ్యాప్తంగా ఘనంగా అంబేద్కర్ జయంతి

ఇనుగుర్తి ప్రభాతవార్త ఏప్రిల్ 14

మండల కేంద్రంలోని పెద్ద బస్టాండ్ ఆవరణలో అంబేద్కర్ యువజన సంఘం ఆధ్వర్యంలో అంబేద్కర్ విగ్రహానికి పూలమాలవేసి 134వ జయంతి ఉత్సవాలు ఘనంగా నిర్వహించారు ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథి కేసముద్రం మండల ఎస్సై కరుణాకర్ హాజరై పూలమాలవేసి నివాళులర్పించారు మండల పరిషత్ కార్యాలయంలో ఇన్చార్జి ఎంపీడీవో హరిప్రసాద్ అంబేద్కర్ చిత్రపటానికి పూలమాలవేసి నివాళులర్పించారు అలాగే మండలంలోని పలు గ్రామపంచాయతీ కార్యాలయాలలో అంబేద్కర్ జయంతిని ఘనంగా నిర్వహించారు ఈ కార్యక్రమంలో యువజన సంఘం అధ్యక్షులు వప్పుల వెంకన్న,కాంగ్రెస్ మండల పార్టీ అధ్యక్షులు కూరెల్లి సతీష్, బేతమల్ల చంద్రయ్య,దార్ల రామ్మూర్తి, చిన్నాల కట్టయ్య,గుజ్జునూరి బాబురావు, హరిచంద్ నాయక్, రామన్న నాయక్, మిట్టు నాయక్,నాగెల్లి సుధీర్,రాము సలీం వివిధ సంఘాల నాయకులు గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు

# గూడూరులో అంబేడ్కర్ జయంతి

గూడూరు, ఏప్రిల్ 14, ప్రభాతవార్త

భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బిఆర్అంబేడ్కర్ 134వ జయంతిని గూడూరు మండలంలో సోమవారం వివిధ సంఘాల ఆధ్వర్యంలో ఘనంగా జరుపుకున్నారు. ఈమేరకు గూడూరు బస్టాండ్ సెంటర్లో స్థానిక అంబేడ్కర్ యువజన సంఘం, అంబేడ్కర్ విగ్రహ పునర్నిర్మాణ కమిటిల సంయుక్త ఆధ్వర్యంలో జయంతి వేడుకలను నిర్వహించారు. ఇక్కడ కొత్తగా ఏర్పాటు చేస్తున్న అంబేడ్కర్ విగ్రహం వద్ద నిర్వహించిన కార్యక్రమంలో అంబేడ్కర్ చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులరి ్పంచారు. భారతదేశానికి వివిధ రూపాల్లో అంబేడ్కర్ అందించిన సేవలను, ఆయన అందించిన రాజ్యాంగం ద్వారా ప్రజలు అనుభవిస్తున్న ఫలాలను గుర్తు చేస్తూ ఈ సందర్భంగా పలువురు కొనియాడారు. ఈ కార్యక్రమంలో ఎవైఎస్ మండల అధ్యక్షుడు సింగుడాల వీరస్వామి, విగ్రహ కమిటి ప్రతినిధి పింగిలి శ్రీనివాస్, మండలానికి చెందిన మాజీ ప్రజాప్రతినిధులు నూనావత్ రమేష్నాయక్, కత్తి స్వామి, వాంకుడోతు కొమ్మాలు, చెల్పూరు వెంకన్న, కాంగ్రెస్, బిఆర్ఎస్, బిజెపి, ఎంసిపిఐయు నాయకులు చిట్టె వెంకటేశ్వర్లు, బీరం శ్రీపాల్రెడ్డి, రాసమల్ల యాకయ్య, కన్నబోయిన వెంకన్న, రసూల్, పెసరి శివ, నూకల సురేందర్, ఎండి రహీంపాషా, భూక్య సురేష్, కటార్సింగ్, వేణుమాధవరెడ్డి, ఎల్లయ్య, రాసమల్ల వెంకటేశ్వర్లు, మెరెడ్డి సురేందర్, గుండెబోయిన మల్లేష్, పానుగంటి నర్స య ్య, నూకల ఉపేందర్లతో పాటు కరీం, ఖదీర్, ప్రవీణ్, శివకృష్ణ, గంగయ్య, తిరుపతి, సామాజిక అధ్యయన వేదిక రా ష్ట్ర అధ్యక్షుడు పార్నంది రామయ్య, పలువురు ఉద్యోగ, ఉపాధ్యాయులు పాల్గొన్నారు. ఇదిలా ఉండగా మండలంలోని పొనుగోడు గ్రామంలో నిర్వహించిన కార్యక్రమంలో అక్కడి అంబేడ్కర్ విగ్రహానికి మాలమహానాడు జిల్లా కార్యదర్శి బెజ్జం రమేష్తో పాటు మాజీ సర ్పంచ్ భిక్షపతి, దామెర స్టాలిన్, యాకస్వామి, చంద్రమౌళి, చంద్రశేఖర్, పొనుగోడు డప్పు కళాబృందం కళాకారులు పాల్గొన్నారు. పాలాభిషేకం నిర్వహించారు.






# గంగారం లో ఘనంగా అంబేద్కర్ జయంతి

గంగారం ఏప్రిల్ 14 ప్రభాతవా

మ్తండల కేంద్రముతో పాటు కోమాట్లాగూడెం కాళోజి గ్రంధాలయంలో డాక్టర్ బాబా సాహెబ్ అంబేద్కర్ 134 వ జయంతి వేడుకలు సోమవారం ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పి ంచారు, ఈ కార్యక్రమంలో లో తుడుందెబ్బ రాష్ట్ర ఉపాధ్యక్షుడు బూర్క



యాదగిరి, గంగారం ఎమ్మార్పీఎస్ మండల అధ్యక్షుడు మెంతిని సురేష్, పర్షిక వీరస్వామి, జెజ్జారి బాలయ్య, దారా వెంకటేష్, కిరణ్, సిద్ద బోయిన ఆనంద్, ప్రశాంత్, వేణు, విష్ణు, ప్రభాకర్, జనాగం వెంక్కన్న, కొండు రి ప్రకాష్, ఈసం అశోక్, దిలీప్, రవి, రాజేష్, పవన్ కళ్యాణ్ లు పాల్గొన్నారు

# హామీలు అమలు చేయడంలో వైఫల్యం చెందిన తెలంగాణ ప్రభుత్వం

## -మాజీ ఎమ్మెల్యే చల్లా ధర్మారెడ్డి

సంగెం, ఏప్రిల్ 14, ప్రభాతవార్త

హామీలు అమలు చేయడంలో తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం వైఫల్యం చెందిందని పరకాల నియోజకవర్గ మాజీ ఎమ్మెల్యే చల్లా ధర్మారెడ్డి సంధించారు. ఈ నెల 27న హన్మకొండ జిల్లా ఎల్కతుర్తిలో నిర్వహించే బిఆర్ఎస్ పార్టీ 25వ రజతోత్స వ మహాసభ సంగెం, గీసుగొండ, జీడబ్ల్యూఎంసి, 15, 16, 17 డివిజన్ల బిఆర్ఎస్ పార్టీ ముఖ్య శ్రేణుల సన్నాహక సమావేశం గీసుగొండ మండలం ఊకల్క్రాస్రోడ్డులో గల పిడిఆర్ గార్డెన్లో సోమవారం రోజున నిర్వహించారు. సమావేశం ముందు చల్లా ధర్మారెడ్డి డా.బిఆర్ అంబేద్కర్ 134వ జయంతి సందర్భంగా అంబేద్కర్ చిత్రపటానికి పూలమాలలు వేసి ఆయన ఘనంగా నివాళ్లర్పించి శ్రద్దాంజలి ఘటించారు. అనంతరం బిఆర్ఎస్ రజతోత్స వ మహాసభ వాల్పోస్టర్ను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ధర్మారెడ్డి మాట్లాడుతూ భారత రాజ్యాంగ పితామహుడైన డా.బిఆర్ అంబేద్కర్ పాదమేధోసంపతికి భారత సంతతి పరడివిల్లుతుందని అంబేద్కర్ రాసిన రాజ్యాంగం ఆయన ఒక వర్గానికే కాకుండా యావత్ భారత వర్గానికి వర్తిస్తుందని ఆయన కులమతాలకు అతీతంగా చీకటిలో వెలుగొందే ఒక సవిదలాంటి వాడని ఆయన అంబేద్కర్ ఆశయ సిద్దిని కొనియాడారు. తెలంగాణ రాష్ట్రంలో ఎన్నికల్లో ఇచ్చిన హామీలు అమలు చేయడంలో కాంగ్రెస్ ప్రభుత్వం పూర్తిగా వైఫల్యం చెందిందని ఇప్పుడు రాష్ట్రంలో ప్రభుత్వంపై ప్రజలకు నమ్మకం కోల్పోయిందని ప్రజలు, సంకట స్థితిలో కొట్టుమిట్టాడుతున్నారని అన్నారు. ఎమ్మెల్యేలు, మంత్రులు గ్రామాల్లో దైర్యంగా తిరిగే పరిస్థితిల్లో లేరని అనతి కాలంలోనే ప్రజల్లో వ్యతిరేకత మూటకట్టుకున్న ఘనత కాంగ్రెస్ ప్రభుత్వానికి దక్కిందని ఆయన కాంగ్రెస్ ప్రభుత్వంపై విమర్శనాత్మకమైనటువంటి సందేశాన్ని ఇచ్చారు. ఆనాడు బిఆర్ఎస్ ప్రభుత్వం పది సంవత్సరాల పాటు ఏనాడు రాష్ట్ర ప్రజలకు ఇలాంటి పరిస్థితి రానివ్వ లేదని దేశంలో ఎక్కడ లేని విధంగా సంక్షేమ పథకాలు అమలు చేసి పారదర్శకంగా ప్రజలకు అందించిన ఘనత కేసిఆర్కే దక్కుతుందని ఆయన నాటి కేసిఆర్ అమలు పర్చిన సంక్షేమ పతకాలను సమావేశంలో నివృతి పరిచారు. ఈ నెల 27న ఎల్కతుర్తిలో జరిగే బిఆర్ఎస్ పార్టీ రజతోత్స వ మహాసభకు ప్రతి గ్రామంలో మహా యజ్ఞంలాగా జెండా ఆవిష్కరణలు గావించి ఒకపండుగ వాతావరణం కల్పించాలని నియోజకవర్గం నుండి వేలాది మందిని తరళించాలని అన్నారు. ఎండతాపాన్ని దృష్టిలో ఉంచుకొని అన్ని వసతులు కల్పించడం జరుగుతుందని ప్రతి గ్రామం నుంచి అట్టహాసంగా తరళిరావాలని ఆయన పార్టీ శ్రేణులకు పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో సంగెం, గీసుగొండ మండలాల మాజీ జడ్పిటిసిలు, ఎంపిపిలు, సర్పంచ్లు, కార్పొరేటర్లు, సొసైటి డైరెక్టర్లు, మార్కెట్ చైర్మన్లు, వివిధ గ్రామాల పార్టీ అధ్యక్షులు, గ్రామ పార్టీ, అనుబంధ సంఘాల అధ్యక్షులు, కార్యదర్శులు, యూత్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.



# మట్టెవాడలో దళితులకు సన్మానం

గూడూరు, ఏప్రిల్ 14, ప్రభాతవార్త

భారతరత్న డాక్టర్ బాబాసాహెబ్ అంబేడ్కర్ జయంతిని పురస్కరించుకొని మండలంలోని మట్టెవాడ గ్రామంలో నిర్వహించిన కార్యక్రమంలో ఆ గ్రామానికి చెందిన పలువురు దళితులకు ఘనంగా సన్మానం చేసారు. అంబేడ్కర్ జయంతి సందర్భంగా ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. అనంతరం గ్రామానికి



చెందిన తొమ్మిది మంది దళితులు బొడ్డు రాములు, రామటెంక ముత్తయ్య, గుగ్గిళ్ల నర్సి ంహ, గుగ్గిళ్ల సారయ్య, ఇడంపాక శ్రీశైలం, భిక్షం, రమేష్, విజయ్, అనసూర్యలను శాలువాలతో సన్మానించారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు, రేగ పాపయ్య, సాంబయ్య, ముయ్యబోయిన వెంకన్న, ఈసం సూర్యనారాయణ, మాజీ ఎంపిపి రేగ వెంకటేశ్వర్లు, బిజ్జ పాపయ్య, ఎస్కె యాకుబ్పాషా, లక్ష్మీనారాయణ, సాగర్రావు, శ్రీరాములు, శ్రీనివాస్, అశోక్, అన్వర్, ఈసం రమేష్, మహేష్, రాజు, కిరణ్కుమార్, అనిల్కుమార్ పాల్గొన్నారు.

# ఘనంగా బాబాసహెబ్ అంబేద్కర్ జయంతి వేడుకలు

పర్వతగిరి, ఏప్రిల్ 14, ప్రభాతవార్త


బాబా సాహెబ్ అంబేద్కర్ జయంతి సందర్భంగా పర్వతగిరి చౌరస్తాలో దళిత మోర్చా అధ్యక్షులు ఏడెల్లి సుధాకర్ ఆధ్వర్యంలో అంబేద్కర్ జయంతి కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి దళిత మోర్చా రాష్ట్ర ఉపాధ్యక్షులు బన్న ప్రభాకర్ అంబేద్కర్ విగ్రహానికి పూలమాల వేసి నివాళ్లర్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రధానమంత్రి నరేంద్రమోది నేతృత్వంలో బిజెపి ప్రభుత్వం డా.బిఆర్ అంబేద్కర్ కృషిని గౌరవించుకుంటూ అంబేద్కర్ ఆలోచన విధాన్నా స్పూర్తిగా తీసుకొని అంబేద్కర్ చిత్రపటానికి పార్లమెంట్ సెంట్రల్ హాల్లో పెట్టడం జరిగిందని అంబేద్కర్ జీవితానికి సంబంధించిన ఐదు ముఖ్యమైన ప్రదేశాలను బిజెపి ప్రభుత్వం పంచతీర్థాలుగా వాటిని చారిత్రక సాంస్కృతిక ప్రాముఖ్యత ఉన్న ప్రదేశాలుగా తీర్చిదిద్ది దేశ ప్రజలంతా ఆ ప్రాంతాలను సందర్శించి నివాళ్లర్పించే విధంగా అభివృద్ధి చేశామన్నారు. ఈ కార్యక్రమంలో కుడికాల శ్రీధర్, తాటికాయల నర్స య్య, మండల ప్రదాన కార్యదర్శి బత్తిని దేవేందర్, యువమోర్చా మండల అధ్యక్షుడు గొల్లపల్లి సంతోష్కుమార్, మండల నాయకులు, చీమల చంద్రయ్య, వీరస్వామి, వెంకటేశ్వర్లు, సుధాకర్, సంపత్, ప్రభాకర్, చెలకలపల్లి జంపయ్య, బుర్ర సంతోష్, రంజిత్, బొబ్బాల్ ప్రతాప్రెడ్డి పెండ్యాల యాకాంబ్రం పాల్గొన్నారు.

**కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో....**

కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో భారతతొలి న్యాయశాఖ మంత్రి భారతరత్న డా.బిఆర్. అంబేద్కర్ జయంతి సందర్భంగా పర్వతగిరి మండల కేంద్రంలో అంబేద్కర్ కుల సంఘం ఆధ్వర్యంలో అంబేద్కర్ విగ్రహానికి యూత్ కాంగ్రెస్ జిల్లా ప్రధాన కార్యదర్శి కందికట్ల అనిల్ పూలమాల వేసి నివాళ్లర్పించారు. ఈ కార్యక్రమంలో కుల సంఘం సభ్యులు బొట్ల సుధాకర్, బొట్ల కుమార్, చిన్నపెల్లి శ్రావణ్, బొట్ల కనకరాజు, సింగారపు రమేష్, సంకినేని సంతోష్, బొట్ల శ్రావణ్, చిన్నపెల్లి ఎల్లయ్య, కళ్యాణ్; రాజు, కుల సంఘం పెద్దలు పాల్గొన్నారు.

**నివాళ్లర్పించిన మాజీ మంత్రి ఎర్రబెల్లి....**

పర్వతగిరి పట్టణ కేంద్రంలో అంబేద్కర్ సంఘం అధ్యక్షుడు జిల్లా శ్రీనివాస్ ఆధ్వర్యంలో నిర్వహించిన అంబేద్కర్ జయంతి వేడుకలో మాజీ మంత్రి ఎర్రబెల్లి దయాకర్రావు పాల్గొని అంబేద్కర్ విగ్రహానికి పూలమాల వేసి నివాళ్లర్పించారు. ఈ సందర్భంగా ఆయన భారతదేశానికి అంబేద్కర్ అందించిన సేవలను కొనియాడారు. ఆయను ప్రతి ఒక్కరు ఆదర్శంగా తీసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.







# ఎస్సీ వర్గీకరణ జీవో విడుదల హర్షనీయం

## తెలంగాణ అంబేద్కర్ సంఘం నాయకులు

పర్వతగిరి, ఏప్రిల్ 14, ప్రభాతవార్త

ఎస్సీ వర్గీకరణ జీవో విడుదల చేయడం ఎంతో హర్షనీయం తెలంగాణ అంబేద్కర్ సంఘం రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ జన్ను నర్స య్య, జిల్లా కో కన్వీనర్ జంగిలి భాస్కర్లు అన్నారు. తెలంగాణ ప్రభుత్వం డా.బిఆర్ అంబేద్కర్ జయంతిని పురస్కరించుకొని సామాజిక న్యాయమైనటువంటి ఎస్సీ వర్గీకరణ జీవోను విడుదల చేయడం ఎంతో సంతోషకరమని డా.బాబాసాహెబ్ అశయాలకు అనుగుణంగా ఈ జీవో విడుదల చేసినందుకు ప్రభుత్వానిక ప్రత్యేక ధన్యావాదాలు తెలియజేశారు. ఎస్సీలలో 59 కులాలను మూడు గ్రూపులుగా చేసి సామాజిక న్యాయాన్ని అములు చేసారని అన్నారు. ఈ వర్గీకరణ అమలుకూ నిరంతరం 30 సంవత్సరాలు కృషి చేసిన మంద కృష్ణ మాదిగకి ధన్యవాదాలు తెలిపారు. వర్గీకరణకు మద్దతు ఇచ్చిన అన్ని పార్టీలకు, సంఘాలకు కృతజ్ఞతలు తెలిపారు.



# మహనీయుని ఆశయాలు కొనసాగించాలి

**- ఘనంగా బీఆర్ అంబేద్కర్ జయంతి వేడుకలు**

**- జిల్లా కలెక్టర్ షేక్ రిజ్వాన్‌బాషా**

*జనగామ టౌన్, ఏప్రిల్ 14 ప్రభాతవార్త :*

బడుగు, బలహీన వర్గాల ఆశాజ్యోతి, భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బి.ఆర్.అంబేద్కర్ అడుగు జాడలలో నడుస్తూ ఆ మహనీయుని ఆశయాలను కొనసాగించాలని జిల్లా కలెక్టర్ షేక్ రిజ్వాన్ బాషా కోరారు.సోమవారం జిల్లాకేంద్రంలోని బస్టాండ్ సెంటర్ వద్ద సోమవారం డాక్టర్ బి.ఆర్.అంబేద్కర్ 134వ జయంతిని పురస్కరించుకుని జిల్లా షెడ్యూల్ కులముల





సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో జనగామ ఎమ్మెల్యే పల్లా రాజేశ్వర్ రెడ్డి, జిల్లా కలెక్టర్ షేక్ రిజ్వాన్ బాషా, డి.సి.పి.రాజమహేంద్ర నాయక్, ఏ.సి.పి. నితిన్ చేతన్, ఆర్డీఓ గోపిరామ్ మహనీయుని విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. అనంతరం నిర్వహించిన సభలో డాక్టర్ బి.ఆర్.అంబేద్కర్ జయంతి వేడుకల సందర్భంగా కేక్ కట్ చేసి పండుగ వాతావరణం కల్పించారు. ఈసందర్భంగాడాక్టర్ లక్ష్మీనారాయణ ఆధ్వర్యంలో అసాధారణ ప్రతిభాశాలి అంబేద్కర్ పుస్తకాన్ని ఆవిష్కరించారు.అనంతరం ఉత్సవ కమిటీ అధ్యక్షులు పారునంది వెంకటస్వామి ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ సమావేశంలో కలెక్టర్ ముఖ్య అతిథిగా పాల్గొని మాట్లాడుతూ భారత రాజ్యాంగ నిర్మాత, షెడ్యూల్ కులముల మార్గదర్శకులు డాక్టర్ బి.ఆర్.అంబేద్కర్ ఆలోచనలు, ఆశయాలు స్ఫూర్తిగా తీసుకోవాలన్నారు. ప్రపంచంలో చిన్న చిన్న దేశాలు సాధించని స్వేచ్ఛ భారతదేశం సాధించిందంటే అది డాక్టర్ అంబేద్కర్ కృషి అన్నారు. ఉన్నత భావాలతో రచించిన రచనలు ప్రతి ఒక్కరినీ ఆకట్టుకొని, జీవితాలను ప్రభావితం చేశాయన్నారు. రాజీవ్ యువ వికాస పథకం ప్రవేశపెట్టి నిరుద్యోగ యువతకు ఉపాధి కల్పించాలని, ఆర్థికాభివృద్ధి కి బాటలు వేయాలని అర్హులైన వారినుండి దరఖాస్తులు కోరుతున్నదని, అత్యధికంగా రుణాలు పొంది జీవనోపాధికి మార్గం సుగమం చేసుకోవాలని అంది వచ్చిన ఈ సదవకాశాల ను సద్వినియోగం చేసుకొని ఆర్థికంగా బలోపేతం కావాలన్నారు.

**- రాజ్యాంగంతోనే స్వేచ్ఛా, సమానత్వం..: జనగామ ఎమ్మెల్యే పల్లా రాజేశ్వర్‌రెడ్డి**

రాజ్యాంగం స్వేచ్ఛ, సమానత్వాన్ని ప్రసాదించిందని, సమాజంలోని ప్రజలంతా కూడా ఆనందంగా జీవించేందుకు రాజ్యాంగం ఎంతగానో దోహదపడిందని ఎమ్మెల్యే పల్లా రాజేశ్వర్‌రెడ్డి అన్నారు. పేదలకు అండగా ఉంటానని, అంబేద్కర్ ఆలోచనలు, ఆశయ సాధనకు కట్టుబడి ఉంటానని, ఐక్యతతో మనమందరం ముందడుగు వేయాలన్నారు. విద్యనే అభివృద్ధికి పునాది అని, ప్రతీఒక్కరూ గ్రహించాలన్నారు. ఏ అవకాశాలు లేని రోజుల్లోనే అంబేద్కర్ ఎన్నో అవాంతరాలు అధిగమించి ఉన్నత విద్య అభ్యసించారంటే ప్రతీఒక్కరూ ఆలోచించాలని, వారు అందించిన అవకాశాలను వినియోగించుకొని ఉన్నత విద్యావంతులుగా ఎడగాలన్నదే తన కోరిక అన్నారు.

**- ప్రపంచంలోనే గొప్పది అంబేద్కర్ రాసిన రాజ్యాంగం..: డీసీసీ అధ్యక్షులు కొమ్మూరిప్రతాప్‌రెడ్డి**

దేశంలో అనేక సంస్కృతిలు ఉన్న సమయంలో మనకు ఒక మంచి రాజ్యాంగంను డా.బీఆర్.అంబేద్కర్ అందచేశారని, అంబేద్కర్ రాసిన రాజ్యాంగం ప్రపంచంలోనే గొప్ప రాజ్యంగమని జనగామ డీసీసీ అధ్యక్షులు కొమ్మూరి ప్రతాప్‌రెడ్డి అన్నారు. భారతరాజ్యాంగం ఇచ్చిన గొప్ప అవకాశంతో బడుగు, బలహీన వర్గాల ప్రజలు, యువకులు మంచిగా ఉపయోగించుకోవాలన్నారు. సీఎం రేవంత్ రెడ్డి సారథ్యంలో రాష్ట్రంలో తిరిగి మనం జై బాపుజై బీమ్‌జై సంవిధానం అనే కార్యక్రమం చేస్తున్నామని, వాటి విలువ ప్రజలకు తెలియజేస్తున్నామన్నారు. అందరం అంబేద్కర్ ఆశయాలను కొనసాగించాలని కోరారు.

ఈ కార్యక్రమంలో ఆర్డీఓ గోపిరామ్, జిల్లా షెడ్యూల్ కులముల అభివృద్ధి అధికారి డాక్టర్ విక్రమ్ కుమార్, ఎస్సి కార్పొరేషన్ ఈడీ మాధవిలత, ఉత్సవ కమిటీ ఉపాధ్యక్షులు కందుకూరి ప్రభాకర్, దూసరి ధనలక్ష్మి, బానోతు ధర్మభిక్షం, ప్రధాన కార్యదర్శి కన్నారపు శివశంకర్, బొట్లశేఖర్, గద్దల కిషోర్, గద్ద సాయికుమార్, ఉత్సవ కార్యదర్శి గజ్వేల్లి ప్రతాప్, పాలమాకుల జితేందర్, పత్రి నరసయ్య, వాంకుడోత్ అనిత, బక్క శ్రీను, కోశాధికారి సుద్దాల కుమార్ స్వామి, సహాయ కోశాధికారి, బత్తిని యాదయ్య సమన్వయ కమిటీ డాక్టర్ పి. సుగుణాకర్ రాజు, డాక్టర్ సిహెచ్ రాజమౌళి, పసుల ఎబెల్, డాక్టర్ కృష్ణ, డాక్టర్ లింగమూర్తి, డాక్టర్ లక్ష్మీనారాయణ నాయక్, డాక్టర్ వంశీ, డాక్టర్ బాలాజీ, డాక్టర్ కరుణాకర్ రాజు, నీర్మల



రాములు, గిరిమల్లె రాజు, బోట్ల నర్సింగరావు, డాక్టర్ ప్రీతి దయాల్, గద్దల నరసింగరావు, గాదెపాక రామ్ చందర్, మల్లిగారి రాజు, మల్లి గారి మధు, నక్క సురేష్, జోగు ప్రకాష్, రాగల్ల ఉపేందర్, పైసా రాజశేఖర్, అంబేద్కర్ సంఘం అధ్యక్షులు గిరిమల్ల రాజు, ఉపాధ్యక్షుడు బొట్ల రమేష్, బొల్లపల్లి శ్రీనివాస్, పులి శేఖర్, ప్రతినిధులు, నాయకులు, పోలీస్ అధికారులు, టి.ఎస్.ఎస్.కళాకారులు తదితరులు పాల్గొన్నారు.

## దేశానికి దిశా నిర్దేశం చేసిన మహనీయుడు అంబేద్కర్

**-జయశంకర్ భూపాలపల్లి జిల్లా అదనపు ఎస్పీ బోనాల కిషన్**

**-జిల్లా పోలీస్ కార్యాలయంలో ఘనంగా అంబేద్కర్ జయంతి వేడుకలు..**

*ప్రభాతవార్త, జయశంకర్ భూపాలపల్లి బ్యూరో*



జయ శంకర్ భూపాలపల్లి జిల్లా పోలీసు కార్యాలయంలో అంబేద్కర్ 134వ జయంతి వేడుకలు ఎస్పి కిరణ్ ఖరే ఆదేశాలతో సోమవారం ఘనంగా నిర్వహిం చారు. అంబేద్కర్ చిత్రపటానికి పూలమాలవేసి జిల్లా అదనపు ఎస్పి బోనాల కిషన్, ఏఆర్ అదనపు ఎస్పి వేముల శ్రీనివాస్ ఘన నివాళులర్పించారు. ఈ సందర్భంగా అదనపు ఎస్పి బోనాల కిషన్ మాట్లాడుతూ..డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ బడుగు బలహీన వర్గాల అభ్యున్నతి కోసం, అంటరానితనం నిర్మూలన కోసం కృషి చేశారని, ఎలాంటి అవకాశాలు లేని కాలంలో ఉన్నత చదువులు చదివి, విదేశాల్లో విద్యను అభ్యసించారని అన్నారు. అతి పెద్ద ప్రజాస్వామ్య దేశంలో భారత రాజ్యాంగాన్ని రచించి దేశానికి దిశా నిర్దేశం చేసిన మహనీయుడని కొనియాడారు. మహనీయులను స్మరిస్తూ. మాతృదేశానికి మన వంతు సేవ చేయడమే వారికి మనం ఇచ్చే నిజమైన ఘన నివాళి అన్నారు. ఏఆర్ అదనపు ఎస్పి వేముల శ్రీనివాస్ మాట్లాడుతూ భావితరాలకు అంబేద్కర్ జీవితం ఆదర్శప్రాయమని, ఆయన ఆశయాలకు అనుగుణంగా యువత దేశాభివృద్ధిలో భాగస్వామ్యం కావాలని ప్రజాస్వామ్య వ్యవస్థకు పునాదులు వేసి యావత్ ప్రపంచానికి బాబా సాహెబ్ అంబేద్కర్ స్ఫూర్తి ప్రదాతగా నిలిచారని అన్నారు. ఈ కార్యక్రమంలో భూపాలపల్లి డిఎస్పి సంపత్ రావు, ఇన్స్‌పెక్టర్‌లు వెంకటేశ్వరరావు, నరేష్, కిరణ్, నగేష్, రత్నం, జిల్లా పరిధిలోని ఎస్ఐలు, పోలీసు అధికారుల సంఘం నేత యాదిరెడ్డి, పోలీసు సిబ్బంది పాల్గొన్నారు.

# ఘనంగా అంబేద్కర్ జయంతి వేడుకలు

**-అంబేద్కర్ ఆశయ సాధనకై ముందుకు సాగాలి**

**-అంబేద్కర్ విగ్రహానికి నివాళులు అర్పించిన ప్రముఖులు**

*మహబూబాబాద్ బ్యూరో,ఏప్రిల్14,ప్రభాతవార్త:*





అంబేద్కర్ ఆశయసాధనకై ప్రతి ఒక్కరు దృఢసంకల్పంతో ముందుకు సాగాలని ప్రభుత్వ విప్, డోర్నకల్ ఎమ్మెల్యే జాటోతు రామచంద్రునాయక్ అన్నారు. సోమవారం భారత రత్న, డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ 134వ జయంతి వేడుకలను పురస్కరించుకొని స్థానిక కోర్టు సెంటర్‌లో ఉన్న అంబేద్కర్ విగ్రహానికి కలెక్టర్ అద్వైత్‌కుమార్‌సింగ్, ఎమ్మెల్యే భూక్య మురళినాయక్‌ల, జిల్లా అధనపు కలెక్టర్ కె.వీరభద్రాచారిలతో కలసి పూలమాల వేసి ఘనంగా నివాళులు అర్పించారు. అనంతరం కలెక్టరేట్‌లో ఏర్పాటు చేసిన సమావేశంలో వారు మాట్లాడుతూ ప్రపంచంలో ఎక్కడ లేనివిధంగా మహోన్నతమైన భారత రాజ్యాంగాన్ని రచించిన గొప్ప వ్యక్తి, పేదవాడి గొంతుక అంబేద్కర్ అని కొనియాడారు. అంబేద్కర్ ఆలోచనా విధానం ద్వారా రాష్ట్ర ముఖ్యమంత్రి పనిచేస్తున్నారని, ఎస్సీ వర్గీకరణ దామాషా ప్రకారం వారికి రిజర్వేషన్లు కేటాయించడం జరిగిందని తద్వారా ఎవరికి అన్యాయం జరుగదన్నారు. బహుజనులందరు సమిష్టిగా ఉండి విద్యా, ఉపాధి, వ్యాపార రంగాల్లో అభివృద్ధి సాదించాలని కోరారు. వివిధ కులసంఘాల నాయకులు మాట్లాడుతూ అంబేద్కర్ భవన నిర్మాణం కోసం నిధులు కేటాయించాలన్నారు. కులాంతర వివాహం చేసుకున్న భాగ్యశ్రీ, రాజేశ్వరి, స్వాతి, జ్యోతి దంపతులకు రూ.2.50లక్షల చొప్పున ప్రోత్సాహక బహుమతులు అందజేశారు. ఈ కార్యక్రమంలో ఎస్సి సంక్షేమశాఖ అధికారి నర్సింహస్వామి,



ఎస్‌డబ్ల్యూఓ శివ భాస్కర్, డిఎస్పి తిరు పతిరావు, ఎస్సి కార్పోరేషన్ ఈడి శ్రీనివాస్, కామ సంజీవ రావు, పిల్లి సుధాకర్, గుగు లోతు కిషన్ నాయక్, పరికి పండ్ల అశోక్, గుగ్గిళ్ల పీరయ్య, కొండ్ర ఎల్లయ్య, వీరన్న, రామ్మూర్తి, ఆయా కుల సంఘాల నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## పూర్వ విద్యార్థుల సమ్మేళనం

మహబూబాబాద్ టౌన్,ఏప్రిల్14,(ప్రభాతవార్త):



జిల్లాకేంద్రంలోని జిల్లాపరిషత్ సెకండరీ హైస్కూల్ కంకరబోర్డులో 1999-2000 పదోవ తరగతి బ్యాచ్‌కి చెందిన పూర్వ విద్యార్థుల సోమవారం ఆత్మీయ సమ్మేళనాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఒకరినొకరు ఆప్యాయంగా పలుకరించుకొని సంతోషంగా గడిపారు. నాటి జ్ఞాపకాలను నెమరువేసుకున్నారు. నాటి విద్యార్థులు వివిధ రంగాల్లో స్థిరపడ్డారు. అనంతరం నాటి గురువులను శాలువాలతో సత్కరించారు. ఈ కార్యక్రమంలో గురువులు నాగేంద్ర, వీరమల్లు, అంతయ్య, నారాయణమ ఊర్తి, ఉమ, విశ్వనాథం, దర్గాయ్య, పూర్వ విద్యార్థులు నరేష్, అశోక్, వెంకటరమణ, సంతోష్, వేణు, ఇబ్రహీం, నర్సింహరావు, రవి తదితరులు పాల్గొన్నారు.

## అంబేద్కర్ ఆశయాలను ముందుకు తీసుకెళ్లాలి

మహబూబాబాద్ టౌన్,ఏప్రిల్14,(ప్రభాతవార్త):



అంబేద్కర్ ఆశయాలను నేటి యువత ముందుకు తీసుకెళ్లాలని జిల్లా జూనియర్ సివిల్ జడ్జి తిరుపతి అన్నారు. అంబేద్కర్ 134వ జయంతిని పురస్కరించుకొని సోమవారం స్థానిక గిరిజన బాలుర వసతిగృహంలో జరిగిన వేడుకల్లో వారు పాల్గొని అంబేద్కర్ చిత్రపటానికి పూలమాల వేసి నివాళులు అర్పించారు. అనంతరం వారు మాట్లాడుతూ సమాజంలో అన్ని వర్గాల హక్కులు, స్వేచ్ఛ, సమైక్యత కోసం కృషిచేశారని, అట్టడుగు వర్గాల అభ్యున్నతికై తోడ్పాటు అందించారన్నారు. పేదల జీవితాల్లో వెలుగులు నింపాలని పరితపించిన మహోన్నత వ్యక్తి అంబేద్కర్ అని కొనియాడారు. అనంతరం వసతిగృహంలో విద్యార్థులకు అందించే ఆహారాన్ని అడిగి తెలుసుకొని వంటశాలను పరిశీలించి పరిశుభ్రత పాటించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో దాసరి నాగేశ్వరరావు, వల్లపు యాదగిరి, సంపత్‌రెడ్డి, పాఠశాల బృందం తదితరులు పాల్గొన్నారు.

## రాజ్యాంగాన్ని పరిరక్షించుకోవాల్సిన బాధ్యత అందరిపై ఉంది

మహబూబాబాద్ అగ్రికల్చర్,ఏప్రిల్14,(ప్రభాతవార్త):

రాజ్యాంగాన్ని పరిరక్షించుకోవాల్సిన బాధ్యత ప్రతి ఒక్కరిపై ఉందని వక్ఫ్‌బోర్డు పరిరక్షణ కమిటీ కన్వీనర్ మహ్మద్ ఇక్బాల్ అన్నారు. సోమవారం అబేద్కర్ 134వ జయంతిని పురస్కరించుకొని అంబేద్కర్ విగ్రహానికి పూలమాల వేసి నివాళులు అర్పించారు. అనంతరం వారు మాట్లాడుతూ కేంద్రప్రభుత్వం తీసుకొచ్చిన వక్ఫ్‌బోర్డు చట్టం ముస్లింల ప్రాథమిక హక్కులకు, రాజ్యాంగ స్ఫూర్తికి విఘాతం కలిగించే విధంగా ఉందని అన్నారు. ఈ బిల్లు రద్దుకై చేసే పోరాటంలో ప్రతి ఒక్కరు మద్దతు ఇవ్వాలని కోరారు. మహ్మద్ ఫరీద్, ఖలీల్ వాహెద్, సత్తార్, ఇబ్రహీం, మహబూబ్‌పాషా, నయీమ్, నాసర్, అలీఖాన్, రహీం, ఇస్మాయిల్, యూసుబ్, సుభాని, జావిద్, ఇన్న, రియాజ్, జాకీర్, జమీర్, అమెర్‌ఖాన్, రబ్బాని, పాషి, బాబు తదితరులు పాల్గొన్నారు.



## ఘనంగా అంబేద్కర్ జయంతి

కురవి,ఏప్రిల్14,(ప్రభాతవార్త):



అంబేద్కర్ 134వ జయంతిని పురస్కరించుకొని సోమవారం డోర్నకల్ ఎమ్మెల్యే, ప్రభుత్వ విప్ రామచంద్రునాయక్ అంబేద్కర్ విగ్రహానికి పూలమాల వేసి నివాళులు అర్పించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ అంబేద్కర్ భారత రాజ్యాంగాన్ని రచించి పేద ప్రజల జీవితాల్లో వెలుగులు నింపారన్నారు. అటువంటి మహనేత రాజ్యాంగ స్ఫూర్తిని, అంబేద్కర్ ఆశయాలను దెబ్బతీసేలా కేంద్రంలో బిజెపి ప్రభుత్వం వ్యవహరిస్తుందని వారి కుట్రలను తిప్పికొట్టేందుకే జై బాపు, జైభీమ్, జైసంవిధాన్ కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్లు తెలిపారు. బడుగు బలహీన వర్గాల జీవితాల్లో వెలుగులు నింపిన మహనీయుడు అంబేద్కర్ అని కొనియాడారు. ఈ కార్యక్రమంలో ప్రజాప్రతినిధులు, నాయకులు, అభిమానులు పాల్గొన్నారు.

## అంబేద్కర్ ఆశయాలను కొనసాగించాలి

మరిపెడ,ఏప్రిల్14,(ప్రభాతవార్త):



నేటి యువత అంబేద్కర్ ఆశయాలను కొనసాగించాలని మహబూబాబాద్ జిల్లా గ్రంథాలయ మాజీ చైర్మన్ గుడిపూడి నవీన్‌రావు అన్నారు. బాబా సాహెబ్ అంబేద్కర్ 134వ జయంతిని పురస్కరించుకొని అంబేద్కర్ యువజన సంఘం ఆధ్వర్యంలో జయంతి ఉత్సవాలను ఘనంగా నిర్వహించారు. ముందుగా అంబేద్కర్ విగ్రహం చుట్టూ సిసిరోడ్డు, రైలింగ్‌ను ప్రారంభించి అంబేద్కర్ విగ్రహానికి పూలమాల వేసి నివాళులు అర్పించారు. అనంతరం వారు మాట్లాడుతూ స్వేచ్ఛ, సమానత్వం, బలహీన వర్గాల అభ్యున్నతికై అలుపెరుగని పోరాటాలు చేసిన మహనీయుడని కొనియాడారు. సబ్బండ వర్గాలకు సమన్యాయం జరిగే విధంగా రాజ్యాంగంలో పొందుపరచ్చారని గుర్తుచేశారు. దేశంలో రాజకీయ నాయకులు అనుభవించే పదవులు అంబేద్కర్ పెట్టిన భిక్ష అన్నారు. ఈ కార్యక్రమంలో ఏవన్ కాంట్రాక్టర్ రామడుగు అచ్యుతరావు, యువజన సంఘం అధ్యక్షులు బాషిపంగు రంజిత్, హరీష్, విజయ్, రాజేష్, జగదీష్, శ్రీకాంత్, మనోజ్, మోహన్, పరుశురాములు, ఉప్పలయ్య తదితరులు పాల్గొన్నారు.

## అంబేద్కర్ ఆశయాలు నెరవేర్చే దిశగా మోదీ పాలన

బయ్యారం,ఏప్రిల్14,(ప్రభాతవార్త):



అంబేద్కర్ ఆశయాలు నెరవేర్చే దిశగా మోదీ పాలన సాగుతుందని బిజెపి మండల అధ్యక్షుడు నాయిని శ్రీనివాస్ అన్నారు. బాబాసాహెబ్ అంబేద్కర్ జయంతి సందర్భంగా సోమవారం బస్టాండ్ సెంటర్ ఎస్సీ కాలనీలో అంబేద్కర్ విగ్రహానికి పూలమాల వేసి నివాళులు అర్పించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ దేశంలో ఆర్థిక అసమానతలు పోయి సమానత్వం సిద్ధించాలని అందులో భాగంగానే స్వాతంత్ర్యం వచ్చి 100ఏళ్ల పూర్తి అయ్యేనాటికి వికసిత్ భారత్ లక్ష్యంతో ముందుకు వెళ్తున్నామన్నారు. బడుగు బలహీన వర్గాల అభివృద్ధి బిజెపితోనే సాధ్యమన్నారు. దేశంలో అంబేద్కర్ ఆకాంక్ష నెరవేరాలని, అంబేద్కర్ స్ఫూర్తిని అందరు గుండెల్లో నింపుకోవాలని తుమ్మల శ్రీను అన్నారు. ఈ కార్యక్రమంలో పార్టీ శ్రేణులు పాల్గొన్నారు.

## సీనియర్ జర్నలిస్టు లచ్చయ్యను పరామర్శించిన వివేక్

మరిపెడ,ఏప్రిల్14,(ప్రభాతవార్త):



మరిపెడ మండలంలోని అబ్బాయిపాలెం గ్రామానికి చెందిన సీనియర్ జర్నలిస్టు నవ తెలంగాణ రిపోర్టర్ జిన్నా లచ్చయ్యన ఇటీవల బైక్ ప్రమాదంలో గాయపడగా విషయం తెలుసుకున్న కిసాన్ పరివార్ సంస్థ సీఈవో డాక్టర్ వివేక్ సోమవారం పరామర్శించి ప్రమాదం గురించి అడిగి తెలుసుకున్నారు. త్వరితగతిన కోలుకోవాలని ఆకాంక్షిస్తూ రూ.10వేల ఆర్థికసాయం అందజేశారు. అదేవిధంగా మరిపెడకు చెందిన పోస్టు వెంకన్న ఇటీవల కిడ్నీ ఆపరేషన్ జరుగగా వారిని పరామర్శించి వారికి రూ.10వేల ఆర్థికసాయం అందజేశారు. ఈ కార్యక్రమంలో కిసాన్ పరివార్ మండల కోఆర్డినేటర్ ఎడెల్లి వెంకన్న, కారంపూడి వెంకటేశ్వర్లు, పీరయ్య, విష్ణువర్మ, రవి, నాగరాజు తదితరులు పాల్గొన్నారు.

## ఉచిత సమ్మర్ కోచింగ్‌ను సద్వినియోగం చేసుకోవాలి

మరిపెడ,ఏప్రిల్14,(ప్రభాతవార్త):



ఈ నెల 24నుండి ప్రభుత్వం వేసవి సెలవులు ప్రకటించినందున విద్యార్థిని విద్యార్థులు వేసవి కోచింగ్ సెంటర్‌లను సద్వినియోగం చేసుకోవాలని డోర్నకల్ ఎమ్మెల్యే, ప్రభుత్వ విప్ జాటోతు రామచంద్రునాయక్ అన్నారు. యుఎస్ఎఫ్ఐ ఆధ్వర్యంలో నిర్వహించే సమ్మర్ కోచింగ్ కరపత్రాలను వీరబాబు ఆధ్వర్యంలో సోమవారం వారు ఆవిష్కరించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ వేసవికాలంలో అమూల్యమైన సమయాన్ని వృధా చేయకుండా భవిష్యత్తు ప్రణాళికలను రూపొందించుకొని అందుకు అనుగుణంగా విద్యను అభ్యసించాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో కిసాన్ పరివార్ సంస్థ సిఈవో డాక్టర్ వివేక్, ఎస్ఎఫ్ఐ నాయకులు, కాంగ్రెస్ కార్యకర్తలు పాల్గొన్నారు.

## ప్రజాస్వామ్య రక్షణే జైబాపు, జైభీమ్, జైసంవిధాన్ లక్ష్యం

### -ఎమ్మెల్యే కోరం కనకయ్య

మరిపెడ,ఏప్రిల్14,(ప్రభాతవార్త):



ప్రజాస్వామ్య రక్షణే జైబాపు,జైభీమ్,జైసంవిధాన్ లక్ష్యమని ఇల్లందు ఎమ్మెల్యే కోరం కనకయ్య అన్నారు. సోమవారం మండల కేంద్రంలోని పార్టీ కార్యాలయంలో పార్టీ జిల్లా అధ్యక్షుడు భరత్‌చందర్‌రెడ్డి ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన సమావేశంలో వారు మాట్లాడుతూ ఏఐసిసి పిలుపుమేరకు భారతదేశంలో కాంగ్రెస్ సుస్థిర ప్రభుత్వాన్ని ఏర్పరిచేందుకు ప్రతి కార్యకర్త కంకణబద్ధులుగా పనిచేయాలన్నారు. మహాత్మగాంధీ, నెహ్రు తదితరుల ఆశయాలను నెరవేర్చాలన్నారు. రాబోయే రోజుల్లో రాహుల్‌గాంధీ ప్రధాని అయ్యేందుకు ప్రతి కార్యకర్త కాంగ్రెస్ సంక్షేమ పథకాలను ప్రజల్లోకి తీసుకెళ్లాలన్నారు. రాజ్యాంగంపై విశ్వాసం ఉండేవిధంగా ప్రజలందరిచే ప్రతిజ్ఞ చేయించారు. అనంతరం బాలాజీపేట గ్రామంలో వేల్పుల శ్రీను అధ్యక్షతన అంబేద్కర్ విగ్రహ ప్రారంభోత్సవానికి హాజరై విగ్రహాన్ని ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో సొసైటి చైర్మన్ మూల మధుకర్‌రెడ్డి, ప్రవీణ్‌నాయక్, తిరుమల ప్రభాకర్‌రెడ్డి, సూరం సుధాకర్‌రెడ్డి, చేరుకుపల్లి నాగమణి, నర్సయ్య, వెంకటపతి, నాగరాజు, నిర్మలరెడ్డి, లక్ష్మి, చంద్రారెడ్డి, శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

# అంబేద్కర్ అందరివాడు

## - ఎమ్మెల్యే పల్లా రాజేశ్వర్‌రెడ్డి

*తరిగొప్పుల, ఏప్రిల్ 14 ప్రభాతవార్త :*

డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ కొందరి వాడు కాదు అందరివాడు అని జనగామ శాసనసభ్యులు డాక్టర్ పల్ల రాజేశ్వర్ రెడ్డి అన్నారు. సోమవారం మండలంలోని అబ్దుల్ నాగారం గ్రామంలో అంబేద్కర్ జయంతిని పురస్కరించుకొని విగ్రహ ఆవిష్కరణ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా ఎమ్మెల్యే పాల్గొని అంబేద్కర్ విగ్రహాన్ని ఆవిష్కరించి పూలమాలలు వేశారు. అనంతరం ఎమ్మెల్యే మాట్లాడుతూ ప్రపంచంలో యుద్ధాలతో సాధించలేనిది కేవలం జ్ఞానంతో రాజ్యాంగాన్ని సాధించిన మొదటి వ్యక్తి డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ అని అంబేద్కర్ తండ్రికి వచ్చిన చిన్న ఆలోచన ఆయనను ప్రపంచ జ్ఞానిగా తీర్చిదిద్దిందని తెలిపారు. అణిచివేతకు, చిన్న చూపుకు గురైన అంబేద్కర్ ప్రపంచ దేశాలకు వెళ్లి ఎవరు సాధించలేని ఉన్నత చదువులు చదివి భారతదేశానికి వచ్చి రాజ్యాంగాన్ని రచించి అన్ని వర్గాల మన్ననలను



పొందారన్నారు. అంబేద్కర్ ఒక కులానికి ఒక వర్గానికి మాత్రమే కాదు విశ్వంలో ఏ వర్గానికి చెందిన వారైనా అంబేద్కర్ జీవిత పాఠాన్ని ఆదర్శంగా తీసుకొని ఉన్నత స్థాయికి ఎదగాలని అందరి కోసం రాజ్యాంగాన్ని రచించిన మహా మేధావి అంబేద్కర్ అని కొనియాడారు. అంబేద్కర్ విగ్రహ దాత తెలంగాణ సీడ్స్ కార్పొరేషన్ మాజీ డైరెక్టర్ అర్జుల సంపత్ రెడ్డి కి, విగ్రహ ఆవిష్కరణ కార్యక్రమం ఏర్పాటు చేసిన అంబేద్కర్ యువజన సంఘ సభ్యులకు కృతజ్ఞతలు తెలియజేశారు. అనంతరం స్టేషన్ ఘన్పూర్ మాజీ ఎమ్మెల్యే డాక్టర్ తాటికొండ రాజయ్య మాట్లాడుతూ ప్రపంచ దేశాలకు అంబేద్కర్ ఆదర్శమని దేశ ఘనకీర్తిని ప్రపంచ దేశాలకు చాటడమే కాకుండా భారత దేశ రాజ్యాంగాన్ని రచించి బడుగు బలహీన వర్గాల అభ్యున్నతికి కృషి చేసిన మహానీయుడు అంబేద్కర్ అని కొనియాడారు అంబేద్కర్ ఆశయాలను ప్రతి ఒక్కరూ ఆదర్శంగా తీసుకోవాలన్నారు . విద్యాపరంగా అభివృద్ధి చెందినప్పుడే అంబేద్కర్ ఆశయాలు నెరవేర్చినట్లు అవుతుందన్నారు పేదలందరికీ సమానత్వ ఆత్మగౌరవం దక్కడమే అంబేద్కర్ ఆశయాలు అని అన్నారు. అంబేద్కర్ ఫలాలు అందరికీ దక్కే దిశగా ప్రతి ఒక్కరు కృషి చేయాలని సూచించారు. ఈ కార్యక్రమం లో నాయకులు గద్దల నర్సింగారావు, అధికార ప్రతినిధి చిలువేరు లింగం, భూక్య జూమ్లాల్ నాయక్, వంగ రామరాజు, భోగ శ్రీనివాస్, తాళ్లపల్లి రాజేశ్వర్, భాష బోయిన రాజు, అంబేద్కర్ సంఘం అధ్యక్షుడు బాలయ్య సంఘ సభ్యులు, బిఆర్ఎస్ శ్రేణులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభించిన ఎమ్మెల్యే

*చిన్నగూడూరు,ఏప్రిల్14,ప్రభాతవార్త:*



మండలంలోని జయ్యారం, ఉగ్గంపల్లి గ్రామాల్లో సోమవారం ఐకెపి ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని ప్రభుత్వ విప్, ఎమ్మెల్యే డాక్టర్ జాటోతు రామచంద్రునాయక్ ప్రారంభించారు. మొదటగా అంబేద్కర్ జయంతి సందర్భంగా వారి చిత్రపటానికి పూలమాల వేసి నివాళులు అర్పించారు. అనంతరం వారు మాట్లాడుతూ రైతులకు నష్టం జరుగకుండా త్వరితగతిన కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేసి దళారుల నుండి రైతులు మోసపోకుండా కాంగ్రెస్ ప్రభుత్వం రైతులకు న్యాయం చేస్తుందన్నారు. ఈ కార్యక్రమంలో డోర్నకల్ బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు గునిగంటి కమలాకర్, మండలపార్టీ అధ్యక్షుడు వెంకటేశ్వర్లు, మూల సునిత మురళీధర్‌రెడ్డి, బిక్కు, నగేష్, కిరణ్, ఏపిఎం పాపయ్య, వ్యవసాయ అధికారులు, ఐకెపి నిర్వహకులు పాల్గొన్నారు.

**పంతానికి వెళ్లి పార్టీకి నష్టం చేయెద్దు:**

మండలంలోని జయ్యారం గ్రామంలో ఏర్పాటు చేసిన సమావేశంలో వారు మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు క్రమశిక్షణతో పనిచేయాలని పంతం కోసం వెళ్లి పార్టీకి నష్టం చెయెద్దని కార్యకర్తలకు సూచించారు. మీరే నా బలం, బలగం అంటూ కాంగ్రెస్ కార్యకర్తలను ఉత్తేజపరిచారు.

# ప్రభుత్వకొనుగొలు కేంద్రలలోనే మద్దతు ధర

*బచ్చన్నపేట, ఏప్రిల్ 14 ప్రభాతవార్త :*



ప్రభుత్వకొనుగొలు కేంద్రలలోనే మద్దతు ధర ధాన్యానికి వస్తుందని చేర్యాల మార్కెట్ కమిటి చైర్మన్ నల్లా నాగుల శ్వేత వెంకటాచారి, పిఎసిఎస్ చైర్మెన్ పులిగిల్ల పుర్ణచందర్ అన్నారు. సోమవారం సాల్వాపూర్ గ్రామంలో ఐకెపి ఆధ్వర్యంలో పడమటికేశవాపూర్ గ్రామంలో పిఎసిఎస్ ఆద్వర్యంలో ధాన్యం కోనుగోలు కేంద్రాలను ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పాటు చేసిన ధాన్యం కొనుగోలు కేంద్రాలను రైతులు సద్వినియోగం చేసుకోవాలని కోరారు. దళారుల మాటలు నమ్మి వడ్లను విక్రయించవద్దని, కొనుగోలు కేంద్రంలోని వడ్లను అమ్ముకొని ఏ గ్రేడ్ ధాన్యంకు 2320 సాధారణ ధాన్యంకు 2300, సన్నరకం ధాన్యంకు 500 రూపాయలు బోనస్ కాంగ్రెస్ ప్రభుత్వం ఇస్తుందని తెలియజేశారు. కాంగ్రెస్ ప్రభుత్వంలో రైతన్నను రాజును చేయడమే కాంగ్రెస్ ప్రభుత్వం లక్ష్యమని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ మార్కెట్ కమిటీ డైరెక్టర్లు తడక లింగమూర్తి, పాల లక్ష్మీమీనారాయణ, పిఎసిఎస్ డైరెక్టర్ బేజాడి సిద్దులు, పిఎసిఎస్ సిఈవో బాలస్వామి, ఐకెపి సిసి నర్సింహులు, కాంగ్రెస్ పార్టీ మహిళ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పిన్నింటి కావశ్రీరెడ్డి, సాల్వపూర్ కాంగ్రెస్ పార్టీ గ్రామశాఖ అధ్యక్షుడు బత్తిని వెంకట్, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు హరిబాబు, జంగిటి విద్యనాథ్, మండలయూత్ కాంగ్రెస్ ప్రెసిడెంట్ ఎద్దు హరీష్, కొడవటూరుగుట్ట చైర్మన్ ఆముదాల మల్లారెడ్డి, కొడవటూరుగుట్ట డైరెక్టర్ భాస్కర్, చెవుల రాజేష్, గణేష్, అధికార్లు కాంగ్రెస్ పార్టి నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# ముగిసిన కాంగ్రెస్ పాదయాత్ర

*నర్మెట, ఏప్రిల్ 14 ప్రభాతవార్త :*



జై బాబు జై భీమ్ జై సంవిధాన్ రాజ్యాంగ పరిరక్షణ నినాదంతో డిసిసి ఉపాధ్యక్షుడు గంగ నరసింహారెడ్డి, కాంగ్రెస్ మండలశాఖ అధ్యక్షుడు రాజబోయిన లక్ష్మీనారాయణ ఆధ్వర్యంలో కాంగ్రెస్ శ్రేణులు సోమవారం చివరి రోజు మండలకేంద్రంలో పాదయాత్రలు చేపట్టాయి. రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ జయంతిని పురస్కరించుకొని ఆయన విగ్రహానికి పూలమాలలు వేసి మాట్లాడారు. కార్యక్రమంలో ఇన్చార్జి మోటార్ శ్రీనివాస్, జిల్లా మండల నాయకులు భూక్య జయరాం, కూకట్ల చంద్రమోళి, అంజయ్య పరిధిలో యాదయ్య గొల్లపెల్లి కుమార్ స్వామి, వంగ భూపాల్ రెడ్డి, బుర్ర రాజు గౌడ్, దేవులపల్లి భాగ్యలక్ష్మి, పులి రేణుక, మార్క చంద్రకళ, గొల్లపల్లి బాలచందర్, ప్రజ్ఞాపురం శ్రీధర్, చెవుల పరశురాములు, బండి అశోక్, వలబోజు శ్రీనివాసు, బుర్ర నరేష్, లింగాల ప్రశాంత్, రాజ్ కుమార్, గొట్టె రాజశేఖర్, శివరాత్రి మహేష్, సంగీ మల్లేశం, బాల్ సింగ్, పులి కనకయ్య, చెవుల రాజు, తీగుళ్ల భూపతిరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# తెలంగాణలో రానున్నది బిజెపి ప్రభుత్వమే

*నర్మెట, ఏప్రిల్ 14 ప్రభాతవార్త :*



తెలంగాణలో కాషాయ జండా ఎగరడం ఖాయమని, రానున్నది బిజెపి ప్రభుత్వమేనని పార్టీ మండల శాఖ అధ్యక్షుడు అనిల్ కుమార్, జిల్లా కార్యదర్శి ధరావత్ రాజునాయక్ అన్నారు. బాబాసాహెబ్ అంబేద్కర్ విగ్రహానికి సోమవారం పూలమాలలు వేసి ప్రాథమిక ఆరోగ్యకేంద్రాన్ని ధాన్యం ఘనుగోలు కేంద్రాలను సందర్శించారు. అనంతరం గ్రామంలోని ఆలయాలను శుభ్రం చేశారు. ఈసందర్భంగా వారు మాట్లాడుతూ గ్రామపంచాయతీ 90శాతం నిధులు ఉచిత బియ్యం ఒక్కొక్కరికి 5కిలోలు కేంద్ర ప్రభుత్వమే ఇస్తున్నదని రాష్ట్ర ప్రభుత్వం ఇస్తున్నట్లు చెప్పుకోవడం హాస్యాస్పదమన్నారు. ఇది ప్రజలు గమనిస్తున్నారని, ఎన్నికల హామీలను తుంగలో తొక్కిన కాంగ్రెస్‌కు రానున్న ఎన్నికల్లో సరైన గుణపాఠం చెప్పాలన్నారు. కార్యక్రమంలో జిల్లా మండల నాయకులు జంగిటి నాగేశ్వరరావు, రాజబోయిన జహంగీర్, శ్రీనివాస్, మెతుకు సిద్ధులు, బొల్లం అవినాష్, గంగం గాల్‌రెడ్డి, పాతూరి నారాయణరెడ్డి, శివరాత్రి రవి, వైద్యం సుధాకర్, పెండ్లి శివ తదితరులు పాల్గొన్నారు.

# నిరుపేదల సంక్షేమమే ప్రభుత్వ ధ్యేయం

*బచ్చన్నపేట, ఏప్రిల్ 14 ప్రభాతవార్త :*



నిరుపేదల సంక్షేమమే కాంగ్రెస్ ప్రభుత్వ ధ్యేయం అనడానికి నిదర్శనం సన్నబియ్యం పంపిణీ కార్యక్రమం అని వ్యవసా మార్కెట్ చైర్మన్ నల్ల నాగుల శ్వేతా వెంకన్న, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు జంగిటి విద్యనాథ్ అన్నారు. చిన్న నాటి నుండి నిరుపేద కుటుంబంలో పుట్టి కడుపునిండా తినలేని మాకు సన్న బియ్యంతో మా కుటుంబానికి సన్న బియ్యంతో మంచి ఆహారాన్ని అందించిన సీఎం రేవంతన్నకు కృతజ్ఞతలు అని బచ్చన్నపేట మండలంలోని పడమటి కేశవాపూర్ గ్రామానికి చెందిన భార్య భర్తలు ఆరిఫా ఖాసీం అన్నారు. సోమవారం తన ఇంటికి వచ్చిన కాంగ్రెస్ నాయకులకు సన్నబియ్యంతో అన్నం పెట్టడం మా కుటుంబానికి ఎంతో సంతోషమని భార్యాభర్తలు ఆరిఫా కాసిం అన్నారు. అనంతరం కాంగ్రెస్ నాయకులు సన్మానించారు. ఈ కార్యక్రమంలో మండల ఇన్చార్జ్ పూర్మ ఆగంరెడ్డి. మహిళ కాంగ్రెస్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పిన్నింటి కావ్య శ్రీ బాపిరెడ్డి. మండలకాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు జంగిటి విద్యానాథ్, ఆరగొండ పరుశురాములు, గిద్దల రమేష్, గుట్ట చైర్మన్ ఆముదాలమల్లారెడ్డి, చల్లా సంతోష్ రెడ్డి. నరసింహ యాదవ్, కాగిత గణేష్ తదితరులు పాల్గొన్నారు.

# రాజ్యాంగాన్ని పరిరక్షించాలి

*రఘునాథపల్లి, ఏప్రిల్ 14 ప్రభాతవార్త :*

రాజ్యాంగాన్ని పరిరక్షించాల్సిన బాధ్యత ప్రతీఒక్కరిపై ఉందని జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ ఎం.రాంబాబు అన్నారు. సోమవారం మండలకేంద్రంలో మండల పార్టీ అధ్యక్షులు కోళ్ల రవిగౌడ్ ఆధ్వర్యంలో జై బాపు జై భీమ్ జై సంవిధాన్ కార్యక్రమంలో భాగంగా అంబేద్కర్ జయంతి సందర్భంగా రఘునాథపల్లి బస్టాండ్‌వద్ద నుండి ర్యాలీ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ లింగజీ, మండల ఇంచార్జ్ లోకుంట్ల ప్రవీణ్, కావటి భాస్కర్ యాదవ్, మార్కెట్ డైరెక్టర్ ఎండి బాష్మియా, బంధకుమార్, జిల్లా నాయకులు మేకల నరేందర్, మంద రమేష్, గాదె మహేందర్, తాటికొండ వెంకటేష్ యాదవ్, ఇబ్రహీం, మినుముల వెంకట్ రెడ్డి, బిర్రు మధు, జీడీకంటి రాజకుమార్, చెంచు రమేష్, కడారి రవి, భూక్యా హుసేన్, కొయ్యడ ప్రభాకర్, కడారి చిన్న నాగేష్, అల్లిబిల్లి కృష్ణ, కర్నే అశోక్, భైరవుని శ్రీనివాస్, గడ్డమీద కిరణ్ గౌడ్, ఆరూరి శ్రీను, బెజ్జంకి వెంకట్ రెడ్డి, వడ్లకొండ శివప్రసాద్, బొమ్మెన భరత్, బండి వెంకటేశ్వర్లు, కాంగ్రెస్ కార్యకర్తలు యూత్ నాయకులు అభిమానులు తదితరులు పాల్గొన్నారు.

# అనారోగ్యంతో చర్చి ఫాస్టర్ మృతి

చెన్నారావుపేట, ఏప్రిల్ 14, ప్రభాతవార్త

అనారోగ్యంతో చర్చి ఫాస్టర్ మృతిచెందిన సంఘటన మండలంలోని తిమ్మరాయినిపహాడ్ గ్రామంలో నెలకొంది. స్థానికుల కథనం మేరకు వివరాలు ఇలా ఉన్నాయి. గ్రామానికి చెందిన అంబడి బాల్‌రెడ్డి అనే వ్యక్తి గతంలో చర్చి ఫాస్టర్‌గా పనిచేశాడన్నారు. కొంతకాలంగా ఇటీవలే అనారోగ్యానికి గురయ్యాడన్నారు. దీంతో ఆదివారం సాయంత్రం తుదిశ్వాస విడిచారన్నారు.

-గ్రామాభివృద్ధికి ఫాదర్ చేయూత....

కాగా తిమ్మరాయినిపహాడ్ గ్రామాభివృద్ధికి బాల్‌రెడ్డి సహకారం అందించారని స్థానికులు పేర్కొన్నారు. గతంలో పంట పొలాల సాగునీటి కోసం లిఫ్ట్ ఇరిగేషన్‌ను ఏర్పాటు చేశారన్నారు.



అలాగే చర్చి ఆవరణంలో బాలయేసు మందిరం, త్రాగునీటి సౌకర్యార్థం వాటర్ ట్యాంకును నిర్మించాడన్నారు. అంతేగాక నిరుపేద క్రైస్తవులకు అండగ నిలిచి పలు సేవా కార్యక్రమాల్లో పాల్గొనేవాడన్నారు. అలాంటి వ్యక్తి మృతి తీరని లోటన్నారు.

-చర్చిలో ప్రత్యేక ప్రార్థనలు....

బాల్‌రెడ్డి భౌతిక కాయాన్ని స్థానిక పునితరాయప్ప చర్చిలోకి తరళించారు. అక్కడే చర్చి ఫాదర్ యాగారెడ్డి గుడిపెద్దల సమక్షంలో మృతదేహానికి ప్రత్యేక ప్రార్థనలు నిర్వహించి సంతాపాన్ని ప్రకటించారు. వీరితో పాటే కొండవీటి ప్రదీప్‌కుమార్, మల్లవరపు ఇన్నయ్య, పుట్టి శౌరి రాజు, నరిశెట్టి రాజు, పుట్టి భాస్కర్, నరిశెట్టి కప్పరాజు, బాలస్వామి, దేవదానయ్య, ఏటుకూరి జయరాజు, ఎన్‌జోసఫ్ తంబి, రెడ్డిమాస్ కిషోర్ తదితరులు పాల్గొన్నారు.

## ఉరివేసుకొని యువకుడు మృతి

దుగ్గొండి, ఏప్రిల్ 14, ప్రభాతవార్త



ఉరివేసుకొని యువకుడు మృతిచెందిన సంఘటన దుగ్గొండి మండలం వెంకటాపురం గ్రామంలో సోమవారం జరిగింది. ఇదే గ్రామానికి చెందిన హింగోలి రాజేశ్వర్‌రావు స్థానిక పోలీసుల ఫిర్యాదు మేరకు వివరాలు ఇలా ఉన్నాయి. హింగోలి వేణు 30 అనే వ్యక్తి హైదరాబాద్‌లో ఓ ప్రైవేటు కంపెనీలో ఉద్యోగం చేస్తున్నాడన్నారు. నాలుగు రోజుల క్రితం ఇంటికి వచ్చాడన్నారు. ప్రైవేటు ఉద్యోగంలో జీతం తక్కువ ఇస్తున్నారన్నారు. ఇంటివద్ద ఉండి వ్యవసాయ పనులు చేయలేక పోతున్నాను నేను చేసే పని చూసి రెండు మూడు పెళ్లి సంబందాలు తప్పిపోయాయని నిత్యం మనస్థాపంతో తనలో తాను బాదపడుతూ ఉండేవాడన్నారు. ఏ పని చేయకపోవడం వల్ల తల్లిదండ్రులపై ఆర్థిక భారం పడుతున్నాని బాదపడేవాడన్నారు. ఇంట్లో ఎవరు లేని సమయంలో ఫ్యాన్‌కు ఉరివేసుకొని మృతిచెందాడన్నారు. చుట్టు పక్కల వారు వచ్చే సారికి మృతిచెందాడన్నారు. మృతుడి తండ్రి ఫిర్యాదు మేరకు పోలీసులు సంఘటన స్థలానికి వెళ్లి కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారన్నారు.

## రోడ్డు ప్రమాదంలో వ్యక్తికి గాయాలు

### -ఆర్థిక సహాయాన్ని అందించిన తోటి స్నేహితులు

నల్లబెల్లి, ఏప్రిల్ 14, ప్రభాతవార్త



ఇటీవల రోడ్డు ప్రమాదంలో తలకు తీవ్ర గాయాలైన చికిత్స పొందుతున్న ఓ వ్యక్తికి అతని స్నేహితులు ఆర్థిక సహాయాన్ని అందించి చేయూతనందించిన సంఘటన చోటుచేసుకుంది. మండలంలోని రుద్రగూడెం శివారు కాకతీయ గురుకుల పాఠశాలలో 2001 సంవత్సరంలో పదో తరగతి వరకు విద్యనభ్యాసించిన ఆర్.రాజు ఇటీవల రోడ్డు ప్రమాదంలో తలకు తీవ్ర గాయాలైన ఆసుపత్రిలో చికిత్స పొందుతున్నారు. విషయం తెలుసుకున్న తోటి స్నేహితులు పీ.జితేందర్, బొడిగె క్రాంతికుమార్, రాకేష్, నరేష్, వంశీ, లక్ష్మణ్‌రావుతో పాటు తదితర స్నేహితులు రూ.1.10.000 స్నేహితుడి తండ్రి రాయినేనిసాంబయ్య దంపతులకు అందజేశారు. తన స్నేహితుడికి అన్నివేలలో అందుబాటులో ఉండి చేయూతనందిస్తామని పేర్కొనడంతో పాఠశాల యాజమాన్యంతో పాటు మండల ప్రజలు ఈ 2001 పతోతరగతి విద్యార్థి బృందాన్ని వారు అభినందించారు.

## రజతోత్సవ వాల్ పోస్టర్ ఆవిష్కరణ

చెన్నారావుపేట, ఏప్రిల్ 14, ప్రభాతవార్త

మండల కేంద్రం చెన్నారావుపేటలో బిఆర్ఎస్ రజతోత్సవ సభ వాల్‌పోస్టర్‌ను సోమవారం ఆవిష్కరించారు. ఈ సభను విజయవంతం చేసేందుకు గాను మాజీ మండల పార్టీ అధ్యక్షుడు సీనియర్ నాయకుడు బాల్నె వెంకన్న అధ్యక్షతన సోమవారం సమావేశం అయ్యారు. ఈ మహాసభ ఉమ్మడి వరంగల్ ఎల్కతుర్తిలో ఈ నెల 27న జరుగనుంది వాల్ పోస్టర్ ఆవిష్కరించిన అనంతరం ఆయన మాట్లాడుతూ ఈ మహాసభను అదిష్టానం ఎంతో ప్రతిష్టాత్మకంగాత ఈసుకుందన్నారు. కార్యకర్తలు నాయకులు అభిమానులు అధిక సంఖ్యలో తరళివచ్చి మహాసభను విజయవంతం చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపిపి జక్క అశోక్, మాజీ జడ్పిటిసి పత్తినాయక్, మండల క్లస్టర్ ఇంచార్జి కందికృష్ణచైతన్యరెడ్డి, సోషల్‌మీడియా మండల ఇంచార్జి బోద మురళినాయక్‌తో పాటు మాజీ ప్రజాప్రతినిధులు నాయకులు, కార్యకర్తలు గ్రామ పార్టీ బాధ్యులు పాల్గొన్నారు.



## పలు చోట్ల అన్నదాన కార్యక్రమం

చెన్నారావుపేట, ఏప్రిల్ 14, ప్రభాతవార్త



మండలంలోని పలు గ్రామాల్లో అంబేద్కర్ జయంతిని పురస్కరించుకొని అన్నదాన కార్యక్రమం చేపట్టారు. ఈ మేరకు స్థానిక మండల పరిషత్ కార్యాలయాల వద్ద దళిత సంఘాల నాయకులు నర్మెట్ట యాదగిరి కందిక సునిల్, సాదు నర్సింగరావు, బొల్లెపల్లి మహేందర్, ఆకులపల్లి రమేష్‌ల ఆధ్వర్యంలో జయంతి వేడుకలు నిర్వహించారు. ముందుగా డిజె చప్పుల్లతో భారీ ర్యాలీ నిర్వహించి అంబేద్కర్ చిత్రపటానికి పూలమాల వేశారు. అనంతరం అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఎంపిడివో భారతి, యువజన సంఘం జిల్లా అధ్యక్షుడు మాంకాల యాదగిరి, కాంగ్రెస్ మండల పార్టీ అధ్యక్షులు గోపాల్‌నాయక్, ఈగ సత్యనారాయణ, హంస భద్రయ్య, ఎండి. అయూం, నన్నెబోయిన రమేష్, చెవ్వ వెంకటేశ్వర్లుతో పాటు సీసీ కట్టయ్య, మాణిక్యం కాలనిపెద్దలు దేవదాసు, జంగిలి రాజు, తీగల అశోక్, నవీన్, సాగర్ తదితరులు పాల్గొన్నారు. అలాగే స్థానిక పాతముగ్ధుంపురం గ్రామంలో ఉద్యమకారుల నాయకుడు పంజాల వెంకట్‌గౌడ్, నిరుద్యోగుల సంఘం కన్వీనర్ రాజునాయక్, అంబేద్కర్ ఉద్యమనాయకుడు జన్ను రవిల ఆధ్వర్యంలో అంబేద్కర్ జయంతి వేడుకలు నిర్వహించి అనంతరం అన్నదాన కార్యక్రమం చేపట్టారు. ఈ కార్యక్రమంలో పోలెపల్లి బిక్షపతి, మెంతుల రమేష్, షంకేషి రంజిత్, పొదుపు సంఘం అధ్యక్షుడు సూత్రపు సుధాకర్, మామిడాల మొగిళి, నర్సయ్య, స్వామి, రాజు, కుమారస్వామి, మర్రి రమేష్ తదితరులు పాల్గొన్నారు.

## వదూవరులను ఆశీర్వదించిన కాంగ్రెస్ నాయకులు

నెక్కొండ, ఏప్రిల్ 14, ప్రభాతవార్త



మండలంలోని గుండ్రపల్లి గ్రామానికి చెందిన పెండ్యాల అరుణ సదానందం దంపతుల కుమారుడు నిరంజన్ వివాహానికి హాజరై నూతన వదూవరులను నెక్కొండ మార్కెట్ చైర్మన్ హరీష్‌రెడ్డి మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు బక్కి అశోక్, నెక్కొండ పట్టణ కాంగ్రెస్ అధ్యక్షులు పెండ్యాల హరిప్రసాద్, మండల కాంగ్రెస్ నాయకులు ఆవుల శ్రీనివాస్, లావుడియా తిరుమల్, మార్కెట్ డైరెక్టర్ రావుల మైపాల్‌రెడ్డి, గుండ్రపల్లి కాంగ్రెస్ నాయకులు దొంగల వేణు, కనపర్తి రమేష్, బోళ్ల వీరస్వామి, మందాడింగరావు, కనపర్తి వెంకన్న తదితరులు పాల్గొన్నారు.

## మృతుడి కుటుంబాన్ని పరామర్శించిన మండలి వైస్ చైర్మన్

నల్లబెల్లి, ఏప్రిల్ 14, ప్రభాతవార్త



మండల కేంద్రానికి చెందిన కేయూసి పాలకమండలి సభ్యుడు గుండాల మదన్‌కుమార్ తండ్రి స్థానిక మాజీ సర్పంచ్ కమ్యూనిస్తు ఉద్దండుడు ఇటీవల గుండాల నర్సయ్య ఇటీవల మృతిచెందడంతో ఆ మృతుని కుటుంబాన్ని తెలంగాణ రాష్ట్ర మండలి వైస్ చైర్మన్ బండ ప్రకాష్‌ముదిరాజ్ సోమవారం పరామర్శించారు. ముందుగా మృతుడు నర్సయ్య చిత్రపటానికి పూలమాల వేసి ఘన నివాళ్లర్పించారు. అనంతరం ఆ కుటుంబానికి ప్రగాడ సానుభూతిని తెలియజేశారు. వీరివెంట ముదిరాజ్ మహాసభ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పల్లబోయిన అశోక్, మత్స్య సహకార సంఘం జిల్లా అధ్యక్షులు బూస మల్లేషం, అర్బన్‌జిల్లా అధ్యక్షుడు బయ్యస్వామి, ప్రధాన కార్యదర్శి పులి రజినికాంత్, మత్స్య సహకార సంఘం చీఫ్ ప్రమోటర్ సొప్పరి సోమన్న, జిల్లా అధ్యక్షుడు పొన్నం మొగిళి, ఎన్ఆర్ఐ సెల్ రాష్ట్ర కన్వీనర్ శానబోయిన రాజ్‌కుమార్, వివిధ మండలాల అధ్యక్షులు కార్యదర్శులు తదితరులు పాల్గొన్నారు.

## గణపురం లో ఘనంగా అంబేద్కర్ జయంతి వేడుకలు

గణపురం ఏప్రిల్ 14 ప్రభాత వార్త

మండల కేంద్రంలో సోమవారం అంబేద్కర్ యువజన సంఘం మండల అధ్యక్షులు శనిగరపు రాజేందర్ గ్రామ కమిటీ అధ్యక్షులు తిక్క సంపత్ ఆధ్వర్యంలో రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ గారి134 వ జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా అంబేద్కర్ చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. అనంతరం భారీ ర్యాలీ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ రేపాక రాజేందర్ మార్కెట్ కమిటీ డైరెక్టర్ కట్కూరి శ్రీనివాస్ ఎమ్మార్పీఎస్ జిల్లా అధ్యక్షులు బొల్లి బాబు మాదిగ మాజీ ఎంపీపీ వడ్లకొండ నారాయణ గౌడ్, కళాకారుడు కవి గాయకుడు ఇంజపెల్లి శ్రీనివాస్ కేజీకేఎస్ జిల్లా అధ్యక్షులు బత్తిని శంకర్ గౌడ్ మైనార్టీ సెల్ రాష్ట్ర కన్వీనర్ సైదులు మాజీ సర్పంచ్ కట్ల శంకరయ్య కోటగుళ్ల పరిరక్షణ కమిటీ గౌరవఅధ్యక్షులు మామిండ్ల మల్లికార్జున గౌడ్ కాంగ్రెస్ పార్టీ గ్రామ కమిటీ అధ్యక్షులు ఒరుగంటి కృష్ణ గౌడ్ కాంగ్రెస్ పార్టీ యూత్ అధ్యక్షులు దూడపాక పున్నం డీలర్ దూడపాక శ్రీనివాస్ తిక్క రాధాకృష్ణ దూడపాక దుర్గయ్య వికలాంగుల సంఘం అధ్యక్షులు సున్నాయిల వెంకటేష్ ఎల్కోటి సాంబయ్య కాంగ్రెస్ పార్టీ ఎస్సీ సెల్ వైస్ ప్రెసిడెంట్ లాదల బిక్షపతి ఆలూరి రాజు ఇంజపెల్లి శంకర్, ముప్పిడి శంకర్ తదితరులు పాల్గొన్నారు.

## విద్యార్థులంతా అంబేద్కర్ మార్గంలో నడవాలి

**-గిరిజన గురుకుల ప్రిన్సిపాల్ రాజేందర్**

**-గురుకులంలో ఘనంగా అంబేద్కర్ జయంతి ఉత్సవాలు**

కాటారం, ఏప్రిల్ 14, ప్రభాతవార్త



కాటారం మండలకేంద్రంలోని గిరిజన గురుకుల బాలుర కళాశాల కాటారంలో అంబేద్కర్ 135వ జయంతి వేడుకలు విద్యార్థుల సమక్షంలో ఘనంగా నిర్వహించినట్లు తెలిపారు. కార్యక్రమాన్ని ఉద్దేశించి ప్రిన్సిపాల్ రాజేందర్ మాట్లాడుతూ..యుగకర్త అయిన అంబేద్కర్ పీడిత, అణగారిన ప్రజలకోసం చేసిన కృషి అజరామరణం, అహర్నిశలు కృషి చేసి అన్ని వర్గాల వారికి మేలు కలిగేలా రాజ్యాంగాన్ని రాసిన జ్ఞానం విశ్వ వ్యాప్తం అయి, జ్ఞానికి ప్రతీకగా నేడు ప్రపంచం గుర్తించింది కాబట్టి విద్యార్థులు అందరూ వారి మార్గంలో నడవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ప్రిన్సిపాల్ రాజేందర్, వైస్ ప్రిన్సిపాల్ మాధవి, జూనియర్ వైస్ ప్రిన్సిపాల్ వెంకయ్య, డిప్యూటీ వార్డెన్ ఎన్. నరేష్ ,పిఈటీ మంతెన శ్రీనివాస్, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

## అంబేద్కర్ జయంతిని పండగలా జరుపుకోవాలి

**-కేవీపిఎస్ జిల్లా అధ్యక్షులు ఇసునం మహేందర్**

**-ఒడిపిలవంచలో ఘనంగా అంబేద్కర్ జయంతి వేడుకలు**

కాటారం, ఏప్రిల్ 14, ప్రభాతవార్త



డాక్టర్ బిఆర్ అంబేద్కర్ 134వ జయంతి వేడుకలు ఒడిపిలవంచ గ్రామంలో ఘనంగా నిర్వహించుకోడం జరిగిందని కెవిపిఎస్ జిల్లా అధ్యక్షులు ఇసునం మమహేందర్ తెలిపారు. ఈ సందర్భంగా కులవివక్ష వ్యతిరేక పోరాట సంఘం జిల్లా అధ్యక్షుడు ఇసునం మహేందర్ మాట్లాడుతూ..ప్రపంచ మేధావి బడుగు బలహీనర్గాలకు, మహిళలకు, కార్మికులకు హక్కులు సాధించిపెట్టిన యోధుడు, భారతదేశానికి దిశానిర్దేశం అయిన రాజ్యాంగాన్ని అందించిన వారు, ఆర్థికవేత్త అయిన అంబేద్కర్ జయంతిని దేశప్రజలంతా పండగలా జరుపుకోవాలని, అంబేద్కర్ ఆశయసాధనకోసం యువత కృషి చేయాలని అన్నారు. సీనియర్ బహుజన నాయకుడు కందుగుల రాజన్న మాట్లాడుతూ..ప్రతి గ్రామంలో అంబేద్కర్ విగ్రహాలు ఉండాలని, రాజకీయ నాయకులు అంబేద్కర్ జయంతులు జరపటం కాదు కానీ అంబేద్కర్ కలలు కన్న స్వరాజ్యాన్ని నిర్మించాలని, రాజ్యాంగాన్ని అమలు చేసే విషయంలో చిత్తశుద్ధి కలిగి ఉండాలని, అప్పుడే కులాలు అంతరించి పోతాయని, అసమానతలు తొలగిపోతాయని, దేశం అభివృద్ధి చెందుతుందని అన్నారు. నాయకులు వావిల్ల సుధాకర్, మేడ పోచయ్య, కొలుగురి స్వామి, రవి, భగత్, అంజు, శేఖర్ తదితరులు పాల్గొన్నారు.

### రాజ్యాంగ పరిరక్షణకై ప్రతి ఒక్కరూ పాటుపడాలి..

మహాముత్తారం, ఏప్రిల్ 14, ప్రభాతవార్త

రాజ్యాంగ పరిరక్షణకై ప్రతి ఒక్కరు పాటుపడాలని కాంగ్రెస్ నాయకులు సోమవారం పిలుపునిచ్చారు. జై బాపు, జై భీమ్, జై సంవిధాన్ అభియాన్ కార్యక్రమాన్ని పురస్కరించుకొని మహాముత్తారం మండలంలోని జీలపల్లి, కొర్లకుంట, మాదారం గ్రామాల్లో కాంగ్రెస్ నాయకులు పాదయాత్రలు నిర్వహించారు. కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు పక్కల సడవలి, పీసీసీ మెంబర్ బెల్లంకొండ కిష్టయ్య, మాజీ జడ్పీటీసీ లింగమళ్ళ శారద-దుర్గయ్య, మాజీ సర్పంచ్ ముక్కెర రాంనారాయణ గౌడ్, డీసీసీ జిల్లా ఉపాధ్యక్షులు గంట దేవేందర్ రెడ్డి, రాష్ట్ర ఎన్నికల క్యాంపెనింగ్ కన్వీనర్ ఇసుకొండ వెంకటరెడ్డి, మహిళా అధ్యక్షురాలు సుజాత, మండల కాంగ్రెస్ ఉపాధ్యక్షులు గద్దం రాజబాబు, మాజీ జడ్పీటీసీ మడిపల్లి సమ్మయ్య, గ్రామశాఖ అధ్యక్షులు ముక్కెర రాజు, నాయకులు తైనేని సంతోష్, రాజేంద్ర ప్రసాద్, రవి, శ్రీనివాస్, రాకేష్, బాపు, అశోక్, వెంకటస్వామి తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా అంబేద్కర్ జయంతి ఉత్సవాలు నిర్వహణ

**-కులమతాలకు అతీతంగా అంబేద్కర్ ఆశయ సాధన కొరకు కృషి చేయాలి...**

**-ఎమ్మార్పీస్ మండల అధ్యక్షులు బెల్లంపల్లి సురేష్**

మహాదేవపూర్, ఏప్రిల్ 14, ప్రభాతవార్త



మహాదేవపూర్ మండల కేంద్రంలో డా.బిఆర్ అంబేద్కర్ జయంతి ఉత్సవాలు ఎమ్మార్పీస్ మండల అధ్యక్షులు బెల్లంపల్లి సురేష్ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో కులమతాలకు,పార్టీలకు అతీతంగా నాయకులు మేధావులు విద్యావంతులు యువకులు విద్యార్థులు అందరూ పాల్గొన్నారు. మహాదేవపూర్ మండల కేంద్రంలోని ప్రధాన వీధుల గుండా అంబేద్కర్ పాటలతో పెద్ద ర్యాలీ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో వక్తలందరూ అంబేద్కర్ విగ్రహానికి పూలమాలల అలంకరణ చేసి డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ ఆశయాలను కొనసాగించాలని,అవి సాధించేవరకు ఉద్యమించాలని, నేటి యువత అంబేద్కర్ మార్గంలో నడవాలని సూచించారు. మండల అధ్యక్షులు బెల్లంపల్లి సురేష్ మాట్లాడుతూ భారత రాజ్యాంగాన్ని రచించి ఆధునిక భారతదేశ నిర్మాణానికి ఆద్యుడుగా నిలిచారని పేర్కొన్నారు.బీసి, ఎస్సీ, ఎస్టీ, మైనార్టీ సోదరులంతా సమైక్యత సౌభ్రాతృత్వంతో, భిన్నత్వంలో ఏకత్వంగా మెలగాలని ఐకమత్యంగా ఉండాలని దానికి అనుగుణంగా అంబేద్కర్ ఆశయాలని నేటి యువత ముందుకు తీసుకెళ్లాలని కోరారు.ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీపీ రాణిబాయి, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు కోట రాజబాబు, బిజెపి మండల నాయకులు ఐలయ్య, కాంగ్రెస్ సీనియర్ నాయకులు కట్కం అశోక్, మహాదేవపూర్ మండల మైనార్టీ బ్లాక్ అధ్యక్షులు అసారు ఖురేషి, పిఆర్‌టియు తెలంగాణ జిల్లా ప్రధాన కార్యదర్శి పసుల శంకర్ నేత, మండల అధ్యక్షులు ఎల్కటి శరత్, దండ్రు దేవేందర్, ముత్యం, దళిత సంఘ నాయకులు మెరుగు పెద్ద సమ్మయ్య, దళిత సంఘ సీనియర్ నాయకులు నల్లభాగ ధర్మయ్య, మోతే సాంబయ్య, చేకుర్తి శంకరయ్య, నల్లభాగ సమ్మయ్య, ముస్లిం హక్కుల పోరాట సమితి జిల్లా అధ్యక్షులు అమీన్, మాదిగ యువసేన మండల అధ్యక్షులు మంథని రవితేజ, ఎంఆర్‌పిఎస్ టౌన్ అధ్యక్షులు సదానందం, లింగాల సాగర్ లింగాల శ్రీకాంత్ చింతకుంట్ల రాము బెల్లంపల్లి జాషువా, సమ్మయ్య మండలంలోని పుర ప్రముఖులు, రాజకీయ నాయకులు,ఉపాధ్యాయులు, మేధావులు, యువకులు, గ్రామస్తులు పాల్గొన్నారు.

# అంబేద్కర్ జీవితం యువతకు ఆదర్శప్రాయం..

**-బీజేపి మండల అధ్యక్షులు రాంశెట్టి మనోజ్**

**-బీజేపీ ఆధ్వర్యంలో అంబేద్కర్ జయంతి వేడుకలు..**

మహాదేవపూర్, ఏప్రిల్ 14, ప్రభాతవార్త



భారతీయ జనతా పార్టీ రాష్ట్ర శాఖ పిలుపు మేరకు ఏప్రిల్ 14న డా.బిఆర్ అంబేద్కర్ జయంతిని పురస్కరించుకొని మహాదేవపూర్ మండల బీజేపిపార్టీ ఆధ్వర్యంలో మహాదేవపూర్ మండలం ఎడపెల్లి గ్రామంలోని అంబేద్కర్ విగ్రహానికి పూలమాల వేసి ఘనంగా నివాళులర్పించారు.అనంతరం బీజేపి మండల అధ్యక్షులు రాంశెట్టి మనోజ్, జిల్లా కౌన్సిల్ మెంబెర్ ఆకుల శ్రీధర్ మాట్లాడుతూ... డా.బాబాసాహెబ్ అంబేద్కర్ జీవితాన్ని ఆదర్శంగా తీసుకుంటే ప్రతి ఒక్క యువతీ, యువకుడు తమ జీవితంలో తప్పకుండా విజయం సాధిస్తారని చెప్పవచ్చును, అంబేద్కర్లో ఉన్న దేశభక్తిని నేటి యువతరం కొంతైనా అలవర్చుకుంటే దేశ పునర్నిర్మాణం త్వరితగతిన సాధ్యం అవుతుందన్నారు. అలాగే అంబేద్కర్‌ను అవమానపరిచినటువంటి పార్టీ ఏదైనా ఉందంటే అది కాంగ్రెస్ పార్టీ అని విమర్శించారు, అంబేద్కర్ పార్లమెంట్ ఎలక్షన్లో రెండుసార్లు పోటీ చేస్తే అంబేద్కర్‌ను ఓడగొట్టింది, కాంగ్రెస్ పార్టీ ఆనాడు కాంగ్రెస్ ప్రభుత్వం పార్లమెంట్లో కనీసానికి అంబేద్కర్ ఫోటోను పార్లమెంట్లో పెట్టకుండా అవమానపరిచారన్నారు. జనసంఘ్‌కి రాజ్యసభ అవకాశం వచ్చినప్పుడు శ్యాం ప్రసాద్ ముఖర్జీ ఇతర పార్టీల సహాయంతో అంబేద్కర్‌ను రాజ్యసభకు పంపడం జరిగిందన్నారు. వాజ్‌పేయి ప్రధానమంత్రిగాఉన్నప్పుడు పార్లమెంట్లో అంబేద్కర్ ఫోటో పెట్టి అంబేద్కర్‌కు గౌరవం ఇవ్వడం జరిగిందన్నారు.అంబేద్కర్ బిజెపి ఎప్పుడు కూడా అవమానపరచలేదు, మోడీ ప్రభుత్వం వచ్చాక పార్లమెంట్లో అంబేద్కర్‌ను గౌరవిస్తూ అంబేద్కర్ విగ్రహం కట్టించడం జరిగిందని అన్నారు.ఈ కార్యక్రమంలో బీజేపీ మండల అధ్యక్షులు రాంశెట్టి మనోజ్, జిల్లా కౌన్సిల్ మెంబెర్ ఆకుల శ్రీధర్, మహనీయుల కార్యక్రమల మండల కన్వీనర్ సొన్నారి శ్యామ్, బీజేపీ సీనియర్ నాయకులు కన్నెబోయిన ఐలయ్య, ఉదరి పూర్ణచందర్, దాడిగేలా వెంకటేష్, కొక్కు రాకేష్, మస్కా రాజు, చేకూర్తి శేఖర్, లక్ష్మీ నారాయణ, ప్రసాద్, కృష్ణ, పార్టీ కార్యకర్తలు, పాల్గొన్నారు.

# భారత రాజ్యాంగాన్ని గౌరవించుకుందాం

**-జై బాపు, జై భీమ్, జై సంవిధాన్ అభియాన్**

మహాదేవపూర్(పలిమెల), ఏప్రిల్ 14, ప్రభాతవార్త



జయశంకర్ భూపాలపల్లి జిల్లా పలిమెల మండలంలోని సర్వాయిపేట, దమ్మూరు, నీలం పెల్లి, ముకునూర్ గ్రామాలలో సోమవారం రోజున ఏఐసీసీ మరియు టీపీసిసి ఆదేశాల మేరకు తెలంగాణ రాష్ట్ర ఐటీ మరియు పరిశ్రమల శాఖ మంత్రి వర్యులు దుద్దిళ్ళ శ్రీధర్ బాబు సూచన మేరకు జై బాపు, జై భీమ్, జై సంవిధాన్ అభియాన్ కార్యక్రమాన్ని మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు గుండెబోయిన చిన్నన్న ఆధ్వర్యంలో నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమములో మండల ఇంచార్జ్, టేకుమట్ల మాజీ జెడ్‌పిటిసి పులి తిరుపతిరెడ్డి,బ్లాక్ కాంగ్రెస్ కార్యదర్శి రామ్మోహన్ రావు, ఎస్సీ సెల్ మండల అధ్యక్షులు బౌతు లింగమూర్తి, జిల్లా కార్యదర్శి గుండబోయిన వెంకటస్వామి, మాజీ సర్పంచ్ ముత్తయ్య, మాజీ ఎంపీటీసీ రాజలింగం గౌడ్, మాజీ ఉప సర్పంచ్ మట్టి మల్లయ్య, గ్రామశాఖ యూత్ అధ్యక్షులు బొద్ద రామచంద్రం, సమ్మయ్య ఎర్ర సమ్మయ్య, వాసం నరేష్, ముక్తేష్, జీడి లక్ష్మయ్య, నారాయణ గ్రామ వీధులలో పాద యాత్ర నిర్వహించారు. గ్రామ వీధుల్లో తిరుగుతూ జై బాపు, జై భీమ్, జై సంవిధాన్ అభియాన్ యొక్క సందేశంను గుండెబోయిన చిన్నన్న ప్రజలకు వివరించారు. ఈ సందర్భంగా పలువురు నాయకులు మాట్లాడుతూ.. మహాత్మాగాంధీ, అంబేద్కర్ రాజ్యాంగాన్ని గౌరవించుకుందాం..ఈ మూడు సూత్రాల మీద దేశం మొత్తం మీద కార్యక్రమం జరుగుతుందన్నారు. జై బాపు, జై భీమ్, జై సంవిధాన్ అభియాన్ నినాదాన్ని ప్రజల్లోకి విస్తృతంగా తీసుకెళ్లాలని అన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు, బీసీసెల్ నాయకులు, ఎస్సీ సెల్ నాయకులు, ఎస్టీ సెల్ నాయకులు, యూత్ కాంగ్రెస్ నాయకులు, మహిళా కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## కుల ధృవీకరణ పత్రాల జారీలో జాప్యం

*(పరకాల ప్రభాత వార్త)*

పరకాల తహశీల్దార్ కార్యాలయంలో కుల ధృవీకరణ, తదితర పత్రాల జారీలో జరుగుతున్న తీవ్ర జాప్యం వల్ల వి ద్యార్థులు, రుణగ్రస్తులు తీవ్ర ఇబ్బందులకు గురవుతున్నారు. సుమారు గత నెల రోజులుగా కుల ధృవీకరణ పత్రాల జారీలో తీవ్ర జాప్యం జరుగుతోందని దరఖాస్తుదారులు వాపోతున్నారు. నిత్యం వందలాది మంది దరఖాస్తుదారులు తహశీల్దార్ కార్యాలయం చుట్టూ ప్రదక్షి ణలు చేయాల్సిన దుస్థితి ఏర్పడింది. అధికారులు, సిబ్బంది రేపుమాపు అంటూ కాలయాపన చేస్తూ దరఖాస్తుదారుల పట్ల దురుసుగా ప్రవర్తిస్తున్నారనే ఆరోపణలు వెల్లువెత్తుతున్నాయి. నెల రోజులుగా కార్యాలయం చుట్టూ చెప్పులు అరిగేలా తిరుగుతున్నప్పటికీ తహశీల్దార్, సిబ్బంది పట్టించుకుద్నాఖలాలు



లేవని పలువురు ఆరోపిస్తున్నారు. తక్షణమే కుల ధృవీకరణ పత్రాలు జారీ చేయాలని పలువురు కోరుతున్నారు. కుల ధృవీకరణ పత్రాల జారీ కోసం సంబంధిత తహశీల్దార్ ను కలిస్తే ఇస్తాం... చేస్తాం... టైం పడుతుంది... అంటూ నిరక్ష్య సమాధానం చెబుతోందని ఓ దరఖాస్తుదారుడు పేర్కొన్నారు.. స్కాలర్ షిప్, ఫీజురీఎంబర్స్ మెంట్, రుణాల కోసం దరఖాస్తు చేసుకునే నిరుద్యోగులు, విద్యార్థులకు ఖచ్చితంగా కులధృవీకరణ, తదితర పత్రాలు అవసరం ఉన్నందున కార్యాలయం చుట్టూ కళాశాలలకు వెళ్ళకుండా తిరుగుతున్నప్పటికీ ఇక్కడి అధికారులు స్పందించకపోవడం విచారకరం. దీంతో విద్యార్థులు, నిరుద్యోగులు ఆందోళనకు గురవుతున్న విద్యార్థులు, తల్లిదండ్రులను రెవిన్యూ అధికారులు పట్టించుకోవడం లేదని వాపోతున్నారు. దీంతో దరఖాస్తుదారులు తీవ్ర అసంతృప్తిని వ్యక్తం చేస్తూ ఎవరికి ఫిర్యాదు చేయాలో తెలియక వెనుదిరిగి పోవాల్సిన పరిస్థితి చోటుచేసుకుంది. దరఖాస్తుదారులు కులధృవీకరణ, తదితర పత్రాల కోసం తహశీల్దార్ కార్యాలయానికి వస్తే ఓ ఆర్ఐ కసురుకుంటూ ఆగ్రహం వ్యక్తం చేసినట్లు తెలిసింది. ఇక్కడ దళారులు తీసుకవెళ్లిన ధరఖాస్తులకు వెంటనే ధృవపత్రాలు జారీచేయడం విశేషం. ఇదిలా ఉండగా మండల కార్యాలయంలో గత కొంత కాలంగా దళారీలు తిష్టవేసి అధికారుల కంటే ఎక్కువ పెత్తనం చెలాయిస్తున్నారు. కొందరు అధికారులు, సిబ్బంది ఒక్కొక్క ధృవపత్రానికి ఒక్కొక్క రేటు నిర్ణయించి వసూలు చేస్తున్నట్లు సమాచారం. జిల్లా కలెక్టర్ పత్యేక చొరవ తీసుకొని అవినీతిని అరికట్టేందుకు చర్యలు తీసుకోవాలని ప్రజలు కోరుతున్నారు.

## భూభారతి రెవెన్యూ కొత్త చట్టాన్ని రాయపర్తి రైతు వేదికలో వీక్షించిన అన్నదాతలు అధికారులు.

*రాయపర్తి ప్రభాతవార్త ఏప్రిల్ 14*

భూభారతి రెవెన్యూ కొత్త చట్టాన్ని అమలు చేసేందుకు ప్రభుత్వం రంగం సిద్ధం చేసింది శిల్పారామంలో ఈ కార్యక్రమాన్ని సీఎం రేవంత్ రెడ్డి గారు, అధికారు లు, మేధావుల మధ్య నేడు పెద్ద ఎత్తున ప్రారంభించారు అయితే కొత్త చట్టంపై అన్నదాతలకు అవగాహన కలిగేలా ఈ భూభారతి ప్రారంభోత్సవ కార్యక్రమాన్ని రైతు నేస్తం(దుష్యశ్రవన మాధ్యమం) ద్వారా తేది 14.04.2025, మ 5:00 గ. కు రైతు వేదిక (రాయపర్తి) కి విచ్చేసి రైతులు వీక్షి ంచారు దీని ద్వారా కొత్తచట్టంపై విస్తృత ప్రచారం కలిగి అన్నదాతలతోపాటు ప్రభు త్వానికి మేలు జరుగు తుందని గుర్తించాల్సిన అవసరముంది. మండల వ్యవసాయ అధికారి గుమ్మడి వీరభద్రం, పిఎసిఎస్ ఛైర్మన్ కుందూరు రామచంద్ర రెడ్డి , మార్కెట్ వైస్ ఛైర్మన్ కృష్ణారెడ్డి, మార్కెట్ డైరెక్టర్ కాజమియా, జాటోత్ హమ్యా నాయక్ , మండటి సుదర్శన్ రెడ్డి, రెంటల గోవర్ధన్ రెడ్డి, మండలంలోని వివిధ గ్రామాల రైతులు ,వ్యవసాయ విస్తరణ అధికారులు తదితరులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.



## వరి ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభించిన ఎమ్మెల్యే

*పరకాల ఏప్రిల్ 14 (ప్రభాత వార్త)*

పరకాల వ్యవసాయ మార్కెట్ ఆవరణలో పిఎసిఎస్ ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన వరి ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని సోమవారం పరకాల శాసనసభ్యుడు రేవూరి ప్రకాశ్ రెడ్డి ప్రారంభించారు. ఈ సందర్భంగా



ఎమ్మెల్యే మాట్లాడుతూ... రైతుల సంక్షేమమే ధ్యేయంగా కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వం పనిచేస్తుందని,కొనుగోలు కేంద్రాలలో రైతులకు అవసరమైన సౌకర్యాలు కల్పిస్తూ, ఎటువంటి కట్టింగ్ లేకుండా ధాన్యాన్ని కొనుగోలు చేయాలని అధికారులకు తెలియజేశారు.ఏ గ్రేడ్‌కు రూ. 2320, కామన్ రకానికి రూ.2300 ధర చెల్లిస్తుందని, రైతులు దళారులను ఆశ్రయించి మోసపోవద్దని సూచించారు.సన్న రకం ధాన్యానికి రూ.500 బోనస్ అందిస్తున్నట్లు ప్రభుత్వం నిర్ణయించిన ప్రకారం 17శాతం మాయిచర్ ఉండాలి అని అన్నారు.ధాన్యం కొనుగోలు కేంద్రాల్లో అవకతవకలు జరుగుతే కఠిన చర్యలు తీసుకుంటామని,కొనుగోలు కేంద్రాల్లో ఇబ్బందులు ఉంటే నేరుగా తమ దృష్టికి తీసుకురావాలని అన్నారు.రైతులు ప్రభుత్వ కొనుగోలు కేంద్రాల్లోనే ధాన్యాన్ని అమ్మి ప్రభుత్వ మద్దతు ధరను పొందాలని,దళారులను నమ్మి మోసపోదని తెలిపారు. ఈ కార్యక్రమంలో మార్కెట్ చైర్మన్ చందుపట్ల రాజిరెడ్డి, ప్రజా ప్రతినిధులు, అధికారులు, కాంగ్రెస్ పార్టీ నాయకులు పాల్గొన్నారు.

## పింగిళి ప్రభుత్వ మహిళా కళాశాలలో అంబేద్కర్ జయంతి వేడుకలు

*ప్రభాత వార్త, హన్మకొండ విద్యా విభాగం ఏప్రిల్ 14 :*

స్థానిక పింగిళి ప్రభుత్వ మహిళా కళాశాలలో నేడు భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బి. ఆర్. అంబేద్కర్ 134వ జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించడం జరిగింది. కార్యక్రమానికి కళాశాల విద్య జాయింట్ డైరెక్టర్ ప్రొ. యాదగిరి, కళాశాల విద్య రీజనల్ జాయింట్ డైరెక్టర్ ప్రొ డి. ఎస్.



ఆర్. రాజేందర్ సింగ్ హాజరయ్యారు.కళాశాల ప్రిన్సిపాల్ లెఫ్టినెంట్ ప్రొ.బి.చంద్రమోళి వారిని కార్యక్రమానికి సాదరంగా ఆహ్వానించారు. వారు ముగ్గురు డా.అంబేద్కర్ చిత్ర పటానికి పూల మాలలు వేసి,నివాళులు అర్పించి భారత రాజ్యాంగ నిర్మాత అంబేద్కర్ సేవలు మరువలేనివని,మహోన్నత మైనవని కొనియాడారు. ఈ సందర్భంగా కళాశాల విద్య జె.డి ప్రొ.యాదగిరి, ఆర్ జె డి. ప్రొ.రాజేందర్ సింగ్ కళాశాల పనితీరును మెచ్చుకుంటూ ప్రిన్సిపాల్ ను అభినందించారు.కార్యక్రమంలో ఖైరతాబాద్ ప్రిన్సిపాల్ డా.రాజేందర్ ప్రసాద్, రంగసాయిపేట్, వరంగల్ ప్రిన్సిపాల్ డా. జి.శ్రీనివాస్, విశ్రాంతప్రధా నాచార్యులు డా.ఏ.విజయ్ కుమార్, డా.రామచంద్రం,అధ్యాపకులు డా. కె.శ్రీనివాస్ భోధన, బోధనేతర సిబ్బంది పాల్గొన్నారు.

## చేతివృత్తులకుచేయుతనిద్దాం..

### ప్రభుత్వం సహాయం చెయ్యాలి

### బాధితుడు చిట్యాల సుధీర్

*ప్రభాత వార్త ఎల్కతుర్తి.*

మండలములోని వివిధ గ్రామాలలో చేతి వృత్తులతో జీవిస్తున్న కుటుంబాలకు ప్రభుత్వం ఆదుకోవాలని మీడియాతో వివరించారు ఈ సంధర్బంగా చిట్యాల. సుధీర్ తండ్రి రాములు విరి కుట్టుబ సభ్యులు 50 ఎండ్ల నుండి చెప్పులు కుట్టుకొని జీవిస్తున్న క్రమములో సరైన పనిముట్లు లేక చెప్పులు చేయించుకునే వారు కరువయ్యారని బాధితుడు చిట్యాల సుధీర్ ఆవేదన వ్యక్తం చేశారు. తోలు చెప్పులతో పాటు ప్లాస్టిక్ చెప్పులు



స్పైడిల్ ఇతర చెప్పుల దుకాణం (షాపు)ఏర్పాటు చేసుకొనుటకు ప్రభుత్వం చెప్పులు కుట్టుకొనే కుటుంబాలను ఆదుకోవాలని తక్షణ సహాయం ఎస్సీ కార్పొరేషన్ ద్వారా లోన్ మంజూరు చెయ్యాలని ఈసందర్బంగా సుధీర్ మీడియాతో వివరించారు....

## రాయపర్తి చౌరస్తాలో కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో ఘనంగా అంబేద్కర్ జయంతి వేడుకలు

*రాయపర్తి ప్రభాతవార్త ఏప్రిల్14*

మహనీయుడి ఆశయాలు కొనసాగిస్తాం కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో ఘనంగా అంబేద్కర్ జయంతి వేడుకలు గౌరవ పాలకుర్తి నియోజకవర్గ శాసనసభ్యురాలు శ్రీమతి యశస్విని ఝాన్సీ రెడ్డి గారి ఆదేశాల మేరకు.రాయపర్తి మండల కేంద్రంలోని రాజీవ్ చౌరస్తా ప్రాంగణంలోఈ రోజు కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో భారత రాజ్యాంగ నిర్మాత,సామాజిక సంస్కర్త,భారతరత్న స్వర్గీయ ..డా.,బి ఆర్ అంబేద్కర్ గారి 134 వ



జన్మదినోత్సవ వేడుకలలో భాగంగా ఆయన దేశానికి చేసిన సేవలను స్మరించుకొన్ని మహనీయుడి విగ్రహానికి పూలమాలలు వేసి, ఘనంగా నివాళులర్పించినా. రాయపర్తి మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు ఈదుల కంటి రవీందర్ రెడ్డి..మరియు ముఖ్య నాయకులు, యువజన కాంగ్రెస్ నాయకులు,పార్టీ కార్యకర్తలు మహనీయుడి,సేవను స్మరించు కున్నారు.ఈ సందర్భంగా మండల పార్టీ అధ్యక్షుడు రవీందర్ రెడ్డి మాట్లాడు తూసమాజంలోని అసమానతలనూ రూపుమాపి మాతృభూమి శ్రేయస్సు కోసం కృషి కృషిచేసిన గొప్ప వ్యక్తి డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ అని అన్నారు, మహనీయుడి ఆశయాలను కొనసాగిస్తామని, సామాజిక న్యాయం ,సమానత్వ సాధన కోసం ఆయన ఆదర్శాలను అనుసరించాలని,అంబేద్కర్ ఆశయాలను సాకారం చేయడానికి అందరూ కృషి చేయాలని పిలుపునిచ్చారు.

## ఎల్కతుర్తిలో అంబేద్కర్ జయంతి ఉత్సవాల్లో పాల్గొన్న సీఐ పులి రమేష్ ఎస్సై ప్రవీణ్ కుమార్..

*.ప్రభాత వార్త ఎల్కతుర్తి..*

ఎల్కతుర్తి మండల కేంద్రంలో బహుజన మహనీయుల జయంతి వర్ధంతి ఉత్సవాల కమిటీ ఆధ్వర్యంలో డాక్టర్ బి ఆర్ అంబేద్కర్ గారి 134వ జయంతిని ఘనంగా నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిలు గా ఎల్కతుర్తి సర్కిల్ ఇన్స్పెక్టర్ ఆఫ్ పోలీస్ పులి రమేష్ సబ్ ఇన్స్పెక్టర్ ఆఫ్ పోలీస్ ప్రవీణ్ కుమార్ హాజరై అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నిర్వహించారు ఈ సందర్భంగా సీఐ పులి రమేష్ మాట్లాడుతూ బడుగు బలహీనవర్గాల కోసం తన చివరి శ్వాస వరకు పోరాడిన యోధుడు డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ అని కొనియాడారు ప్రపంచంలో భారత రాజ్యాంగం కంటే గొప్పది మరేది లేదని ఈ సందర్భంగా అన్నారు ఈ కార్యక్రమంలో బహుజన మహనీయుల జయంతి ఉత్సవాల కమిటీ చైర్మన్ పాక రమేష్, ప్రధాన కార్యదర్శి, అంబాల నాగేష్, డైరెక్టర్లు ఆరెపల్లి చంద్రమోళి, పెంద్యాల సుదర్శన్, తెలంగాణ



అంబేద్కర్ సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షులు మేకల చేరాలు, హనుమకొండ జిల్లా అధ్యక్షులు అంబాల ఆనంద్, ఎల్కతుర్తి మండల అధ్యక్షులు అంబాల ఆర్య రాజ్, గ్రామ అధ్యక్షులు అంబాల సుమన్, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు శనిగరపు వెంకటేష్ అంబాల కార్తీక్, మాటూరు ప్రమోద్, అంబాల చక్రి, మొదలగు వారు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు

## అంబేద్కర్ ఆశయాలను ఆచరణలో పెట్టాలి..

### గ్రంథాలయ సంస్థ చైర్మన్ అజీజ్ ఖాన్

ప్రభాతవార్త సుబేదారి:

సోమవారం రోజు జిల్లా కేంద్ర గ్రంథాలయంలో ..అంబేద్కర్ 135వ జయంతి పురస్కరించుకొని అంబేద్కర్ చిత్రపటానికి పూలమాలల నివాళులర్పించిన జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ మహమ్మద్ అజీజ్ ఖాన్ .. ఈ సందర్భంగా చైర్మన్ గారు మాట్లాడుతూ భీంరావ్ రాంజీ అంబేద్కర్ డా. బాబాసాహెబ్ అంబేద్కర్ గా సుపరిచితుడు ఏప్రిల్ డిసెంబరు 6 ప్రముఖ భారతీయ న్యాయవాది, ఆర్థిక శాస్త్రవేత్త, రాజకీయ నేత, సంఘ




సంస్కర్త. ఇతను అంటరానితనం, కుల నిర్మూలన కోసం ఎంతో కృషి చేశాడు. అతను స్వతంత్ర భారతదేశపు మొట్టమొదటి కేంద్ర న్యాయశాఖ మంత్రి, రాజ్యాంగ శిల్పి.అంబేద్కర్ తన 56 ఏట సారస్వత బ్రాహ్మణ కుటుంబానికి చెందిన కుమారి శారదా కబీర్ ను పెళ్ళి చేసుకున్నాడు. మొదటి భార్య 1935లో మరణించింది.రాజ్యాంగ పరిషత్తు సభ్యుడిగా అంబేద్కర్ విశేష శ్రమ వహించి రాజ్యాంగం రచించటం ఆయన శేష జీవితంలో ప్రముఖమైన ఘట్టం. టి.టి కృష్ణమాచారి (కేంద్రమంత్రి) ఒకమారు రాజ్యాంగ పరిషత్తులో మాట్లాడుతూ "రాజ్యాంగ రచనా సంఘంలో నియమితులైన ఏడుగురిలో ఒకరు రాజీనామా చేశారు. మరొకరు మరణించారు. వేరొకరు అమెరికాలో ఉండిపోయారు. ఇంకొకరు రాష్ట్ర రాజకీయాలలో నిమగ్నులయ్యారు. ఉన్న ఒక్కరిద్దరు ఢిల్లీకి దూరంగా ఉన్నారు. అందువల్ల భారత రాజ్యాంగ రచనా భారమంతా డా.అంబేద్కర్ మోయవలసి వచ్చింది. రాజ్యాంగ రచన అత్యంత ప్రామాణికంగా ఉంటుందనటంలో ఏలాంటి సందేహం లేదు". అన్నాడు. కేంద్ర మంత్రి మండలిలో న్యాయశాఖ మంత్రిగా వుండి 1951 అక్టోబరులో మంత్రి పదవికి రాజీనామా చేశాడు.ఈ కార్యక్రమంలో ఈయన కాంగ్రెస్ నాయకులు బిన్నీ లక్ష్మణ్, కందుల సృజన్ కాంత్, సీనియర్ కబడ్డీ క్రీడాకారుడు అక్రమ్, రమేష్ గ్రంథ పాఠకులు తదితరులు పాల్గొన్నారు.

## టీఎన్జీవో ఆధ్వర్యంలో ఘనంగా అంబేద్కర్ జయంతి వేడుకలు

ప్రభాతవార్త సుబేదారి:

బాబాసాహెబ్ అంబేద్కర్ జయంతి వేడుకలను కలెక్టరేట్ లోని టీఎన్జీవో భవన్లో ఘనంగా నిర్వహించారు. హనుమకొండ జిల్లా టీఎన్జీవో అధ్యక్షులు ఆకుల రాజేందర్ మరియు టిఎన్జీవో సభ్యులు అంబేద్కర్



చిత్రపటానికి పూలమాలవేసి ఘనంగా నివాళులర్పించారు.ఈ సందర్భంగా ఆకుల రాజేందర్ మాట్లాడుతూ ప్రపంచంలోనే మహోన్నతమైన రాజ్యాంగాన్ని డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ మనకు అందించారని అన్నారు. సమానత్వాన్ని సాధించడం ప్రజాస్వామ్య విలువలను కాపాడడం ప్రతి ఒక్కరి బాధ్యతగా పేర్కొన్నారు. అంబేద్కర్ కు నివాళులర్పించిన వారిలో జిల్లా కార్యదర్శి బైరి సోమయ్య, అసోసియేట్ అధ్యక్షులు పుల్లూరు వేణుగోపాల్, కోశాధికారి పనికెల రాజేష్, గౌరవాధ్యక్షులు శ్యాంసుందర్, కేంద్ర సంఘ సభ్యులు లక్ష్మీ ్మప్రసాద్, జిల్లా సభ్యులు చీకటి శ్రీనివాస్, సలీం, రాజమోళి సురేష్ కేంద్ర సంఘ సభ్యులు లక్ష్మీ ్మప్రసాద్ ,రాజేష్ ఖన్నా, లక్ష ్మణరావు ,రామాంజనేయులు, ప్రణయ్, రమేష్ ,శ్రీనివాస్ తదితరులు అంబేద్కర్ కు ఘనంగా నివాళులర్పించారు.

## బడుగు బలహీన వర్గాల జీవితాల్లో వెలుగులు నింపిన మహానీయుడు డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్, ...

### SFIఎస్ఎఫ్ఐ ఆధ్వర్యంలో అంబేద్కర్ గారి 134వ జయంతి వేడుకలు,

ప్రభాతవార్త సుబేదారి:

పేద ప్రజల బ్రతుకుల్లో వెలుగులు నింపిన మహనీయులు భారతరత్న డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ గారు అని ఎస్ఎఫ్ఐ హనుమకొండ జిల్లా అధ్యక్ష కార్యదర్శులు స్టాలిన్ మంద శ్రీకాంత్ అన్నారు సోమవారం రోజున అంబేద్కర్ గారి 134 వ జయంతి సందర్భంగా పబ్లిక్ గార్డెన్ దగ్గర ఉన్న



అంబేద్కర్ విగ్రహానికి పూలమాలవేసి నివాళులర్పించారు ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ బడుగు బలహీన వర్గాల కోసం లేని కృషిచేసిన గొప్ప వ్యక్తి అంబేద్కర్ గారు అని అన్నారు ఈ సమాజంలో కులం మతం లేదు మనుషులమందరం ఒక్కటే అని అంటరానితనాన్ని ఎదిరించి కులము అనే పదాన్ని కూకటీ వెల్లతో పెకిలించిన మహానీయుడు అంబేద్కర్ గారు అని అన్నారు ఈ దేశంలోఉన్నటువంటి ఎస్సీ ఎస్టీ బీసీ మైనార్టీ వాళ్లకు రిజర్వేషన్ కల్పించి ఉన్నంత స్థాయికి చేర్చిన గొప్ప మహానీయుడు అంబేద్కర్ గారు అని అన్నారు ఈ భారత దేశంలో 18 సంవత్సరాలు నిండిన ప్రతి ఒక్కరికి ఓటు హక్కు ఉండాలని అందరికీ ఓటు హక్కు కల్పించి ఈ ప్రజాస్వామ్యంలో అందరం సమానమే అని చాటి చెప్పిన మహానేత అంబేద్కర్ గారు అని కొనియాడారు వారి యొక్క జయంతి సందర్భంగా నేటి తరం యువత విద్యార్థులు ఎలాంటి అసమానతలు లేకుండా అంబేద్కర్ గారి యొక్క ఆశయాల కోసం వారు కన్న కలల కోసం ముందుకు నడవాలని ఈ సందర్భంగా వారు విద్యార్థి లోకానికి పిలుపునిచ్చారు ఈ కార్యక్రమంలో ఎస్ఎఫ్ఐ జిల్లా ఉపాధ్యక్షులు బొచ్చు కళ్యాణ్ బిరెడ్డి జస్వంత్ చెన్నూరి సాయికుమార్ మాసనీ ప్రదీప్ అభిషేక్ సన్నీ రాజ్ కుమార్ ఫయాజ్ భరత్ వినోద్ రాజ్ కుమార్ పాల్గొన్నారు

## బస్సుల కొరతతో ప్రయాణికుల కల!

(పరకాల ప్రభాత వార్త)

రాష్ట్ర ప్రభుత్వం మహిళ కోసం ప్రవేశపెట్టిన మహాలక్ష్మి ్మ పథకానికి అపూర్వ ఆదరణ లభిస్తోంది. పథకానికి తగ్గట్టుగా.. అవసరమైనన్ని బస్సులను ఆర్టీసీ అధికారులు నడపకపోవడంతో మహిళలు చాలా ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. గంటల తరబడి బస్సుల కోసం బస్టాండ్ లో ఎదురు చూస్తున్నారు. గత కొన్ని నెలల నుంచి ఇదే పరిస్థితి నెలకొన్నా.. ఆర్టీసీ అధికారులు స్పందించడం లేదు. గ్రామీణ మహిళలు పల్లె వెలుగు బస్సులపై ఆధారపడుతున్నారు. పల్లె వెలుగు సర్వీసులను పెంచాల్సి ఉన్నప్పటికీ..ఆర్టీసీ అధికారులు చలించడం లేదు. ఆదాయ మార్గాలున్న రూట్లోనే సూపర్ లగ్జరీ, డీలక్స్ బస్సులను నడుపుతూ.. మహాలక్ష్మి ్మ పథకానికి తూట్లు పొడుస్తున్నారు. ఈ పథకానికి సంబంధిత అధికారులు పాత బస్సుల్నే వినియోగిస్తున్నారు. అవి ఎక్కడకక్కడ మొరాయించడంతో..సకాలంలో మహిళలు గమ్య స్థానాలకు చేరుకోలేకపోతున్నారు.



## అంబేద్కర్ ను అడుగడుగున అవమానించింది కాంగ్రెస్ పార్టీ.!!

### బిజెపి పార్టీ ఆధ్వర్యంలో డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ జయంతి వేడుకలు.

శాయంపేట, ఏప్రిల్ 14, (ప్రభాతవార్త)

భారతరత్న డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ 134వ, జయంతి వేడుకలు మండల కేంద్రంలో భారతీయ జనతా పార్టీ మండల అధ్యక్షుడు నరహరిశెట్టి రామకృష్ణ ఆధ్వర్యంలో నిర్వహించారు. సోమవారం ఆ పార్టీ జిల్లా అధ్యక్షులు ఏడునూతుల నిశిధర్ రెడ్డి,రాష్ట్ర కార్యవర్గ సభ్యులు జన్నే మొగిలి హాజరై అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ అంబేద్కర్ ను అడుగడుగునా అవమానించింది కాంగ్రెస్ పార్టీ అని,అంబేద్కర్ అంత్యక్రియలు ఢిల్లీలో జరగనివ్వకుండా ముంబైకి ఆయన పార్థివదేహాన్ని



తరలించి, ఆ తరలింపుకయ్యే విమాన ఛార్జీలు చెల్లించాలని అంబేద్కర్ సతీ మణికి బిల్లులు పింపిన నీచాతినీచమైన చరిత్ర కాంగ్రెస్ పార్టీదని అన్నారు.శ్యామా ప్రసాద్ ముఖర్జీ, పండిట్ దీన్ దయాళ్ ఉపాధ్యాయ ఆలోచనా విధానాన్ని బలపరిచిన అంబేద్కర్ కు, ఆయన ఆలోచనలకు దేశ ప్రధాని నరేంద్ర మోడీ ప్రభుత్వం తగిన గౌరవం ఇస్తోందని వెల్లడించారు.భావితరాలకు అంబేద్కర్ చరిత్ర తెలిసేలా పంచ తీర్థాలను ఏర్పాటు చేయడంతో పాటు, దళితుడైన రామ్ నాథ్ కోవింద్ ను, ఆదివాసీ బిడ్డ ద్రౌపది ముర్మును రాష్ట్రపతి చేశారని గుర్తు చేశారు.అణగారిన వర్గాల్లో వెలుగులు నింపిన అంబేద్కర్ ఆశయాలకు అనుగుణంగా 12 మంది దళితులకు, 27 మంది ఓబీసీలకు, 8 మంది మహిళలకు మోదీ ప్రభుత్వం తమ కేబినెట్ లో చోటు కల్పించిందని పేర్కొన్నారు.అంబేద్కర్ కలలను సాకారం చేస్తూ బడుగు బలహీన వర్గాల ప్రజలకు మోదీ ప్రభుత్వం అభివృద్ధిని పరిచయం చేస్తుందన్నారు. తన ఆశయాలను ప్రతి భారత పౌరులు ముందుకు తీసుకుపోవాలని తెలిపారు.అదేవిధంగా మండలంలోని పెద్ద కోడెపాక, మైలారం, కొప్పుల గ్రామాల్లో ఆ పార్టీ బూత్ కమిటీల ఆధ్వర్యంలో జయంతి ఉత్సవాలను ఘనంగా జరుపుకున్నారు.ఈ కార్యక్రమంలో రాష్ట్ర కౌన్సిల్ మెంబర్ రాయరాకుల మొగిలి, జిల్లా కౌన్సిల్ మెంబర్ కానుగుల నాగరాజు, జిల్లా ఓబీసీ మోర్చా ఉపాధ్యక్షుడు ఉప్పు రాజు, యువ మోర్చా జిల్లా ఉపాధ్యక్షుడు కొత్తపల్లి శ్రీకాంత్, మండల ప్రధాన కార్యదర్శి మామిడి విజయ్,దళిత మోర్చా మండల అధ్యక్షుడు మంద సురేష్,మండల సోషల్ మీడియా కన్వీనర్ ఎర్ర రాకేష్ రెడ్డి,మండల పార్టీ నాయకులు పాల్గొన్నారు.

## అంబేద్కర్ జయంతి లో పాల్గొన్న బిఆర్ఎస్

భీమదేవరపల్లి ఏప్రిల్ 14 ప్రభాతవార్త:

అంబేద్కర్ జయంతి వేడుకల్లో బిఆర్ఎస్ నాయకులు పాల్గొన్నారు. ఆదివారం రోజున అంబేద్కర్ 134వ జయంతి లో భాగంగా హుస్నాబాద్ మాజీ ఎమ్మెల్యే సతీష్ బాబు అంబేద్కర్ విగ్రహానికి పూలమాలవేసి నివాళులర్పించారు.. అనంతరం వారు మాట్లాడుతూ అంబేద్కర్ విగ్రహానికి కంటే ప్రజా ప్రతినిధుల చిత్రపటాలు ప్రత్యేకంగా ఉండడం బాధాకరమని ఆవేదన వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో మాజీ జెడ్పీ చైర్మన్ సుధీర్, మాజీ ఎంపీపీ జక్కుల అనిత రమేష్ మండల టిఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు మండల సురేందర్ మాజీ ఎంపీపీ సంఘ సంపత్ టిఆర్ఎస్ గ్రామ శాఖ అధ్యక్షులు శనిగరం సదానందం, గుడి కందుల రాజు, రజనచారి తదితర బీఆర్ఎస్ కార్యకర్తలు పాల్గొన్నారు



## వక్ఫ్ సవరణ బిల్లును వెంటనే రద్దు చేయాలి

### ముస్లిం ఐక్య చైతన్య వేదిక ఆధ్వర్యంలో అంబేద్కర్ విగ్రహానికి వినతి

పరకాల ఏప్రిల్ 14 (ప్రభాత వార్త)

వక్ఫ్ సవరణ బిల్లును వెంటనే రద్దు చేయాలని బిసి ముస్లిం ఐక్య చైతన్య వేదిక డిమాండ్ చేసింది. ఈ మేరకు సోమవారం అంబేద్కర్ జయంతిని పురస్కరించుకొని అంబేద్కర్ విగ్రహానికి వినతిపత్రం అందజేశారు.ఈ సందర్భంగా మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం వక్ఫ్ సవరణ బిల్లును ముస్లింలకు వ్యతిరేకంగా తీసుకొచ్చిందని, దీనివల్ల సమాజంలో ముస్లిం ఆస్తులపై ముస్లింలు హక్కులు కోల్పోయే పరిస్థితి వచ్చిందని ఆవేదన వ్యక్తం చేశారు. కేంద్రంలోని బిజెపి ప్రభుత్వం కావాలనే దురుద్దేశంతో ఈ బిల్లును తీసుకొచ్చిందని, దీనివల్ల దేశంలో లాభం కంటే నష్టమే ఎక్కువ అన్నారు. కనీసం ముస్లిం మత పెద్దల సూచనలు తీసుకోకుండా ఏకపక్షంగా బిల్లును ఆమోదించారని దుయ్యబట్టారు. ఈ బిల్లుని రద్దు చేసే వరకు తమ ఆందోళనను కొనసాగిస్తామని కేంద్ర ప్రభుత్వాన్ని హెచ్చరించారు. అవసరమైతే ఈ బిల్లు రద్దు కోసం న్యాయ పోరాటం కూడా చేస్తామని, భారత రాజ్యాంగం పట్ల, న్యాయవ్యవస్థ పట్ల తమకు పూర్తి విశ్వాసం ఉందని తెలిపారు. ఈ కార్యక్రమంలో పరకాల పట్టణ కన్వీనర్ పాషా, యాకూబ్, షరీఫ్ ఆసిఫ్ ,దావూద్ ,ముస్లింలు పాల్గొన్నారు.



## భారత రాజ్యాంగ పరిరక్షణ ఆవశ్యకతపై సదస్సు

### అరసం అధ్యక్షులు బూర బిక్షపతి

ఏప్రిల్ 14, ప్రభాతవార్త హన్మకొండ టౌన్ :
అరసం ఉమ్మడి వరంగల్ జిల్లా ఆధ్వర్యంలో బీ. ఆర్.అంబేద్కర్ 135 వ జన్మదినం సందర్భంగా "భారత రాజ్యాంగపరిరక్షణ ఆవశ్యకత పై




సదస్సు మరియు కవి సమ్మేళనం, !!అరసం అధ్యక్షులు బూర భిక్షపతి అధ్యక్షతనహనుమకొండలోనిబాలసముద్రం సిపిఐ కార్యాలయంలో జరిగింది. !! ముఖ్య అతిథితిగావిచ్చేసిన తెలంగాణ రాష్ట్ర ఉపా ధ్యక్షులు నిధి మాట్లాడుతూ భారతస్వాతంత్రోద్యమ ఫలం భారత రాజ్యాంగమని, మనువాద పాలకులుదానికి తూట్లు పొడుస్తున్నారని, రాజ్యాంగపు రాతలుచెరిపివేస్తున్నారని, ఫాసిస్టు పోకడలు అవలంబి స్తున్నారని అన్నారు. రోజురోజుకు ప్రాథమిక హక్కులకు భంగం కల్గుచున్నదని ఆవేదనవెందారు. హనుమకొండ భారత్ బచావో చైర్మన్ రామబ్రహ్మంమాట్లాడుతూ ఫాసిస్ట్ మనువాద పాలకులు అవలింబిస్తున్న ప్రజావ్యతిరేక విధానాలకు వ్యతిరేకంగా వామపక్ష వాదులు, అంబేద్క రిస్టులు, లౌకికవాదులు, బహుజనవాదులు !!ఐక్యంగాఉద్యమించాల్సి న అవసరం ఉందని అన్నారు. !!భారత్ బచావో ప్రధాన కార్యదర్శి డా. ఎం. వెంగల్ రెడ్డిమాట్లాడుతూ భారత రాజ్యాంగ ఆవశ్యకతను వివరించారు. హనుమకొండ సిపిఐ కార్యదర్శి కా. కర్రె బిక్షపతి, దొమ్మాటి ప్రవీణ్కుమార్, డా. వెంకటి, వెంకటయ్య, చందనాలు సుమిత్ర, డా. మార్క శంకర్ నారాయణ, కుమార స్వామి తదితరులు ప్రసంగించారు. !!ప్రకాశం, పాక వెంకటేశ్వర్లు, గజ్జెల స్వరూప, కే. రాంబ్రహ్మం, ఇల్లందుల లెనిన్, చందర్, రామబ్రహ్మం, తదితరులు తమకవితలను చదివారు. ఈ కార్యక్రమంలోఓం బ్రహ్మం, రాజ్ మహమ్మద్, కుమారస్వామి, ఉప్పలయ్య, ప్రతాప్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## లోటస్ కాలనీలో ఘనంగా అంబేద్కర్ జయంతి ఉత్సవాలు

ఏప్రిల్ 14, ప్రభాతవార్త హన్మకొండ టౌన్ :
సోమవారం లోటస్ కాలనీ లోని వినాయక మండపం లో డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ గారి జయంతి ఉత్సవాలు ఘనంగా జరిగాయి. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా కార్పొరేటర్ మానస రాంప్రసాద్, వరంగల్ తాసిల్దార్ ముహమ్మద్ ఇక్బాల్, కాలనీ వాసులు మహేశ్వరం



గౌరీశంకర్, ఎన్ శ్రీనివాస్ రెడ్డి, నరసింహ, రాములు, దివాకర్ రెడ్డి, గిరి, మోజి, నాయక్ వీరన్న తదితరులు పాల్గొని మాట్లాడుతూ ప్రపంచం గర్వించదగ్గ మహనేత డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ అని, భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ అని, వారు రచించిన రాజ్యాంగం ద్వారానే ఈ రోజున స్వేచ్ఛ వాయువులు పిలుస్తున్నామని అన్నారు. వారి స్ఫూర్తిని వారి ఆశయాలని కొనసాగించడానికి అందరూ, ఐక్యంగా ఉండాలని అన్నారు. వారి ఆశయాలని వారి స్ఫూర్తిని రాబోయే తరాలకు తెలియజేయాలని అన్నారు.

## రాజ్యాంగ నిర్మాతకు ఘన నివాళులు అర్పించిన మంత్రి కొండా సురేఖ

వరంగల్ బ్యూరో, ప్రభాత వార్త
సమసమాజ స్వాప్నికుడు భారతరత్న డాక్టర్. బి ఆర్ అంబేద్కర్ 134 వ జయంతి సందర్భంగాజిల్లా షెడ్యూల్డ్ కులాల సంక్షేమ శాఖ ఆధ్వర్యం లో వరంగల్ పట్టణంలోని కాశిబుగ్గ జంక్షన్ వద్ద రాష్ట్ర అటవీ, పర్యావరణ, దేవాదాయ ధర్మాదాయ శాఖ మంత్రివర్యులు శ్రీమతి కొండా సురేఖ మేయర్ శ్రీమతి గుండు సుధారాణి, జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద, బల్దియా కమిషనర్ అశ్విని తానాజీ లతో కలసి అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా మంత్రి కొండా సురేఖ మాట్లాడుతూ సమానత్వానికి శిల్పి,రాజ్యాంగానికి నేత, బహుజనుల ఆశాజ్యోతి డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ ఆయన ఆలోచనలు, ఉద్యమాలు ఇప్పటికీ మార్గదర్శకమేనని అన్నారు.భారత రాజ్యాంగ నిర్మాత, భారతరత్న డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ ఆలోచనల నుంచి ప్రేరణ పొందిన ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి సారధ్యంలోరాష్ట్ర ప్రభుత్వం ఎస్సీ వర్గీకరణ, బీసీ రిజర్వేషన్ల పెంపు వంటి కీలక చారిత్రాత్మక నిర్ణయాలతో సంక్షేమ పథకాలను అమలు చేస్తోందని మంత్రి తెలిపారు.మహాశయుని వాక్కు స్ఫూర్తిగా బడుగు వర్గాల ఆత్మగౌరవాన్ని నిలపడానికి, వారిలో ఆత్మవిశ్వాసాన్ని నింపడానికి అంకితభావంతో మనందరం కృషిచేద్దామని అన్నారు. పౌరుని నైతికాభివృద్ధే నిజమైన దేశాభివృద్ధి అని చాటిన మహామేధావి, బహుముఖ ప్రజ్ఞాశాలి డాక్టర్ బి.ఆర్.అంబేద్కర్ అని కొనియాడారు. అంటరానితనం, అస్పృశ్యత నిర్మూలనకు, అణగారిన వర్గాల హక్కుల కోసం పోరాడిన ధీశాలి డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ అని అన్నారు. భారతదేశ ఔన్నత్యాన్ని, ప్రజాస్వామ్య స్ఫూర్తిని ప్రపంచవ్యాప్తం చేసిన మహోన్నత కీర్తిశిఖరం, భారతరత్న డాక్టర్ బాబా సాహెబ్ అంబేద్కర్ అన్నారు. నేటి తరానికి ఆ మహనీయుని సేవలు స్ఫూర్తిదాయకమని పేర్కొన్నారు.అంబేద్కర్ కలలుగన్న సమాజాన్ని సాధించుకుందామన్నారు. దళితాభ్యుదయానికి అందరం పునరంకితమవుదామని మంత్రి పిలుపునిచ్చారు.నగర మేయర్ శ్రీమతి గుండు సుధారాణి మాట్లాడుతూ!!భారతీయ సమాజానికి అంబేద్కర్ సూచించిన మార్గం ఎప్పటికీ ఆదర్శప్రాయమైనదిగా నిలిచిపోతుందన్నారు. భారతదేశం గొప్ప ప్రజాస్వామ్య, గణతంత్ర, లౌకిక రాజ్యంగా



వికసించడంలో అంబేద్కర్ కృషి అమోఘమని కొనియాడారు. దేశానికి ఆయన అందించిన సేవలు నిరుపమానమన్నారుఅసమానతలు లేని సమాజం కోసం ఆయన అనునిత్యం పరితపించారని గుర్తుచేశారు. అంబేద్కర్ ఆశయ సాధన కోసం ప్రతి ఒక్కరం కృషి చేద్దామని పిలుపునిచ్చారు.జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద మాట్లాడుతూ సామాజిక, ఆర్థిక, సమస్యలను పరిష్కరించడానికి వివిధ చట్టాలు, సంస్కరణలను రూపొందించడంలో కీలక పాత్ర పోషించిన రాజ్యాంగ పితామహుడు డాక్టర్ బీ.ఆర్.అంబేద్కర్ అని కొనియాడారు. అంబేద్కర్ జీవితం మనందరికీ స్ఫూర్తి దాయకమని, నేటి యువత ఆయన ఆశయాలను కొనసాగించాలన్నారు. ఈ కార్యక్రమంలో వివిధ డివిజన్ ల కార్పొరేటర్లు, స్థానిక ప్రజాప్రతినిధులు, వివిధ విభాగాలకు చెందిన జిల్లా ఉన్నతాధికారులు, వివిధ కుల సంఘాల నాయకులు పాల్గొన్నారు.

## డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ 134వ జయంతి వేడుకలు

వేలేరు ఏప్రిల్ 14 ప్రభాతవార్త.
డాక్టర్ భీమ్రావు అంబేద్కర్ గారి జయంతి వేడుకలను ఘనంగా జరపడం జరిగినది. అంబేద్కర్ యువజన సంఘం అధ్యక్షుడు ఏల కిరణ్ కుమార్ అధ్యక్షతన గ్రామ ప్రజల గ్రామ ప్రజల సహకారంతో జయంతి ఉత్సవాలను ఘనంగా నిర్వహించడం జరిగింది. గ్రామ పెద్దలు మాట్లాడుతూ డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ గారి ఆశయాలను కొనియాడారు. ఈ కార్యక్రమంలో గ్రామ ప్రజలు అందరూ పాల్గొని విజయవంతం చేసినారు.




## భారతరత్న డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ సమ సమాజ స్వాప్నికుడు

**విద్యతోనే సమ సమాజ నిర్మాణ స్థాపన సాధ్యం.**

**విశ్వవిజ్ఞాని డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ అందరివాడు**

**మహనీయుని ఆశయ సాధనకు ప్రతి ఒక్కరు కృషి చేయాలి.**

**అంటరానితనం కుల నిర్మూలనకు ఆయన చేసిన కృషి మరువలేనిది.**

**ప్రముఖ భారతీయ న్యాయవాది స్వతంత్ర భారత తొలి న్యాయ శాఖ మంత్రి.**

**భారత రాజ్యాంగ శిల్పి, ఆర్థిక శాస్త్రవేత్త, రాజకీయ నేత సంఘసంస్కర్త డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్.**

**జిల్లా గ్రామీణ అభివృద్ధి అధికారి కౌసల్యా దేవి.**

వరంగల్ కలెక్టరేట్ ఏప్రిల్ 14 ప్రభాతవార్త :
భారత రాజ్యాంగ రూప శిల్పి, ఆర్థిక శాస్త్రవేత్త, రాజకీయ నేత, సంఘసంస్కర్త, ప్రముఖ న్యాయవాది, స్వాతంత్ర భారత మొదటి న్యాయశాఖ మంత్రి, విశ్వవిజ్ఞాని ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనారిటీ అణగారిన వర్గాల ఆశాజ్యోతి, మహిళా హక్కుల కోసం ప్రత్యేక చట్టాలను రూపొందించి అందరి వాడిగా నిలిచిన గొప్ప మహనీయుడు భారతరత్న డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ అని జిల్లా గ్రామీణ అభివృద్ధి సంస్థ వరంగల్ జిల్లా అధికారి డిఆర్డిఓ కౌసల్య దేవి అన్నారు. సోమవారం భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ 134వ జయంతి వేడుకలు డిఆర్డిఏ కార్యాలయంలో సెర్ప్‌డిఆర్డిఏ ఉద్యోగులు ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి డిఆర్డిఓ కౌసల్య దేవి ముఖ్యఅతిథిగా పాల్గొని అంబేద్కర్ చిత్రపటానికి పూలమాలవేసి ఘన నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఉద్యోగులు పండ్లు స్వీట్లు పంపిణీ చేసుకొని సంబరాలు జరుపుకున్నారు. అనంతరం గౌరవ డిఆర్డిఓ కౌసల్య దేవి మాట్లాడుతూ... విద్యతోనే సమ సమాజ నిర్మాణం సాధ్యమవుతుందని, డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ బాల్యంలోనే ఎన్నో అవహేళనకు లోనైనప్పటికీ, పట్టుదలతో విద్యనభ్యసించి 34 డిగ్రీ పట్టాలు సాధించి విశ్వవిజ్ఞానిగా నిలిచారని కొనియాడారు. అంటరానితనం కుల నిర్మూలన కోసం ఆయన చేసిన కృషి మరువలేనిదని అన్నారు. డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ అణగారిన వర్గాల ప్రజల సంక్షేమ అభివృద్ధి కోసం తన కుటుంబాన్ని త్యాగం చేసిన గొప్ప త్యాగశీలన్నారు. భారతీయ ప్రముఖ న్యాయవాదిగా, ఆర్థిక శాస్త్రవేత్త, రాజకీయ నేత, సంఘసంస్కర్త గా కాకుండా స్వతంత్ర భారతదేశ మొట్టమొదటి కేంద్ర న్యాయశాఖ మంత్రిగా భారత రాజ్యాంగ నిర్మాతగా ఆయన చేసిన సేవలు చిరస్మరణీయమని కొనియాడారు. డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ ఒక వర్గానికి పరిమితం కాదని యావత్ భారత్ ప్రజానీకానికి ముందు చూపుతో ప్రపంచ దేశాలు గర్వించే విధంగా భారత రాజ్యాంగాన్ని అద్భుతంగా రాసిన గొప్ప మేధావి ఆమె తెలిపారు. అంబేద్కర్ ఆశయ సాధన కోసం ప్రతి ఒక్కరు కృషి చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో అడిషనల్ డిఆర్డిఓ రేణుకా దేవి ఏవో పరమాత్మ జిల్లా ప్రాజెక్ట్ మేనేజర్లు మునిగాల దయాకర్ కందకట్ల సరిత ఏపీఎంలు సుధాకర్, పాలకుర్తి ధర్మేందర్, ప్రేమ్ రాజ్ గీత సిసి గోలి కొమరయ్య కంప్యూటర్ ఆపరేటర్లు కిరణ్ సాంబయ్య రమేష్ రాణి డిఆర్డిఏ ఉద్యోగులు రాంబాబు సురేష్ సీసీ రాకేష్ వివిధ విభాగాల సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.





# అంబేద్కర్ ఆశయ సాధనకు కృషి చేయాలి

## ఎమ్మెల్యే రేవూరి ప్రకాష్ రెడ్డి

*పరకాల ఏప్రిల్ 14 (ప్రభాత వార్త)*

బడుగు బలహీనుల అభివృద్ధికి కృషి చేసిన అంబేద్కర్ ఆశయసాదనకు ప్రతి ఒక్కరూ కృషి చేయాలని పరకాల శాసన సభ్యుడు రేవూరి ప్రకాష్ రెడ్డి అన్నారు. అంబెద్కర్ జయంతి సందర్భంగా సోమవారం అంబెద్కర్ యువజన సంఘం మండల అధ్యక్షుడు గోవింద సురేష్ అధ్యక్షతన స్థానిక అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. ఈసందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ బడుగుల జీవితాలు మార్చడానికీ అంబేద్కర్ చేసిన పోరాటం నేటి యువత కు ఆదర్స ంమని అన్నారు.అతిపెద్ద ప్రజాస్వామ్యమైన భారత దేశానికి రాజ్యాంగం రచించి, దేశ ప్రజలందరికీ న్యాయం, స్వేచ్ఛ, సమానత్వంతో పాటు పేదలకు సంక్షేమ పథకాలను అందించేందుకు అంబేద్కర్ కృషి చేశారని కొనియాడారు. అంబేద్కర్ ఆశయ సాధన కోసం అన్ని వర్గాల ప్రజలు కృషి చేయాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్యే మొలుగూరి బిక్షపతి, పీసీసీ ఉపాధ్యక్షుడు దోమ్మాటి సాంబయ్య, ఏసీపీ సతీష్ బాబు, సిఐ క్రాంతి కుమార్, ఒంటేరు రమేష్, కాంగ్రెస్ పార్టీ నాయకులు సోదరా రామకృష్ణ ,కట్కూరి దేవేందర్ రెడ్డి, శ్రీనివాస్, చందుపట్ల రాజిరెడ్డి కొలుగూరి రాజేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.బార్ అసోసియేషన్ ఆధ్వర్యంలో....డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ 134వ జయంతి వేడుకలను స్థానిక జూనియర్ సివిల్ కోర్టు ఆవరణలో బార్ అసోసియేషన్ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా అంబేద్కర్ చిత్రపటానికి బార్ అసోసియేషన్ అధ్యక్షుడు పెండల భద్రయ్య పూల మాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం భద్రయ్య మాట్లాడుతూ ప్రపంచ మేధావి భారతరత్న డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్, ఈ సమాజానికి చేసిన సేవలను కొని ఆడుతూ ఆయన ఆశయాల కోసం ప్రతి ఒక్కరూ పనిచేయాలన్నారు. రాజ్యాంగం మనకు ఇచ్చిన హక్కుల వలనే దేశంలోని ప్రతి పౌరుడు స్వేచ్ఛగా తిరగ గలుగుతున్నామనీ ఈ రాజ్యాంగమే లేకపోతే మన బతుకులు మారేవి కావన్నారు. సింబల్ ఆఫ్ ఈక్వాలిటీ డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ అందుకే ప్రపంచంలో ఏ ఒక్కరికి దక్కని గౌరవం అంబేద్కర్ సొంతమని అందుకే ఆయన అందరివాడు అయ్యాడని అన్నారు. రాజ్యాంగం పరిరక్షణ కోసం పని చేయాలని దీనికి ప్రతి ఒక్కరు సహకరించాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఏ జి పి క్లక్కం శంకర్, ఉపాధ్యక్షుడు శ్రీనివాస్ కార్యదర్శి శ్రావణ్ కుమార్, న్యాయవాదులు రమేష్, సాబీర్, వేణు ,యాదవ్, రాహుల్ ,విక్రమ్, ప్రవీణ్, రవికుమార్ తదితరులు పాల్గొన్నారు.ఎమ్మార్పీఎస్ ఆధ్వర్యంలో.... రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బీఆర్ అంబేద్కర్134 జయంతిని ఎమ్మార్పీఎస్ రాష్ట్ర కార్యదర్శి ఏకుశంకర్ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి ఘన నివాళులర్పించారు.అనంతరం ఏకు శంకర్ మాట్లాడుతూ సమాజంలో అణగారిన వర్గాల అభ్యున్నతికి అంబేద్కర్ ఎంతో కృషి చేశాడన్నారు. రాజ్యాంగ రచనలో కీలకపాత్ర పోషించారని, ఆయన కృషి కారణంగానే ప్రపంచంలో భారతదేశం బలమైన ప్రజాస్వామ్యం దేశంగా ఆవిర్భవించిందని అన్నారు. న్యాయవాదిగా, ఆర్థిక శాస్త్రవేత్తగా, రాజకీయ నేతగా, సంఘ సంస్కర్తగా పేరొందారన్నారు. అంటరాని కులాలు ఆర్థికంగా, సామాజికంగా, రాజకీయంగా బలపడితేనే వారి సమస్యలకు పరిష్కారం లభిస్తుందని వాధించిన మహానీయుడు అంబేద్కర్ అని తెలిపారు. దళితులకు ప్రత్యేక నియోజకవర్గాలు ఉండాలని భావించిన తొలి వ్యక్తి అంబేద్కరన్నారు. అంబేద్కర్ ముందు చూపు వల్లే నేడు అణగారిన వర్గాలు గౌరవ ప్రదమైన జీవనం సాగిస్తున్నాయన్నారు. అంబేద్కర్ జీవితం ఉద్యమాలకు, సాంఘిక సంస్కరణలకు ఊపిరిపోసిందన్నారు. అంబేద్కర్ ఆశయాలను ముందుకు తీసుకెళ్లాలన్నారు.



# రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బాబా సాహెబ్ అంబేద్కర్ కు ఘననివాళులు అర్పించిన నాయిని

*ఏప్రిల్ 14, ప్రభాతవార్త హన్మకొండ టౌన్ :*

రాజ్యంగా నిర్మాత డాక్టర్ బాబా సాహెబ్ అంబేద్కర్ జయంతి సందర్భంగా సోమవారం అంబేద్కర్ జంక్షన్ వద్ద ఉన్న అంబేద్కర్ విగ్రహానికి వరంగల్ పశ్చిమ శాసన సభ్యులు నాయిని రాజేందర్ రెడ్డి పూలమాల వేసి నివాళులు అర్పించారు. ఈ సందర్దంగా నాయిని రాజేందర్ రెడ్డి మాట్లాడుతూ డాక్టర్ బిఆర్ అంబేద్కర్ భారత గణతంత్ర



రాజ్యానికి రాజ్యాంగ ముసాయిదా కమిటీ చైర్మన్‌గా నియమితులయి ఆ క్రమంలో ఆయన రాజ్యాంగ సభ ముసాయిదా కమిటీకి చైర్మన్‌గా నియమితులయ్యారని, డాక్టర్ అంబేద్కర్ ప్రధానంగా సమానత్వం, సామాజిక న్యాయం, అంటరానితనం వంటి దళితుల హక్కుల కోసం పోరాడారు. ఆశయాలను ఆచరణలో పెడితే.. మానవుడే మహనీయుడవుతాడు.. ఇదే బీఆర్ అంబేద్కర్ నమ్మిన సిద్ధాంతం అని అంబేద్కర్ సేవలను కొనియాడారు.ఈ కార్యక్రమంలో రాష్ట్ర ఫైనాన్సు కమీషన్ చైర్మన్ సిరిసిల్ల రాజయ్య, హన్మకొండ జిల్లా కలెక్టర్ ప్రావీణ్య, ఎం.ఎల్.ఏ.లు కడియం శ్రీహరి, కే.ఆర్ నాగరాజు పాల్గొన్నారు.

# అంబేద్కర్‌లాంటి ఆదర్శవంతమైన జీవితాన్ని అలవాటు చేసుకోవాలి..

## -జూనియర్ సివిల్ జడ్జి రామచంద్రరావు

*ప్రభాతవార్త, జయశంకర్ భూపాలపల్లి బ్యూరో*

అంబేద్కర్‌లాంటి ఆదర్శవంతమైన జీవితాన్ని అలవాటు చేసుకోవాలని ప్రిన్సిపాల్ జూనియర్ సివిల్ జడ్జి ఎన్. రామచంద్రరావు అన్నారు. దేశ వ్యవస్థలన్ని అంబేద్కర్ రాసినటువంటి రాజ్యాంగానికి లోబడి పనిచేస్తాయని ప్రిన్సిపాల్ జూనియర్ సివిల్ జడ్జి ఎన్. రామచంద్రరావు



అన్నారు. మహనీయులు అంబేద్కర్ జయంతిని పురస్కరించుకొని జిల్లా న్యాయసేవాధికర సంస్థ ఆధ్వర్యంలో సమావేశాన్ని ఏర్పాటు చేశారు. ఈ సంద్భంగా జడ్జి మాట్లాడుతూ.. మహనీయులు అంబేద్కర్ యొక్క స్పూర్తిని ప్రతి ఒక్కరు అందిపుచ్చుకొని ముందుకు సాగాలని అన్నారు. ఈకార్యక్రమంలో అడ్వకేట్స్ బార్ అసోసియేషన్ అధ్యక్షలు వి.శ్రీనివాస చారి, కార్యదర్శి వి. శ్రావణ్ రావు, డిప్యూటీ చీఫ్ లీగల్ ఎయిడ్ డిఫెన్స్ కౌన్సిల్ కంప అక్షయ, అసిస్టెంట్ లీగల్ ఎయిడ్ డిఫెన్స్ కౌన్సిల్ జి. ప్రియాంక, స్పెషల్ పిపిఎన్. విష్ణువర్ధన్ రావు, మంగలపల్లి రాజ్ కుమార్, ఇందారపు శివ కుమార్, సంగెం రవీందర్, కనపర్తి కవిత, కోర్టు , పోలీసు సిబ్బంది పాల్గొన్నారు.

# బీవీపీని బలోపేతం చేయాలి

*వరంగల్ కలెక్టరేట్ ఏప్రిల్ 14 ప్రభాతవార్త :*

సమాజ సేవలో భారత్ వికాస్ పరిషత్ (బివిపి)నిర్వహిస్తున్న కార్యక్రమాలను బలోపేతం చేసేందుకు సహకరించాలని బి వి పి ఓరుగల్లు శాఖ అధ్యక్షుడు డాక్టర్ డి. సుధీర్ కుమార్ అన్నారు. సోమవారం హనుమకొండలోని డేఫడైల్ హై స్కూల్లో బివిపి సంవత్స రాంతపు కార్యవర్గ సమావేశంలో పాల్గొని ఆయన మాట్లాడుతూ గతేడాది బీవీపీ నిర్వహించిన కార్యక్రమాలు ఘననియంగా ఉన్నాయన్నారు. ఈ సందర్భంగా కార్యదర్శి కే సత్యనారాయణ మాట్లాడుతూ 202425 సంవత్స రంలో సుమారు 100 మంది పేద రైతులకు 10 పవర్ స్ప్రేయర్లను గీసుకొండ, దామెర, కమలాపూర్ మండలాలలోని ప్రజలకు పంపిణీ చేసినట్లు తెలిపారు. హన్మకొండ ఒకేషనల్ కళాశాలలో ఇంటర్ చదివి ఉస్మానియా ఇంజనీరింగ్ కళాశాలలో బీటెక్ సీట్ సంపాదించిన వెంకటేష్ అనే విద్యార్థికి లాప్టాప్ అందజేసినట్లు ఆయన పేర్కొన్నారు రక్తహీనతతో బాధపడుతున్న 200 మంది విద్యార్థులకు హేమోగ్లోబిన్ పరీక్షలు జరిపి ఐరన్, క్యాల్షియం, విటమిన్ మాత్రలను పంపిణీ చేసినట్లు సత్యనారాయణ అన్నారు. అంతేగాక వికలాంగులకు కృత్రిమ అవయువాలను అందించడం,విద్యార్థులకు దేశభక్తి క్విజ్ పోటీలను నిర్వహించినట్లు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో బివిపి సలహాదారులు డాక్టర్ సమీరెడ్డి,బి.ఎన్ రెడ్డి మాట్లాడుతూ బీవీపీ కార్యక్రమాలను మరింత విస్తృత పర్చాలన్నారు. ఇంకా ఈ కార్యక్రమంలో సహృదయ గిరిజన మనోహర బివిపి కోశాధికారి వెంకట్ రెడ్డి, చంచల్ అగర్వాల్, జయపాల్ రెడ్డి, రామారావు వివేకానంద్ సౌమిత్రి లక్ష్మణ చార్య పాల్గొన్నారు

# హనుమకొండ బస్టాండ్ లో ఘనంగా 134 వ అంబేద్కర్ జయంతి ఉత్సవాలు

## ప్రపంచ నేతకు ఘనంగా నివాళులు అర్పించిన రీజినల్ మేనేజర్ డి విజయభాను

*ఏప్రిల్ 14, ప్రభాతవార్త హన్మకొండ టౌన్ :*

హనుమకొండ ఆర్టిసి బస్టాండ్ ఆవరణలో 134వ అంబేద్కర్ జయంతి ఉత్స వాలు ఘనంగా జరిగాయి రీజినల్ మేనేజర్ డి విజయభాను పర్యవేక్షణలో అంబేద్కర్ జయంతి ఉత్స వాలు జరిగాయి ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన డి విజయభాను మాట్లాడుతూ ప్రపంచ నేత డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ అని అన్నారు మన దేశంలో ఈరోజు స్వేచ్ఛ వాయువులు పీలుస్తున్నామంటే వారు రచించిన రాజ్యాంగం ప్రకారం ప్రభుత్వాలు నడపడం వల్లే స్వేచ్ఛ వాయువులు పిలుస్తున్నామని అన్నారు ముఖ్యంగా తెలంగాణ రాష్ట్ర ఏర్పాటుకు ఆయన రచించిన రాజ్యాంగం వల్లే వచ్చిందని అన్నారు రాజ్యాంగంలో చిన్న రాష్ట్రాలు దేశ అభివృద్ధికి దోహదాలని వారు రచించడం వల్ల ఈ రోజున తెలంగాణ రాష్ట్రం ఏర్పాటు అయిందని అన్నారు సమాజంలో కులమత అలా మధ్య అసమానతలు తొలగి అందరూ ఐక్యంగా కులమాతాల కు అతీతంగా కలిసిమెలిసి ఉంటున్నారంటే డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ రాజ్యాంగమేనని అన్నారు ప్రపంచ దేశాలు భారత దేశ రాజ్యాంగాన్ని గౌరవిస్తున్నారంటే అందుకు అంబేద్కర్ రచించిన రాజ్యాగమే అని అన్నారు ఆర్టీసీ పరంగా ప్రభుత్వం ప్రవేశపెట్టిన మహాలక్ష్మి ్మ పథకం చిత్తశుద్ధితో ఆర్టీసీ కార్మికులు అమలు చేస్తున్నారని ఈ రోజున ఆర్టీసీ లాభాల బాటలో పడటానికి కారణం మహాలక్ష్మి ్మ పథకమేనని అన్నారు రాబోయే కాలంలో ప్రయాణికులకు మరిన్ని సౌకర్యాలు ఏర్పాటుకు ప్రణాళికలు సిద్ధం చేస్తున్నామని అన్నారు ఈ కార్యక్రమంలో డిప్యూటీ రీజినల్ మేనేజర్ డి. విజయభాను ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ భాస్కర్ వరంగల్ టూ డిపో మేనేజర్లు అర్పిత జ్యోత్స్న, పివో సెక్షన్ అసిస్టెంట్ మేనేజర్ వీరన్న ఎం ఎఫ్ అమల ఆరం ఆఫీస్ అసిస్టెంట్ మేనేజర్ సరస్వతి, వరంగల్ వన్ డిపో అసిస్టెంట్ మేనేజర్ సంతోష్, బస్టాండ్ స్టేషన్ మాస్టర్ ఏపీ కుమార్, సెక్యూరిటీ ఎస్సై నయీమ్, ఎస్సీ ఎస్టీ వెల్ఫేర్ అసోసియేషన్ రాష్ట్ర డిప్యూటీ జనరల్ సెక్రటరీ ఎం. శేఖర్, జోనల్ నాయకుడు బట్టు స్వామి, రీజినల్ అధ్యక్ష కార్యదర్శులు జి. దేవేందర్, కె. నాగయ్య, రీజినల్ చీఫ్ అడ్వైజర్ ఎల్లయ్య, వైస్ ప్రెసిడెంట్ ఎల్ ఎస్ కుమార్, చైర్మన్ యు ఆర్ కృష్ణ, ట్రెజరర్ గ్రేస్ వీరా, పి. రాములు, ఆర్కే స్వామి, మూడ్ రమేష్, సీతారాములు బీసీ వెల్ఫేర్ అసోసియేషన్ రాష్ట్ర ఉపాధ్యక్షులు దుర్గయ్య, జోనల్ కార్యదర్శి చెల్లేటి కిరణ్, రీజనల్ చీఫ్ అడ్వైజర్ ఎమ్మెస్ రావు, రీజనల్ కార్యదర్శి ఎం సాంబయ్య లతోపాటు వివిధ డిపో నుంచి వచ్చిన కండక్టర్లు, డ్రైవర్లు, సూపర్వైజర్లు, సెక్యూరిటీ సిబ్బంది పాల్గొన్నారు. కార్యక్రమం అనంతరం ఎస్సీ ఎస్టీ వెల్ఫేర్ అసోసియేషన్ ఆర్థిక సహాయంతో బస్టాండ్లో స్లీపింగ్ చేసే 17 మంది మహిళలకు చీరలు, ఇద్దరు పురుషులకు బట్టలు, బస్టాండ్ ప్రయాణికులకు పండ్లు మజ్జిగ పంపిణీ చేయడం జరిగింది. బీసీ వెల్ఫేర్ అసోసియేషన్ వారు కూడా అంబేద్కర్ జయంతి సందర్భంగా కేక్ ను రీజినల్ మేనేజర్ డి. విజయభాను ద్వారా కట్ చేపించి పంచడం జరిగింది.



# అంబేద్కర్ ఆశయ సాధనకు కృషి చేయాలి.

## మాజీ జెడ్పీటీసీ వంగాల రమాదేవినారాయణరెడ్డి.

*శాయంపేట, ఏప్రిల్ 14, (ప్రభాతవార్త)*

డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ ఆశయ సాధనకు ప్రతి ఒక్కరు కృషి చేయాలని మాజీ జెడ్పిటిసి వంగాల రమాదేవినారాయణరెడ్డి అన్నారు.సోమవారం భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ 135వ జయంతి వేడుకను బిఆర్ఎస్,ఎమ్మార్పీఎస్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేయగా ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా నారాయణరెడ్డి హాజరై అంబేద్కర్ విగ్రహానికి పూలమాల వేసి ఘనంగా నివాళులర్పించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అంబేద్కర్ రాజ్యాంగంతో పేదల జీవితాల్లో వెలుగులు నింపేందుకు పరితపించిన మహానుభావుడని కొనియాడారు.అక్షరమే ఆయుధంగా ఉన్నత శిఖరాలను అధిరోహించిన విద్యా కుసుమం అసమానతలు, అంటరానితనం నిర్మూలనకై అహర్నిశలు పోరాడిన గొప్ప సంఘ సంస్కర్తని వెల్లడించారు.అనంతరం మండల కేంద్రంలో గ్రామపంచాయతీ సిబ్బందికి దుస్తులను కానుకగా అందించారు. అంబేద్కర్ కూడలి వద్ద అందరికీ పండ్లను పంపిణీ చేశారు.ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీపీ మెతుకు తిరుపతిరెడ్డి, పార్టీ అధ్యక్షులు గంగుల మనోహర్ రెడ్డి, వలపదాసు చంద్రమోళి, మారపల్లి నందం,మాజీ ఉపసర్పంచ్ దైనంపల్లి సుమన్, బగ్గి రమేష్, అరికెల్ల ప్రసాద్,మాజీ ఎంపీటీసీ గడిపే విజయ్, గౌస్, తోకల సమ్మిరెడ్డి, గాజె రాజేందర్, కొమ్ముల శివ, పసుల ప్రవీణ్,దైనంపల్లి సుమన్, కొమ్ముల సంతోష్ పాల్గొన్నారు.





## ఎల్కతుర్తిలో డాక్టర్ బిఆర్ అంబేద్కర్ కు ఘన నివాళి అందించిన వివిధ పార్టీ నాయకులు ....

ప్రభాతవార్త ఎలుకతుర్తి

మండలంలోని వివిధ గ్రామాలలో...... రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ కు సంఘసంస్కర్త నాయకులు ఘన నివాళి అందించి జయంతి ఉత్సవాలను అంబేద్కర్ నాయకులు ఘనంగా జయంతి



వేడుకలను నిర్వహించారు మండల కేంద్రంలో మాజీ ఎమ్మెల్యే ఒడితల సతీష్ కుమార్ బీజేపీ పార్టీ మండల అధ్యక్షులు శ్రీకాంత్ యాదవ్ కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు ఇంద్రసేనారెడ్డి సిపిఐ నాయకులతోపాటు వివిధ సంఘ నాయకులు స్థానిక సీఐ ఎస్ఐ లు అంబేద్కర్ కు ఘన నివాళులు అందించారు.... ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ జయంతి వేడుకలను ఘనంగా ఏర్పాటు చేసుకొని నిర్వహించినట్లు వారూ ఈ సందర్భంగా తెలిపారు మండల కేంద్రంతోపాటు వివిధ గ్రామాల్లో అంబేద్కర్ నాయకులు ఘనంగా నిర్వహించి పూలమాలలతో .. జయంతి వేడుకలను నిర్వహించారు... ఈ కార్యక్రమంలో సీఐ పులి రమేష్ ఎస్సై ప్రవీణ్ కుమార్ వివిధ పార్టీ నాయకులు పిట్టల మహేందర్ సిపిఐ నాయకులు. ఊట్కూరు రాములు బిజెపి మండల అధ్యక్షులు శ్రీకాంత్ యాదవ్. ఏ సంగ కార్యకర్తలు పాల్గొన్నారు...

## రికార్డుల నిర్వహణ సక్రమం గా ఉండాలి

**బల్దియా కమిషనర్ డా.అశ్విని తానాజీ వాకడే**

**క్రిస్టియన్ కాలనీ నర్సరీని ఆకస్మికంగా తనిఖీ చేసిన కమిషనర్.**

వరంగల్ బ్యూరో, ప్రభాత వార్త

నర్సరీల్లో రికార్డుల నిర్వహణ సక్రమం గా ఉండాలని బల్దియా కమిషనర్ డా.అశ్విని తానాజీ వాకడే అధికారులను ఆదేశించారు. సోమవారం నగర పరిధిలోని 18 వ డివిజన్ క్రిస్టియన్ కాలనీలో బల్దియా



నిర్వహిస్తున్న నర్సరీని కమిషనర్ ఆకస్మికంగా తనిఖీ చేసి నిర్వహిస్తున్న రికార్డులను పరిశీలించారు. నర్సరీ లో క్షేత్ర స్థాయి లో పర్యటించి నిర్వహణ తో పాటు సంబంధిత రికార్డులను పరిశీలించిన కమిషనర్ నిర్వహణ తీరుపట్ల ఆగ్రహం వ్యక్తం చేసి సక్రమ నిర్వహణ వహించకుంటే చర్యలు తప్పవని హెచ్చరించారు. ఈ సందర్భంగా కమిషనర్ మాట్లాడుతూ బల్దియా పరిధి లోని 9 నర్సరీల్లో 10 లక్షల మొక్కల ను పెంచాలని లక్ష ్యం గా పెట్టుకోవడం జరిగిందని వర్షాకాలం లోగా నిర్దేశిత లక్ష్యాన్ని చేరుకోవాలని అధికారులను ఆదేశించారు. ఈ కార్యక్రమంలో హెచ్ ఓ లక్ష్మారెడ్డి హార్టికల్టర్ అసిస్టెంట్ ప్రిన్సి తదితరులు పాల్గొన్నారు.

## అంబేద్కర్ స్ఫూర్తితో అందరం ఎదగాలి

**- కేయూ వీసీ ఆచార్య కె.ప్రతాప్‌రెడ్డి**

ఎడ్యుకేషన్ కేయూ, ఏప్రిల్ 14 ప్రభాతవార్త :

అంబేద్కర్ స్ఫూర్తితో అందరం ఎదగాలని కేయూ వీసీ ఆచార్య కె.ప్రతాప్‌రెడ్డి అన్నారు. కేయూలో డా. బీఆర్ అంబేద్కర్ 135వ జయంతి వేడుకలు సోమవారం ఘనంగా నిర్వహించారు. కేయూ దూరవిద్యకేంద్రం ఆవరణలో డా.బీఆర్ అంబేద్కర్ కాంస్య విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం పరిపాలన భవనం సెనెట్‌హాల్‌లో కేయూ ఎస్సీ ఎస్టీసెల్ డైరెక్టర్ డా.రాజు అధ్యక్షతన నిర్వహించిన సదస్సుకు కేయూ వీసీ కె.ప్రతాప్‌రెడ్డి ముఖ్య అతిథిగా హాజరయ్యారు. అనంతరం వీసీ మాట్లాడుతూ భారత రాజ్యాంగ నిర్మాత, త్యాగశీలి అంబేద్కర్ దేశానికి ఎంతో సేవచేశారన్నారు. భారత రాజ్యాంగం ద్వారా ప్రజల జీవితాలు బాగుపడ్డాయన్నారు. పేదరికాన్ని అధిగమించి తన విజ్ఞానంతో ప్రపంచానికి మార్గదర్శనం చేసిన అంబేద్కర్‌ను అందరు చదివి ఆయన మార్గాన్ని అనుసరించాలని కోరారు. అనంతరం విశిష్ట అతిథి కేయూ రిజిస్ట్రార్ ఆచార్య వి.రామచంద్రం, డా. కె.కోటేశ్వర్‌రావు, మాట్లాడారు. కార్యక్రమంలో కేయూ పాలకమండలి సభ్యులు ప్రొ.సురేష్‌లాల్, డా.నిమ్మ సుదర్శన్, డా.కె.అనితరెడ్డి, డా.మల్లం నవీన్, డా.సుకుమారి, డా.బి.రమ, డా.చిర్రరాజు, ప్రొ. ఈసం నారాయణ, డా.పుల్లా శ్రీనివాస్, ప్రొ.తాళ్లపల్లి మనోహర్, ప్రొ.కట్ల రాజేందర్, డీన్ ప్రొ.హనుమంతు, వరలక్ష్మీ, తిరుమలదేవి, అకుట్ ప్రెసిడెంట్ ప్రొ.భైరు వెంకట్‌రాంరెడ్డి తోపాటు విద్యార్థులు పాల్గొన్నారు



## కాంట్రాక్ట్ అధ్యాపకుల్ని రెగ్యులరైజ్ చేయాలని విజ్ఞప్తి

ఎడ్యుకేషన్ కేయూ, ఏప్రిల్ 14 ప్రభాతవార్త :

డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ 135 జయంతి సందర్భంగా కాకతీయ విశ్వవిద్యాలయంలోని అంబేద్కర్ విగ్రహానికి పూలమాలవేసిన కాకతీయ



యూనివర్సిటీ కాంట్రాక్ట్ అధ్యాపకుల సంఘం, ఈ సందర్భంగా కాకతీయ యూనివర్సిటీ కాంట్రాక్ట్ అధ్యాపకుల సంఘం అధ్యక్షులు డాక్టర్ శ్రీధర్ కుమార్ లోధ్, మాట్లాడుతూ భారత రాజ్యాంగ రచనలలో కీలకపాత్ర వహించిన డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ స్ఫూర్తిని తీసుకొని ఈరోజు విశ్వవిద్యాలయాలలో పనిచేస్తున్న కాంట్రాక్ట్ అధ్యాపకులు అందరూ కూడా ఉద్యమానికి సిద్ధంగా ఉండాలని అదేవిధంగా తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం విశ్వవిద్యాలయాలలో పనిచేస్తున్న కాంట్రాక్ట్ అధ్యాపకులు అందర్నీ రెగ్యులరైజ్ చేయాలని చెప్పి ఈ సందర్భంగా విజ్ఞప్తి చేశారు ఈ కార్యక్రమంలో విశ్వవిద్యాలయ వ్యాయామ విద్యా కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ ఏటిబిటి ప్రసాద్, తెలుగు తెలుగు శాఖ అధ్యక్షులు డాక్టర్ మామిడి లింగయ్య, డాక్టర్ చీకటి శ్రీనివాస్, ఆరూరి సూర్యం పాల్గొన్నారు.

## అంబేద్కర్ జీవితం ఆదర్శనీయం

**- ఎబివిపి రాష్ట్ర కార్యదర్శి మాచర్ల రాంబాబు**

ఎడ్యుకేషన్ కేయూ, ఏప్రిల్ 14 ప్రభాతవార్త :

డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ జాత్యహంకారం, ద్వేషం, కుల వివక్షత, అన్యాయాలకు వ్యతిరేకంగా పోరాటం చేసి భారతదేశంలో కుల రహిత సమాజాన్ని కాంక్షించిన డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ గ్లోబల్ ఐకాన్ అని ఆయన జీవితం నేటి తరాలకే కాక బావి తరాలకు కూడా ఆదర్శనీయమని ఎబివిపి రాష్ట్ర కార్యదర్శి మాచర్ల రాంబాబు అన్నారు. డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ 130వ జయంతి సందర్భంగా ఎబివిపి నిర్వహించిన కార్యక్రమానికి ఆయన ముఖ్య అతిథిగా హాజరై కాకతీయ విశ్వవిద్యాలయంలోని అంబేద్కర్ విగ్రహానికి పూలమాల వేసి నివాళులర్పించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ ప్రతి మనిషి ఏ మాత్రం ఆవేదన, ఆక్రందనలు లేకుండా జీవితంలో ఒకసారి అయినా ఆహారం, మంచినీరు, ప్రాథమిక విద్య, స్వేచ్ఛ, సమానత్వం, సౌభ్రాతృత్వం, గౌరవం, న్యాయం, శాంతి సంతోషాలతో జీవించాలని అంబేద్కర్ ఆకాంక్షించారు అని తెలిపారు. ఈ కార్యక్రమంలో కేయూ ఎబివిపి అధ్యక్షుడు మేరుగు సాయి కుమార్, అంబాల కిరణ్, పూజ, డాక్టర్ ఆగపాటి రాజ్ కుమార్, అంబల కిరణ్, గట్టు ప్రశాంత్, జానకి రామ్, సంయుక్త, సాయి ప్రియ, శివ, హరికృష్ణ, గని, ఈశ్వర్, వంశీ, అభినయ్, ఎలేంద్ర, సరయు, తనుజ, పాల్గొన్నారు.



## ఆర్ట్స్ కళాశాలలో అంబేద్కర్ జయంతి

ఎడ్యుకేషన్ కేయూ, ఏప్రిల్ 14 ప్రభాతవార్త :

హనుమకొండ సుబేదారిలోని కాకతీయ విశ్వవిద్యాలయం ఆర్ట్స్ అండ్



సైన్స్ కళాశాలలో డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ 138వ జయంతిని ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో కళాశాల వైస్ ప్రిన్సిపల్ రహమాన్ అంబేద్కర్ చిత్రపటానికి పూలమాలవేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అంబేద్కర్ భారతదేశానికి రాజ్యాంగాన్ని అందించిన గొప్ప వ్యక్తి అని సమాజంలోని అట్టడుగు వర్గాల అభివృద్ధి కోసం నిరంతరం పాటుపడిన వ్యక్తులలో అంబేద్కర్ మొదటి వాడని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో కళాశాల అధ్యాపకులు, బోధ నేతర సిబ్బంది విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

– అంబేద్కర్ ఆలోచన విధానాలే నేటి సమాజానికి శిరోధార్యం..:

భారత రత్న డాక్టర్ బిఆర్ అంబేద్కర్ ఆలోచనా విధానాలనే నేటి సమాజానికి శిరోధార్యం అని కాకతీయ విశ్వవిద్యాలయం, డాక్టర్ బిఆర్ అంబేద్కర్ స్టడీ సెంటర్ డైరెక్టర్ డాక్టర్ చిలువేరు రాజ్ కుమార్ అన్నారు. అనంతరం అంబేద్కర్ చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ సంజీవ్ డాక్టర్ మోహన్ డాక్టర్ రవీందర్ తదితరులు పాల్గొన్నారు

## అట్టహాసంగా అంబేద్కర్ జయంతి ఉత్సవాలు

సంగెం, ఏప్రిల్ 14, ప్రభాతవార్త

భారత రాజ్యాంగ నిర్మాత భారతరత్న డా.బాబా సాహెబ్ అంబేద్కర్ 134వ జయంతి ఉత్సవాల సందర్భంగా సంగెం మండల కేంద్రంతో పాటు తీగరాజుపల్లి, గవిచర్ల, ఎలుగూరురంగంపేట కుంటపల్లి, చింతలపల్లి మొండ్రాయి. లోహిత, రామచంద్రాపురం కాంట్రపల్లి, పల్లారిగూడ, శాపూర్ ఆయా గ్రామాల్లో అంబేద్కర్ జయంతి ఉత్సవాలను ఘనంగా నిర్వహించారు. సంగెం మండల కేంద్రంలో మండల అంబేద్కర్ సంఘం ఆధ్వర్యంలో నిర్వహించిన జయంతి ఉత్సవానికి సంగెం ఎస్ఐ ఎల్ నరేష్ ఎంపిడివో కే.రవీందర్, కాంగ్రెస్ మండల పార్టీ అధ్యక్షులు చొల్లేటి మాధవరెడ్డిలు ముఖ్య అతిథిలుగా పాల్గొని అంబేద్కర్ చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళ్లర్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ డా.అంబేద్కర్ రాసిన రాజ్యాంగం ఒక భారతదేశానికే కాకుండా ప్రపంచ దేశాల్లో కూడా అంబేద్కర్ రాజ్యాంగాన్ని ఆచరణలో తీసుకోవడం గర్వనీయమని ఈవాల అంబేద్కర్ ప్రపంచ పితామహుడిగా పిలవబడుతున్నాడని వారు అన్నారు. ఆయన రాసిన రాజ్యాంగం ఒక కులం, ఒక మతం, ఒక వర్గం విడదీయడం కోసం కాదని అంతా సమానత్వం కోసమే రాజ్యాంగాన్ని పొందుపరిచిన మహనీయుడని అనగారిన వర్గాల సంక్షేమం కోసం మహిళల సాధికారతకోసం బాబాసాహెబ్ చేసిన అవిశ్రాంత పోరాటం ప్రపంచానికే స్ఫూర్తిదాయకమని ఈ సందర్భంగా అంబేద్కర్‌ను వారు కొనియాడారు. అనంతరం మహాన్నదాన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పంచాయతి కార్యదర్శి రవీందర్, పరకాల నియోజకవర్గ కాంగ్రెస్ అధికార ప్రతినిధి జనగాం రమేష్, నాయకులు ఆగపాటి రాజు, మునుకుంట్ల కోటేశ్వర్, పులి రాజశేఖర్, మండల నాయకురాలు అప్పాల కవిత, బొజ్జ సురేష్, మెట్టుపల్లి రమేష్, గుండేటి రాజ్‌కుమార్, గుండేటి శ్రీకర్, కోరబోయిన శ్రీనివాస్, కత్తి నరేష్, గుండేటి రాజేష్, మెట్టుపల్లి వంశీకృష్ణ, జీ.సాయికిరణ్, ఎండి.షకీమ్, అంబేద్కర్ యువజన సంఘం మాజీ అధ్యక్షులు గుండెటి శ్రీనివాస్, గుండేటి లవకుమార్, సింగారపు బాబు, మాజి ఎంపిటిసి ఎం మల్లయ్య, కోడూరి సంపత్‌గౌడ్, మెట్టుపల్లి ప్రవీణ్, ఆయా గ్రామాల్లోని అంబేద్కర్ సంఘం నాయకులు యువజన సంఘాల నాయకులు, మాజి ఎంపిటిసిలు, సర్పంచ్‌లు, తదితర నాయకులు ఆయా గ్రామాల్లో నిర్వహించిన అంబేద్కర్ జయంతి కార్యక్రమాల్లో పాల్గొన్నారు.

